అనుదినం... జనస్వరం

www.navatelangana.com

# నవతెలంగాణ


సమగ్ర తెలుగు దినపత్రిక

మంగళవారం 07-01-2025

సంపుటి : 11 సంచిక : 08

Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar

16 పేజీలు వెల : 6.50

## రమేష్ బిధూరిపై కఠిన చర్యలు తీసుకోవాలి

బీజేపీ బహిరంగ క్షమాపణ చెప్పాలి : సీపీఐ(ఎం) డిమాండ్

మహిళల పట్ల అభ్యంతరకర వ్యాఖ్యలకు ఖండన

న్యూఢిల్లీ : కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీ, ఢిల్లీ ముఖ్యమంత్రి అతిశిలపై బీజేపీ నేత రమేష్ బిధూరి అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేయడాన్ని సీపీఐ(ఎం) తీవ్రంగా ఖండించింది. ఇటువంటి మహిళా వ్యతిరేక వ్యాఖ్యలు చేసిన రమేష్‌పై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. అలాగే ఇటువంటి ప్రకటనలు చేస్తున్నందుకు బీజేపీ బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని కోరింది. ఈ మేరకు సీపీఐ(ఎం) ఒక ప్రకటన జారీ చేసింది. రమేష్ చేసిన వ్యాఖ్యలు చూస్తుంటే మహిళల పట్ల బీజేపీ సంకుచిత మనస్తత్వ ధోరణి బయటపడుతోందని విమర్శించింది. ఢిల్లీ ఎన్నికల సమయంలో వాస్తవ సమస్యల నుంచి ...6లో



## రూ.11 లక్షల కోట్ల సంపద ఆవిరి

దలాల్ స్ట్రీట్‌కు వైరస్ దెబ్బ

సెన్సెక్స్ 1258 పాయింట్ల పతనం

వివరాలు 15లో



## ఏసీబీ కార్యాలయం వద్ద హైడ్రామా

### లాయర్లతో రావొద్దన్న ఏసీబీ..లేఖ ఇచ్చి వెనుదిరిగిన కేటీఆర్

9న హాజరు కావాలంటూ ఏసీబీ మరో నోటీస్

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

రాష్ట్రంలో సంచలనం రేపిన ఫార్ములా-ఈ కార్ రేసింగ్ కేసు విచారణకు సంబంధించి సోమవారం బంజారాహిల్స్‌లోని ఏసీబీ కార్యాలయం వద్ద స్వల్ప ఉద్రిక్తతతో కూడిన హైడ్రామా చోటు చేసుకున్నది. విచారణకు వచ్చిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ తనవెంట లీగల్ టీమ్‌ను తీసుకురావటం పట్ల ఏసీబీ అధికారులు అభ్యంతరం తెలిపారు. దాంతో వారితో వాదించిన కేటీఆర్.. చివరికి ఒక లేఖను ఏసీబీ దర్యాప్తు అధికారికి ...3లో



## ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల పంజా

తొమ్మిది మంది జవాన్లు మృతి

### మందుపాతర పెట్టి భద్రతా బలగాల వాహనం పేల్చివేత


బీజాపూర్‌లోని కుత్రు అటవీ ప్రాంతంలో ఘటన

ఎవరినీ వదలం : సీఎం విష్ణుదేవ్ సాయ్

నవతెలంగాణ - చర్ల

ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులు పంజా విసిరారు. బీజాపూర్ జిల్లాలోని కుత్రు అటవీ ప్రాంతంలో మావోయిస్టులు భద్రతా బలగాల వాహనాన్ని మందుపాతరతో పేల్చేశారు. ఈ ఘటనలో ఎనిమిది మంది జవాన్లు, ఒక డ్రైవర్ అక్కడికక్కడే కన్నుమూశారు. మరో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఘటన గురించి తెలియగానే భద్రతా బలగాలు అక్కడికి చేరుకున్నాయి. పరిస్థితిని సమీక్షించా యి. సోదాలు జరిపాయి. ప్రమాద సమయంలో వాహనంలో 15 మంది జవాన్లు ఉన్నట్టు సమాచారం. ఈ ఘటనలో వాహనం నుజ్జునుజ్జయ్యింది. పేలుడు ధాటికి పది ఫీట్ల లోతులో భారీ గుంత పడింది. గాయపడిన వారిని బీజాపూర్ జిల్లా ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. దంతేవాడ, నారాయణ్ పూర్, బీజాపూర్ సరిహద్దుల్లో పోలీసులతో కలిసి భద్రతా బలగాలు జాయింట్ ఆపరేషన్‌ను నిర్వహించి తిరిగి వెళ్తున్న క్రమంలో మావోయిస్టులు మందుపాతరను పేల్చారని పోలీసు అధికారులు చెప్పారు. శనివారం సాయంత్రం అబూజ్‌మడ్‌లో మావోయిస్టులు, భద్రతా బలగాలకు మధ్య ఎదురు కాల్పులు జరిగిన విషయం తెలిసిందే. ఇది ఈ ఏడాదిలో జరిగిన తొలి ఎన్‌కౌంటర్. ఈ ఘటనలో నలుగురు మావోయిస్టులు, ఒక జవాన్ మృతి చెందారు. ఈ ఘటన జరిగిన రెండు రోజులకే మావోయిస్టులు మందపాతర ను పేల్చటం భద్రతా బలగాలను కలవరానికి గురి చేస్తున్నది. గత రెండేండ్లలో భద్రతా బలగాలపై మావోయిస్టులు జరిపిన అతిపెద్ద దాడిగా దీనిని విశ్లేషకులు చెప్తున్నారు. 2023, ఏప్రిల్ 26న దంతెవాడ జిల్లాలో మావోయిస్టులు జరిపిన దాడిలో పది మంది జవాన్లు, ఒక డ్రైవర్ మృతి చెందారు. 2009లో సుక్మా జిల్లాలోని చింతల్‌నార్ అటవీ ప్రాంతంలో జరిగిన ఘటనలో జవాన్లు ప్రయాణిస్తున్న వాహనం తునాతునకలై 76 మంది చనిపోయారు.మందుపాతర పేలుడు ఘటనపై ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణు డియో సాయ్ స్పందించారు. బస్తర్ ప్రాంతంలోని భద్రతా బలగాలు చేపడుతున్న ఆపరేషన్ల పట్ల విసుగు చెందిన మావోయిస్టులు ఇలా పిరికిచర్యలకు పాల్పడుతున్నారని అన్నారు. ఘటనకు పాల్పడినవారిని వదిలే ప్రసక్తే లేదని చెప్పారు. అమరులైన జవాన్ల త్యాగం వృథా కాదని అన్నారు.

# భారతీయ రైల్వేలకు బెంచ్ మార్క్



## నాలుగు విభాగాలుగా అభివృద్ధి

- హైస్పీడ్ రైళ్లకు పెరుగుతున్న డిమాండ్
- దేశంలో కనెక్టివిటీకి కొత్త పుంతలు
- ఎయిర్‌పోర్టును తలపించేలా చర్లపల్లి రైల్వే స్టేషన్
- చర్లపల్లి రైల్వే టెర్మినల్ ప్రారంభోత్సవంలో ప్రధాని మోడీ

నవతెలంగాణ-సిటీబ్యూరో

భారత రైల్వేలకు బెంచ్ మార్క్ క్రియేట్ చేస్తున్నామని, కోట్లాది మందిని వందే భారత్ రైళ్లు గమ్యం చేరుస్తున్నాయని ప్రధాని మోడీ అన్నారు. ఎయిర్‌పోర్టును తలపించేలా చర్లపల్లి రైల్వే స్టేషన్ నిర్మాణం జరిగిందని, రూ.413 కోట్లతో చర్లపల్లి రైల్వే టెర్మినల్ పనులు చేపట్టినట్టు తెలిపారు. సర్వ హంగులతో స్టేట్ ఆఫ్ ఆర్ట్ టెక్నాలజీతో అధునాతనంగా నిర్మించిన చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను సోమవారం మధ్యాహ్నం ప్రధాని వర్చువల్‌గా ప్రారంభించి మాట్లాడారు. ఈ రైల్వే స్టేషన్ ఓఆర్ఆర్‌కు అత్యంత సమీపంలో ఉందని, తెలంగాణ ప్రగతిలో ఇది అత్యంత కీలకంగా మారబోతుందని అన్నారు. సోలార్ స్టేషన్‌గా చర్లపల్లి రైల్వే స్టేషన్‌ను తీర్చిదిద్దారని అన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో భాగంగా చర్లపల్లి లాంటి స్టేషన్లు ఎంతో అవసరమని, 2014లో కేవలం 5 నగరాల్లోనే మెట్రో ఉందని, పదేండ్లలో 21 నగరాలకు మెట్రో విస్తరించిందని చెప్పారు. వందేభారత్, అమృత్ భారత్, నమో భారత్ రైళ్లు తెచ్చామనీ, హైస్పీడ్ రైళ్ల కోసం డిమాండ్ పెరుగుతోందనీ అన్నారు. 180 కిలో మీటర్ల వేగంతో వందేభారత్ స్లీపర్ కోచ్ రైలు ట్రయల్ రన్ పూర్తైందన్నారు. త్వరలోనే బుల్లెట్ రైలు సాకారం అవుతుందని చెప్పారు. పదేండ్లలో 30 వేల కిలో మీటర్ల రైల్వే లైన్లు నిర్మించామని తెలిపారు. నాలుగు విభాగాలుగా రైల్వేలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. మౌలిక వసతులు, ప్రయాణికుల సదుపాయాలు, మారుమూల ప్రాంతాలకు కనెక్టివిటీ, ఉపాధి కల్పనే తమ లక్ష్యమని తెలిపారు. జమ్ముకాశ్మీర్, ఒడిషా, తెలంగాణలో కొత్త కనెక్టివిటీకి ఏర్పాట్లు జరిగాయని, రైల్వే ఆధునికీకరణకు ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. చర్లపల్లి టెర్మినల్ ఏర్పాటుతో సికింద్రాబాద్, కాచిగూడ రేల్వే స్టేషన్లపై ఒత్తిడి తగ్గుతుందని తెలిపారు. సికింద్రాబాద్, నాంపల్లి, కాచిగూడలో రద్దీ తగ్గుతుందన్నారు. అంతేకాకుండా వస్తు రవాణా, వాణిజ్య వ్యాపారానికి ఉపయోగపడటమే కాకుండా ఎంతో మందికి జీవనోపాధి, ఉద్యోగ వసతుల కల్పన జరుగుతుందన్నారు.

**కేంద్రం సహకరించాలి : సీఎం రేవంత్‌రెడ్డి**

కేంద్రం సహకరిస్తే తెలంగాణ ట్రిలియన్ (లక్ష కోట్లు) ఎకానమీ సాధిస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. మెట్రో రైలు విస్తరణకు కేంద్రం సహకరించాలని ప్రధాని మోడీని కోరారు. చర్లపల్లి రైల్వే టెర్మినల్ ప్రారంభోత్సవంలో సీఎం వర్చువల్‌గా హాజరై మాట్లాడారు. తెలంగాణకు డ్రైపోర్టు ఇవ్వాలని, ఆర్ఆర్ఆర్ నిర్మాణానికి సహకరించాలని కోరారు. ప్రజా రవాణా వ్యవస్థ మెరుగుదలకు కేంద్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ...6లో



16లో..

## ఓల్డ్ సిటీ కాదు..ఒరిజినల్ సిటీ

అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది.. ఉస్మానియా ఆస్పత్రికి త్వరలో శంకుస్థాపన

ఎంఐఎంతో కలిసి ముందుకు సాగుతాం : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

ఆరాంఘర్ చౌరస్తా ఫ్లై ఓవర్ ప్రారంభం.. డాక్టర్ మన్మోహన్ సింగ్ ఫ్లైఓవర్ బ్రిడ్జిగా పేరు

## కార్పొరేట్ల కోసమే విద్యుత్ బస్సులు

### కాలుష్యం తగ్గిస్తామంటూ సాకులు



- ఉద్యోగ భద్రత ప్రశ్నార్థకమే
- ప్రజలపై పెరగనున్న భారం
- ఐక్యపోరాటాలతో కేంద్రంపై సమరం : ఏఐఆర్టీడబ్ల్యూఎఫ్ ప్రధాన కార్యదర్శి ఆర్.లక్ష్మయ్య

వివరాలు 8లో

## మోడీ గుప్పెట్లో భారతీయ మీడియా

### ఎమర్జెన్సీ కన్నా అధ్వాన పరిస్థితులు

దారితప్పిన మెయిన్ స్ట్రీమ్

ఇండిపెండెంట్ జర్నలిజానికి పెరుగుతున్న ఆదరణ :

"ద వైర్" తెలుగు వెబ్‌సైట్ ఆవిష్కరణ సభలో వక్తలు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

"మోడీ గుప్పెట్లో భారతీయ మీడియా బందీ అయ్యింది. గత పదేండ్లుగా ప్రజాస్వామ్యం, రాజ్యాంగం ప్రమాదంలో పడ్డాయి. ఎమర్జెన్సీ కన్నా అధ్వాన పరిస్థితులు దేశంలో నెలకొన్నాయి. ప్రధాన మీడియా దారితప్పింది, అది ప్రభుత్వాలకు అంట కాగుతూ అవాస్తవాలను, అసాంఘీక కార్యకలాపాలను పోటీ పడి వ్యాప్తి చేస్తోంది. వాట్సాప్, ఫేస్‌బుక్ యూనివర్శిటీలు ఈ ధోరణికి వెన్నుదన్నుగా నిలుస్తున్నాయి. ఇలాంటి సంక్లిష్ట పరిస్థితుల్లో వాస్తవాలను వెలికితీస్తున్న 'ద వైర్' వెబ్‌సైట్ పదేండ్లుగా దేశంలో ప్రతిపక్ష పాత్ర పోషిస్తోంది" అని పలువురు వక్తలు అభిప్రాయ పడ్డారు. "ద వైర్ తెలుగు ప్రారంభ సభ" కార్యక్రమం సోమవారం హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో కొండూరి వీరయ్య అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా హాజరైన సీనియర్ పాత్రికేయులు, పీఎంవో మాజీ సలహాదారు సంజయ్‌బారు మాట్లాడుతూ భారతీయ మీడియా ప్రభుత్వాలకు మద్దతుగా నిలుస్తూ తమ వ్యాపారాన్ని విస్తరించేందుకు అడ్డదారులు తొక్కుతోంద ని ఆరోపించారు. 2024 ఎన్నికల ఫలితాలే ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. ఒపీనియన్ పోల్ నుంచి మొదలుకుని ఎగ్జిట్‌పోల్ వరకు ప్రధాన మీడియా సర్కార్‌కు వెన్నుదన్నుగా ...15లో

## 3.35 కోట్ల మంది ఓటర్లు

తుది జాబితా విడుదల చేసిన రాష్ట్ర ఎన్నికల సంఘం

మహిళా ఓటర్లు 1,68,67,735

పురుష ఓటర్లు 1,66,41,489

శేరిలింగంపల్లిలో అత్యధిక ఓటర్లు

వివరాలు 15లో

## డాలర్ పైకి..రూపాయి కిందికే



నాలుగు పైసలు పతనమై రూ. 85.83 కనిష్టానికి..

ముంబయి : ప్రపంచ మార్కెట్‌లో రూపాయి విలువ వెలవెల బోతోంది. అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి విలువ మరింత క్షీణించి నూతన రికార్డ్ ...15లో



## హెచ్‌ఎంపీవీ కలకలం

భారత్‌లో ఐదు కేసులు గుర్తింపు

బెంగళూరు, చెన్నైలో ఇద్దరు చొప్పున..

అహ్మదాబాద్‌లో ఒకరికి నిర్ధారణ

ఎలాంటి అంతర్జాతీయ ప్రయాణాలూ లేకుండానే సోకిన వైరస్

భయపడాల్సిన అవసరం లేదు

ఇది సాధారణ శ్వాసకోశ వైరస్‌ల లాంటిదే : కేంద్ర ఆరోగ్య శాఖ స్పష్టీకరణ 6లో..



# భూభారతితో కష్టాలు గట్టెక్కేనా?

### విరాసత్ అమలు విధానం భేష్.. సాంకేతిక సమస్యలకు అప్పీళ్లు, న్యాయ సమస్యలకు ట్రిబ్యునళ్లు


కొత్త భూ వివాదాలకు ఫుల్‌స్టాప్

పార్ట్-బీ భూములకు మోక్షం ఎప్పుడు ?

వాలంటీర్ల వ్యవస్థ అక్రమాలకు అడ్డాగా మారనుందా?

కాస్తుకాలంపై మాట తప్పిన కాంగ్రెస్

సమగ్ర సర్వేనే భూ సమస్యలకు పరిష్కారమంటున్న నిపుణులు




నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ధరణి స్థానంలో 'భూ భారతి పేరిట' రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన 'రికార్స్ ఆఫ్ రైట్స్ 24' (ఆర్వోఆర్) చట్టం రైతులకు చుట్టమని కాంగ్రెస్ అంటుంటే అందులో సైతం లోపాలున్నాయని విపక్షాలు విమర్శలు గుప్పిస్తున్నాయి. గత సర్కార్ హయాంలో ధరణి పోర్టల్ చిక్కుముడులను పరిష్కరించాలంటే ఏండ్లు గడవాల్సిందేనని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా పార్ట్ బి భూముల విషయంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఇష్టారాజ్యంగా వ్యవహరించిందనే ఆరోపణలున్నాయి. అయితే కాంగ్రెస్ సర్కార్ తీసుకొచ్చిన "భూభారతి"పై అప్పీళ్లు, ట్రిబ్యునళు , పీఎల్‌పి, విరాసత్ తదితర అంశాల్లో ప్రశంసలు కురుస్తుండగా, వాలింటీర్ల వ్యవస్థ పైరవీకారులకు కేంద్రంగా మారుతుందనే ఆందోళన వ్యక్తమవుతున్నది. అలాగే ఖాస్తుకాలం ఏర్పాటు, సమగ్ర భూ సర్వేను కొత్త చట్టంలో చేర్చక పోవడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

భూ భారతిలో విరాసత్ అమలు, సాంకేతిక వివాదాలకు అప్పీళ్లు, న్యాయ వివాదాలకు ల్యాండ్ ట్రిబ్యునళ్లు భూ సమస్యలకు పరిష్కారం చూపే అవకాశం ఉందని నిపుణులంటున్నారు. విరాసత్ అమలుకు సంబంధించి కొత్త చట్టంలో అనేక మార్పులు చేశారు. ఏక కాల రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ విధానాన్ని రద్దు చేశారు. గతంలోలాగా ఏకపక్షంగా కాకుండా కుటుంబ సభ్యులందరికి నోటీసులు జారీ చేసి వారి నుంచి అంగీకారం తీసుకున్న తర్వాతనే సెక్షన్ (4) ప్రకారం అమలు చేయనున్నారు. ఈ విధానంతో కుటుంబంలో గొడవలకు అస్కారం ఉండదని సమాచారం. రెండు దశల్లో ఏర్పాటు చేసిన అప్పీళ్ల వ్యవస్థ కూడా భూ భారతి ద్వారా వచ్చిన పెద్దమార్పుగా భావిస్తున్నారు. సాంకేతిక సమస్యలకు తహసీల్దార్, ...15లో

# అంబేద్కర్ ఆశయ విరోధి బీజేపీ

- మతోన్మాదుల నుంచి రాజ్యాంగాన్ని రక్షించాలి : డీఎస్ఎంఎం జాతీయ అధ్యక్షులు, ఎంపీ రాధాకృష్ణన్
- అంబేద్కరిస్టులు, కమ్యూనిస్టులు ఐక్యం కావాలని పిలుపు




నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కుల నిర్మూలన సిద్ధాంతానికి బీజేపీ విరోధిగా వ్యవహరిస్తున్నదని డీఎస్ఎంఎం జాతీయ అధ్యక్షులు, పార్లమెంటు సభ్యులు కె రాధాకృష్ణన్ పిలుపు నిచ్చారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని రద్దు చేయడానికి కుట్రలు, కుతంత్రాలు చేస్తున్నదని వ్యాఖ్యానించారు. మతోన్మాద బీజేపీని సమైక్యంగా ఎదుర్కోవాలని కోరారు. సోమవారం హైదరాబాద్ ఖైరతాబాద్‌లోని మోక్షగుండం విశ్వేశ్వరయ్య ఇంజినీర్స్ భవన్‌లో జరిగిన ఆల్ ఇండియా దళిత్ రైట్ మూమెంట్(ఏఐడీఆర్ఎం) జాతీయ రెండో మహాసభల్లో ఆయన పాల్గొని సౌహార్ద సందేశం ఇచ్చారు. ఈసందర్భంగా రాధాకృష్ణన్ మాట్లాడుతూ పదేండ్ల బీజేపీ పాలనలో దళితులు, గిరిజనులు, మహిళలు, మైనారిటీలు అభద్రతలో జీవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ మతోన్మాద విధానాల ఫలితంగా దళితులపై 300 రెట్లు దాడులు, దౌర్జన్యాలు పెరిగాయని విమర్శించారు. రాజ్యాంగాన్ని రద్దు చేసి, చాతుర్వర్ణ వ్యవస్థను తిరిగి పునరుద్ధరించేందుకు ఆర్ఎస్ఎస్ ఎజెండాతో బీజేపీ హిందూత్వ రాష్ట్ర సాధనకు కృషి చేస్తున్నదని వ్యాఖ్యానించారు. హిందుత్వ రాష్ట్రం, హిందూమతం వేర్వేరుగా ఉంటాయని చెప్పారు. దేశ సమైక్యత, సమగ్రతకు భంగం కలిగించేలా రాజ్యాంగ మౌలిక లక్ష్యాలను సమాధి చేస్తున్నదని విమర్శించారు. ప్రభుత్వ రంగాన్ని నీరు గారుస్తూ రాజ్యాంగబద్ధంగా అట్టడుగు వర్గాలకు కల్పించిన రిజర్వేషన్లను లేకుండా చేస్తున్నదని వివరించారు. పేదల హక్కులపై దాడులు చేస్తూ, నియంతత్వ ఫాసిజం వైపు ప్రయాణిస్తున్నదని చెప్పారు. రాజ్యాంగ పీఠికలో సెక్యులరిజం, సోషలిజం పదాలనే లేకుండా చేస్తామని రాజ్యాంగం మీద ప్రమాణం చేసిన బీజేపీ పార్లమెంటు సభ్యులు నిస్సిగ్గుగా మాట్లాడడాన్ని నరేంద్ర మోడీ ఎందుకు ఖండించలేదని ప్రశ్నించారు. మోడీ ఓ వైపు అంబేద్కర్‌ను మొక్కుతూ రాజ్యాంగ లక్ష్యాల్ని తొక్కుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తద్వారా అంబేద్కర్ ఆశయాలను సమాధి చేస్తున్నారని గుర్తు చేశారు. ప్రభుత్వ రంగాన్ని, రిజర్వేషన్లను రక్షించుకోవాలని పిలుపునిచ్చారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పార్లమెంటులో అంబేద్కర్‌ను కించపరుస్తూ మాట్లాడటం ఆర్ఎస్ఎస్ విధానంలో అంతర్భాగమేనని తెలిపారు. అభ్యుదయ శక్తులు, అంబేద్కర్ వాదులు, కమ్యూనిస్టులు దేశ సమైక్యత, సమగ్రతకు ఐక్యం కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు పాల్గొన్నారు.

## సినీ నటుడు మోహన్ బాబు ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణ వాయిదా

- 9న సుప్రీంకోర్టు విచారణ

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

జర్నలిస్ట్‌పై దాడి కేసులో ముందస్తు బెయిలు మంజూరు చేయాలంటూ సినీ నటుడు మోహన్‌బాబుకు దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణను సుప్రీంకోర్టు వాయిదా వేసింది. ఈనెల 9న విచారణ చేపడతామని స్పష్టం చేసింది. గతేడాది డిసెంబర్ 10న జల్‌పల్లిలోని తన నివాసం వద్ద జర్నలిస్ట్‌పై దాడి కేసులో ముందస్తు బెయిలు మంజూరు చేయాలంటూ మోహన్‌బాబు హైకోర్టును ఆశ్రయించారు. డిసెంబర్ 23న ఈ పిటిషన్‌ను హైకోర్టు డిస్మిస్ చేసింది. పోలీసులు నమోదు చేసిన కేసులో అభియోగాలు తీవ్రమైనందున ముందస్తు బెయిల్ ఇవ్వలేమని స్పష్టం చేసింది. దీంతో ఈ ఉత్తర్వులను సవాల్ చేస్తూ మోహన్ బాబు డిసెంబర్ 24న సుప్రీంకోర్టును ఆశ్రయించారు.


**చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**
Chola Enter a better life
కార్పొరేట్ కార్యాలయం: 'చోల క్రెస్ట్' సి 54& 55, సూపర్ బి-4, తిరు వి కా ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032, తమిళనాడు, ఇండియా.
బ్రాంచ్ చిరునామా: ఉషా హరి కన్వెన్షన్ హాల్, డోర్ నెం.10-6-40/11/12/ఎ/1, రైల్వే ఓవర్ బ్రిడ్జి దగ్గర, బైపాస్ రోడ్డు, ఖమ్మం, తెలంగాణ-507002.

**స్వాధీనతా ప్రకటన (రూల్ 8(1) ప్రకారం) (స్థిరాస్తి కొరకు)**

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా మెసర్స్ చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ & అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ఇప్పటి నుంచి ద యాక్ట్‌గా పిలుస్తారు మరియు పైన పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13(12) ద్వారా సంక్రమించిన అధికారాలు మరియు దీనితో పాటు చదవదగిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్)రూల్స్,2002లోని రూల్ 3 ప్రకారం రుణగ్రహీతలకు బకాయిలు చెల్లించమని కోరుతూ డిమాండ్ నోటీసులు పంపడం జరిగింది. సదరు నోటీసులో రుణగ్రహీతల పేర్లు కాలమ్(బి)లో డిమాండ్ నోటీసు తేదీ కాలమ్ (సి)లో బకాయి ఉన్న మొత్తాన్ని కాలమ్(డి)లో పొందుపర్చబడినవి. డిమాండ్ నోటీసు ముట్టిన తేదీ నుంచి బకాయిని 60రోజుల్లోపు చెల్లించాలని కోరడమైనది. రుణగ్రహీతలు బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు, ఇందుమూలంగా రుణగ్రహీతలకు ప్రత్యేకించి మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా పైన పేర్కొన్న చట్టంలోని సెక్షన్13(4) తో పాటు చదవదగిన నిబంధన 8 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని దిగువ పేర్కొన్న అధీకృత అధికారి దిగువ పేర్కొన్న తనఖాపెట్టిన స్థిరాస్తిని కాలమ్(ఇ)లో పొందుపర్చిన తేదీలో స్వాధీనం చేసుకున్నారు. ఇందుమూలంగా రుణగ్రహీతలకు ప్రత్యేకించి మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమేమనగా దిగువ పేర్కొన్న అస్తులకు సంబంధించి ఎలాంటి లావాదేవీలు నిర్వహించొద్దు మరియు సదరు ఆస్తి మెసర్స్ చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్& అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క ఛార్జ్‌కు లోబడి ఉంటుందని తెలియజేయనైనది. కాలమ్(డి)లో పొందుపర్చిన బకాయిల చెల్లింపున వీటి యొక్క వడ్డీ మరియు ఇతర చార్జీలకు లోబడి ఉంటుందని తెలియజేయనైనది. సదరు యాక్ట్‌లోని సెక్షన్13(8)ప్రకారం, తనఖాపెట్టిన అస్తులను విడిపించుకునేందుకు లభ్యమయ్యే కాలపరిమితి, పూర్తి బకాయి చెల్లింపులు అనగా కాస్ట్స్, ఛార్జీలు, వ్యయాలను విక్రయ ప్రకటన చెల్లింపు లోబడి ఉంటుంది.

| క్ర. సం. [A] | రుణగ్రహీత పేరు మరియు చిరునామా & లోన్ అకౌంట్ నెంబర్ [B] | డిమాండ్ నోటీసు తేది [C] | బకాయి ఉన్న మొత్తం [D] | స్వాధీనం తేది [E] |
|---|---|---|---|---|
| 1 | లోన్ అకౌంట్ నెంబర్లు : HE01HYR00000034204 HE01ILE00000072162, 1. నందికంటి గణేష్(దరఖాస్తుదారు), 2)గొలికర్ శీతల్ (సహ-దరఖాస్తుదారు), ఇంటి నెం.19-1-12, భీమిడి కాలనీ, బడంగ్‌పేట్, తిరుమల గార్డెన్ దగ్గర, బడంగ్‌పేట్, హైదరాబాద్, తెలంగాణ-500058. 3) గణేష్ ట్రైర్స్ (సహ-దరఖాస్తుదారు), షాపు నెం.15-5-500, అశోక్ బజార్, అఫ్జల్‌గంజ్, హైదరాబాద్, తెలంగాణ-500012. | 07/10/2024 | రూ.62,63,183/- తేదీ:07-10-2024 నాటికి వడ్డీతో కలుపుకొని | 03/01/2025 |
| | స్థిరాస్తికి సంబంధించిన వివరాలు: ఆస్తికి సంబంధించి (ప్రెమిసెస్ యొక్క మున్సిపల్ నెం.19-1-12/1, (పిటిఐ నెం.1177032422), ప్లాట్ నెం.12, విస్తీర్ణం 138చ.గ. లేదా 115.38చ.మీ. దీని యొక్క ప్లింత్ ఏరియా 1175చ.అ. గ్రౌండ్ ఫ్లోర్, ఆర్సీసీ పైకప్పుతో కూడిన నిర్మాణం, సర్వే నెంబర్లు 165 మరియు 166, బడంగ్‌పేట్ గ్రామం, బాలాపూర్ రెవెన్యూ మండలం, రంగారెడ్డి జిల్లా, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్, జ్యూరిస్డిక్షన్ రిజిస్ట్రేషన్ సబ్-రిజిస్ట్రార్, ఎల్బీ నగర్ మరియు హద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.13, దక్షిణం: ప్లాట్ నెం.11, తూర్పు: ప్లాట్ నెం.1 మరియు 2, పడమర: 25 వెడల్పు రోడ్డు. | | | |
| 2 | లోన్ అకౌంట్ నెంబర్లు : HE01AUT00000027987 1. సాయికుమార్ గాజువెల్లి అంజయ్య గాజువెల్లి (దరఖాస్తుదారు), 2) శ్రావణి గాజువెల్లి (సహ-దరఖాస్తుదారు), 3) శ్రావణి గాజువెల్లి (సహ-దరఖాస్తుదారు), 4) ఎవర్ యంగ్ మెన్స్ బ్యూటీ సెలూన్ (సహ-దరఖాస్తుదారు), అందరి చిరునామా: ప్లాట్ నెం.148, సర్వే నెం.848 నుండి 851, వెంకట సాయి నగర్, కొర్రెముల చౌదరిగూడ, ఘట్‌కేసర్, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, తెలంగాణ-500088. | 17/10/2024 | రూ.42,63,880/- తేదీ:17-10-2024 నాటికి వడ్డీతో కలుపుకొని | 03/01/2025 |
| | స్థిరాస్తికి సంబంధించిన వివరాలు: ఆస్తి: ఆస్తికి సంబంధించి పాక్షికంగా నిర్మాణం పూర్తయిన ప్లాట్ నెం.148లోని నివాసం, సర్వే నెం.848/ఏ, 848/ఎఏ, 848/ఇ, 849/ఇఇ, 851, 851/ఏ, 851/ఇ, 851/ఇఇ, 851/యు, 851/యుయు, 851/1 మరియు 851/ఆర్‌యు, విస్తీర్ణం 150చ.గ. లేదా 125.4చ.మీ. దీని యొక్క ప్లింత్ ఏరియా 882చ.అ. వెంకటసాయి నగర్, కొర్రెముల రెవెన్యూ గ్రామం, చౌదరిగూడ మరియు గ్రామ పంచాయతీ, ఘట్‌కేసర్ మండలం, రంగారెడ్డి జిల్లా, ఎస్ఆర్‌ఓ. నారపల్లి పరిధి మరియు హద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.149, దక్షిణం: ప్లాట్ నెం.147, తూర్పు:25 వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెం.165. | | | |

తేది:07-01-2025 సం/- అధీకృత అధికారి
ప్రదేశం: హైదరాబాద్ మెసర్స్ చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్



తెలంగాణ ప్రభుత్వం
GHMC గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఖుతుబుల్లాపూర్ సర్కిల్-25

నిట్ నెం. & తేది 21/DB/EE/Quthbullapur Circle/GHMC/2024-25., తేది : 06.01.2025
పని యొక్క పేరు సిసి రోడ్ల ఎంగేజింగ్ ఔట్‌సోర్సింగ్ పర్సనల్ అంచనా మొత్తం రూపాయలలో 4490000.00, 6180683.00 ప్రారంభ తేది & సమయం 07.01.2025 సా.2.30 గం. 07.01.2025 సా.2.30 గం. బిడ్ స్వీకరణకు చివరి తేది & సమయం 27.01.2025 మ.2.30 గం. 17.01.2025 మ.2.30 గం. ఇఇ పేరు & చిరునామా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సెల్ నెం : 9701365503., హెడ్ డ్రాఫ్ట్‌మెన్, సెల్ నెం : 7337557259 తదుపరి వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ @ www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఖుతుబుల్లాపూర్ సర్కిల్-25, జీహెచ్ఎంసీ.
DIPR R.O.No.8705-PP/CL/ADVT/1/2024-25, Dt:06.01.2025



తెలంగాణ ప్రభుత్వము దేవాదాయ - ధర్మాదాయ శాఖ
**శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానము**
రామేశ్వరం గ్రా॥ ఫరూక్ నగర్ మం॥, రంగారెడ్డి జిల్లా

నెం.15/ఎస్ఆర్ఎల్ఎస్‌డి/2024 తేది : 06.01.2025
**సీల్డ్ టెండర్-కమ్-బహిరంగ వేలము ప్రకటన**
ఇందుమూలముగా సమస్త వ్యాపారులకు, భక్తులకు తెలియజేయునది ఏమనగా శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానము నందు 2025-2026 సంవత్సరము గాను సీల్డ్ టెండర్-కమ్-బహిరంగ వేలముల తేది: 11-01-2025, శనివారము ఉ॥ 11.00 గం॥లకు దేవాలయ కార్యాలయమునందు జరుపబడును ఆసక్తి గలవారు దిగువ తెలిపిన వేలము పాటలలో పాల్గొనగలరని కోరుచున్నాము.

| క్ర.సం. | హక్కుల వివరములు | కాలపరిమితి | డిపాజిట్ రూ.డి.డి.మాత్రమే |
|---|---|---|---|
| 1 | టెంకాయలు,పూజా సామాగ్రి అమ్ముకొనుట | తేది 01-02-2025 నుండి 31-01-2026 (1 సం) | రూ.5,00,000.00 |
| 2 | లడ్డు పులిహోర ప్రసాదము అమ్ముకొనుట | తేది 01-02-2025 నుండి 31-01-2026 (1 సం) | రూ.3,00,000.0 |
| 3 | తలనీలాలు సేకరించుకొనుట | తేది 15-02-2025 నుండి 14-03-2025 (1మాసము) | రూ.1,00,000.00 |
| 4 | వాహనాల పార్కింగ్ రుసుము వసూలు చేసుకొనుట | తేది 15-02-2025 నుండి 14-03-2025 (1మాసము) | రూ.50,000.00 |

వేలము పాటలో పాల్గొనువారు ఈ క్రింది నిబంధనలకు లోబడి వేలము పాటలో పాల్గొనవలసి యుండును.
1. వేలమునకు ముందుగా నిర్ణీత డిపాజిట్ డి.డి. రూపములో చెల్లించి వేలం పాటలో పాల్గొనవలసి యుండును. 2. తేది: 11-01-2025 శనివారం రోజు ఉ॥ 11.00 గంటల నుండి ఉ॥ 11.30 గంటల వరకు సీల్డ్ టెండర్ స్వీకరణ ఉ॥ 11.45 నిలకు బహిరంగ వేలము, తదుపరి సీల్డ్ టెండర్లు తెరవబడును. 3. ఆసక్తి గలవారు పైన తెలిపిన టెండర్లు నిర్వహించు విధానము (2) పద్ధతులలో దేనిలోనైనా పాల్గొనవచ్చును సీల్డ్ టెండర్, బహిరంగ వేలము (2) పద్ధతులలో అధిక మొత్తమునే మాత్రమే అంగీకరించబడును. 4. క్ర.సం. 1 మరియు 2 వాటికి హెచ్చు బిడ్డరుదారుడు టెండరు ప్రక్రియ ముగిసిన 48 గంటలలో (అనగా రెండు రోజులలో) 75% మిగతా 25% 90 రోజులలో (అనగా 3 మాసములలో) చెల్లించవలెను అట్టి బ్యాలెన్స్ మొత్తానికి (2) చెక్కులు టెండరు ప్రక్రియ నిర్వహించిన రోజువనే ఇవవలెను మరియు రూ. 100/- బాండ్ పేపరు పైన అగ్రిమెంట్ వ్రాసి ఇవ్వవలయును మరియు క్ర.సం. 3 మరియు 4 హెచ్చు బిడ్డరుదార్లు, టెండరు ప్రక్రియ ముగిసిన వెంటనే పూర్తి మొత్తాన్ని చెల్లించవలెను. 5. ఇతర షరతులు, వివరములకు దేవస్థాన కార్యాలయములో సంప్రదించగలరు. నోట్: డి.డి.లకు శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానము, రామేశ్వరం, ఫరూక్‌నగర్, రంగారెడ్డి జిల్లా పేరున తీయవలెను.
సం/- టి.శివ కుమార్ కార్యనిర్వహణాధికారి
DIPR R.O.No.8687-PP/CL/ADVT/1/2024-25, Dt:06.01.2025




## సమగ్ర శిక్ష ఉద్యోగుల చర్చలు సఫలం

- సమ్మె తాత్కాలిక వాయిదా
- పేస్కేల్‌పై మంత్రివర్గ ఉపసంఘంలో చర్చించి నిర్ణయం
- సమ్మె కాలం వేతనం ఇస్తాం : ఉప ముఖ్యమంత్రి భట్టి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలపై జరిగిన చర్చలు సఫలమయ్యాయి. దీంతో 27 రోజులుగా చేపట్టిన సమ్మెను తాత్కాలిక వాయిదా వేస్తున్నట్టు తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ప్రకటించింది. సమస్యల పరిష్కారం కోసం గతనెల పదో తేదీ నుంచి సమగ్ర శిక్ష ఉద్యోగులు సమ్మె బాట పట్టిన విషయం తెలిసిందే. సోమవారం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మెన్ జి చిన్నారెడ్డి, ఎమ్మెల్సీ కోదండరామ్, టీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు సమక్షంలో తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం చర్చలు జరిపింది. సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించడంతోపాటు పలు హామీలను భట్టి ఇచ్చారు. పేస్కేల్ అమలు గురించి మంత్రివర్గ ఉపసంఘంలో అతి త్వరలోనే చర్చించి నిర్ణయం తీసుకుంటామని వివరించారు. మిగిలిన అంశాలను వెంటనే విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి, పాఠశాల విద్యాశాఖ సంచాలకులు, సమగ్ర శిక్ష స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్‌కు పంపించి ఆమోదయోగ్యం అయ్యేలా చేస్తామని హామీ ఇచ్చారు. సమ్మె కాలానికి వేతనం చెల్లిస్తామని స్పష్టం చేశారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా, ప్రభుత్వంపై నమ్మకం ఉంచి సమ్మెను వాయిదా వేయాలని ఆయన కోరారు. డిమాండ్లన్నింటినీ పరిష్కరిస్తామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క హామీ ఇవ్వడంతో సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్టు తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దుండిగల్ యాదగిరి చెప్పారు. తాము ప్రభుత్వం దృష్టికి తెచ్చిన ప్రతి సమస్య కూడా పరిష్కారం అవుతుందని నమ్ముతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ అనిల్ చారి, ముఖ్యసలహాదారులు శ్రీధర్‌రెడ్డి, పాషా, కోశాధికారి దుర్గం శ్రీనివాస్, అసోసియేట్ ప్రెసిడెంట్లు సహదేవ్, సురేందర్, క్రాంతి, నాయకులు చందు, జానకిరామ్, సంధ్యారాణి, అమృతి, ఫాతిమా, బిందుశ్రీ, జయశ్రీ, మంజులత, రమేష్, చంద్రశేఖర్, మహేందర్, యాదగిరి, శంకరమ్మ తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ వర్సిటీలకు ప్రత్యేక చట్టం తేవాలి

- రెగ్యులర్ నియామకాల కంటే ముందు కాంట్రాక్టు అధ్యాపకులను అబ్జార్బ్ చేయండి : ఉన్నత విద్యామండలి చైర్మెన్‌కు కాంట్రాక్టు అధ్యాపకుల జేఏసీ వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ ఏర్పడి పదేండ్లు పూర్తి చేసుకున్న ఈ సందర్భంలో రాష్ట్రంలోని ప్రభుత్వ విశ్వవిద్యాలయాలకు ప్రత్యేక చట్టాన్ని తెచ్చే కృషి చేయాలని తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్టు టీచర్స్ జేఏసీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఉన్నత విద్యామండలి చైర్మెన్ వి బాలకిష్టారెడ్డిని సోమవారం హైదరాబాద్‌లో జేఏసీ చైర్మెన్ రామేశ్వరరావు, వర్కింగ్ చైర్మెన్ శ్రీధర్ కుమార్ లోధ్ కలిసి వినతిపత్రం సమర్పించారు. ప్రస్తుతం యూనివర్సిటీలలో ఆంధ్రప్రదేశ్ యూనివర్సిటీస్ యాక్ట్ అమల్లో ఉందని తెలిపారు. తెలంగాణ ప్రత్యేకతలకు, పునాదులకు అనుగుణంగా ఈ రాష్ట్రానికి ప్రత్యేక చట్టం అవసరమని వివరించారు. ప్రస్తుతం విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న 1,445 మంది కాంట్రాక్టు అధ్యాపకుల సమస్యను పరిష్కరించాలనీ, విద్యారంగానికి న్యాయం చేయాలని కోరారు. వన్ టైమ్ ఛాన్స్ ఇచ్చి, వారిని అబ్జార్బ్ చేయాలని సూచించారు. రెగ్యులర్ నియామకాల కంటే ముందు ఈ ప్రక్రియను చేపట్టాలని తెలిపారు. దీంతో విశ్వవిద్యాలయాల పనితీరు మరింత మెరుగుపడుతుందని పేర్కొన్నారు. దీనివల్ల ప్రభుత్వానికి సాంకేతికంగా, న్యాయపరంగా ఎలాంటి సమస్యలూ ఉత్పన్నం కాబోమని వివరించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ కాంట్రాక్టు అధ్యాపకుల రెగ్యులరైజేషన్ చేస్తామంటూ హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. కాకతీయ విశ్వవిద్యాలయం సందర్శన సమయంలో కూడా మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఈ విషయాన్ని పునరుద్ఘాటించారని తెలిపారు. ఇచ్చిన హామీని నెరవేర్చే క్రమంలో, కాంట్రాక్టు అధ్యాపకుల రెగ్యులరైజేషన్ లేదా అబ్జార్షన్ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ చర్య ద్వారా విద్యారంగానికి, విద్యార్థులకు, అలాగే కాంట్రాక్టు అధ్యాపకుల జీవితాలకు మేలు కలుగుతుందని తెలిపారు. అందుకనుగుణంగా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.


**IE(I)–ENGINEERING STAFF COLLEGE OF INDIA**
Gachi Bowli, Hyderabad – 500 032
ESCI IEI
**SHORT TENDER NOTICE (3rd Call)**

Sealed tenders are invited from registered Contractors for the following works of Kautilya Building in its campus:

1. Manufacture, supply & delivery of plywood class room tables and teak wood class room chairs for class rooms of 1st and 2nd floors in Koutilya Building, ESCI Campus, Gachibowli, Hyderabad.
2. Providing Painting to new walls with 2 coats of acrylic emulsion paint interior grade having VOC for internal walls of 1st & 2nd floors of Kautilya Building.
3. Procurement of sanitary & water supply fixtures for 1st and 2nd floors of Koutilya Building, ESCI Campus, Gachibowli, Hyderabad.

**Last Date to Submit Tenders is 15-01-2025 @ 03.00 PM**
For more details visit our website: **www.escihyd.org**

Place: Hyderabad Sd/-
Date: 06-01-2025 Chief Projects Coordinator, ESCI



**THE GENERAL INSURANCE EMPLOYEES' COOPERATIVE CREDIT SOCIETY LIMITED**
(Regd. No. TA-1250)
Flat No.312, 3rd Floor, Sadguru Complex, Basheerbagh, Hyderabad - 500 063. Phone : 040 - 2323 3767

**ELECTION NOTICE**

Election to the post of (7) Managing Committee members of the Society to be held on 24.01.2025 at Hyderabad

| | | | |
|---|---|---|---|
| 1 | Nomination Filing | 10.01.2025 16.01.2025 17.01.2025 | at The Seat of Society |
| 2 | Scrutiny of Nominations | 18.01.2025 | at The Seat of Society |
| 3 | Withdrawal of Nominations | 19.01.2025 | at The Seat of Society |
| 4 | Date of Election | 24.01.2025 | Telangana State Co-operative Union, Gunfoundry, Beside Nizam College, Hyderabad. |

For further details contact the under signed.
B. Narsimhulu
Asst.Registrar / Election Officer
Date: 06.01.2025 Mobile: 9949185401



**BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL-I, 3rd FLOOR, TRIVENI COMPLEX, ABIDS, HYDERABAD**

S.A. No. 29 OF 2024

Between:
M. Rajshekar
S/o Late M. Janardhan Rao,
Aged about 57 years, Gender: Male
133, Srila Heights, East Marredpally,
Secunderabad-500026
Legal heir of Late Smt. M. Lalitha Bai ...Applicant

And
1). The Cosmos Co-Op Bank Ltd,
3-5-798, Prathima Schalass, Street No.8,
Hyderguda, King Koti, Hyderabad-500029
Rep by its Authorized Officer
2). M/s. Hari Shankar Paper Products Pvt Ltd Rep. by Mr.Shiv Shankar Taparia, Director Plot No.409, Sai Kripa Market, Mahboob Mansion, Malakpet, Hyderabad-500036. ...Respondents

**NOTICE**

To,
M/s. Hari Shankar Paper Products Pvt Ltd Rep. by Mr.Shiv Shankar Taparia, Director Plot No.409, Sai Kripa Market, Mahboob Mansion, Malakpet, Hyderabad-500036.

Take notice that the Applicant herein has filed the above SA challenging the measures initiated by the Respondent No.1 Bank under the SARFAESI Act., and Rules 2002. After hearing the submission made by the counsel for the Applicant, the Hon'ble Tribunal was pleased to directed to the Applicant to take notice on Respondent No.2 through the paper publication and post the matter on 28-01-2025 for their appearance at 11.00A.M., before the Debts Recovery Tribunal-I at 3rd Floor, Triveni Complex, Abids, Hyderabad, either in person or through an advocate or authorized agent to show cause as to why the relief prayed for should not be granted.

Take notice that in case of default the application will be heard and determined your absence.

B. Sreenivasa Reddy
Advocate
Counsel for the Applicants
Date: 07-01-2025
Place: Hyderabad



**SAMSRITA LABS LIMITED**
(Formerly Known as DR Habeebullah Life Sciences Limited)
Regd. Office: 6-3-354/13/B2, Flat No.B2, Suryateja Apartments, Hindinagar, Punjagutta, Hyderabad-500082, Telangana State, India Contact No. 9490424639 II E-mail id: investorrelations@drhlsl.com, pcproductsindia@gmail.com
CIN No : L85110TG1996PLC099198 II Website : www.drhlsl.com

**31 డిసెంబర్, 2024తో ముగిసిన 3వ త్రైమాసికం మరియు 9 నెలల కాలానికి ఆర్థిక ఫలితాల యొక్క సారాంశం**

| వివరాలు | ముగిసిన 3 నెలలకు 31.12.2024 | గత సం॥లో ముగిసిన సంబంధిత 3 నెలలకు 31.12.2023 | ముగిసిన ప్రీసిడింగ్ 3 నెలలకు 30.09.2024 | ముగిసిన 9 నెలల ప్రస్తుత కాలవ్యవధి కొరకు 31.12.2024 | ముగిసిన 9 నెలల గత కాలవ్యవధి కొరకు 31.12.2023 | ముగిసిన గత సంవత్సరం 31.03.2024 |
|---|---|---|---|---|---|---|
| | ఆడిట్‌చేయనివి | ఆడిట్‌చేయనివి | ఆడిట్‌చేయనివి | ఆడిట్‌చేయనివి | ఆడిట్‌చేయనివి | ఆడిట్‌చేసినవి |
| ఆపరేషన్ల నుండి మొత్తం ఆదాయం (నికర) | - | - | - | - | - | - |
| కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపు మరియు/లేదా అసాధారణ ఐటంలకు ముందు) | (4.05) | (4.55) | (4.48) | (17.25) | (18.00) | (24.99) |
| పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపు మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత) | (4.05) | (4.55) | (4.48) | (17.25) | (18.00) | (24.99) |
| పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపు మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత) | (4.05) | (4.55) | (4.48) | (17.25) | (18.00) | (24.99) |
| కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు (కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత) | (4.05) | (4.55) | (4.48) | (17.25) | (18.00) | (24.99) |
| ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ రూ.10/-చొప్పున) | 1,480.87 | 1,480.87 | 1,480.87 | 1,480.87 | 1,480.87 | 1,480.87 |
| వాటా ఒక్కింటికి రాబడి (కొనసాగుతున్న మరియు నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు) (రూ.10/-చొప్పున) | | | | | | |
| బేసిక్: | (0.03) | (0.03) | (0.03) | (0.12) | (0.12) | (0.17) |
| డైల్యూటెడ్: | (0.03) | (0.03) | (0.03) | (0.12) | (0.12) | (0.17) |

ముఖ్యాంశాలు:
1) 31 డిసెంబర్, 2024తో ముగిసిన 3వ త్రైమాసికం మరియు 9 నెలల కాలానికి సంబంధించి పైన పేర్కొన్న ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాలు చట్టబద్ధమైన ఆడిటర్లచే పరిమిత సమీక్షకు లోబడి ఉన్నాయి, మరియు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు సోమవారం, 6, జనవరి, 2025న నిర్వహించబడిన వారి సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ద్వారా ఆమోదించబడినవి.
2) కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 133 క్రింద మరియు భారతదేశంలో సాధారణంగా ఆమోదించిన ఇతర అకౌంటింగ్ విధానాలు మరియు సెబీ (ఎల్ఓడిఆర్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 నియమాలను అనుసరించి నిర్దేశించిన ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్ (ఐఎన్‌డి ఏఎస్) అనుసరించి ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాలు సిద్ధం చేయబడినవి.
3) కంపెనీ ఒకే ఒక రిపోర్టబుల్ సెగ్మెంట్ అనగా హెల్త్ కేర్ సెక్టార్‌ను నిర్వహిస్తున్నది. కావున, సెగ్మెంట్ సమాచారంపై వేరుగా డిస్‌క్లోజర్ అవసరం లేదు.
4) పోల్చడం నిమిత్తం అవసరమైనచోట సంబంధిత కిందటి త్రైమాసికాలు/ఏడాది యొక్క అంకెలు రీ-గ్రూప్/ రీ-అరెంజ్ చేయబడినవి

For SAMSRITA LABS LIMITED
సం/-
కె. కృష్ణం రాజు
ఎగ్జిక్యూటివ్ చైర్మన్ (DIN 00874650)
ప్రదేశం: హైదరాబాద్
తేది: 06-01-2025



**ఫామ్-ఎ**
**బహిరంగ ప్రకటన**
(ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్సీ బోర్డు ఆఫ్ ఇండియా (వాలంటరీ లిక్విడేషన్ ప్రాసెస్) రెగ్యులేషన్స్, 2017లోని రెగ్యులేషన్ 14 ప్రకారం)
ఎస్ఆర్‌జె పాలి ఫిల్మ్స్ ప్రయివేట్ లిమిటెడ్ యొక్క స్టేక్ హెూల్డర్ల శ్రద్ధ వహించడం కోసం

| | | |
|---|---|---|
| 1. | కార్పొరేట్ వ్యక్తి పేరు | ఎస్ఆర్‌జె పాలి ఫిల్మ్స్ ప్రయివేట్ లిమిటెడ్ |
| 2. | కార్పొరేట్ వ్యక్తి ఇన్‌కార్పొరేషన్ జరిగిన తేది | 18/11/1998 |
| 3. | కార్పొరేట్ వ్యక్తి వ్యవస్థాపన జరిగిన/ రిజిస్టర్ అయిన అధికారి | రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్, హైదరాబాద్ |
| 4. | కార్పొరేట్ ఐడెంటిటీ నెం./ కార్పొరేట్ వ్యక్తి యొక్క లిమిటెడ్ లయబిలిటీ ఐడెంటీ నెం. | U24134TG1998PTC030524 |
| 5. | కార్పొరేట్ వ్యక్తి యొక్క రిజిస్టర్డ్ కార్యాలయం చిరునామా | నెం.8-1-293/ఎ/1/ఎ, జిఎంఆర్ వైట్ లోటస్, ఫ్లాట్ నెం.బి-102, షేక్‌పేట్, టోలిచౌకి, హైదరాబాద్, గోల్కొండ, తెలంగాణ, ఇండియా,500008. |
| 6. | కార్పొరేట్ వ్యక్తి యొక్క లిక్విడేషన్ ప్రారంభ తేది | 06/01/2025 |
| 7. | లిక్విడేటర్ యొక్క పేరు, కార్యాలయం చిరునామా, ఇ-మెయిల్ అడ్రస్, టెలిఫోన్ నెంబర్ మరియు రిజిస్ట్రేషన్ నెంబర్ | బీనా నాయర్ చిరునామా: ఫ్లాట్ నెం.1305, శ్రీ ఆదిత్య ఎథినా,ఓయూ కాలనీ, షేక్‌పేట్, హైదరాబాద్-500008. ఇ-మెయిల్ ఐడి: beenaanayar@gmail.com మొబైల్ నెంబర్: 9849986881 ఐపి రిజిస్టర్డ్ నెం. IBBI/IPA-002/IP-N00463/2017-18/11335 ఎఎఫ్ఎ చెల్లుబాటు తేది: 31-12-2025 |
| 8. | క్లెయిమ్‌ల సమర్పణ కోసం చివరి తేది | 07/02/2025 |

ఇందుమూలంగా ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా ఎస్ఆర్‌జె పాలి ఫిల్మ్స్ ప్రయివేట్ లిమిటెడ్ యొక్క వాలంటరీ లిక్విడేషన్ 06,జనవరి,2025 నుంచి ప్రారంభమైనది.
ఎస్ఆర్‌జె పాలి ఫిల్మ్స్ ప్రయివేట్ లిమిటెడ్ యొక్క స్టేక్‌హోల్డర్లకు ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా క్లెయిమ్స్ కోసం ఆధారాలను 07-02-2025 రోజున లేదా అంతకంటేముందుగా క్రమ సంఖ్య 7లో చూపబడిన లిక్విడేటర్ యొక్క చిరునామాలో సమర్పించాలి.
ఫైనాన్షియల్ క్రెడిటార్లంతా వారి యొక్క క్లెయిమ్‌ల యొక్క ఆధారాలను ఎలక్ట్రానిక్ మాధ్యమం ద్వారా మాత్రమే సమర్పించాలి. మిగతా స్టేక్ హోల్డర్లంతా క్లెయిమ్‌ల యొక్క ఆధారాలను వ్యక్తిగతంగా, పోస్ట్ ద్వారా లేదా ఎలక్ట్రానిక్ మాధ్యమం ద్వారా పంపించవచ్చును.
తప్పుడు పత్రాలతో క్లెయిమ్స్‌ను పొందాలని భావించేవారికి మరియు తప్పుడు ధ్రువీకరణ పత్రాలను సమర్పించిన వారికి జరిమానా విధించబడును.
తేది: 06-01-2025 సం/-
ప్రదేశం:హైదరాబాద్ బీనా నాయర్ (లిక్విడేటర్)



**ఓరిక్స్ లీజింగ్ & ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్**
ORIX
(గతంలో ఓఏఐఎస్ ఆటో ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్‌గా తెలిసినది)
(ఓరిక్స్ ఆటో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సర్వీసెస్ లిమిటెడ్ యొక్క సబ్సిడరీ)
రిజిష్టర్డ్ ఆఫీసు: ప్లాట్ నెం.94, మరోల్ కో-ఆపరేటివ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్, అంధేరి-కుర్లా రోడ్, అంధేరి (ఇ), ముంబయి-400059.,
Tel.: + 91 22 2859 5093 / 6707 0100 | Fax: +91 22 2852 8549
Email: info@orixindia.com | www.orixindia.com | CIN: U74900MH2006PLC163937

**స్వాధీనతా ప్రకటన**
(సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(1) ప్రకారం)

ఏదైతే, క్రింది సంతకందారుడు ఓరిక్స్ లీజింగ్ & ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదవగల సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ, సదరు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న బాకీ మొత్తాన్ని అనగా రూ.2,30,61,145/- (రూపాయలు రెండు కోట్ల, ముప్పై లక్షల, అరవై ఒక్క వేల, ఒక వంద నలభై ఐదు మాత్రమే) తోపాటు డిమాండ్ నోటీసు తేదీ నుంచి చెల్లింపు/రియలైజేషన్ తేదీ వరకు తదుపరి వడ్డీ మరియు ఇతర చార్జీలతో చెల్లించమని రుణగ్రహీత/ సహ-రుణగ్రహీతలు/తనఖాపెట్టినవారైన ఎస్.ఎం. సోమశేఖర్, ఎం. శ్రీదేవి శ్రీరాముల & నేహాశ్రీ శ్రీరాముల., వారిని కోరుతూ తేది: 02.11.2023న నోటీసు జారీచేయడమైనది.

1. రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలలకు సదరు నోటీసు అందినప్పటికీ బకాయి ఉన్న మొత్తంతోపాటు తదుపరి వడ్డీ మరియు ఇతర చార్జీలతో తిరిగి చెల్లించుటలో విఫలమయ్యారు. ఇందుమూలంగా ప్రత్యేకంగా రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు సదరు రూల్స్ యొక్క రూల్ 9తో చదవగల సెక్షన్ 13(4) క్రింద అతడు/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ వివరించిన ఆస్తిని 03.01.2025న భౌతిక స్వాధీనంలోకి తీసుకోవడమైనది.

2. ప్రధానంగా రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమేమనగా, ఆస్తితో ఏవిధమైన లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలను జరపదలచిన వారు ఓరిక్స్ లీజింగ్ & ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్ యొక్క ఛార్జ్‌కు లోబడి ఉంటుంది.,రూ.2,30,61,145/- (రూపాయలు రెండు కోట్ల, ముప్పై లక్షల, అరవై ఒక్క వేల, ఒక వంద నలభై ఐదు మాత్రమే) తోపాటు దానిపై భవిష్య వడ్డీ మరియు ఇతర ఛార్జీలను కలుపుకొని డిమాండ్ నోటీసు తేదీ నుంచి బకాయి చెల్లింపు / రియలైజేషన్ నాటికి లెక్కించి చెల్లించవలెను.

**ఆస్తి యొక్క వివరణ**

ఫ్లాట్ నెం.103 యొక్క మొత్తం మరియు భాగం, బిల్ట్-అప్ ఏరియా 1045 చ.అ.లు(కామన్ ఏరియాతో కలిపి)తోపాటు, అవిభాజ్య భూమిలో వాటా 28 చ. గజాలు లేదా 23.40 చ.మీటర్లు, ప్లాట్ నెం.158 పైన నిర్మించినది, సర్వే నెం.19 & 20, "స్వస్తిక్ టవర్స్" వద్ద ఉన్నది, మోతీనగర్, బబ్బుగూడ గ్రామం, మూసాపేట గ్రామపంచాయతీ, బాలానగర్ మండలం, కూకట్‌పల్లి మున్సిపాలిటీ, ఆర్.ఆర్.జిల్లా., మరియు సరిహద్దులు ఈ విధంగా:- ఉత్తరం: ఫ్లాట్ నెం.104, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: కారిడార్, పడమర: ఓపెన్ టు స్కై.

తేది : 03.01.2025 మీ విశ్వాసపాత్రులు,
ప్రదేశం: హైదరాబాద్ అధీకృత అధికారి
ఓరిక్స్ లీజింగ్ & ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్.



TATA
**టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**
రిజిష్టర్డు చిరునామా: 11వ అంతస్తు, టవర్ ఏ, పెనిన్సులా బిజినెస్ పార్క్, గణపత్‌రావు కదం మార్గ్, లోయర్ ప్యారెల్, ముంబయి-400013.
బ్రాంచ్ చిరునామా: టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్ నెం.54-15-4ఏ/1, 5వ అంతస్తు, ఆర్‌కె గ్యాలరియా, శ్రీనివాస్ బ్యాంక్ కాలనీ, సర్వీస్ రోడ్, స్వీట్ మ్యాజిక్ దగ్గర, ఎస్‌బిఐ బిల్డింగ్, విజయవాడ-520008

**స్థిరాస్తి అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన**
(ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 9(1)తో పాటు చదవదగిన రూల్ 8(6) క్రింద)

ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(6)తో పాటుగా రూల్ 9(1) యొక్క నియమాలతో చదువబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం ద్వారా అమ్మకపు ప్రకటన.

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకించి దిగువ రుణగ్రహీత మరియు/ సహ-రుణగ్రహీత, లేదా వారి చట్టబద్ధ వారసులు/ ప్రతినిధులు (రుణగ్రహీత)లకు ప్రకటన ఇవ్వడమేమనగా, టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (TCHFL)కు తాకట్టుపెట్టబడిన దిగువ వివరించిన స్థిరాస్తిని టిసిహెచ్ఎఫ్ఎల్ యొక్క అధీకృత అధికారిచే స్వాధీనం చేసుకోబడినది, అది దిగువ పేర్కొనబడిన రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీతల నుండి బాకీపడిన బకాయిల రికవరీ కొరకు "ఎక్కడ ఉన్నది & అది అక్కడ అలాగే" మరియు "ఉన్నది ఉన్నట్టుగా" మరియు "ఎలాంటి రీకోర్స్ లేకుండా" 10-02-2025 తేదీన విక్రయించబడుతుంది. రిజర్వు ధర మరియు ధరావత్తు దిగువ పేర్కొనబడినవి. ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, అమ్మకంలో ఏవేని వాయిదాలు/నిలిపివేయుటలో ఏవేని గైర్హాజరులో, సదరు సెక్యూర్డ్ అసెట్/ఆస్తిని ఇ-వేలం ద్వారా సదరు 10-02-2025న మ.2.00గం.లకు విక్రయించబడుతుంది. బ్రాంచ్ చిరునామా:టాటాక్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్ నెం.54- 15-4ఏ/1, 5వ అంతస్తు, ఆర్‌కె గ్యాలరియా, శ్రీనివాస్ బ్యాంక్ కాలనీ, సర్వీస్ రోడ్, స్వీట్ మ్యాజిక్ దగ్గర, ఎస్‌బిఐ బిల్డింగ్, విజయవాడ-520008 వద్ద ఇ-వేలంలో పాల్గొనుట కొరకు ధరావత్తు డిమాండ్ డ్రాఫ్ట్ కలిగియున్న సీల్డు ఎన్వలప్‌ను 08-02-2025న సా.5.00గం.ల వరకు లేదా ముందుగా టిసిహెచ్ఎఫ్ఎల్ యొక్క అధీకృత అధికారికి దాఖలు చేయబడాలి. సెక్యూర్డ్ అసెట్/స్థిరాస్తి అమ్మకం అనునది "ఎక్కడ ఉన్నది అది అక్కడ షరతుపై" జరుపబడుతుంది, సంక్షిప్త వివరాలు దిగువ పేర్కొనబడినవి.

| క్ర. సం. | రుణ ఖాతా నెం. | రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/చట్టబద్ధ వారసులు/ చట్టబద్ధ ప్రతినిధి/ హామీదారుల పేరు | డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం | రిజర్వు ధర | ధరావత్తు | స్వాధీనతా రకం | తేది:28-12-2024 నాటికి బకాయి ఉన్న మొత్తం |
|---|---|---|---|---|---|---|---|
| 1. | TCHHL0453000100162338, TCHIN0453000100171215 & TCHHF0453000100177567 | శ్రీ తస్నీరు అనిల్ కుమార్ శ్రీమతి తస్నీరు కవిత | లోన్ అకౌంట్ నెం TCHHL0453000100162338 ద్వారా తమరు బకాయి ఉన్న మొత్తం రూ.33,96,502/- లోన్ అకౌంట్ నెంబర్ TCHIN0453000100171215 ద్వారా తమరు బకాయి ఉన్న మొత్తం రూ.1,33,811/- లోన్ అకౌంట్ నెం TCHHF0453000100177567 ద్వారా తమరు బకాయి ఉన్న మొత్తం రూ.25,67,402/- మొత్తం కలుపుకొని బకాయి ఉన్న మొత్తం రూ.60,97,715/- & 21-09-2023 | రూ. 56,00,000/- (రూపాయలు యాభై ఆరు లక్షలు మాత్రమే) | రూ. 5,60,000/- (రూపాయలు ఐదు లక్షల అరవై వేలు మాత్రమే) | భౌతికంగా | అగ్రిమెంట్ నెం. TCHHF0453000100177567 ద్వారా తమరు బకాయి ఉన్న మొత్తం రూ.30,05,758/- అగ్రిమెంట్ నెం. TCHIN0453000100171215 ద్వారా తమరు బకాయి ఉన్న మొత్తం రూ.1,72,191/- అగ్రిమెంట్ నెం.TCHHL0453000100162338 ద్వారా తమరు బకాయి ఉన్న మొత్తం రూ.39,82,233/- మొత్తం కలుపుకొని బకాయి ఉన్న మొత్తం రూ.71,60,182/- |

స్థిరాస్తి యొక్క వివరాలు: ఆస్తికి సంబంధించి ప్లాట్ నెం.97లోని నివాసం (గ్రౌండ్ ఫ్లోర్+1), విస్తీర్ణం 100 చ.గ. లేదా 83.6చ.మీ. గ్రౌండ్ ఫ్లోర్ యొక్క ప్లింత్ ఏరియా 601చ.అ. మరియు మొదటి అంతస్తు యొక్క ప్లింత్ ఏరియా 601చ.అ. (మొత్తం ప్లింత్ ఏరియా 1202 చ.అ.) సర్వే నెంబర్లు 400,401 మరియు 402, తొర్రూర్ గ్రామం, అబ్దుల్లాపూర్‌మెట్ రెవెన్యూ మండలం, రంగారెడ్డి జిల్లా, తుర్కయాంజాల్ మున్సిపాలిటీ, రిజిస్ట్రేషన్ సబ్-జిల్లా, వనస్థలిపురం, సదరు ఆస్తి తస్నీరు అనిల్ కుమార్ పేరిట రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.4103/2021పై ఉన్నది. హద్దులు: తూర్పు: ప్లాట్ నెం.97 తూర్పు భాగం, పడమర: ప్లాట్ నెం.98, ఉత్తరం: ప్లాట్ నెం.90, దక్షిణం: 25 అడుగుల వెడల్పు రోడ్డు.

వేలం వద్ద సర్వజనులను వ్యక్తిగతంగా వారి బిడ్(లు) దాఖలుచేయవలసిందిగా కోరబడుచున్నది. ఈ అమ్మకంతో సంబంధించి విధులను నిర్వహించుటకు వేరే ఏ అధికారి లేదా ఇతర వ్యక్తి లేరు, అయితే, నేరుగా లేదా నేరుగా కాకుండా స్థిరాస్తి అమ్మకంలో ఏవేని ఆసక్తి ఉన్న హాజరవచ్చును.
ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లో నిర్దేశించిన నియమాలు మరియు దిగువ తదుపరి షరతుల ప్రాతిపదికన అమ్మకం ఉంటుంది: గమనిక: ఆస్తుల యొక్క ఇ-వేలం అనునది 10.02.2025న మ.2.00గం.ల నుండి మ.3.00గం.ల మధ్య ప్రతి 5నిమిషాల పరిమిత పొడిగింపుతో పోర్టల్: http://bankauctions.in/ ద్వారా చేపట్టబడును.

నియమనిబంధనలు:
1) ఇందు దిగువ షెడ్యూలులో ప్రత్యేకించి సూచించినవి క్రింది సంతకందారు యొక్క సమాచారం మేరకు ఉంది, కాని ఈ ప్రకటనలో ఏవేని లోపాలు, తప్పులకు క్రింది సంతకందారు బాధ్యులు కారు. బిడ్ మొత్తంలో ఏవేని వివాదం ఏర్పడిన సందర్భంలో లేదా చిద్దరుదారుగా, సెక్యూర్డ్ క్రెడిటర్ నిర్ణయం ప్రాతిపదికన మరొకసారి స్థిరాస్తి వేలం పెట్టబడుతుంది.
2) స్థిరాస్తిని రిజర్వు ధరకు తక్కువకు విక్రయించబడదు.
3) బిడ్ పెంపుదల మొత్తం: రూ.10,000/- ( రూపాయలు పది వేలు మాత్రమే).
4) ఆస్తి కొనుగోలు కొరకు దాఖలుచేయబడిన బిడ్స్‌అన్నీ "టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున బ్రాంచ్ చిరునామా వద్ద చెల్లుబాటు అయ్యేట్లుగా డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో పై పేర్కొన్నట్లుగా ధరావత్తు కలిగియుండవలెను. వేలం తరువాత గెలుపొందని బిడ్డరుదారులకు డిమాండ్ డ్రాఫ్టులు తిరిగి ఇచ్చి వేయబడుతాయి. నెఫ్ట్/ఆర్‌టిజిఎస్/ఐఎంపిఎస్ ద్వారా ఇఎండి చెల్లింపునకు సంబంధించి దయచేసి అధీకృత అధికారిని సంప్రదించాలి.
5) సఫలీకృత బిడ్డరుదారును గెలుపొందిన బిడ్డరుదారుగా ప్రకటించబడును మరియు బిడ్‌కు చట్టబద్ధంగా అర్హుడైనాడని అతన్ని/ఆమెకు సమకూర్చ బడుతుంది మరియు బిడ్ మొత్తం రిజర్వు ధరకు తక్కువగా లేదని సమకూర్చబడుతుంది. ఇది అధీకృత అధికారి నిర్ణయం మేరకు ఆఫర్ ధరే స్పష్టతలేనట్లు భావించబడి రద్దు చేయబడుతుంది.
6) కారణాలకు రికార్డు చేయబడిన, అధీకృత అధికారి నిర్ణయం మేరకు అమ్మకం నిలిపి వేయబడుతుంది/ వాయిదా వేయబడుతుంది.
7) ముందస్తు అనుమతితో స్థిరాస్తి పరిశీలించుట 03.02.2025న ఉ.11.00గం.ల నుండి సా.5.00గం.ల మధ్య చేయవచ్చును.
8) గెలుపొందిన బిడ్డరుగా ప్రకటించబడిన వ్యక్తి, ప్రకటించబడిన తరువాత వెంటనే 24 గంటల్లోగా అధీకృత అధికారికి కొనుగోలుచేసిన సొమ్ము/ బిడ్ మొత్తానికి ఇరువై-ఐదు శాతం డిపాజిట్ చేయవలసి ఉంటుంది మరియు అట్టి డిపాజిట్ చేయుటలో విఫలం చెందినట్లైతే, తాజా వేలం/ ప్రైవేట్ ట్రీటీ ద్వారా అమ్మకం పెట్టుటకు ఆస్తి అప్పచేయబడుతుంది.
9) పై విధంగా ప్రారంభ డిపాజిట్ చేసిన, కొనుగోలు చేసిన మొత్తాలు యొక్క మిగతా మొత్తాలను ఆస్తి అమ్మకం ఆమోదించబడిన తేదికి ముందు 15వ రోజున లేదా ముందుగా అధీకృత అధికారికి కొనుగోలుదారుచే చెల్లించవలసి ఉంటుంది లేదా 15వ రోజున ఆదివారం లేదా ఇతర సెలవుదినమైనచో, 15వ రోజున తరువాత మొదటి ఆఫీసు దినమున చెల్లించవలసి ఉంటుంది.
10) పైన పేర్కొన్న కాలవ్యవధిలోగా ఏవేని చెల్లింపులు చేయుటలో డిఫాల్టుచెందిన సందర్భంలో, ఆస్తిని తాజా వేలం/ప్రైవేట్ ట్రీటీ అమ్మకంకు పెట్టబడును. ధరావత్తుతోపాటు డిపాజిట్‌చేసిన మొత్తాలను టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌చే జప్తు చేయబడుతుంది మరియు డిఫాల్టు చెందిన కొనుగోలుదారు ఆస్తికి అన్ని క్లెయింలు పోగొట్టుకుందురు.
11) ఆస్తికి సంబంధించి టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు తెలిసిన ఏవేని రుణభారాల వివరాలు: నిల్. ఆస్తికి పంపబడిన ఏవేని క్లెయింలను మరియు దీని స్వభావం పైఏవేని ఇతర తెలిసిన వివరాలు & విలువ: పై టేబుల్ ప్రకారం, ఆస్తిపన్ను, ఎలక్ట్రిసిటీ బకాయిల చట్టబద్ధమైన బాకీలతోసహా ఆస్తిపైగల రుణభారాల గురించి ఆసక్తిగల బిడ్డరుదారు స్వంతగా స్వతంత్రంగా విచారణ చేసుకోవాలి.
12) ఇ-వేలంపై ఆన్‌లైన్ శిక్షణకు విధానం కొరకు లేదా ఏవేని ఇతర వివరాలకు నిర్ణీత బిడ్డరుదారులు వీరిని సంప్రదించవచ్చు: సర్వీస్ ప్రొవైడర్, మెసర్స్ 4క్లోజర్, బ్లాక్ నెం.605ఎ, 6వ అంతస్తు, మైత్రివనం కమర్షియల్ కాంప్లెక్స్, అమీర్‌పేట్, హైదరాబాద్-500038. ఇ-మెయిల్: info@bankauctions.in లేదా మనీష్ బన్సాల్, ఇ-మెయిల్ ఐడి:Manish.Bansal@tatacapital.com, అధీకృత అధికారి మొబైల్ నెంబర్: 8588983696. దయచేసి తమరి యొక్క సందేహాలను వాట్సాప్ నెంబర్ 9999078669 వద్ద సంప్రదించగలరు.
13) అత్యధిక ప్రకటించిన బిడ్ మొత్తంలో అత్యధిక బిడ్డరుదారుచే 1% టిడిఎస్ చెల్లించాలి. అవసరమైన చెల్లింపును యజమాని/ రుణగ్రహీతల పాన్‌లో అత్యధిక బిడ్డరుచే డిపాజిట్‌చేయాలి మరియు చలాన్ కాపీని మా కంపెనీకి సమర్పించాలి.
14) పై పేర్కొన్న వివరాలకు దయచేసి సెక్యూర్డ్ క్రెడిటర్ వెబ్‌సైట్: http://surl.li/ezrlis లో ఇవ్వబడిన దిగువ లింకును పరిశీలించవచ్చును.
15) దయచేసి లింక్: https://www.tatacapital.com/property-disposal.htmlను కూడా దర్శించండి.
దయచేసి గమనించండి: ఈ ఆస్తి అమ్మకం/ వేలం కొరకు పేర్కొన్న వేలం పార్టనర్ కాకుండా ఎవరైనా బ్రోకర్/ ఏజెంట్‌ను టిసిహెచ్ఎఫ్ఎల్ నియమించలేదు. ఈ విషయంలో అన్ని ప్రశ్నలు& విచారణకు క్రింది సంతకందారు లేదా అధీకృత అధికారిని మాత్రమే ఆసక్తిగల పార్టీలు సంప్రదించాలి.

ప్రదేశం: తెలంగాణ సం/- అధీకృత అధికారి,
తేది:07-01-2025 టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

# గోబెల్స్ మనవళ్లు!

## అబద్ధాల పుట్టలు

నోరు తెరిస్తే అన్నీ అసత్యాలే

గోబెల్స్‌నే మించిన బీజేపీ, ఆర్ఎస్ఎస్

అధికారం కోసం వాస్తవాల వక్రీకరణ, దుష్ప్రచారం

అబద్ధాలు చెప్పడంలో, దుష్ప్రచారం చేయడంలో ఆర్ఎస్ఎస్, బీజేపీలు గోబెల్స్‌ను మించిపోయాయి. రాజకీయ అధికారం కోసం వాస్తవాలను వ్యూహాత్మకంగా వక్రీకరించడం, తప్పుడు సమాచారాన్ని చేరవేయడం సంఘ్ పరివార్ సంస్థలకు అలవాటుగా మారింది. అవాస్తవాన్ని నిజంగా నమ్మించడంలో గోబెల్స్‌ది అందెవేసిన చేయి. "పెద్ద అబద్ధం చెప్పు...దానినే పదేపదే చెబుతూ ఉండు...అప్పుడు అది నిజమై పోతుంది" అన్నది గోబెల్స్ సిద్ధాంతం. హిందూత్వ సిద్ధాంతాన్ని ప్రచారం చేస్తున్న నేటి తరం నాయకులను గోబెల్స్ మనుమలుగా చెప్పుకోవచ్చు. అబద్ధాల వారసత్వాన్ని ముందుకు తీసుకుపోవడంలో వీరందరూ సుప్రసిద్ధులు. గోబెల్స్‌ను తలపిస్తున్న సంఘ్ పరివార్ నేతల వ్యవహార శైలిపై పీఐఎల్ మాజీ సీఈఓ, ఐఐటీ ఖరగ్‌పూర్ ప్రొఫెసర్, రచయిత, పౌర హక్కుల కార్యకర్త ఆనంద్ తెల్తుంబ్డే అందిస్తున్న విశ్లేషణాత్మక కథనం...


### రైతుల ఆదాయం ఎక్కడ వేసిన గొంగళి అక్కడి చందమే



2022 నాటికి రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని బీజేపీ ప్రభుత్వం తెలిపింది. కానీ జరిగిందేమిటి? రైతుల ఆదాయం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అనే తీరున ఉంది. వ్యవసాయ రంగంలో ఆందోళనలు, నిరసనలు నిత్యకృత్యమయ్యాయి. ఇతర దేశాలతో పోలిస్తే కోవిడ్ సమయంలో మంచి పనితీరు కనబరిచామని ప్రభుత్వం వాదించింది. కానీ రెండో వేవ్‌లో వ్యవస్థలో అనేక వైఫల్యాలు కన్పించాయి. ఆక్సిజన్ కొరత, బాధితులతో కిక్కిరిసిన ఆస్పత్రులు దీనికి నిదర్శనం. ఇక పౌరసత్వ సవరణ చట్టం వివక్షాపూరితం కాదని, అది ఏ మతాన్నీ లక్ష్యంగా చేసుకోలేదని ప్రభుత్వం పచ్చి అబద్ధం చెప్పింది. అయితే అది ముస్లింలపై వివక్ష చూపుతోందని విమర్శకులు, న్యాయ నిపుణులు అభిప్రాయపడ్డారు. ఆర్టికల్ 370 రద్దుతో జమ్మూకాశ్మీర్‌లో శాంతి, అభివృద్ధి సాధ్యపడ్డాయన్నది ప్రభుత్వ వాదన. కానీ అక్కడ ఎక్కడ చూసినా మానవ హక్కుల ఉల్లంఘనలు, రోజుల తరబడి ఇంటర్నెట్ సౌకర్యం నిలిపివేత చూస్తుంటే భిన్నమైన చిత్రం కన్పిస్తోంది.

అబద్ధాల పునాదులుగా...

న్యూఢిల్లీ : హిందూత్వ ఉద్యమ సైద్ధాంతిక పునాది అబద్ధాల పైనే నిర్మితమైంది. అసలు హిందువులు, హిందూత్వ అనే పదాలకే సంఘ్ పరివార్ తప్పుడు నిర్వచనాలు ఇచ్చింది. అఖండ భారత్ అనేది వారి మరో కట్టుకథ. చరిత్రను వక్రీకరించడం ఆర్ఎస్ఎస్, బీజేపీలకు వెన్నతో పెట్టిన విద్య. ముస్లిం పాలకులు...ముఖ్యంగా మొఘలులను ఆక్రమణదారులుగా చిత్రీకరించారు. అంతేకాక సావర్కర్‌ను ఓ గొప్ప జాతీయవాదిగా కొనియాడారు. సామ్రాజ్యవాద శక్తులకు ఆయన సహకరించిన విషయాన్ని, ప్రజల మధ్య ఐక్యతను మత ప్రాతిపదికన విభజించేందుకు ప్రయత్నించిన సంగతిని దాచిపెడతారు.



### పెద్ద నోట్ల రద్దుపై తప్పుడు ప్రచారం

మీడియాపై పూర్తి నియంత్రణ సాధించిన బీజేపీ...దాని ద్వారా తప్పుడు వార్తలను ప్రచారం చేస్తోంది. సోషల్ మీడియా వేదికలు, ఐటీ విభాగాలను ఉపయోగించుకుంటూ వక్రీకరించిన వీడియోలు, తప్పుడు వాదనలను ప్రచారంలో పెడుతోంది. రాజకీయ ప్రత్యర్థులు, మత మైనారిటీలను లక్ష్యంగా చేసుకొని విష ప్రచారం చేస్తోంది. బీజేపీ దుష్ప్రచారం ఇలా ఉంటే మోడీ ప్రభుత్వం గత పది సంవత్సరాల కాలంలో ఎన్నో అబద్ధాలు, తప్పుదోవ పట్టించే వాదనలతో ప్రజలను మభ్య పెడుతోంది. భారత్‌కు అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ హోదా లభించిందని ప్రభుత్వం ఘనంగా చెప్పుకుంది. పెద్ద నోట్ల రద్దుతో నల్లధనం వెలుగులోకి వచ్చిందని, ఉగ్రవాదం అంతరించిందని, ఆర్థిక వ్యవస్థలో డిజిటలీకరణ జరిగిందని సర్కారు చెబుతోంది. అయితే ఆర్‌బీఐ లెక్కల ప్రకారం రద్దు చేసిన 99 శాతం పెద్ద నోట్లు తిరిగి చెలామణిలోకి వచ్చాయి. ఉగ్రవాదం తగ్గిందని, ఆర్థిక ప్రయోజనాలు చేకూ రాయని చెప్పడానికి పెద్దగా ఆధారాలేవీ లేవు. పెద్ద నోట్ల రద్దు తర్వాత దేశంలో కరెన్సీ చెలామణి వేగంగా పెరిగింది.

### ప్రతిపక్షం ఉండకూడదట

ప్రభుత్వాన్ని ప్రశ్నించడమంటే దేశానికి ద్రోహం చేయడమేననే వాతావరణాన్ని బీజేపీ సృష్టించింది. హిందూ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయడం, ప్రతిపక్షం అనేదే లేకుండా చేయడం ఆ పార్టీ లక్ష్యం. ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్‌ను రాచరిక పార్టీ అని నిందిస్తోందే తప్ప బీజేపీ శ్రేణులలోని రాజకుటుంబాలను అక్కున చేర్చుకొని, వారిని అన్ని విధాలా అభివృద్ధి చేసిన విషయాన్ని విస్మరించింది. ప్రతిపక్షాలవి మైనారిటీలను బుజ్జగించే కార్యక్రమాలని విమర్శిస్తూ దేశ లౌకిక విధానాలు హిందూ మెజారిటీకి అన్యాయం చేస్తున్నాయని నమ్మించే ప్రయత్నం చేస్తోంది.

### అన్నీ గొప్పలే

జీఎస్టీ అనేది సరళీకరించిన పన్ను వ్యవస్థ అని ప్రభుత్వం అంటోంది. దాని అమలులో ఎదురవుతున్న ఇబ్బందులను, చిన్న చిన్న వ్యాపారాలపై పడుతున్న ప్రభావాన్ని అది పట్టించు కోవడం లేదు. జీఎస్టీ అమలు కారణంగా ఆర్థిక వ్యవస్థ ఎదురు దెబ్బలు తిన్నది. సమాఖ్య సంబంధాలపై ప్రతికూల ప్రభావం పడింది. ఇక పీఎం కిసాన్, స్వచ్ఛ భారత్, ఉజ్వల యోజన పథకాల అమలులో వైఫల్యాలను, వ్యత్యాసాలను గమనంలోకి తీసుకోలేదు. ఒక వైపు కుంభకోణాలు, క్రోనీ క్యాపిటలిజం, ఎన్నికల నిధుల వ్యవస్థను అనుమతిస్తూ మరోవైపు అవినీతిని అంతమొందించామని చెప్పుకోవడం హాస్యాస్పదమే అవుతుంది. రఫేల్ ఒప్పందం, ఎన్నికల బాండ్లు, ప్రయివేటు రంగానికి అనుకూలంగా వ్యవహరించడం వంటివి పారదర్శకతకు సంబంధించి అనేక ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. మేక్ ఇన్ ఇండియా ద్వారా తయారీ రంగానికి పునరుజ్జీవం కల్పించామని, ఉద్యోగాలు కల్పించామని మోడీ ప్రభుత్వం గొప్పలు చెప్పింది. కానీ వాస్తవంగా తయారీ రంగం స్తబ్దుగా ఉంది. ఉద్యోగాల కల్పన ఆందోళన కలిగిస్తోంది. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పించామని ప్రభుత్వం ఘనంగా చెప్పుకుంటుంటే నిరుద్యోగ రేట్లు పెరుగుతున్నాయని, వాటిలో కొన్ని గడచిన 45 సంవత్సరాల్లో గరిష్ఠ స్థాయిలో ఉన్నాయని వాస్తవాలు చెబుతున్నాయి.

### అదో ఎన్నికల జుమ్లా

తనది స్వచ్ఛమైన, విలువలకు కట్టుబడిన పార్టీగా బీజేపీ చెప్పుకుంది. అధికారాన్ని అప్పగిస్తే విదేశాల్లో ఉన్న నల్లధనాన్ని స్వదేశానికి రప్పిస్తానని, ప్రతి భారతీయుడి బ్యాంక్ ఖాతాలో పదిహేను లక్షల రూపాయలు డిపాజిట్ చేస్తానని నమ్మించింది. అయితే ఇది కేవలం ఎన్నికల జుమ్లా అని ఆ తర్వాత తేలింది. లక్షలాది ఉద్యోగాలు సృష్టిస్తానని కూడా బీజేపీ చెప్పింది. కానీ దేశంలో నిరుద్యోగం పెరుగుతోందని, ఉద్యోగ వృద్ధి తగినంతగా లేదని నివేదికలు, గణాంకాలు చెబుతున్నాయి.

### ముస్లింలు, మైనారిటీలపై...

దేశంలోని గిరిజన సమాజాలు (ఆదివాసీలు) వారసత్వంగా హిందూ సమాజంలోని భాగమేనని ఆర్ఎస్ఎస్, దాని అనుబంధ సంస్థలు ప్రచారం చేశాయి. తద్వారా వారికి ఉన్న గుర్తింపును, స్వతంత్ర ప్రతిపత్తిని నిరాకరించాయి. వనవాసి కల్యాణ్ ఆశ్రమాలను స్థాపించి గిరిజనులను హిందూ మతంలో చేర్చేందుకు ప్రయత్నించాయి. సంఘ్ పరివార్ శక్తులు ముస్లిం మైనారిటీలపై కూడా విషం చిమ్మాయి. దేశంలో అధికారాన్ని చేజిక్కించుకునేందుకు వారు ఎక్కువ మందిని వివాహం చేసుకుంటారని, ఎక్కువ మంది పిల్లల్ని కంటారని ప్రచారం చేశాయి. రామ జన్మభూమి-బాబ్రీ మసీదు వివాదాన్ని ఒక రాజకీయ అంశంగా మార్చాయి. ఆ ఉద్యమం వెనుక ఉన్న రాజకీయ ఉద్దేశాన్ని విస్మరించాయి.

### దేవాలయ నిధుల అవకతవకలపై ఆరోపణలు

అయోధ్యలోని రామమందిర నిర్మాణానికి వచ్చిన విరాళాలు పూర్తి పారదర్శకంగా ఉన్నాయని, వాటిని సరిగానే ఉపయోగించడం జరిగిందని ప్రభుత్వం చెబుతోంది. అయితే దేవాలయ నిధులకు సంబంధించిన భూ ఒప్పందాలు, ఆర్థిక అవకతవకలపై పలు ఆరోపణలు వస్తు న్నాయి. బీజేపీ, ఆర్ఎస్ఎస్ అనుబంధ ఐటీ విభాగాలు తప్పుడు ప్రచారం చేయడం లేదన్న వాదనలు తరచుగా వినిపిస్తున్నాయి. అయితే రాజకీయ ప్రత్యర్థులు, మైనారిటీ లను లక్ష్యంగా చేసుకొని దుష్ప్రచారం సాగిస్తున్నారని ఆల్ట్‌న్యూస్ వంటి నిజనిర్ధారణ సంస్థలు తేల్చి చెప్పాయి. లౌకికవాదాన్ని, మత స్వేచ్ఛను పరిరక్షిస్తానంటూ బీజేపీ ప్రభుత్వం హామీలు ఇస్తోంది. కానీ జరుగుతోంది మాత్రం అందుకు పూర్తి విరుద్ధం. విద్వేషపూరిత నేరాలు, మత హింస, రెచ్చగొట్టే ప్రసంగాలు వంటివి సర్వసాధారణమై పోయాయి. బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లు సాగిస్తున్న దుష్ప్రచారం ఆ సంస్థలకు ఇప్పటి వరకూ కొంత లాభం చేకూర్చి ఉండవచ్చు. కానీ ఇలాంటి మోసాలు చిరకాలం ప్రయోజనాన్ని అందించవు. ప్రాచీనమైన ముండక ఉపనిషత్తు చెప్పినట్లు ఎప్పటికైనా జయించేది సత్యమే.

# రాజ్యాంగ నిర్వీర్యానికి కేంద్రం కుట్ర

- కలగా ఆర్థిక సమానత్వం
- పాలకుల విధానాల వల్లే అసమానతల భారతదేశం

## రాజ్యాంగ రక్షణకు సంఘటిత పోరాటం:

'కేంద్ర ప్రభుత్వ విధానాలు-రాజ్యాంగం, రిజర్వేషన్లపై ప్రభావం' సెమినార్‌లో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వెస్లీ






నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన మోడీ.. తన పదేండ్ల పాలనలో రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేస్తూ సామాజిక న్యాయానికి తూట్లు పొడిచే విధానాలను అమలు చేస్తున్నారని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వెస్లీ అన్నారు. సోమవారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని కేవల్ కిషన్ భవన్‌లో "కేంద్ర ప్రభుత్వ విధానాలు-రాజ్యాంగం, రిజర్వేషన్లపై ప్రభావం" అనే అంశంపై అతిమేల మాణిక్ అధ్యక్షతన నిర్వహించిన సెమినార్‌కు ఆయన హాజరై మాట్లాడారు. దేశంలో ఆర్థిక సమానత్వం సాధించాల్సిన అవసరాన్ని అంబేద్కర్ నొక్కి చెబుతూ రాజ్యాంగంలో ఆర్టికల్ 46ను పొందుపర్చారన్నారు. ప్రపంచంలో అతిపెద్ద ధనిక దేశంగా భారత్ ఐదో స్థానంలో ఉందని, త్వరలోనే మూడో స్థానానికి చేరుకోబోతున్నామని మోడీ గొప్పలు చెబుతున్నారని, కానీ వాస్తవానికి దేశంలో మాత్రం అందుకు భిన్నంగా ఉందన్నారు. దేశంలో ఇప్పటికీ 30 శాతం జనాభాకు నిలువ నీడలేదన్నారు. ప్రపంచంలో పౌష్టికాహారం, రక్తహీనతతో బాధపడుతున్న వారిలో భారత్‌లోనే సగం మంది ఉన్నారని అన్నారు. దేశంలో 10 శాతంగా ఉన్న సంపన్నుల చేతుల్లో 57 శాతం సంపద పోగై ఉందని, 50 శాతంగా ఉన్న పేదల చేతుల్లో మాత్రం 11 శాతం సంపద మాత్రమే ఉందని తెలిపారు.

దేశ బడ్జెట్‌కు సరితూగేలా అదానీ ఆదాయం రూ.16 లక్షల కోట్లకు మించిపోగా, కోటాను కోట్ల భారతీయులు మాత్రం రెండు పూటలా తిండికి నోచని దుర్భర పరిస్థితుల్లో ఉన్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం సరళీకృత ఆర్థిక విధానాల్ని వేగంగా అమలు చేస్తూ ప్రభుత్వ రంగాల్ని ప్రయివేటీపరం చేస్తోందని విమర్శించారు.

సామాజిక శ్రేణుల పురోగతిని జీర్ణించుకోలేని బీజేపీ.. రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీసేలా మార్పులు చేర్పులకు పాల్పడుతూ మనుధర్మ శాస్త్రాన్ని తెచ్చిపెట్టాలని కుట్రలు చేస్తున్నదని విమర్శించారు. దేశంలో కార్మికులు కనీస వేతనాలకు నోచుకోవట్లేదని, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరలేకపోవడం, గ్రామీణ పేదలకు పని దొరుకుతుందన్న గ్యారంటీ లేకపోవడం, మహిళలు, దళితులు, గిరిజనులకు రక్షణ లేని దారుణ పరిస్థితులు ఉన్నాయని అన్నారు.

రాజ్యాంగానికి విరుద్ధంగా ఒకే మతం, ఒకే దేశం, ఒకే ఎన్నికలంటూ బీజేపీ మత ప్రతిపాదికన నియంతృత్వ పద్ధతులకు శ్రీకారం చుడుతూ రాజకీయంగా లబ్దిపొందేందుకు అనేక రూపాల్లో దాడులకు పాల్పడుతుందన్నారు. ప్రభుత్వ రంగాన్ని ప్రయివేటీకరించి కార్పొరేట్ శక్తుల చేతుల్లో పెట్టడం వల్ల సామాజిక వర్గాలకు తీరని అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నుంచి రాజ్యాంగాన్ని రక్షించుకునేందుకు సామాజిక శ్రేణులంతా ఐక్యంగా ఉద్యమించేందుకు ముందుకురావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.అడివయ్య, జిల్లా నాయకులు బాగారెడ్డి, అశోక్, సురేష్, మద్దూరు శివకుమార్, ఎ.నాగభూషణం, కె.రాజయ్యలు పాల్గొన్నారు.

# ఏసీబీ కార్యాలయం వద్ద హైడ్రామా

(మొదటి పేజీ తరువాయి)



అందజేసి అక్కడి నుంచి అసహనం వ్యక్తం చేస్తూ వెళ్లిపోయారు.

వివరాల్లోకెళ్తే.. ఏసీబీ ఇచ్చిన నోటీసు మేరకు ఉదయం పది గంటల ప్రాంతంలో కేటీఆర్ తన నివాసం నుంచి ఇద్దరు న్యాయవాదులతో కలిసి బంజారాహిల్స్‌లోని ఏసీబీ కార్యాలయానికి చేరుకున్నారు. అప్పటికే ఏసీబీ కార్యాలయం వద్ద అధికారులు భారీ పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. కేటీఆర్ విచారణకు వస్తున్నారనే వార్తతో భారీ ఎత్తున బీఆర్ఎస్ శ్రేణులు కూడా అక్కడికి చేరుకునే అవకాశమున్నదని ముందస్తుగా ఈ బందోబస్తును అధికారులు ఏర్పాటు చేశారు. కాగా, తన లాయర్లతో సహా ఏసీబీ కార్యాలయంలోకి వెళ్లబోయిన కేటీఆర్‌ను అక్కడున్న పోలీసులు నిలువరించారు. కేవలం మీరొక్కరు మాత్రమే లోనికి వెళ్లాలంటూ కేటీఆర్‌కు తెలిపారు. అయితే, లాయర్లను వెంట తీసుకుపోవటం తనకున్న హక్కనీ, ఇది రాజ్యాంగ పరంగా సంక్రమించిందని కేటీఆర్ అక్కడి అధికారులతో వాదించారు. అందుకు సమ్మతించని పోలీసు అధికారులు.. మీ ఒక్కరిని మాత్రమే లోనికి పంపించాలని పైఅధికారుల నుంచి ఆదేశాలున్నాయని ఆయనకు స్పష్టం చేశారు.

కేటీఆర్ వెంట వచ్చిన లాయర్లు కూడా తమ క్లయింటు వెంట తాముండే అధికారమున్నదంటూ సముదాయించబోయారు. అందుకు పోలీసు అధికారులు ససేమిరా అనటంతో అక్కడ కేటీఆర్, పోలీసు అధికారుల మధ్య కొంత స్వల్ప వాదులాట జరిగింది. దాంతో, తన వెంట లాయర్లు వస్తేనే లోనికి వెళ్తాననీ, లేకపోతే తిరిగి వెళ్తానంటూ కేటీఆర్ స్పష్టం చేశారు. దాదాపు అరగంటకు పైగా ఏసీబీ కార్యాలయం ప్రధాన గేట్ల వద్ద ఈ వాతావరణం కొనసాగింది.

చివరికి ఏసీబీ విచారణ అధికారి (ఐఓ) డీఎస్పీ మాజిద్ ఖాన్ పేరిట ఒక లేఖను రాసి కేటీఆర్ అందజేశారు. ఈ కేసుకు సంబంధించిన క్వాష్ పిటిషన్‌పై హైకోర్టులో తీర్పు రిజర్వ్ చేశారనీ, దానిపై ఏ సమయంలోనైనా తీర్పును న్యాయమూర్తి వెలువరించనున్నారనీ, అయినప్పటికీ.. విచారణాధికారుల ముందు తాను హాజరు కావటానికి వచ్చానని కేటీఆర్ పేర్కొన్నారు. అలాగే, విచారణకు వచ్చే ముందు ఏసీబీ అధికారులు ఇచ్చిన నోటీసులో తనను ఎందుకు విచారణకు పిలుస్తున్నారో తెలపలేదనీ, ఆ వివరాలు తనకు అందజేయాలని సూచించారు.

అనంతరం అక్కడున్న మీడియాతో కేటీఆర్ మాట్లాడుతూ.. తన వెంట లాయర్లను తీసుకు వెళ్లటం రాజ్యాంగపరంగా తనకున్న హక్కని అన్నారు. ఒకవేళ తాను లాయర్లు లేకుండానే లోనికి వెళ్తే తానిచ్చిన స్టేట్‌మెంట్‌ను ఏసీబీ అధికారులు తారుమారు చేసి మీడియాకు లీక్ చేసే అవకాశమున్నదని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. ఇప్పటికే రాష్ట్ర పోలీసులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశంతో అరెస్టు చేసిన పట్నం నరేందర్‌రెడ్డి నుంచి విచారణలో సేకరించిన అంశాలను తారుమారు చేసి మీడియాకు తప్పుడు లీకులిచ్చారనీ, అదే పరిస్థితి మరోసారి ఇక్కడ తన విషయంలో పునరావృతమయ్యే ప్రమాదమున్నదని కేటీఆర్ ఆరోపించారు. ఇక్కడ తనను పిలిపించి తన నివాసంలో ఏసీబీ అధికారులు సోదాలు చేసే అవకాశమున్నదనీ, అక్కడ వెలుపల నుంచి తీసుకొచ్చిన పత్రాలను ఉంచి అవి తనవేనని చెప్పే ప్రమాదమున్నదని కూడా అనుమానం వ్యక్తం చేశారు. అనంతరం అక్కడి నుంచి తన లాయర్లతో సహా వెళ్లిపోయారు. ఈ వ్యవహారం సాగుతున్నంత సేపు ఏసీబీ కార్యాలయ పరిసరాల్లో స్వల్ప ఉద్రిక్త వాతావరణం నెలకొన్నది. ఈ నెల 9న తమ ఎదుట విచారణకు హాజరు కావాలంటూ మరో నోటీసును ఏసీబీ అధికారులు కేటీఆర్‌కు సాయంత్రం అందజేశారు. ఫార్ములా-ఈ కారు రేసుకు సంబంధించి విదేశీ కంపెనీతో చేసుకున్న ఒప్పందాలు, అందుకు హెచ్ఎండీఏ ద్వారా చెల్లించిన డబ్బులు, చెల్లింపులకు అనుసరించిన మార్గాలు తదితర అంశాలపై డాక్యుమెంట్లను, ఒప్పంద పత్రాలను ఆరోజు వెంట తీసుకురావాలని నోటీసులో కోరారు. అలాగే, వెంట లాయర్లను తీసుకురావొద్దని కూడా స్పష్టం చేశారు. విచారణకు రావటానికి మరో తేదీని సూచించాలని కోరుతూ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ సోమవారం సమాచారాన్ని పంపించారు.

# అర్హులందరికీ ఇండ్లు, ఇంటి స్థలాలివ్వాలి

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు అబ్బాస్

జనగామ కలెక్టరేట్ ఎదుట పార్టీ ఆధ్వర్యంలో గుడిసెవాసుల ధర్నా



నవతెలంగాణ-జనగామ

అర్హులైన నిరుపేదలందరికీ ఇల్లు, ఇంటిస్థలాలు ఇవ్వాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండీ అబ్బాస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక కలెక్టరేట్ ఎదుట ఇండ్లు లేని నిరుపేదలు, ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకున్న గుడిసెవాసులు ఇందిరమ్మ మూడో విడత ఇండ్ల స్థలాల లబ్దిదారులు, మహిళలు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. కలెక్టర్ కార్యాలయం ప్రధాన గేటు వద్ద బైటాయించి ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక పార్టీలకతీతంగా జరగాలని, గుడిసెవాసులందరికీ పట్టాలు ఇవ్వాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అధ్యక్షతన నిర్వహించిన ఈ ధర్నాలో అబ్బాస్ మాట్లాడుతూ.. జనగామ జిల్లాలో ఇండ్లు, ఇంటి స్థలాలు లేనివారు 30 వేల కుటుంబాలకు పైగా ఉన్నారని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇల్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వకపోవడంతో వారు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థికంగా ఇల్లు కట్టుకోలేని ప్రజలు పూరిగుడిసెలు, అద్దె ఇండ్లలో ఉంటూ జీవనం సాగిస్తున్నారని అన్నారు.

వారంతా ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకొని ప్రభుత్వ పట్టాలకోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. పటేల్‌గూడెం గ్రామంలో గుడిసెలు వేసుకున్నవారికి, బచ్చన్నపేటలోని గోపాల్ నగర్ 174 సర్వే నెంబర్‌లో గుడిసెలు వేసుకున్న నిరుపేదలకు పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. అలాగే, పాలకుర్తి మండలం మంచుప్పుల, లింగాలఘనపురం మండలం కళ్లెం గ్రామంలో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లలో నివాసం ఉంటున్న వారికి కనీస సౌకర్యాలు కల్పించాలని అన్నారు. నర్మెట్ట మండలం వెల్దండలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పేదలకు ఇవ్వాలని హైకోర్టు ఇచ్చిన ఆర్డర్ అమలు చేయాలని కోరారు. చిల్పూర్ మండలంలోని రాజవరంలో ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకున్న వారికి పట్టాలు ఇవ్వాలన్నారు. అలాగే ఇంటి నిర్మాణానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ.15 లక్షల ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీనితోపాటు అర్హులందరికీ రేషన్ కార్డులు, అన్ని రకాల పించన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టరేట్ ఏవో మన్సూర్‌కి అందజేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు, సాంబరాజు యాదగిరి, అహల్య సింగారపు రమేష్, బొట్ల శేఖర్, జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్, బెల్లంకొండ వెంకటేష్, పుత్కనూరి ఉపేందర్, మునిగల రమేష్, ఎండి.షబానా, బోడ నరేందర్, చిట్యాల సోమన్న, మండల కార్యదర్శులు గుండెబోయిన రాజు, బొడ్డు కరుణాకర్, ఇంటి వెంకటరెడ్డి, గంగాపురం మహేందర్, నాయకులు, గుడిసెవాసులు తదితరులు పాల్గొన్నారు.

సంపాదకీయం

# ఆందోళనగా ఉంది!




**భా**రత దేశాన్ని విద్వేష సునామీ ముంచెత్తుతోందని అంతర్జాతీయ సమాజం మరోసారి ఘోషిస్తుంది. సామాజిక జీవనంలో మతవిద్వేషం బుసలు కొడుతున్న దేశాల్లో భారత్ ప్రపంచంలోనే మొదటి స్థానంలో ఉందని 'ప్యూ రీసెర్చ్ సెంటర్' తాజా నివేదిక స్పష్టం చేస్తోంది. 198 దేశాల్లో 'సామాజిక వర్గాల మధ్య శత్రుత్వ భావన (ఎస్‌హెచ్‌ఐ)' అన్న అంశంపై అధ్యయనం చేసిన ప్యూ సంస్థ తాజా ఇండెక్స్ ప్రకారం భారత్ 9.3 పాయింట్లతో తొలి స్థానంలో ఉండటం అత్యంత విషాదం. ఇలాంటి పరిస్థితుల్లో "సామాజిక సహకారానికి, భిన్న వర్గాల మధ్య సామరస్యానికి చిచ్చు పెట్టే క్లిష్ట ప్రసంగాలు సమర్థనీయం కానే కాదు. ఎక్కడికక్కడ కుల, మత, ప్రాంతీయ విభేదాలు రాజేస్తూ ఓట్ల చలి మంటలు కాచుకునే విద్వేష ప్రసంగీకుల్ని అణచివేయని పక్షంలో రాజ్యాంగ విలువలు చచ్చుబడిపోతాయి" అని సర్వోన్నత న్యాయస్థానం వ్యక్తం చేసిన ఆందోళనను మరోసారి గుర్తుచేసుకోవాలి.

> **"ఆవు చేలో మేస్తే దూడ గట్టున మేస్తుందా" అన్నట్టు ప్రభుత్వ అధినేతలే విద్వేష పూర్వక ప్రసంగాలు చేస్తుంటే వారి పరివారం కట్టడి చేయడం సాధ్యమేనా? తినే తిండి మీద ఆంక్షలు, కట్టుకునే బట్టమీద ఆంక్షలు, భావ ప్రకటన పైనా ఆంక్షలు, పుట్టిన నేలపై స్వేచ్ఛగా జీవించాలన్నా ఆంక్షలు. చివరకు బతుకు దెరువు కోసం చేసే పని మీద కూడా ఆంక్షలే! అసలు దేశం ఎటుపోతోంది? ఏమైపోతున్నది? సగటు భారతీయుని ఆవేదన ఇది.**

మనుషుల్ని కులం పేరిట, మతం పేరిట, ఆహారం పేరిట ఇంకా సవాలక్ష మౌఢ్యాలతో హింసిస్తూ దేశభక్తుల ముసుగులో తిరగడం మనం నిత్యం చూస్తూనే ఉన్నాం. అసలైన దేశభక్తి మనుషులను ప్రేమించడంలో ఉందని వందేండ్ల కిందటే మహాకవి గురజాడ చెప్పిన మాటలు ఇంకా మతోన్మాదుల బుర్రకెక్కలేదు. అందుకే ఈ మహా వాక్యానికి ఇంకా ప్రాసంగిత ఉంది. మనుషుల్ని ప్రేమించడం, మానవ శ్రమతో దేశాన్ని ఆర్థికంగా అభివృద్ధి చేసుకోవడం, స్వయం సమృద్ధిని సాధించడం, కులమత మౌఢ్యాల నుంచి విముక్తమై "అన్నదమ్ముల వలెను జాతులు/ మతములన్నీ మెలగవలెనోయి/మతం వెరైతేను యేమోయి/ మనసులొకటై మనుషులుంటే" అని కాంక్షించిన గురజాడ దృష్టిలో దేశభక్తి అంటే ఇది. కానీ, దేశంలో అలాంటి పరిస్థితులే కరువయ్యాయని తాజా నివేదిక స్పష్టం చేస్తుంది.

మొన్నటికి మొన్న సాక్షాత్తు పార్లమెంటులోనే కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాజ్యాంగ నిర్మాత మీదే అక్కసు వెళ్లగక్కారు. దేశంలోని ముస్లింలు, ఇతర మైనారిటీలకు వ్యతిరేకంగా స్వయంగా మోడీనే విద్వేష ప్రసంగాలు చేసిన సందర్భాలు కోకొల్లలు. "ఆవు చేలో మేస్తే దూడ గట్టున మేస్తుందా" అన్నట్టు ప్రభుత్వ అధినేతలే విద్వేష పూర్వక ప్రసంగాలు చేస్తుంటే వారి పరివారం కట్టడి చేయడం సాధ్యమేనా? తినే తిండి మీద ఆంక్షలు, కట్టుకునే బట్టమీద ఆంక్షలు, భావ ప్రకటన పైనా ఆంక్షలు, పుట్టిన నేలపై స్వేచ్ఛగా జీవించాలన్నా ఆంక్షలు. చివరకు బతుకు దెరువు కోసం చేసే పని మీద కూడా ఆంక్షలే! అసలు దేశం ఎటుపోతోంది? ఏమైపోతున్నది? సగటు భారతీయుని ఆవేదన ఇది. ఓవైపు ఆధునిక ప్రపంచం అంతరిక్షంలో కూడా పరిశోధనలు చేసే స్థాయికి దూసుకుపోతుంటే, దేశాన్ని మరోవైపు మతవిద్వేషాలు, మూఢనమ్మకాలు, అశాస్త్రీయ భావాలమయం చేస్తున్న తీరును ఏమనాలి? పాలకులు దేశానికి ఏం చెబుతున్నట్టు? ఏం సూచిస్తున్నట్టు? ఈ దేశం 'మీది కాదు మాది' అంటే భిన్నత్వంలో ఏకత్వంలా కలిసుండే ప్రజలు ఎక్కడివెళ్లాలి? ఇది విచ్ఛిన్న విధానం. ఇదే వ్యవస్థ ఇప్పుడు దేశంలో అమలవడం చూస్తుంటే ఆందోళనగా ఉన్నది.

మరోవైపు... చరిత్ర పుటలను మతం రంగు పులిమిన కళ్లద్దాలతో చూసేవాళ్లు... ఉత్తుత్త పుకార్లను చరిత్రగా నమ్మేవాళ్లు..చరిత్రను తిరగరాసే ప్రయత్నం చేస్తున్నారు. బడిలో "భారతదేశం నా మాతృభూమి/ భారతీయులందరూ నా సహోదరులు" ప్రతిజ్ఞ చేశాం. ఇప్పుడా ప్రతిజ్ఞకు తిలోదకాలిచ్చి ఒకరినొకరు చంపుకునే దుస్థితికి దిగజారిపోయాం. మణిపూర్‌లో ఏడాదిన్నరగా జరుగుతుందదే. విద్వేష భావజాలం వెళ్లగక్కి, సౌభ్రాతృత్వాన్ని చావు దెబ్బ తీసేవాళ్లపై ప్రభుత్వాలు చర్యలకు పూనుకొని ఉంటే నేడు ఇలా అగ్నిగుండంలా మారుతుందా? ఒకరికొకరై అందరొక్కటై కుల మత ప్రాంతీయ భాషా భేదాలకు అతీతంగా ఒకే జాతిగా భారతీయులు ప్రగతి పథాన పురోగమించాలని అలనాటి రాజ్యాంగ నిర్మాతలు ఆకాంక్షించారు. జరుగుతున్నదేమిటి? ఉమ్మడి భావన బీటలు వారుతోంది. సంకుచిత భావజాల ప్రచారం విభేదాలకు, సామాజిక అశాంతికి, చీలికలకు పాలుపోస్తోంది. జన సమూహాల నడుమ కత్తులు దూసుకునే శత్రుత్వాలకు, నెత్తుటేళ్లు పారించే వైషమ్యాలకు అంటుకడుతోంది. ఈ దుష్ప్రచారాన్ని క్షణాల వ్యవధిలో అసంఖ్యాకులకు చేరవేయడంలో వాట్సాప్ మాధ్యమాల యూనివర్సిటీ విద్యార్థులు తలమునకలై ఉన్నారు. అశ్లీల, అసభ్య సమాచార వాహికలుగా భ్రష్టు పట్టి పరువు మోస్తున్న సామాజిక మాధ్యమాలు విద్వేష వ్యాఖ్యల పంపిణీ ఏజెన్సీలుగా దిగజారి కలుషిత సాగరాల్ని తలపిస్తున్నాయి. తద్వారా వాటిల్లే విపరీత నష్టాల తీవ్రతను ముందుగానే ఊహించి కావచ్చు. అసహనం, భావజాలపరమైన ఆధిపత్యం, దురభిప్రాయాల కుదుళ్ల నుంచి పుటుకొచ్చే విద్వేష నేరాలను ఏమాత్రం సహించరాదు. విభజించు, పాలించు నినాదంతో మత, విద్వేష పాలన సాగిస్తున్న కేంద్రం విధానాల్ని ఎదుర్కోవడం ప్రస్తుతం దేశ లక్ష్యం. లౌకిక ప్రజాస్వామ్యం కోసం పోరాడుతున్న శక్తులకు మద్దతు నివ్వడం, వారిబాటలో అడుగులేయడం ప్రజల కర్తవ్యం. చీకట్లోకి నెడుతున్న భారతావనికి వెలుగులు చూపడం అందరి బాధ్యత. ఇక ఆలోచించాల్సింది పౌర సమాజమే.

---

# ఏం తినేటట్టు లేదు!

**దే**శంలో ఆహార పదార్థాల ధరలు తారాస్థాయికి చేరుతున్నాయని — 



---

# డాలర్ ఎందుకు బలపడుతోంది?



ప్రభాత్ పట్నాయక్

**డా**లర్‌తో పోల్చితే రూపాయి విలువ పడిపోతోందన్న కథనాలు ఇటీవల వార్తాపత్రికల్లో ఎక్కువగా వస్తున్నాయి. ఒక నెల రోజుల క్రితం, నవంబర్ 27 నాటికి డాలర్ విలువ రూ.84.559గా ఉండేది. డిసెంబర్ 29 కల్లా అది రూ.85.5కి పెరిగింది. రూపాయి మారకపు విలువ పడిపోకుండా అరికట్టడానికి రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండి యా తన విదేశీ మారకపు నిల్వల నుండి డాలర్లను అదనంగా మార్కెట్లోకి విడుదల చేసింది. నవంబర్ 22 నాటికి 657.89 డాలర్ల విదేశీ మారకపు నిల్వలు ఉంటే అది డిసెంబర్ 20 నాటికి 644.39 డాలర్లకి తగ్గింది. అయినా, రూపాయి విలువ తగ్గిపోవడం ఆగలేదు. రిజర్వు బ్యాంకు గనుక తన డాలరు నిల్వలను అదనంగా మార్కెట్లోకి విడు దల చేయకపోయి వుంటే రూపాయి విలువ ఇంకా తగ్గిపోయి వుండేది.

మన దేశ ఆర్థిక వ్యవస్థ మీద ప్రభుత్వ నియంత్రణ కొనసాగిన కాలంలో రూపాయి-డాలర్ మారకపు విలువ స్థిరంగా ఉండేది. ప్రభుత్వం రూపాయి విలువను తగ్గించినప్పుడు మాత్రమే ఆ మారకపు రేటులో మార్పు జరిగేది. ఆ విధంగా స్థిరంగా మారకపు రేటును కొనసాగించగలడానికి కారణం ప్రభుత్వ నియంత్రణలో విదేశీ మార కపు నిల్వలు ఉండేవి. ఆ విధమైన నియంత్రణ లేకుండా పోయిన తర్వాత (నయా ఉదారవాద విధానాలు అమలు కావడం మొదలైన తర్వాత) రూపాయి విలువ దిగజారిపోవడం అనేది మొదలై కొనసాగుతూనే వుంది. 1991లో డాలర్ విలువ రూ.22.74గా ఉండేది. 2014లో మోడీ అధికారం చేపట్టేనాటికి అది రూ.62.33 అయింది. ఇప్పుడు అది రూ.85.5 దాటిపోయింది.

అమెరికాలోకన్నా భారతదేశంలో ద్రవ్యోల్బణం రేటు ఎక్కువగా ఉన్నందువలన జరుగుతున్న పరిణామం కాదిది. అక్కడికన్నా ఇక్కడ ద్రవ్యోల్బణం కొంత ఎక్కువ ఉన్నమాట వాస్తవమే కాని, రూపాయి విలువ పతనానికి అది ప్రాథమిక కారణం కాదు. నిజానికి రూపాయి మారకపు రేటు పడిపోవడం వలన మన దేశంలో ద్రవ్యోల్బణం రేటు అమెరికాలో కన్నా ఎక్కువగా ఉంది. ముడిచమురు తదితర దిగుమతుల ధరలు రూపాయి విలువ పడిపోతున్న కారణంగా పెరిగిపోతున్నాయి. దాని ఫలితంగా అనేక సరుకుల ధరలు పెరుగుతున్నాయి. అది అధిక ద్రవ్యోల్బణానికి దారితీస్తోంది. రూపాయి విలువ పడిపోవడానికి ప్రాథమిక కారణం ఏదైనప్పటికీ, దాని ఫలితంగా ద్రవ్యోల్బణం పెర గడం గనుక మొదలైతే, అది తిరిగి రూపాయి విలువను మరింత తగ్గించడానికి దారి తీస్తుంది. స్పెక్యులేటర్లు రూ పాయి విలువ



పడిపోతుందన్న అంచనాతో డాలర్లను ఎక్కువగా కొనుగోలు చేస్తారు గనుక అది రూపాయి విలువను దెబ్బతీస్తుంది.ఇలా రూపాయి మారకపు విలువ పడిపోవడం, ద్రవ్యోల్బణం పెరిగిపోవడం అనే విషవలయం నడుస్తూ వుంటుంది.

ఈ విధంగా డాలర్‌తో పోల్చితే తమ దేశ కరెన్సీ విలువ పడిపోవడం అనే ధోరణి కేవలం మన రూపాయికే పరిమితం అయిలేదు. మూడో ప్రపంచ దేశాలన్నింటిలోనూ కనిపించే ధోరణి ఇది. అందుకే రూపాయి మారకపు రేటు పడిపోకుండా ఒక స్థిరమైన స్థాయి దగ్గర నిలబెట్టేలా ప్రభుత్వ నియంత్రణ ఉండాలని, అందుకోసం విదేశీ మారకపు నిల్వల మీద, పెట్టుబడుల రాకపోకల మీద ప్రభుత్వ నియంత్రణ ఉంటేనే ఇది సాధ్యపడుతుందని చెప్తున్నాం.ఈ విధంగా చేయడం ప్రభుత్వ నియంత్రణ ఉన్న కాలంలో, అంటే...నయా ఉదారవాద విధానాలను ప్రవేశపెట్టక పూర్వం సాధ్యపడింది.

రూపాయి మారకపు రేటు పడిపోవడం అనేది ఒక్కోసారి వేగంగాను, ఒక్కోసారి కాస్త నెమ్మదిగాను జరు గుతూ వుంటుంది. ఇలా గతకొద్ది వారాలలో రూపాయి విలువ హఠాత్తుగా పడిపోవడం అనేది ఎందుకు జరుగు తోంది? మన దేశపు ద్రవ్యోల్బణ రేటు అమెరికాలో కన్నా ఎక్కువగా ఉండడమే కారణమని, మన విదేశీ లోటు (ఎగు మతుల విలువ కన్నా దిగుమతుల విలువ పెరిగిపోవడం) పెరిగిపోవడమే కారణమని విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు. కాని ప్రపంచవ్యాప్తంగా చాలా దేశాల కరెన్సీలతో పోల్చితే డాలర్ విలువ ఎందుకు బలపడుతోంది అన్న అంశం మీద ఎవరూ దృష్టి పెట్టడం లేదు. నిజానికి ఇప్పుడు డాలర్ విలువ ఉన్నంత బలంగా గత దశాబ్ద కాలంలో ఎప్పుడూ లేదు. డాలర్ బలాన్ని సూచించే బ్లూంబెర్గ్ డాలర్ స్పాట్ ఇండెక్స్ ఈ ఏడాది ఏకంగా 7 శాతం పెరిగింది. 2015 తర్వాత డాలర్ విలువ అత్యధికంగా పెరిగింది ఈ సంవత్సరంలోనే.

మామూలుగా చూస్తే ఇలా డాలర్ బలపడడం అనేది అంతుపట్టని వ్యవహారంలా కనిపిస్తుంది. ఎందుకంటే ట్రంప్ తాను అధికారం చేపట్టగానే దిగుమతుల మీద ఏ విధంగా సుంకాలను పెంచబోతున్నాడో ఇప్పటికే ప్రకటిం చాడు. ఇంకోపక్క ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంక్, డబ్ల్యుటివో వంటి వివిధ అంతర్జాతీయ సంస్థలు స్వేచ్ఛా వ్యాపారం గొప్పదనాన్ని శ్లాఘిస్తూ సుంకాలను పెంచడం వంటి చర్యలు ఏ విధంగా తిరోగమన స్వభావాన్ని సూచిస్తాయో చెప్తూ తమ ప్రవచనాలను కొనసాగిస్తున్నాయి. స్వేచ్ఛా మార్కెట్ వ్యవస్థలో అన్నింటినీ మార్కెట్టే నిర్ణయిస్తుంది అన్నప్పుడు, దాన్ని నియంత్రించే చర్యలను ట్రంప్ చేపట్టబోతున్నప్పుడు అమెరికా ఆర్థిక వ్యవస్థ పట్ల రానున్న కాలంలో మార్కెట్ ప్రతి కూలంగా స్పందించే అవకాశం ఎక్కువగా ఉండాలి కదా? అప్పుడు ఆ దేశం నుండి పెట్టుబడులు బయటకు తరలిపోయే అవకాశాలు ఎక్కువగా పెరగాలి. అప్పుడు డాలర్ విలువ తగ్గాలి. కాని దానికి పూర్తి విరుద్ధంగా డాలర్ విలువ పెరగడాన్ని మనం చూస్తున్నాం. అంతే కాక డాలర్ విలువ పెరగడానికి ఒక కారణం దిగుమతుల మీద అధిక సుంకాలను విధించే విధానాన్ని ప్రకటించడమే అని కూడా విశ్లేషణలు వస్తున్నాయి. ఈ వ్యవహారం చూస్తే అంతు బట్టనట్టు కనిపిస్తోంది. దీనిని ఏ విధంగా అర్థం చేసుకోవాలి?

స్వేచ్ఛా మార్కెట్ విశిష్టత గురించి నిత్యం వినపడే ప్రవచనాలన్నీ కేవలం మూడో ప్రపంచ దేశాల రాజకీయ నాయకుల తలల్లోకి ఎక్కించడానికేనని, అమాయక చక్రవర్తులను బుట్టలో వేయడానికేనని, నిజానికి మార్కెట్ శక్తులు ఈ ప్రవచనాలను పెద్దగా పట్టించుకోవు అని గ్రహిస్తే అసలు విషయం మనకు బోధపడుతుంది. అమెరికా తన దేశంలోకి వచ్చే దిగుమతుల మీద అధిక సుంకాలను విధిస్తే ఆ విధంగా దిగుమతయ్యే విదేశీ సరుకుల రేట్లు పెరుగు తాయి. అప్పుడు దేశీయంగా ఉత్పత్తి అయ్యే సరుకులకు డిమాండ్ పెరుగుతుంది. అది అదనపు ఉపాధి కల్పనకు దారి తీస్తుంది. దేశీయంగానే ఉత్పత్తి చేయగల సరుకులను విదేశాల నుండి దిగుమతి కాకుండా అధిక సుంకాల ద్వారా నిరోధించడం వలన అమెరికాలో ఉపాధి పెరుగుతుంది. ఇందువలన ఇతర దేశాలు నష్టపోతాయి. పైగా అమెరికా విదేశీ వ్యాపారలోటు కూడా తగ్గుతుంది. ఆ విధంగా అమెరికా తన దేశంలో ఉపాధి అవకాశాలను, ఉత్పత్తిని, వ్యాపార లోటు పరిస్థితిని- అన్నింటినీ పెంచుకోగలుగుతుంది. అంటే అమెరికా ఆర్థిక వ్యవస్థ మరింత బలపడుతుంది. ఈ అంచనా మదుపరుల్లో డాలరుమీద విశ్వాసాన్ని మరింత పెంచుతుంది. దాంతో డాలర్ విలువ మరింత పెరుగు తుంది. దాంతో పోల్చినప్పుడు ఇతర దేశాల కరెన్సీల విలువలు తగ్గిపోతాయి. రక్షణాత్మక చర్యలు తీసుకుంటే ఆ దేశం మదుపరుల విశ్వాసాన్ని కోల్పోతుందని, పెట్టుబడులు వేరే దేశాలకు తరలి పోతాయని, దేశ ఆర్థికవ్యవస్థ దెబ్బ తినిపోతుందని స్వేచ్ఛావ్యాపార సిద్ధాంతవేత్తలు చెప్పేదానికి వ్యతిరేకంగా ఇది ఉంది.

అమెరికా రక్షణాత్మక చర్యలు తీసుకోవడం వలన ఆ దేశంలో ద్రవ్యోల్బణం కొంతవరకూ పెరుగుతుందన్నది వాస్తవం. కాని అమెరికాకు సరుకులను ఎగుమతి చేసే ఇతర దేశాలలో కూడా ద్రవ్యోల్బణం పెరుగుతుంది. ముడి చమురు వంటి కొన్ని కీలకమైన ముడిపదార్థాల ధరలు డాలర్ల లెక్కల్లోనే అంతర్జాతీయంగా నిర్ణయిస్తారు. అమెరికా తీసుకున్న చర్యల వలన డాలర్ విలువ పెరిగాక ముడిచమురు ధర కూడా ఇతర కరెన్సీలలో పెరుగుతుంది. అందు చేత ఆయా దేశాల దిగుమతుల ఖరీదు మరింత పెరుగుతుంది. అది ఆ దేశాలలో ద్రవ్యోల్బణానికి దారి తీస్తుంది.

ఆ దేశాలలోని కార్మికుల జీవన ప్రమాణాలు దెబ్బతింటాయి. మొదటి కారణం: అమెరికాకు పంపే ఎగు మతులు తగ్గిపోవడం వలన ఉపాధి అవకాశాలు తగ్గిపోతాయి. రెండో కారణం: అమెరికన్ డాలర్‌తో పోల్చినప్పుడు ఆ యా దేశాల కరెన్సీల విలువలు తగ్గిపోయినందువలన అవి దిగుమతి చేసుకునే ముడి చమురు వంటి సరుకుల ధరలు ఆ యా దేశాల కరెన్సీలలో పెరిగిపోతాయి. అది ఆ దేశాలలో ద్రవ్యోల్బణానికి దారి తీస్తుంది. దానిని తట్టుకోడానికి ఆ యా ప్రభుత్వాలు తమ దేశాల్లో పొదుపు చర్యలు తీసుకునే పేరుతో సంక్షేమానికి కోతలు పెడతాయి. అది కార్మికుల కొనుగోలు శక్తిని దెబ్బ తీయడంతోబాటు నిరుద్యోగాన్ని మరింత పెంచుతుంది. నిరుద్యోగం పెరుగుతున్నకొద్దీ కార్మికుల బేరసారాల శక్తి సన్నగిల్లిపోతూ వుంటుంది. ఆ విధంగా కార్మికులు అంతకంతకూ మరింత పేదరికంలోకి నెట్టబడతారు.

విదేశీ రుణ భారం మరీ ఎక్కువగా ఉన్న దేశాలలో కార్మికులు మరింత ఎక్కువగా దెబ్బతింటారు. డాలర్‌తో పోల్చినప్పుడు ఆ దేశాల కరెన్సీల విలువలు తగ్గిపోతాయి కనుక, రుణ వాయిదాలను డాలర్ల రూపంలోనే చెల్లించాలి కనుక, ఆ వాయిదాల భారం మరింత పెరిగిపోతుంది. ఆ భారం అంతిమంగా కార్మికులపైనే పడుతుంది. పెట్టుబడి దారీ ఆర్థిక విధానం ఎంత హేతు విరుద్ధమైనదో ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా అంతకంతకూ స్పష్టంగా కనిపిస్తోంది. కోట్లాదిమంది ప్రజల జీవితాలు కొద్దిమంది స్పెక్యులేటర్ల దయాదాక్షిణ్యాలమీద ఆధారపడి, వారి మితిమీరిన దురాశకు బలౌతున్నాయి. ట్రంప్ తీసుకోబోయే రక్షణాత్మక చర్యల ప్రభావం ఈ పరిస్థితికి దోహదం చేస్తున్నప్పటికీ, ప్రధానమైనది ఈ స్పెక్యులేటర్ల దురాశే. పెట్టుబడిదారీ విధానంలో ఈ దురాశే కీలకంగా ఉంటుంది.

(స్వేచ్ఛానుసరణ)

> **ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంక్, డబ్ల్యుటివో వంటి వివిధ అంతర్జాతీయ సంస్థలు స్వేచ్ఛా వ్యాపారం గొప్పదనాన్ని శ్లాఘిస్తూ సుంకాలను పెంచడం వంటి చర్యలు ఏ విధంగా తిరోగమన స్వభావాన్ని సూచిస్తాయో చెప్తూ తమ ప్రవచనాలను కొనసాగిస్తున్నాయి. స్వేచ్ఛా మార్కెట్ వ్యవస్థలో అన్నింటినీ మార్కెట్టే నిర్ణయిస్తుంది అన్నప్పుడు, దాన్ని నియంత్రించే చర్యలను ట్రంప్ చేపట్టబోతున్నప్పుడు అమెరికా ఆర్థిక వ్యవస్థ పట్ల రానున్న కాలంలో మార్కెట్ ప్రతి కూలంగా స్పందించే అవకాశం ఎక్కువగా ఉండాలి కదా? అప్పుడు ఆ దేశం నుండి పెట్టుబడులు బయటకు తరలిపోయే అవకాశాలు ఎక్కువగా పెరగాలి. అప్పుడు డాలర్ విలువ తగ్గాలి. కాని దానికి పూర్తి విరుద్ధంగా డాలర్ విలువ పెరగడాన్ని మనం చూస్తున్నాం.**

> **దేశీయంగానే ఉత్పత్తి చేయగల సరుకులను విదేశాల నుండి దిగుమతి కాకుండా అధిక సుంకాల ద్వారా నిరోధించడం వలన అమెరికాలో ఉపాధి పెరుగుతుంది. ఇందువలన ఇతర దేశాలు నష్టపోతాయి. పైగా అమెరికా విదేశీ వ్యాపారలోటు కూడా తగ్గుతుంది. ఆ విధంగా అమెరికా తన దేశంలో ఉపాధి అవకాశాలను, ఉత్పత్తిని, వ్యాపార లోటు పరిస్థితిని- అన్నింటినీ పెంచుకోగలుగుతుంది. అంటే అమెరికా ఆర్థిక వ్యవస్థ మరింత బలపడుతుంది. ఈ అంచనా మదుపరుల్లో డాలరుమీద విశ్వాసాన్ని మరింత పెంచుతుంది. దాంతో డాలర్ విలువ మరింత పెరుగు తుంది. దాంతో పోల్చినప్పుడు ఇతర దేశాల కరెన్సీల విలువలు తగ్గిపోతాయి. రక్షణాత్మక చర్యలు తీసుకుంటే ఆ దేశం మదుపరుల విశ్వాసాన్ని కోల్పోతుందని, పెట్టుబడులు వేరే దేశాలకు తరలిపోతాయని, దేశ ఆర్థికవ్యవస్థ దెబ్బ తినిపోతుందని స్వేచ్ఛావ్యాపార సిద్ధాంతవేత్తలు చెప్పేదానికి వ్యతిరేకంగా ఇది ఉంది.**

---

# 2025: పోరాటాలు, ప్రతిఘటనల రంగస్థలం

**ము**గిసిపోయిన 2024వ సంవత్సరం జాతీయంగానూ అంతర్జాతీయంగానూ అత్యంత కల్లోలితంగా సాగింది. భారతదేశంలోనైతే అయోధ్యలోని కొత్తగా నిర్మించిన అసంపూర్ణ రామాలయంలో ప్రభుత్వ ప్రాయోజిత విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంతో ఈ ఏడాది మొదలైంది. హిందూ రాజ్యశకం మొదలైందని బీజేపీ నేతలిచ్చిన సంకేతమది. దీన్ని వెంట వెంటనే ప్రతిపక్ష నాయకులపై కేంద్ర దర్యాప్తు సంస్థలు వివిధ రకాల దాడులు చేశాయి. ఇద్దరు ముఖ్యమంత్రులను అరెస్టు చేశాయి. కీలకమైన 18వ లోక్‌సభ ఎన్నికలకు రంగం సిద్ధం చేయబడింది. బీజేపీ, ఆరెస్సెస్‌లు వారి అనుంగు అనుచరులు ఒకవైపు, ఇండియా వేదిక పార్టీలు మరోవైపుగా బరి గీయబడింది. ఫలితాలు బీజేపీకి ఎదురుదెబ్బగా మారాయి. 400 సీట్లపైన తెచ్చుకుంటామన్న బీజేపీకి మెజార్టీకన్నా తక్కువగా 240 స్థానాలు మాత్రమే వచ్చాయి.మూడోసారి నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారం చేపట్టిన రాజకీయ పరిస్థితిని ఇలా క్రోడీకరించవచ్చు: మోడీ సర్కారు హిందూత్వ కార్పొరేట్ ఎజెండాతో ముందుకు పోవాలని గట్టి పట్టుదలతో వుంది. నయా ఉదారవాద విధానాలనే కొనసాగించడం వల్ల ప్రజలపై భారాలు గుమ్మరించ బడుతున్నాయి. ధరల పెరుగుదల, నిరుద్యోగం, గ్రామీణ పట్టణ ప్రాంతాలలో పేదల బాధావేదనలు, ప్రతిపక్షం బలోపేతమైన కారణంగా హిందూత్వ నిరంకుశ శక్తులకు మరింత విస్తృతమైన ప్రతిఘటన పెంచేందుకు అవకాశం ఏర్పడింది.

### అవే ప్రమాద పోకడలు

పార్లమెంటులో బీజేపీ బలహీన పడిందంటే అర్థం ప్రభుత్వం అధికారం చలాయించడంలో ప్రమాదకర స్వభావం తగ్గిపోతుందని కాదు. ప్రభుత్వ వ్యవస్థలను చేజిక్కించుకోవడం ద్వారా అన్ని రంగాల్లో అంటే విద్యా సామాజిక సాంస్కృతిక రంగాలలో హిందూత్వ భావజాలాన్ని జొప్పించే పని కొనసాగుతున్నది. ప్రజలలో సమాజంలో ముస్లిములపై రెచ్చగొట్టే తరహాలో ముస్లిం వ్యతిరేక ప్రచారంతో చిచ్చుపెట్టి శాశ్వత మత విభజన తీసుకురావాలనే ప్రయత్నం నిరంతరాయంగా సాగిపోతున్నది. సంబాల్, అజ్మీర్ మసీదుల కింద సర్వే చేసి గుళ్లను కనిపెట్టాలనే డిమాండు ఈ వ్యూహంలో భాగమే. ఇదొక ప్రమాదం. వామపక్ష ప్రజాస్వా మిక శక్తులు మరింత మహత్తర మైన సంకల్పంతో ఎదుర్కోవాలి. సైద్ధాంతిక పోరాటం సాగించాలి.



2024లో మత శక్తులు కార్పొరేట్ల కూటమి మరింత విస్తరించింది. మోడీ ప్రభుత్వానికి అత్యంత ఇష్టులైన బడా పెట్టుబడి దారులు ఇతోధికంగా సంపదలను పోగేసు కున్నారు. అత్యధిక లాభాలు గుంజారు. వీరిలో అయిదుగురు కార్పొరేట్లు అంబానీ, అదానీ, టాటా, బిర్లా, భారతి మిట్టల్ ద్రవ్యేతర కార్పొరేట్ రంగ ఆస్తులలో అయిదో వంతు స్వంతం చేసుకున్నారు. మోడీ ప్రభుత్వ మూడో దఫా పాలనలో ప్రయివేటీకరణ మరింత దూకుడు పెరిగింది. విద్యుత్ పంపిణీ రంగంలో డిస్కామ్‌లు ప్రయివేటు పరం చేయబడ్డాయి. కేంద్రపాలిత ప్రాంతమైన చండీగఢ్‌లో లాభాలతో నడిచే ఒక డిస్కమ్‌ను అమ్మి ప్రయివేటు పరం చేయడానికి వ్యతిరేకంగా భారీ పోరాటం నడుస్తున్నది. మరో లాభదాయకమైన ప్రభుత్వ రంగ సంస్థ ఫెర్రో స్క్రాప్ నిగమ్ లిమిటెడ్ కూడా అటూ ఇటుగా వుంది.

### ప్రతిఘటనలు కూడా..

ఈ విధానాలు గానీ ప్రజలపై వాటి ప్రభావాలు గానీ ఏ సవాళ్ల లేకుండా నల్లేరు మీద బండిలా నడిచిపోవడం లేదు. శ్రామిక ప్రజల్లో భిన్న తరగతులు ఈ కాలంలో అనేక పోరాటాలు చేశారు. అంగన్‌వాడీ, ఆశా వర్కర్లు, మధ్యాహ్న భోజన పథకం వంటి స్కీమ్ వర్కర్ల సమ్మెలు, పోరాటాలు వీటిలో చాలా విస్తృతమైనవి. విశాఖ ఉక్కు ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా అత్యంత సుదీర్ఘంగా చేస్తున్న పోరాటం కొన సాగుతూనే వుంది. రంగాలవారీగా చూస్తే విద్యుత్, బొగ్గు, తంతి తపాలా, బ్యాంకులు బీమా ఉద్యోగులు సమ్మెలు చేశారు. తమిళనాడులోని కాంచీపురంలో శాంసంగ్ కార్మికులు 37 రోజుల పాటు సాగించిన సమ్మె అత్యంత ప్రముఖమైంది. ఈ బహుళజాతి సంస్థ కార్మికులు యూని యన్ ఏర్పాటు చేసుకునే హక్కు కోసం జయప్రదంగా పోరాటం నడిపి విజయం సాధించారు.

కేంద్ర కార్మిక సంఘాలు (సిటియులు), సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం) ఉమ్మడిగా పెద్ద ఎత్తున ఉమ్మడి కార్యాచరణలు నడిపాయి. మహిళలపై తీవ్రమవుతున్న నేరాలు అత్యాచారాలకు వ్యతిరేకంగా పోరాటాలు జరిగాయి. లోప భూయిష్టమైన పోటీ పరీక్షలు, ప్రశ్నా పత్రాల లీకేజీలకు వ్యతిరేకంగా కొన్ని రాష్ట్రాలలో యువత పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు నిర్వహించింది. ఫీజుల పెంపుదలకూ నూతన విద్యా విధానానికి వ్యతిరేకంగా విద్యార్థులు పోరాడుతున్నారు. ఈ నూతన సంవత్సరంలో మరిన్ని పోరాటాలు, ప్రతిఘటనా కేంద్రాలు మొదలవుతాయి.

### అన్నిటికన్నా ఘోరం

అంతర్జాతీయంగా చూస్తే 2024 అన్నిటినీ మించి ముమ్మందుగా గాజాలో పాలస్తీనియన్లపై ఇజ్రాయిల్ సాగించిన జాతి హత్యాకాండ ముమ్మందుగా గుర్తుండిపోతుంది. 21వ శతాబ్దంలోనే అతి ఘోరమైన జాతిమేధం అది. 2023 అక్టోబరులో మొదలైన ఈ క్రూర దాడి 2024 పొడుగునా కొనసాగింది. నూతన సంవత్సరం మొదలవుతున్నా ఉపశమన సూచనలు లేవు. పౌరులనే లక్ష్యంగా చేసుకుని వైమానిక దాడులు, డ్రోన్లు, మందుగుండు ప్రయోగాలు సాగుతున్నాయి. మరీ ప్రత్యేకించి ఆస్పత్రులను స్కూళ్లను దాడికి లక్ష్యంగా చేసుకుంటున్నారు. గాజాకు ఆహార సరఫరాలను నిలిపేయడంతో ఆకలి మంటలు కూడా జాతి నరమేధానికి ఆయుధంగా మారాయి. ఈ అమెరికా అండతో ఇజ్రాయిల్ సాగిస్తున్న ఈ దురాక్రమణను ఆపేందుకోసం జోక్యం చేసుకోవడంలో వైఫల్యం ప్రపంచమంతటా నిస్పృహ వ్యక్తమవుతున్నది. అదే సమయంలో ఈ మారణహోమాన్ని తట్టుకుని అసాధారణమైన ధైర్యంతో ప్రతిఘటిస్తున్న పాలస్తీనా ప్రజలపై ప్రశంసలతోపాటు సంఘీభావం కూడా వ్యక్తమవుతున్నది.

### మితవాదం..వామపక్ష ప్రత్యామ్నాయం..

2024లో యూరప్‌లో పచ్చి మితవాద శక్తులు ముందుకొచ్చాయి. మధ్యేవాద సోషల్ డెమోక్రాట్లు నయా ఉదారవాద విధానాలను ఆలింగనం చేసుకున్న మితవాదం వైపు మొగ్గే పరిణామ క్రమానికి ఇది పరాకాష్ట..నికరమైన వామపక్ష శక్తి లేని ఈ దేశాల్లో ప్రతిపక్ష స్థానాన్ని మితవాదులు ఆక్రమిస్తున్నారు. వామపక్షం ఒక సమర్థమైన ప్రత్యామ్నాయాన్ని ముందుకు తేగలిగిన చోట్ల పచ్చి మితవాద శక్తులకు అది పోటీ ఇవ్వగలుగుతున్నది. ఫ్రాన్స్‌లో వామపక్ష కూటమిగా వున్న పాపులర్ ఫ్రంట్ పార్లమెంటు ఎన్నికల్లో అతి పెద్ద శక్తిగా వచ్చి అభివృద్ధి నిరోధకులను నిలవరించగలిగింది. బెల్జియం వామపక్షం గతేడాది యూరోపియన్ పార్లమెంటు ఎన్నికల్లోనూ జాతీయ స్థానిక ఎన్నికల్లోనూ చెప్పుకోదగిన విజయాలు సాధించింది.

### స్వతంత్ర శక్తి, సమైక్య పోరాటం

భారతదేశంలో కూడా వామపక్షం శక్తి సామర్థ్యాలు రానున్న రోజుల్లో ఆవిష్కృతం కావాలి. నూతన సంవత్సరంలో సమైక్య వామపక్ష శక్తి సమర్థతతో సకల ప్రజాస్వామిక శక్తులనూ కూడగట్టగలగాలి. హిందూత్వ కార్పొరేట్ పాలక వ్యవస్థను ఓడించేందుకు లౌకిక ప్రజాస్వామిక శక్తులు చేస్తున్న పోరాటాన్నిది బలోపేతం చేస్తుంది.2025 ఏప్రిల్‌లో 24వ జాతీయ మహాసభకు సీపీఐ(ఎం) సమాయత్తమవుతోంది. తన స్వతంత్ర శక్తిని పార్టీ ప్రజా పునాదిని పెంచుకోవడం కోసం అది తన సమర్థతనంతటినీ మలుచుకోవాలి. తద్వారా వామపక్ష ప్రజాస్వామిక ప్రత్యామ్నాయ ప్రయత్నాలు దృఢతరమవుతాయి.

(జనవరి 1 'పీపుల్స్ డెమోక్రసీ' సంపాదకీయం)

PEOPLE'S DEMOCRACY
THE WEEKLY PAPER OF THE COMMUNIST PARTY OF INDIA (MARXIST)

# నిదానించిన ఎఫ్‌డీఐల ప్రవాహం

## విదేశాలకు తరలిపోతున్న నిధులు




**పక్క చూపులు చూస్తున్న దేశీయ కంపెనీలు**
**ప్రపంచ ఆర్థిక అస్థిరతే కారణమంటున్న నిపుణులు**

**న్యూఢిల్లీ :** గత కొన్ని సంవత్సరాలుగా దేశంలోకి విదేశీ పెట్టుబడుల రాక తగ్గిపోతోంది. అదే సమయంలో విదేశీ సంస్థలు తమ వద్ద ఉన్న నిధులను స్వదేశాలకు తరలించడం, పెట్టుబడులను ఉపసంహరించుకోవడం పెరుగుతోంది. దేశీయ కంపెనీలు సైతం ఎక్కువగా విదేశాల్లోనే పెట్టుబడులు పెడుతున్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్-అక్టోబర్ మధ్య కాలంలో నికర విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (ఎఫ్‌డీఐలు) ప్రవాహం గత సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే 12 శాతం మేర పడిపోయింది. పెట్టుబడుల్లో నెలకొన్న స్తబ్దతకు తోడు కంపెనీలు తమ స్వదేశాలకు నిధులను తరలించడం ఆందోళన కలిగించే విషయమే. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకూ భారతీయ కంపెనీలు విదేశాల్లో గణనీయంగా పెట్టుబడులు పెట్టాయని ఆర్‌బీఐ గణాంకాలు చెబుతున్నాయి.

### 2021-22 నుండి తిరోగమనం

ప్రపంచంలో నెలకొన్న ఆర్థిక అస్థిరత నేపథ్యంలో పెట్టుబడిదారులకు భారత ఆర్థిక వ్యవస్థ కంటే అమెరికా ఆర్థిక వ్యవస్థ ఆకర్షణీయంగా కన్పిస్తుండడంతో విదేశీ కంపెనీలు తమ డబ్బును తరలిస్తున్నాయని, భారతీయ కంపెనీలేమో విదేశాల్లో పెట్టుబడులు పెడుతున్నాయని ఆర్థికవేత్తలు విశ్లేషించారు. 2011-12 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్-అక్టోబర్ మధ్య కాలంలో దేశంలోకి 16.9 బిలియన్ డాలర్ల నికర ఎఫ్‌డీఐలు రాగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అదే కాలానికి 14.5 బిలియన్ డాలర్లు మాత్రమే వచ్చాయి. 2020-21 వరకూ నికర ఎఫ్‌డీఐలు గణనీయంగా పెరగ్గా (34 బిలియన్ డాలర్లు) ఆ తర్వాత బాగా తగ్గుముఖం పట్టాయి.

2021-22లో 32.8 బిలియన్ డాలర్లు, 2022-23లో 27.5 బిలియన్ డాలర్లు, 2023-24లో 15.7 బిలియన్ డాలర్ల నికర ఎఫ్‌డీఐలు మాత్రమే వచ్చాయి. స్థూల ఎఫ్‌డీఐలకు, స్వదేశానికి తరలిపోయిన లేదా పెట్టుబడుల ఉపసంహరణ జరిగిన సొమ్ముకు మధ్య ఉన్న వ్యత్యాసాన్నే నికర ఎఫ్‌డీఐలు అంటారు.

### తరలిపోతున్న సంపద

2012-13లో అత్యంత స్వల్పంగా 13.8 బిలియన్ డాలర్ల ఎఫ్‌డీఐలు మాత్రమే రాగా ఆ తర్వాత 2023-24లోనే అతి తక్కువగా నికర ఎఫ్‌డీఐలు నమోదయ్యాయి. 2011-12, 2024-25 (ఏప్రిల్-అక్టోబర్) మధ్యకాలంలో స్థూల ఎఫ్‌డీఐలు స్థిరంగా ఉండగా దేశం నుండి తరలిపోయిన పెట్టుబడులు బాగా పెరిగాయి. నికర ఎఫ్‌డీఐలు తగ్గడానికి ప్రధాన కారణం దేశం నుండి విదేశాలకు నిధులు తరలిపోవడమే. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్-అక్టోబర్ మధ్యకాలంలో దేశం నుండి బయటికి వెళ్లిన సొమ్ము 34.1 బిలియన్ డాలర్లు. గత సంవత్సరం ఇదే కాలంలో ఇది 26.4 బిలియన్ డాలర్లుగా నమోదైంది. దేశం నుండి తరలిపోతున్న పెట్టుబడులు 2017-18 నుండి పెరుగుతూనే ఉన్నాయి. స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) మందగించడం, కార్పొరేట్ లాభాలు పడిపోవడం ఈ పరిస్థితికి కారణమని ఈవై ఇండియా ప్రధాన విధాన సలహాదారు డీకే శ్రీవాత్సవ తెలిపారు. 'ప్రపంచంలోని వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న ఘర్షణల నేపథ్యంలో ప్రపంచ వాణిజ్యం భారత్‌కు అనుకూలంగా లేదు. ఎగుమతులు, పెట్రోలియం ధరలు, సరఫరాలకు సంబంధించి మనం ఇప్పుడు క్లిష్టమైన పరిస్థితులను ఎదుర్కొంటున్నాము. ఇప్పుడు ప్రపంచంలో సౌకర్యవంతంగా ఉన్న ఏకైక ఆర్థిక వ్యవస్థ అమెరికాయే' అని ఆయన చెప్పారు. 'ప్రస్తుతం నెలకొన్న భౌగోళిక రాజకీయ అనిశ్చితి, అమెరికా ఎన్నికల ఫలితాల కారణంగా పెట్టుబడిదారుల వైఖరిలో మార్పు వచ్చింది. ఫలితంగా దేశంలోని సొమ్ము డాలర్ల రూపంలో ఆస్తులుగా మారిపోతోంది' అని న్యూఢిల్లీలోని గ్రాంట్ థ్రాన్‌టన్ భారత్ సంస్థ భాగస్వామి రిషి షా తెలిపారు. సెక్యూరిటీల మార్కెట్‌లో పెట్టుబడులు పెట్టే విదేశీ ఇన్వెస్టర్లు ఇప్పుడు ప్లాంట్లు, ఫ్యాక్టరీల వంటి వాస్తవిక ఆస్తుల్లో కూడా ప్రత్యక్ష పెట్టుబడులు పెడుతున్నారని ఆయన చెప్పారు. కాగా అధికారిక గణాంకాల ప్రకారం విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు (ఎఫ్‌పీఐలు...ఒక దేశానికి చెందిన పెట్టుబడి దారు మరో దేశంలో స్టాక్స్, బాండ్లు, మ్యూచువల్ ఫండ్స్ వంటి ఆస్తులు కొనుగోలు చేస్తే అతనిని ఎఫ్‌పీఐ అంటారు) గత సంవత్సరం ఏప్రిల్-డిసెంబర్ మధ్యకాలం లో భారతీయ మార్కెట్ల నుండి రూ.2.5 లక్షల కోట్లను తరలించారు.

### దేశీయ కంపెనీలదీ అదే దారి

ఇదిలావుంటే పులి మీద పుట్రలా భారతీయ కంపెనీలు కూడా పక్క చూపులు చూస్తున్నాయి. 2011-12 ఏప్రిల్-అక్టోబర్ మధ్య కాలంలో భారతీయ కంపెనీలు విదేశాల్లో 6.5 బిలియన్ డాలర్లు పెట్టుబడి పెడితే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అదే కాలంలో 12.4 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టాయి. 2011-12 తర్వాత ఈ స్థాయిలో భారతీయ కంపెనీలు విదేశాల్లో పెట్టుబడి పెట్టడం ఇదే మొదటిసారి. గత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్-అక్టోబర్ మధ్య దేశీయ కంపెనీలు విదేశాల్లో పెట్టిన పెట్టుబడులు ఎనిమిది బిలియన్ డాలర్లు కాగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరం అదే కాలంలో అవి ఏకంగా 55 శాతం పెరిగాయి. ప్రపంచంలో ఎక్కడ చూసినా ఆర్థిక అస్థిరత కొనసాగుతోందని, ఇప్పుడు పోటీ మొత్తం భారత్, అమెరికా మధ్యేనని శ్రీవాత్సవ చెప్పారు. చైనా, యూరప్ వ్యవస్థలు ఆకర్షణీయంగా లేవని, స్వల్పకాలంలో భారత్ కంటే అమెరికా ఆర్థిక వ్యవస్థ మంచి పనితీరు కనబరుస్తుందని ఇన్వెస్టర్లు భావిస్తున్నారని వివరించారు. వాణిజ్యాన్ని వేగవంతం చేసుకునేందుకు వ్యూహాత్మకంగా భారతీయ కంపెనీలు విదేశాల్లో పెట్టుబడి పెడుతున్నాయని షా అభిప్రాయపడ్డారు.

---

## అసమానతలు రూపుమాపేందుకు కామన్ స్కూల్ స్కూల్ విధానమే పరిష్కారం

- టీపీటీఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణలో హరగోపాల్




**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**

రాష్ట్రంలో విద్యారంగంలో అసమానతలను రూపుమాపేందుకు కామన్ స్కూల్ విధానాన్ని అమలు చేయడమే పరిష్కారమని తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ ప్రధాన కార్యదర్శి ప్రొఫెసర్ హరగోపాల్ అన్నారు. సోమవారం హైదరాబాద్‌లో టీపీటీఎఫ్ నూతన సంవత్సరం డైరీ, క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు.నీ సందర్భంగా హరగోపాల్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో విద్యారంగం విధ్వంసానికి గురైందన్నారు. దాన్నుంచి బయటపడాలంటే విద్యారంగానికి 20 శాతం నిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు. అందరికీ ఉచితంగా, సమానమైన, ప్రమాణాలతో కూడిన విద్యను అందించాలని కోరారు. విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు ఉపాధ్యాయులు కూడా అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ కన్వీనర్ కె లక్ష్మినారాయణ, టీపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సిహెచల్ అనిల్‌కుమార్, ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి, మాజీ అధ్యక్షులు వై అశోక్‌కుమార్, కార్యదర్శులు లక్ష్మయ్య యాదవ్, డి రాజయ్య, ఉపాధ్యాయ దర్శిని ప్రధాన సంపాదకులు ఎం ప్రకాశ్‌రావు, పీడీఎస్‌యూ నాయకులు రామకృష్ణ, మహేష్, ప్రదీప్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

---

## బీజేపీ కార్యాలయ ముట్టడికి మాలసంఘాల జేఏసీ యత్నం

- అడ్డుకుని అరెస్టు చేసిన పోలీసులు



**నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్**

కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పార్లమెంట్‌లో బాబాసాహెబ్ డాక్టర్ అంబేద్కర్‌ను అవమానించిన తీరుకు నిరసనగా మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన బీజేపీ కార్యాలయాల ముట్టడి విజయవంతమైంది. నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయం ముట్టడికి మాల సంఘాల జేఏసీ చైర్మెన్ జి.చెన్నయ్య, కో-చైర్మన్‌లు బూర్గుల వెంకటేశ్వర్లు,చెరుకు రాంచందర్, గోపోజు రమేష్, ఎస్.నాను, కె.ఇందిరా, తాలూకా అనిల్, గాజుల నాగరాజు, గోకుల్ కళ్యాణ్, దాసరి భాస్కర్, బొట్టు బాలకృష్ణ, ప్రభాకర్, ఆకాశ్, కె.బి.రాజు, రామ్మోహన్ తదితరులు బయలుదేరారు. ఆఫీసు దగ్గరకు వెళ్లకుండా మెట్రో స్టేషన్ సమీపంలో పోలీసులు వారిని అడ్డుకుని అరెస్టు చేశారు. కాంచన్ బాగ్ పోలీసు స్టేషన్‌కు తరలించారు. పోలీసులు అడ్డుకునే క్రమంలో అమిత్‌షాకు, బీజేపీకి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

## వేధింపులు ఆపకుంటే తీవ్ర ప్రతిఘటన

- శాసనమండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారి

**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**

తమ నాయకులపై వేధింపులు ఆపకుంటే తీవ్రంగా ప్రతిఘటిస్తామని శాసనమండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారి హెచ్చరించారు. సోమవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మధుసూదనాచారి, ఇతర నాయకులు వేరు వేరుగా మీడియాతో మాట్లాడారు. ఏడాదిలో బీఆర్ఎస్ సత్తా ఏమిటో చూపిస్తామన్నారు. అన్నింటా విఫలమైన రేవంత్ రెడ్డి సర్కార్ విఫలమైందని విమర్శించారు. ఎకరాకు రూ.15 వేలు ఇస్తామని రూ.12 వేలే ఇస్తూ రైతుల ఆగ్రహం నుంచి తప్పించుకునేందుకు ఫార్ములా వన్ కేసు తెచ్చారని ఆరోపించారు. హైదరాబాద్, కేటీఆర్ ప్రతిష్టను దెబ్బతీసేందుకు కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. హైకోర్టులో తీర్పు రిజర్వ్ లో ఉండగా కేటీఆర్ కు ఏసీబీ నోటీసులు ఎలా ఇస్తుందని ప్రశ్నించారు. కేటీఆర్ వెంట న్యాయవాదిని అనుమతించకపోవడం ప్రాథమిక హక్కును హరించడమేనని చెప్పారు.

మాజీ మంత్రి ,ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి ,మాజీ ఎమ్మెల్యేలు బాల్క సుమన్ ,గాదరి కిషోర్ కుమార్ ,కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిలతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. విచారణాధికారి కేటీఆర్ దగ్గరికి వచ్చి లేఖ తీసుకోవడంతో రేవంత్ రెడ్డి బొక్కా బోర్లా పడ్డారని ఎద్దేవా చేశారు. పబ్లిక్ డొమైన్లో ఉన్న ఎలెక్టోరల్ బాండ్స్ గురించి కొత్తగా ఏదో కనుగొన్నట్టు చెబుతున్నారన్నారు. గ్రీన్ కో కంపెనీ కాంగ్రెస్ కు రూ.27 కోట్లు ఇచ్చిందని గుర్తుచేశారు. ఏసీబీ హై కోర్టు ముందుంచిన 200 పేజీల రిపోర్ట్‌లో గ్రీన్‌కో ప్రస్తావన ఎందుకు లేదు ? అని ప్రశ్నించారు.మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ హామీలు అమలు చేయలేకే సీఎం రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని విమర్శించారు. రుణమాఫీ 40 శాతమే చేసి, కోడలుకు రూ.2,500, అత్తకు రూ.4,000, కళ్యాణలక్ష్మితో పాటు తులం బంగారం అని అమలు చేయకుండా మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పారదర్శక విచారణ అంటూ కేటీఆర్ వెంట లాయర్ ఉండేందుకు ఎందుకు అనుమతించలేదని ప్రశ్నించారు. ముఖ్యమంత్రిగా ఎవరూ గుర్తించడం లేదనీ, అందుకే ఆయన పేరును మరిచిపోతున్నారని ఎద్దేవా చేశారు.

## వాటికన్‌లో తొలి మహిళా ప్రీస్ట్‌గా సిస్టర్ షిమోనా

- ప్రకటించిన పోప్ ఫ్రాన్సిస్

**వాటికన్ సిటీ :** ప్రధానమైన వాటికన్ కార్యాలయ నాయకత్వ బాధ్యతలను చేపట్టేందుకు ఒక మహిళ పేరును పోప్ ఫ్రాన్సిస్ సోమవారం ప్రకటించారు. కేథలిక్ చర్చి జారీ చేసే మతపరమైన ఆదేశాలన్నింటికీ ఈ కార్యాలయమే బాధ్యురాలని, ఇటలీకి చెందిన నన్ సిస్టర్ షిమోనా బ్రాంబిల్లా ఈ బాధ్యతలు చేపడతారని పేర్కొన్నారు. చర్చి పాలనా వ్యవహారాల్లో మహిళా నాయకత్వానికి ప్రాధాన్యత ఇవ్వాలని, మరింత మంది మహిళలు ఇందులోకి రావాలన్నది ఫ్రాన్సిస్ లక్ష్యంగా వుంది. ఆ దిశగా ఈ నియామకం ప్రధాన చర్యగా భావిస్తున్నారు. కొన్ని వాటికన్ కార్యాలయాల్లో నెంబర్ 2 స్థానంలో మహిళలను నియమించినప్పటికీ కేథలిక్ చర్చికి కీలక పాలనా విభాగమైన హోలీ సీ క్యూరియా సమావేశానికి ఒక మహిళను ప్రిఫెక్ట్‌గా లేదా ప్రీస్ట్‌గా ఎన్నడూ నియమించలేదు. చారిత్రక ప్రాధాన్యత సంతరించుకున్న బ్రాంబిల్లా నియామకాన్ని వాటికన్ మీడియా ధ్రువీకరించింది. వాటికన్‌లో తొలి మహిళా ప్రీస్ట్ సిస్టర్ షిమోనా బ్రాంబిల్లా అని తన వార్తా కథనంలో వ్యాఖ్యానించింది.

---

# వర్సిటీల్లో ఆచార్యులేరీ?

- 73 శాతం పోస్టులు ఖాళీ...
- పనిచేస్తున్న ప్రొఫెసర్లు 26 శాతమే
- రిటైర్మెంట్లే తప్ప నియామకాల్లేవు

**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**

రాష్ట్రంలోని ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో ఆచార్యులు కనిపించడం లేదు. ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు ఖాళీగా ఉంటున్నాయి. విశ్వవిద్యాలయాల్లో ప్రొఫెసర్లు రిటైర్ అవుతున్నారు కానీ నియామకాల ప్రక్రియ మాత్రం చేపట్టడం లేదు. దీంతో విశ్వవిద్యాలయాలు ఖాళీగా మారే పరిస్థితి దాపురించింది. రాష్ట్రంలో 12 విశ్వవిద్యాలయాల పరిధిలో 2,857 పోస్టులను ప్రభుత్వం మంజూరు చేసింది. అందులో 757 (26.50 శాతం) మంది ఆచార్యులు మాత్రమే పనిచేస్తున్నారు. 2,060 (73.50 శాతం) పోస్టులు ఖాళీగా ఉండడం గమనార్హం. రాష్ట్రంలో ప్రతిష్టాత్మకమైన ఉస్మానియా విశ్వవిద్యాలయం (ఓయూ)లో 1,267 ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులుంటే, వాటిలో 376 (29.68 శాతం) మంది మాత్రమే పనిచేస్తున్నారు. ఏకంగా 891 (70.32 శాతం) ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇక కాకతీయ విశ్వవిద్యాలయం (కేయూ)లో 409 ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులుంటే, 86 (21.03 శాతం) మంది మాత్రమే విధుల్లో ఉన్నారు. దాదాపు 323 (78.97 శాతం) ప్రొఫెసర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ పరిస్థితి ప్రతిష్టాత్మకమైన ఆ రెండు విశ్వవిద్యాలయాలకే పరిమితం కాలేదు. రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాల్లోనూ ఇలాంటి పరిస్థితే ఉన్నది. ప్రతినెలా ప్రొఫెసర్లు ఉద్యోగ విరమణ పొందుతున్నారు. 12 ఏండ్లుగా నియామకాల ప్రక్రియ మాత్రం చేపట్టడం లేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో చివరిసారిగా 2013లో విశ్వవిద్యాలయాల్లో ప్రొఫెసర్ పోస్టుల నియామకాల ప్రక్రియ సాగింది. తెలంగాణ ఆవిర్భవించిన తర్వాత వర్సిటీల్లో నియామకాల ప్రక్రియను ప్రభుత్వం చేపట్టకపోవడం గమనార్హం. తెలంగాణ వచ్చినా వర్సిటీల్లో పోస్టుల భర్తీ ఊసే లేదని విద్యార్థులు, నిరుద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇంకోవైపు పలు విశ్వవిద్యాలయాల్లో ప్రొఫెసర్లు లేని కారణంగా ఇతర వర్సిటీలకు చెందిన ప్రొఫెసర్లను రిజిస్ట్రార్లుగా నియమిస్తున్నారు.

శాతవాహన విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్‌గా ఓయూకు చెందిన రవికుమార్ జాస్తి నియమితులు కావడమే ఇందుకు నిదర్శనం. ప్రొఫెసర్ పోస్టులు ఖాళీగా ఉండడంతో పలు విభాగాలు మూతపడే ప్రమాదమున్నది. పరిశోధనలు కుంటుపడుతున్నాయి. న్యాక్, ఎన్‌బీఏ గ్రేడ్‌లపై ప్రభావం పడుతున్నది. దీంతో ప్రొఫెసర్ల వయోపరిమితిని 60 ఏండ్ల నుంచి 65 ఏండ్లకు పెంచాలన్న ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్నత విద్యామండలి పంపించింది. దీనిపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉన్నది.

### నియామకాలకు విధానమే లేదు

విశ్వవిద్యాలయాల్లో ఆచార్యుల పోస్టులను త్వరలోనే భర్తీ చేస్తామంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. కానీ విశ్వవిద్యాలయాల్లో ఆచార్యుల పోస్టుల భర్తీకి విధానమే లేకపోవడం గమనార్హం. గతంలో విశ్వవిద్యాలయం యూనిట్‌గా ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి వర్సిటీలే నోటిఫికేషన్లను విడుదల చేసి నియామకాల ప్రక్రియను చేపట్టే విధానం ఉండేది. బీఆర్ఎస్ ప్రభుత్వం ఆ విధానానికి స్వస్తి పలికింది. రాష్ట్రమంతా ఒకే యూనిట్‌గా పరిగణనలోకి తీసుకుని ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేయాలని నిర్ణయించింది. అందుకనుగుణంగా తెలంగాణ కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డు బిల్లును రూపొందించింది. అసెంబ్లీలో ఆమోదించి గవర్నర్ ఆమోదానికి పంపించింది. ఆ బిల్లు ద్వారా విశ్వవిద్యాలయాల స్వయం ప్రతిపత్తి దెబ్బతింటుందని ప్రొఫెసర్ల నుంచి వ్యతిరేకత వచ్చింది. దీంతో ఆ బిల్లును రాష్ట్రపతి పరిశీలనకు గవర్నర్ పంపించారు. ఇప్పటి వరకు ఆ బిల్లును రాష్ట్రపతి ఆమోదించలేదు, తిరస్కరించలేదు. దీంతో తెలంగాణ కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డు బిల్లు ప్రశ్నార్థకంగా ఉన్నది. అయితే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాత్రం విశ్వవిద్యాలయాల్లో బోధనా సిబ్బంది పోస్టులను కూడా భర్తీ చేస్తామని ప్రకటించారు. అందుకోసం ఏ విధానా న్ని అనుసరిస్తారనేది వెల్లడించలేదు. ఇంకోవైపు రాష్ట్రపతి వద్ద పరిశీలనలో ఉన్న కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డు బిల్లును వెనక్కి తీసుకోవాల్సి ఉన్నది. ఆ తర్వాత కొత్త విధానాన్ని ప్రకటించాలి. కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డు బిల్లును వెనక్కి తీసుకుని పాత పద్ధతిలోనే విశ్వవిద్యా లయం యూనిట్‌గా ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేయాలని విద్యా వేత్తలు, నిపుణులు సూచిస్తున్నారు. అప్పుడే ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుందని చెప్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచిచూడాల్సిందే.

---

# ఈటలకు సీనియర్ల చెక్ !

**అధ్యక్షపదవి రాకుండా అడ్డగించే ప్రయత్నాలు**

- వామపక్షవాది ముద్ర వేసి వెనక్కి కొట్టే ప్రయత్నం
- బీజేపీ రాష్ట్ర నేతలు పొమ్మనలేక పొగబెడుతున్నారనే చర్చ
- హైడ్రా, మూసీ సుందరీకరణలో దూకుడుగా వెళ్లినా దక్కని గుర్తింపు
- ఎంత చేసినా ఇంతేనా అంటూ ఈటల మౌనం
- కొంత కాలంగా బీజేపీ ఆఫీసుకూ రాని వైనం




**నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్**

ఒకప్పుడు బీఆర్ఎస్‌లో కింగ్. కేసీఆర్ తర్వాత అంతటి లీడర్. తెలంగాణ ఉద్యమం సమయంలో తన వాగ్ధాటితో తనకంటూ ప్రత్యేక అభిమానులను సృష్టించుకున్న నేత. ఆస్థాయి నేత బీఆర్ఎస్ నుంచి బీజేపీలో చేరాక ఆయన రాజకీయ ఎదుగుదల పల్లేరు కాయల మీద నడక మాదిరిగా మారింది. బీజేపీలో ఏది చేయబోయినా..పంటి కింద రాయి మాదిరిలా సీనియర్ల తీరు ఆయనకు ఆటంకంగా మారింది. బీఆర్ఎస్‌లో ఉన్నంత కాలం ఓటమి ఎరగని ఆయన మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన రెండు చోట్లా ఘోర పరాభవాన్ని ఎదుర్కొన్నారు. ఆ తర్వాత వెంటనే వచ్చిన పార్లమెంట్ ఎన్నికల్లోనూ పార్టీ రాష్ట్ర నాయకత్వం నుంచి పెద్దగా సపోర్టు లేకపోయినా..రేయింబవళ్లు కష్టపడి తన సొంత టీమ్‌తో ముందుకెళ్లి తన వ్యక్తిగత ఇమేజితో గెలిచారు. ఎంపీగా గెలిచిన తర్వాత అధ్యక్షస్థానం కోసం ఆయన తీవ్ర ప్రయత్నం చేస్తూ వస్తున్నారు. అమిత్‌షాతో నేరుగా మాట్లాడే, రాజకీయాలపై చర్చించే చొరవ ఉన్న ఈటలకే రాష్ట్ర అధ్యక్ష పీఠం దక్కబోతుందనే ప్రచారమూ జరిగింది. కానీ, ఆయన అధ్యక్షుడైతే తమకు ఎక్కడ ముప్పు వస్తుందో అన్న భయం సీనియర్ నేతల్లో నెలకొంది. దీంతోనే ఆయనకు అధ్యక్ష పదవి రాకుండా ఇద్దరు కేంద్ర మంత్రులు, ఆర్ఎస్ఎస్ ముఖ్యనేతలు రంగంలోకి దిగి ఈటలపై జాతీయ నాయకత్వం వద్ద నెగెటివ్‌గా చెప్పినట్టు తెలిసింది. కేంద్రమంత్రులు జి.కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌కుమార్, బీజేపీ పార్లమెంట్ బోర్డు సభ్యులు, ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్‌లు ఈటలకు ఇవ్వొద్దని అధిష్టానం వద్ద తెగేసి చెప్పినట్టు ప్రచారం జరుగుతున్నది. తమ అనుచరులకు ఇప్పించుకునే ప్రయత్నాల్లో ఎవరికివారే మునిగిపోయారు. బండి సంజయ్ ఒకడుగు ముందుకేసి పదేపదే అర్బన్ నక్సలైట్లు తెలంగాణను ఏలుతున్నారని మాట్లాడటం కూడా ఈటలను వెనక్కికొట్టడంలో భాగమేననే చర్చ బీజేపీ శ్రేణుల్లోనే జరుగుతున్నది. హైడ్రా కూల్చివేతలు, మూసీ సుందరీకరణ విషయంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రతిరోజూ ఈటల బస్తీల్లో తిరిగి బాగా పాపులర్ అయ్యారు. ఆ తర్వాతనే కేంద్రమంత్రులు అలర్ట్ అయ్యి బస్తీల్లో నిద్ర కార్యక్రమానికి ఉపక్రమించారు. ఈటలకు పూర్తి క్రెడిట్ రాకుండా చూడటంలో సక్సెస్ అయ్యారు. అదే సమయంలో కిందిస్థాయిలో హార్డ్‌కోర్ బీజేపీ శ్రేణుల నుంచి ఈటలకు సహకారం దక్కకుండా చేయడంలో ఆ ముగ్గురు నేతలు సక్సెస్ అయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఏడాది పాలన వైఫల్యాలపై బీజేపీ తలపెట్టిన సభ బాధ్యతలను జాతీయ నాయకత్వం ఈటలకు అప్పగించింది. అంతా తానై ముందుండి సరూర్‌నగర్ సభ జయప్రదం చేయడం కోసం ప్రయత్నం చేశారు. కానీ, అక్కడా ఆయనకు క్రెడిట్ దక్కొద్దనే ఆలోచనతో పార్టీ సీనియర్ నేతలు, ఎంపీలు, ఎమ్మెల్యేలు సహకరించలేదు. దీంతో ఆ సభకు పట్టుమని ఐదారు వేల మంది కూడా రాలేదు. దీనిపై బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా ఒకింత అసహనం వ్యక్తం చేసినట్టు తెలిసింది. ఈటలను బ్లేమ్ చేయడంలో ఈ విధంగా బీజేపీ సీనియర్ నేతలు సక్సెస్ అయ్యారు. ఎంత చేసినా ఇంతేనా అని ఈటల రాజేందర్ డైలమాలో పడిపోయారు. బీఆర్ఎస్‌లో ఉన్నప్పుడు తనకు దక్కిన గౌరవమేంటి?(చివర్లో ఒక సంవత్సరం మినహా) బీజేపీలో దక్కుతున్న గౌరవమేంటి? బీఆర్ఎస్‌లో కంటే బీజేపీలోకి వచ్చాకనే ఎక్కువ అవమానాలకు గురువుతున్నానని బేరీజు వేసుకునే ఆయన ఇటీవల మౌనం దాల్చారని వినిపిస్తోంది. తనకు అధ్యక్ష పదవి రాకుండా జాతీయ స్థాయిలో రాష్ట్ర నేతలు ఫైరవీలు చేయడంపై ఆయన గుర్రుగా ఉన్నారు. అందుకే ఈటల రాజేందర్ బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి రావట్లేదనే చర్చా నడుస్తున్నది. ఈటల మౌనం ఏ పరిణామాలకు దారితీస్తుందో వేచిచూడాల్సిందే.


**SOUTH INDIAN Bank**
బ్రాంచ్ : మదీనాగూడ, శేరిలింగంపల్లి, ఇ.నెం.1-55/3/2, ప్లాట్ నెం.23, సర్వే నెం. 225, హైదరాబాద్, తెలంగాణ-500049.

**బంగారం వేలం**

ఏదైతే, ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి, రుణగ్రహీత అతను పొందిన బంగారు రుణానికి సంబంధించి బకాయిలను క్లియర్ చేయాలని కోరుతూ అమ్మకపు నోటీసు(లు) జారీచేశారు. బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో రుణగ్రహీత విఫలమయ్యారు, ఇందుమూలముగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి నోటీసు ఇవ్వడమేమనగా క్రింది సంతకందారులు "ఏదైతే ఉన్నదో ప్రాతిపదికన" & "అక్కడ ఏదైనా ప్రాతిపదికన" & "రికోర్స్ లేకుండా ప్రాతిపదికన" కచ్చితంగా బంగారు ఆభరణాల యొక్క వేలంను నిర్వహిస్తారు. మాయొక్క మదీనాగూడ బ్రాంచ్ వద్ద 10.01.2025న సా. 02:30 గం. నుంచి సా. 04:00 గం. వరకు వేలం నిర్వహించబడును.

| రుణగ్రహీత పేరు | ఖాతా సంఖ్య | బంగారం స్థూల బరువు | బంగారం నికర బరువు |
|---|---|---|---|
| పోలిసేని రాజారమేశ్ | 0548653000087826 | 111.15 గ్రాములు | 106.89 గ్రాములు |

దయచేసి సంప్రదించగలరు:- మరింత సమాచారం, వివరమైన నిబంధనలు & షరతుల కోసం 6309788769
సం/- బ్రాంచ్ మేనేజర్, ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్.



**KVB కరూర్ వైశ్యా బ్యాంక్**
**బంగారునగల వేలం ప్రకటన**

మా బ్యాంకు శాఖలయందు ఈ దిగువ ఉదహరించిన వ్యక్తులు వారి తాలూకు బంగారు నగలు తాకట్టు పెట్టి ఋణము పొందియున్నారు. లోన్ దరఖాస్తులో సూచించిన చిరునామాకు నోటీసులు పంపించినా ఋణము తిరిగి చెల్లించనందువల్ల అభరణములను క్రింద కనబరిచిన బ్రాంచి అవరణములో తేది:16.01.2025, మ॥ 3.00 గం॥లకు వేలం వేయబడును

ఎస్ ఆర్ నగర్ బ్రాంచ్ : 10/A. MIGH, గ్రౌండ్ ఫ్లోర్, జాస్తి టవర్స్, సంజీవ రెడ్డి నగర్, హైదరాబాద్, తెలంగాణ - 500038.

| క్ర. సం. | ఖాతాదారుని పేరు మరియు చిరునామా | బంగారం గ్రాములలో | రిజర్వు ధర | ధరావత్తు |
|---|---|---|---|---|
| 1 | ఎ బాల రమ్య నాయుడు, F-203, 1-10-397/1 విలాయస్ లేక్ వ్యూ మిర్రర్ బ్రమన్‌వాడి, బేగంపేట్, హైదరాబాద్. | స్థూల. 478.3 | రూ. 2000000/- | రూ. 200000/- |

ముఖ్యమైన నియమ నిబంధనలు: 1) పైన తెలిపిన ఋణగ్రహీతకు జారీ నోటీసులు అవి ఏకారణము చేతనైననూ తిరిగి వచ్చినచో దీనినే ఆఖరి నోటీస్‌గా భావించవలెను. 2). ఒక వేళ ఋణగ్రహీత మరణించినచో వారి వారసులకు కూడా ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది. 3). ధరావత్తును బ్యాంకు వారు వేలం తేది మ॥2.00 గం॥ల వరకు మాత్రమే స్వీకరించబడును. 4). విజయవంతమైనవి పాటదారుడు వేలం తేది 16.01.2025 మ॥3.00 గం॥లలోధరావత్తు మినహా మిగిలిన మొత్తమును చెల్లించి, నగలను సొంత బాధ్యత వహించి పొందవలెను. 5). నగల నాణ్యతను పాటకు ముందుగానే పాటదారుడు పరిచూసుకోవలెను. అందుకు బ్యాంకు బాధ్యత వహించజాలదు. 6). ఏవిధమైన ముందస్తు ప్రకటన లేకుండా వేలమును పాక్షికముగాను, మొత్తంగాను రద్దు చేయుటకు అధికారము బ్యాంకుకు కలదు. 7). పాటదారుడు సరైన గుర్తింపు కార్డు మరియు చిరునామా రుజువులను ప్రథమంగా దాఖలు చేయుట తప్పనిసరి. 8). ఇతర ముఖ్య నియమ నిబంధనల కొరకు బ్రాంచి నందు సంప్రదించగలరు. 9). అభరణాల అమ్మకంపై GST వర్తించును. సంప్రదించండి:040-29557907/08
తేది : 06.01.2025, స్థలం : హైదరాబాద్ Sd/- బ్రాంచి మేనేజర్



**ORIX ఓరిక్స్ లీజింగ్ & ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్**
(ఇంతకుముందు ఓఏఐఎస్ ఆటో ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్)
(ఒరిక్స్ ఆటో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సర్వీసెస్ లిమిటెడ్ యొక్క సబ్సిడరీ)
రిజిస్టర్డ్ కార్యాలయం: ప్లాట్ నెం.94, మరోల్ కో-ఆపరేటివ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్, అంధేరి-కుర్లా రోడ్డు, అంధేరి (ఈస్ట్), ముంబయి-400 059.
Tel.: + 91 22 2859 5093 / 6707 0100 | Fax: +91 22 2852 8549
Email: info@orixindia.com | www.orixindia.com | CIN: U74900MH2006PLC163937

**స్వాధీనతా ప్రకటన**
(సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(1) ప్రకారం)

ఏదైతే, క్రింది సంతకందారురు ఓరిక్స్ లీజింగ్ & ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదవగల సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ, సదరు నోటీసు తేదీ నుండి 60 రోజుల్లోగా చెల్లించాలని కోరుతూ తేది:02-11-2023 నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తాన్ని అనగా రూ.2,30,61,145/- (రూపాయలు రెండు కోట్ల ముప్పై లక్షల అరవై ఒకటి వేల ఒక వంద నలభై ఐదు మాత్రమే) లను తిరిగిచెల్లించమని రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు/తనఖాపెట్టినవారైన ఎస్.ఎం. సోమశేఖర్, ఎం.శ్రీదేవి శ్రీరాములు & నేతాజి శ్రీరాములు వారిని కోరుతూ డిమాండ్ నోటీసు జారీచేయడమైనది.

1.రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలు బకాయి వాన్న మొత్తాలను తిరిగిచెల్లించుటలో విఫలం చెందినందున, ఇందుమూలంగా ప్రత్యేకంగా రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు సదరు రూల్స్ యొక్క రూల్ 9తో చదవగల సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ వివరించిన ఆస్తిని 03-01-2025 తేదీన భౌతికంగా తమ స్వాధీనంలోకి తీసుకోవడమైనది.

2. ప్రధానంగా రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమేమనగా, ఆస్తితో ఏవిధమైన లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలను జరపదలచిన వారు సదరు సంస్థ యొక్క నోటీసు ఛార్జ్‌కు లోబడి వాంటుందని మరియు బకాయి వాన్న రూ.2,30,61,145/- (రూపాయలు రెండు కోట్ల ముప్పై లక్షల అరవై ఒకటి వేల ఒక వంద నలభై ఐదు మాత్రమే) దానిపై భవిష్య వడ్డీతో పాటుగా మరియు ఇతర ఛార్జీలను కలుపుకొని డిమాండ్ నోటీసు తేదీ నుంచి బకాయి చెల్లింపు నాటికి/బకాయి రియలైజేషన్ నాటికి లెక్కించి చెల్లించవలెను.

**ఆస్తి యొక్క వివరణ:**

ఆస్తికి సంబంధించి ఫ్లాట్ నెం.103, మొదటి అంతస్తు, నిర్మిత విస్తీర్ణం 1045చ.అ. (కామన్ ఏరియాతో పాటుగా) దీనితో పాటుగా అవిభాజ్యమైన స్థలం యొక్క విస్తీర్ణంలో వాటా 28చ.గ. లేదా 23.40చ.మీ. ప్లాట్ నెం.158లో నిర్మితం, సర్వే నెం.19& 20, "స్వస్తిక్ టవర్స్" మోతినగర్, బబ్బుగూడ గ్రామం, మూసాపేట్ గ్రామ పంచాయతీ, బాలానగర్ మండలం, కూకట్‌పల్లి మున్సిపాలిటీ, రంగారెడ్డి జిల్లా, మరియు హద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నెం.104, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు:కారిడార్, పడమర: ఓపెన్ టు స్కై.

తేది:03-01-2025 తమరి విధేయుడు, అధీకృత అధికారి
ప్రదేశం: హైదరాబాద్ ఓరిక్స్ లీజింగ్ & ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్



**PUBLIC NOTICE**

General public notice are hereby noticed/ informed that M/s. NORDEN BUILDERS AND DEVELOPERS vide Firm Reg. No 2749 of 2023. represented by Partners Mr. ALLU RAMAKRISHNA REDDY & Mr. HARISH DUGYALA having its registered office at PLOT NO 60, FLAT NO 402, ABHIS HIRANYA, KAVURI HILLS, MADHAPUR, HYDERABAD, TG- 500081., India has decided to dissolve the Partnership firm having PAN AAVFN7195C any person having any claim or objections may inform to the undersigned in writing a week from today failing which we will proceed with this dissolution process as if there are no objections or claims from anyone.

-Sd- M/s. NORDEN BUILDERS AND DEVELOPERS
represented by Partners
Mr. ALLU RAMAKRISHNA REDDY
& Mr. HARISH DUGYALA
having its registered office at
PLOT NO 60, FLAT NO 402, ABHIS HIRANYA, KAVURI HILLS,
MADHAPUR, HYDERABAD,
TG- 500081. Ph:9515151251



**లాంఛనప్రాయంగా స్వాధీనతా ప్రకటన**

**ICICI Home Finance** రిజిస్టర్డ్ ఆఫీస్: ఐసిఐసిఐ బ్యాంక్ టవర్స్, బాంద్రా-కుర్లా కాంప్లెక్స్, బాంద్రా (ఈస్ట్), ముంబయి-400051
కార్పొరేట్ ఆఫీస్: ఐసిఐసిఐ హెచ్‌ఎఫ్‌సి టవర్, జెబి నగర్, అంధేరీ కుర్లా రోడ్, అంధేరీ ఈస్ట్, ముంబయి-400059
బ్రాంచ్ ఆఫీస్ : 1వ అంతస్తు, ఆఫీసు నెం. 16-11-20/7/ఎ, టి.వి.టవర్ ఎదురుగా, మలక్‌పేట, హైదరాబాద్-500036
బ్రాంచ్ ఆఫీస్ : 9వ అంతస్తు, యూనిట్ నెం.1005, వాసవి ఎంపీఎం గ్రాండ్, యెల్లారెడ్డి గూడ, అమీర్‌పేట, హైదరాబాద్-500073

ఏదైతే, క్రింది సంతకందారులు ఐసిఐసిఐ హోం ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదువగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న మొత్తంను తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ దిగువ పేర్కొన్న రుణగ్రహీతలకుడిమాండ్ నోటీసులు జారీచేయ బడినవి.

రుణగ్రహీత మొత్తంను తిరిగిచెల్లించుటలో విఫలం చెందిన కారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ-పేర్కొన్న తేదీలలో సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదువగల సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలతో క్రింది సంతకందారు దిగువ వివరించిన ఆస్తిని లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకొన్నారు. ప్రధానంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, సదరు ఆస్తితో లావాదేవీలు జరుపరాదని మరియు ఏదేని లావాదేవీలు జరుపదలచిన వారు ఐసిఐసిఐ హోం ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారికి చెల్లించుటకులోబడి జరుపుకోవచ్చును. చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) యొక్క నిబంధనలమేరకు అందుబాటులోని సమయానికి సెక్యూర్డ్ అస్సెట్స్‌ను విడిపించుకొనుటకు రుణగ్రహీత శ్రద్ధను ఆహ్వానిస్తున్నాం.

| క్ర. సం. | రుణగ్రహీత/సహ-రుణగ్రహీత పేరు/లోన్ అకౌంట్ నెంబర్ | ఆస్తి యొక్క వివరణ/స్వాధీనతా తేది | డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం (రూ.) | బ్రాంచ్ పేరు |
|---|---|---|---|---|
| 1. | మొహ్మద్ యూనస్ షరీఫ్ (రుణగ్రహీత), రేష్మా సుల్తానా (సహ-రుణగ్రహీత), LHDSK00001491797. | మున్సిపల్ నెం.5-4-780/5 కలిగిన ఇల్లు ఆస్తి మొత్తం (పిటిఐఎన్ నెం. 1080510572),విస్తీర్ణం : 44 చ.గజాలు, కట్టెలమండి వద్ద ఉన్నది, నాంపల్లి స్టేషన్ రోడ్, హైదరాబాద్, తెలంగాణ., సరిహద్దులు:- ఉత్తరం: 10 అ.ల రోడ్, దక్షిణం: గ్రేవ్ యార్డ్, తూర్పు: ఇ.నెం. 5-4-780/6,పడమర: ఇ.నెం. 5-4-780/4.,/స్వాధీనతా తేది:04-జనవరి-25. | 14-09-2024 Rs. 30,74,998.08/- | హైదరాబాద్ దిల్‌సుఖ్‌నగర్ |
| 2. | నాగరాజు దూండి బాలన్ పరుచూరి ( రుణగ్రహీత), పరుచూరి విజయలక్ష్మి ( సహ-రుణగ్రహీత ), LHNDH00001454660. | 3 బిహెచ్‌కె మొత్తం, ఫ్లాట్ నెం. 201 ( నార్త్ ఫేసింగ్), మూడో అంతస్తు, మున్సిపల్ నెం : 7-2/322/323/201 కలిగియున్నది. "గ్రీన్‌హౌస్"గా తెలిసిన బిల్డింగ్‌లో, 1382 చదరపు అడుగుల ప్లింత్ ఏరియాతోపాటు, కామన్ ఏరియాతో కలిపి, 100 చ.గజాల కారు పార్కింగ్‌తో, అవిభాజ్య వాటా 34 చదరపు గజాలతో, మొత్తం భూమి విస్తీర్ణం : 1192 చ.గజాల నుంచి, ప్లాట్ నెం. 322 మరియు 323, సర్వే నెం. 96/10 పార్ట్ నెం.1 మరియు నెం.2, పద్మశ్రీహిల్స్, బండ్లగూడ జాగీర్ గ్రామం మరియు గ్రామంపచాయతీ, రాజేంద్రనగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ 500086., సరిహద్దులు:- ఉత్తరం: 5'2" కారిడార్, ఓపెన్ టు స్కై ఫ్లాట్ నెం.202, దక్షిణం : ఓపెన్ టు స్కై, తూర్పు : ఓపెన్ టు స్కై పడమర: ఓపెన్ టు స్కై./ స్వాధీనతా తేది : 03-జనవరి-25. | 14-08-2024 Rs. 53,13,089.9/- | అమీర్‌పేట ఎస్‌డీఎంఎ |

ఇందుమూలంగా పైన పేర్కొన్న రుణగ్రహీత(లు)/హామీదారు(ల)కు మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా 30 రోజుల ప్రకటన ఇవ్వబడింది, ఒకవేళ బకాయిల చెల్లింపులో విఫలమైనట్లయితే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 మరియు 9 క్రింద నియమాల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 30 రోజులు ముగిసిన తర్వాత తాకట్టుపెట్టిన ఆస్తులు విక్రయించబడును.
తేది: జనవరి 07, 2025, ప్రదేశం: హైదరాబాద్, రంగారెడ్డి అధీకృత అధికారి, ఐసిఐసిఐ హోం ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్.

## రూ.7.98 కోట్ల విలువైన డ్రగ్స్ ధ్వంసం



నవతెలంగాణ-కామారెడ్డి

నిజామాబాద్ డివిజన్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి ఆదేశాల మేరకు కామారెడ్డి జిల్లాలోని వివిధ స్టేషన్లలో ఎన్‌డీపీఎస్ చట్టం ప్రకారం నమోదైన (71) కేసుల్లో రూ.7.98 కోట్ల విలువైన నిషేధిత మత్తు పదార్థాలను సోమవారం ధ్వంసం చేశారు. గంజాయి, ఆల్ఫ్రాజోలం, డైజోఫామ్, గంజాయి మొక్కలను జుక్రాన్‌పల్లి మండలం పడక్కల్ గ్రామంలో ఉన్న మెడికేర్ సర్వీసెస్ కెమికల్ ఫ్యాక్టరీలో ధ్వంసం చేసినట్టు కామారెడ్డి జిల్లా ఎక్సైజ్ అధికారి హనుమంతరావు తెలిపారు. అట్టి నిషేధిత మత్తు పదార్థాల్లో 1285.25 కేజీల ఎండు గంజాయి, 32.585 కేజీల ఆల్ఫ్రాజోలం, 71.845 కేజీల డైజోఫామ్, 114 గంజాయి మొక్కలు ధ్వంసం చేసినట్టు చెప్పారు. వీటి విలువ సుమారు రూ. 7,98,70,250 ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఇన్స్‌పెక్టర్లు విజయ్ కుమార్, మధుసూదన్ రావు, షాకీర్ హైమద్, సత్యనారాయణ, ఎస్ఐ విక్రమ్ కుమార్, నగేష్ సిబ్బంది పాల్గొన్నారు.

## సాఫ్ట్‌వేర్ దంపతుల ఆత్మహత్య

- అనాథలైన ఇద్దరు పిల్లలు
- అమీన్‌పూర్‌లో విషాదం



(ఫైల్)

నవతెలంగాణ-అమీన్‌పూర్

భార్యాభర్తలిద్దరూ ఉన్నతోద్యోగులు. మంచి జీతభత్యాలు పొందుతున్నారు. ముక్కుపచ్చలారని ఇద్దరు పిల్లలు.. సంతోషంగా సాగుతున్న ఆ కుటుంబంలో ఏ సమస్య వచ్చిందో కానీ.. భార్యాభర్తలు ఆత్మహత్య చేసుకున్నారు. ఇకపై తల్లిదండ్రుల ప్రేమ, ఆప్యాయత దొరకదని.. వారు లేరన్న విషయం తెలియని ఆ పసి హృదయాలు అనాథలయ్యారు. ఈ ఘటన సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్‌లో జరిగింది. వివరాలిలా ఉన్నాయి..

వరంగల్ జిల్లాకు చెందిన సందీప్(30), కీర్తి(26) దంపతులు హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు చేస్తున్నారు. అమీన్‌పూర్‌లోని బంధంకొమ్ము శ్రీధం హిల్స్ కాలనీలో నివాసం ఉంటున్నారు. ఇద్దరూ ఎంఎన్‌సీ కంపెనీల్లోనే పనిచేస్తూ మంచి వేతనాలు తీసుకుంటున్నారు. అయితే, సోమవారం ఇంట్లోనే ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. ఆత్మహత్యకు కారణాలు ఏంటనేది స్పష్టంగా తెలియరాలేదు. కానీ, కుటుంబ సమస్యలు, కలహాలతోనే ఆత్మహత్య చేసుకుని ఉండొచ్చని పోలీసులు భావిస్తున్నారు. ఈ జంటకు ఐదేండ్ల కిందట వివాహమైంది. మూడేండ్ల కుమార్తె, 14 నెలల కొడుకు ఉన్నారు. ఆ పసివాళ్లను చూసిన వారంతా కంటతడి పెట్టుకున్నారు. మృతదేహాలను పటాన్‌చెరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పోస్టుమార్టం అనంతరం స్వగ్రామానికి తరలించనున్నారు. కేసు దర్యాప్తులో ఉంది.

## భారతీయ రైల్వేలకు బెంచ్ మార్క్



(మొదటిపేజీ తరువాయి)

ఇస్తోందని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయం, సహకారంతో వివిధ ప్రాజెక్టుల అమలుకు పరస్పర సహకారం అందించుకోవాలని సూచించారు. ఇప్పటిదాకా రూ.32వేల కోట్లను కేంద్ర ప్రభుత్వం వివిధ ప్రాజెక్టుల కోసం అందించిందని తెలిపారు.

**కేంద్రం ప్రత్యేక నిధులు కేటాయించాలి : మంత్రి శ్రీధర్‌బాబు**

చర్లపల్లి రైల్వే టెర్మినల్ నుంచి రవాణా సదుపాయాల మెరుగుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా ఇందుకోసం ప్రత్యేక నిధులను మంజూరు చేయాలని కోరారు.

**ఇది ఆదర్శ టెర్మినల్ : రైల్వే సహాయ మంత్రి వి. సోమన్న**

చర్లపల్లి టెర్మినల్ దేశంలోనే అద్భుత ఆదర్శ టెర్మినల్ అని కేంద్ర రైల్వే సహాయ మంత్రి వి.సోమన్న అన్నారు. రాష్ట్రంలో రూ.2వేల కోట్లతో ఆర్ఓబీ, ఆర్‌యూబీలను నిర్మించడానికి నిధులు విడుదల చేసిందని, ఇది ప్రధానమంత్రి రాష్ట్రానికి ఇచ్చిన బహుమానం అని తెలిపారు. ఈ టెర్మినల్ నుంచి వివిధ ప్రాంతాలకు అప్రోచ్ రోడ్ల నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని సూచించారు.

**అభివృద్ధికి కట్టుబడిన కేంద్రం : కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి**

తెలంగాణ, హైదరాబాద్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. తెలంగాణ గేమ్ చేంజర్‌గా ట్రిపుల్ ఆర్ ఉండబోతుందని చెప్పారు.

**గొప్ప విజన్‌తో చర్లపల్లి టెర్మినల్ నిర్మాణం : ఎంపీ ఈటల రాజేందర్**

హైదరాబాద్ నగరాన్ని సంపూర్ణంగా అభివృద్ధి చేయాలనే సంకల్పంతో చర్లపల్లి టెర్మినల్ నిర్మాణం చేసి తెలంగాణ ప్రజలకు అంకితం చేస్తున్నామని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ప్రపంచ దేశాలతో పోటీపడే విధంగా దేశ వ్యాప్తంగా మోడ్రన్ రైల్వే స్టేషన్లు నిర్మాణం జరుగుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ విష్ణుదేవ్‌వర్మ, కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్, కేంద్ర మంత్రులు రవనీత్ సింగ్, నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి, ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్, కీసర ఆర్డీఓ సైదులు తదితరులు పాల్గొన్నారు.

## రమేష్‌బిధూరిపై కఠిన చర్యలు తీసుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)

ప్రజల దృష్టిని మళ్లించేందుకే బీజేపీ ఉద్దేశపూర్వకంగా ఇలాంటి వ్యూహాన్ని అనుసరిస్తున్నట్టు కనిపిస్తోందని పార్టీ విమర్శించింది.

గతంలో పార్లమెంట్‌లో పార్లమెంట్ సభ్యుడు దానిష్ అలీపై కూడా రమేష్ బిధూరి మతోన్మాద, అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసింది. బీజేపీ నిజమైన స్వభావం, వ్యవహార శైలి, ఎజెండా వంటి విషయాలను ఈ సంఘటన చాలా స్పష్టంగా వెల్లడించిందని సీపీఐ(ఎం) పేర్కొంది.

ఈ విషయమై ప్రధాని నరేంద్ర మోడీ మౌనం వహించడం చూస్తుంటే దీనంతటికీ ఆయన ఆమోద ముద్ర వుందని అనిపిస్తోందని ఆ ప్రకటన పేర్కొంది. మతోన్మాద రాజకీయాలను ప్రోత్సహించడమే బీజేపీ విధానమని స్పష్టమవుతోందని విమర్శించింది. ప్రజాస్వామ్య విలువలపై, దేశం యొక్క పార్లమెంటరీ ప్రతిష్ఠపై నేరుగా దాడి చేయడమేనని విమర్శించింది.

ద్రవ్యోల్బణం, యువత నిరుద్యోగం, రేషనింగ్ వ్యవస్థ క్షీణించడం, కనీస వేతనాల అమల్లో వైఫల్యం, క్షీణిస్తున్న శాంతి భద్రతలు ముఖ్యంగా మహిళలపై పెరుగుతున్న నేరాలు వంటి ప్రజలెదుర్కొంటున్న వాస్తవిక సమస్యలపై దృష్టిని మళ్లించవద్దని ఢిల్లీ ఓటర్లకు సీపీఐ(ఎం) విజ్ఞప్తి చేసింది. ఎన్నికల ముందు ఇలాంటి రెచ్చగొట్టే ప్రకటనలు చేయడం, ప్రజల దృష్టిని మళ్లించడం ఆర్‌ఎస్‌ఎస్-బీజేపీ ఎత్తుగడల్లో భాగమేనని విమర్శించింది.

# నాలుగేండ్లలో 80 లక్షల ఇండ్ల నిర్మాణం

- జనవరి 31లోపు పంపిణీ
- 1.5 లక్షల మొండిగోడల ఇండ్లను పూర్తి చేస్తాం
- 26 నుంచి కొత్త రేషన్‌కార్డులు : హన్మకొండ జిల్లా పర్యటనలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

నాలుగేండ్లలో రాష్ట్రంలో 80 లక్షల ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి పేదలకు పంపిణీ చేస్తామని గృహ నిర్మాణ, రెవెన్యూ, ప్రజా సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. సోమవారం హన్మకొండ జిల్లా కేంద్రంలో ఎలక్ట్రిక్ బస్సులను ఆయన ప్రారంభించారు. అనంతరం కలెక్టరేట్‌లో గృహ నిర్మాణ శాఖపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ హైదరాబాద్‌లో మాదిరిగానే వరంగల్ లోనూ ఎలక్ట్రిక్ బస్సులను నడిపించడానికి నేడు ప్రారంభోత్సవం చేశామని, రెండో విడత సంక్రాంతి లోపు మరిన్ని ఎలక్ట్రిక్ బస్సులు రానున్నాయన్నారు. దేశంలో టీజీఎస్‌ఆర్టీసీని మోడల్‌గా తీర్చిదిద్దే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. 2004-14 వరకు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంలో 25 లక్షల ఇందిరమ్మ ఇండ్లను కట్టించినట్టు చెప్పారు. గత బీఆర్‌ఎస్





ప్రభుత్వం ఈ పదేండ్లలో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను నిర్మిస్తామని చెప్పి కలలు కల్పించిందే తప్ప నిర్మించలేదని విమర్శించారు. ఈ ఏడాది కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గానికి 3,500 చొప్పున 4.5 లక్షల ఇండ్లను మంజూరు చేస్తున్నట్టు చెప్పారు. వాటిని జనవరి 31లోపు అర్హులైన పేదలందరికీ అందజేస్తామన్నారు. ప్రజాపాలన లో రాష్ట్ర వ్యాప్తంగా 80 లక్షల మంది ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్నారని, ఇప్పటికే ఇంటింటి సర్వే నిర్వహించి 65 లక్షల మంది వివరాలను యాప్‌లో అప్‌లోడ్ చేసినట్టు తెలిపారు. దరఖాస్తు చేసుకున్న ఏ ఒక్కరూ అభద్రతకు లోనుకావద్దన్నారు. దరఖాస్తు చేసుకోని వారు ఎంపీడీఓ కార్యాలయంలో ఆఫ్‌లైన్‌లో చేసుకోవాలని, అధికారులు వెంటనే వాటిని యాప్‌లో నమోదు చేస్తారని తెలిపారు. అలాగే, గత ప్రభుత్వం మొండి గోడలతో వదిలేసిన 1.5 లక్షల డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను పూర్తి చేసి లబ్దిదారులకు అందిస్తామని తెలిపారు. నిర్మించి వదిలేసిన ఇండ్లను అర్హులకు కేటాయించి, మరమ్మతులకయ్యే ఖర్చును ఆ ఇంటి యజమానికి చెల్లిస్తామని అన్నారు.

**హైదరాబాద్‌తో సమానంగా వరంగల్ అభివృద్ధి**

రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌తో సమానంగా వరంగల్ నగర అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని మంత్రి స్పష్టం చేశారు. వరంగల్ నగరం ప్రత్యేకతను సీఎం రేవంత్‌రెడ్డి గుర్తించి ప్రాధాన్యతని స్తున్నారని, అందులో భాగంగానే మొదటి ఏడాదిలోనే సీఎం రెండుసార్లు నగరాన్ని సందర్శించారని తెలిపారు. మొదటి పర్యటనలో నగరంలో చేయాల్సిన అభివృద్ధిపై స్థానిక ప్రజాప్రతినిధులతో చర్చించి వారి అభిప్రాయాలను తీసుకున్నారన్నారు. ఎయిర్‌పోర్ట్, అండర్ గ్రౌండ్ డ్రయినేజీ, ఇన్నర్, అవుటర్ రింగ్ రోడ్ల నిర్మాణం, కాకతీయ మెగా టెక్స్‌టైల్స్ పార్క్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా తనకు బాధ్యతలను అప్పగించారని చెప్పారు. రెండోసారి నగరానికి వచ్చిన సందర్భంలో రూ.6,000 కోట్లకుపైగా నిధులను మంజూరు చేశారన్నారు. 2041 మాస్టర్‌ప్లాన్‌కు ఆమోదం తెలిపినట్టు చెప్పారు. భద్రకాళి చెరువు పూడికతీత, వివిధ అభివృద్ధి పనులు, మౌలిక వసతుల కల్పనకు టెండర్లు పిలిచినట్టు తెలిపారు.

**జనవరి 26 నుంచి రైతు భరోసా, కొత్త రేషన్‌కార్డులు**

ఈ నెల 26వ తేదీ నుంచి రైతు భరోసా కింద ఎకరానికి రూ.12 వేలు ఇవ్వనున్నట్టు మంత్రి చెప్పారు. దేశంలో అలాగే భూమి లేని వ్యవసాయ కూలీలకు రూ.12 వేలు చెల్లిస్తామన్నారు. వరి పండించే రైతులకు భరోసా కల్పించేలా క్వింటాల్‌కు రూ.500 బోనస్‌గా చెల్లిస్తున్నట్టు తెలిపారు. అలాగే, 26వ తేదీ నుంచి రాష్ట్రంలో కొత్త రేషన్‌కార్డులను జారీ చేయడానికి దరఖాస్తులు స్వీకరించనున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మెన్ సిరిసిల్ల రాజయ్య, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్‌రెడ్డి, రేవూరి ప్రకాశ్‌రెడ్డి, గండ్ర సత్యనారాయణ రావు, దొంతి మాధవరెడ్డి, కేఆర్ నాగరాజు, యశస్వినీరెడ్డి, హౌజింగ్ మేనేజింగ్ డైరెక్టర్ వీపీ గౌతమ్, హన్మకొండ, వరంగల్ జిల్లా కలెక్టర్లు పి.ప్రావీణ్య, సత్య శారద, కుడా చైర్మెన్ ఇనగాల వెంకట్రామి రెడ్డి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజి వాఖడే తదితరులు పాల్గొన్నారు.

# హెచ్‌ఎంపీవీ కలకలం

**న్యూఢిల్లీ :** భారత్‌లో హ్యూమన్ మెటా న్యూమో వైరస్ (హెచ్‌ఎంపీవీ) కేసులు నమోదు కావటం ఆందోళన కలిగిస్తున్నది. సోమవారం ఒక్కరోజే దేశంలో ఐదు కేసులు నిర్ధారణ అయ్యాయి. కర్నాటకలోని బెంగళూరులో రెండు, గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఒకటి, తమిళనాడులోని చెన్నైలో రెండు కేసులు నమోదు అయ్యాయి. తొలుత బెంగళూరులోని ఒక ఆస్పత్రిలో ఇద్దరు చిన్నారులలో ఈ వైరస్‌ను గుర్తించారు. వీరిలో ఒకరు 3 నెలలు, ఇంకొకరు 8 నెలల వయసున్న చిన్నారులే కావటం గమనార్హం. దీనిని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్(ఐసీఎంఆర్) ధ్రువీకరించింది. కేంద్ర ఆరోగ్య శాఖ వెల్లడించింది. అయితే, ఈ ఇద్దరి చిన్నారులకు గతంలో ఎలాంటి అంతర్జాతీయ ప్రయాణాలు చేసిన సందర్భాలూ లేవు. అయినప్పటికీ, వారిలో ఈ వైరస్ గుర్తించబడటం ఆందోళనను కలిగిస్తున్నది. వారిద్దరికీ బెంగళూరులోని బాప్టిస్టు ఆస్పత్రిలోనే చికిత్స అందించగా.. వారిలో ఒకరు ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయినట్టు సమాచారం. మరొకరు కోలుకుంటున్నారని తెలిసింది. ఇక బెంగళూరులో కేసుల నిర్ధారణ తర్వాత గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో మరొక కేసు నమోదైంది. రెండు నెలలున్న శిశువుకు హెచ్‌ఎంపీవీ పాజిటివ్‌గా తేలింది. ఆ చిన్నారిని చంద్‌ఖేడా ప్రాంతంలోని ఒక ప్రయివేటు ఆస్పత్రిలో చేర్పించి.. చికిత్స అందించారు. గత డిసెంబర్ 26న దీనిని గుర్తించినప్పటికీ.. ఈ విషయాన్ని సదరు ప్రయివేటు ఆస్పత్రి ఆలస్యంగా తెలియజేసిందని అధికారులు చెప్పారు. ప్రస్తుతం బాలుడిని ఐసోలేషన్‌లో ఉంచినట్టు చెప్పారు. అయితే, బాలుడికి సోకిన ఈ వైరస్ విషయంలో ఇంకా స్పష్టత రావాల్సి ఉన్నది.తమిళనాడులో రెండు హెచ్‌ఎంపీవీ కేసులు నమోదయ్యాయి. చెన్నైలో ఇద్దరు చిన్నారులకు వైరస్ సోకినట్టు రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ విభాగం ఈ విషయాన్ని వెల్లడించింది. వారికి చికిత్స అందిస్తున్నామని వైద్యులు తెలిపారు. అయితే, దీనికి సంబంధించి ఇంకా పూర్తిగా వివరాలు తెలియాల్సి ఉన్నది. పశ్చిమ బెంగాల్‌లో సైతం ఒక చిన్నారికి వైరస్ సోకినట్టు వార్తలొచ్చాయి. అయితే, రాష్ట్రంలో ఇప్పటి వరకూ ఏ ఒక్క హెచ్‌ఎంపీవీ కేసూ నమోదు కాలేదని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పష్టత నిచ్చారు. ఇటు హెచ్‌ఎంపీవీ కేసులు భారత్‌లో నిర్ధారణ కావటంతో ఈ వైరస్ గురించి సోషల్ మీడియాలో విపరీతమైన చర్చ నడిచింది. పలువురు ఈ వైరస్‌ను కరోనాతో పోల్చారు. లాక్‌డౌన్ హ్యాష్‌ట్యాగ్ ఎక్స్‌లో ట్రెండింగ్‌గా మారింది.

**ఆందోళన వద్దు : కేంద్రం**

హెచ్‌ఎంపీవీ కేసుల నమోదుపై దేశవ్యాప్తంగా ప్రజల్లో తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయి. గతంలో కరోనా సమయంలో భారత్‌లో ఒకట్రెండు కేసులుగా నమోదై.. అది లక్షల సంఖ్యకూ చేరటం, వేలాది మంది చనిపోవటం తెలిసిందే. ఈ నేపథ్యంలో కేంద్రం స్పందించింది. భారత్‌తో పాటు ప్రపంచ వ్యాప్తంగా హెచ్‌ఎంపీవీ ఇప్పటికే వ్యాప్తిలో ఉన్నదని కేంద్ర ఆరోగ్య శాఖ తెలిపింది. మిగతా సాధారణ శ్వాసకోశ వైరస్‌లలానే ఇది ఉంటుందని స్పష్టం చేసింది. ఈ విషయంలో ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని హెల్త్ సర్వీసెస్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ అతుల్ గోయెల్ భరోసా ఇచ్చారు. భయపడాల్సిన అవసరం లేదనీ, దేశంలో శ్వాసకోశ వ్యాధుల ఇన్ఫెక్షన్స్‌కు సంబంధించిన కేసులను ఎదుర్కొనేందుకు తాము సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఇందుకు అన్ని ఏర్పాట్లూ చేశామనీ, ఆస్పత్రుల్లో అవసరానికి మించి పడకలు, సామగ్రి, ఇతర మెడికల్ సౌకర్యాలను సమకూర్చామన్నారు.

**'చిన్న పిల్లలు, వృద్ధులు జాగ్రత్త'**

చలికాలంలో సాధారణంగా తలెత్తే శ్వాసకోశ లక్షణాలే హెచ్‌ఎంపీవీకి ఉంటాయని అతుల్ చెప్పారు. దగ్గు, ముక్కు కారటం, గాలి పీల్చుకోవటం కష్టంగా మారుతుందన్నారు. గొంతు నొప్పి, జ్వరం వంటి లక్షణాలు ఉండొచ్చన్నారు. ముఖ్యంగా, చిన్న పిల్లలు, వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నవారు ఎక్కువ ఇబ్బంది పడతారని చెప్పారు. సాధారణ లక్షణాలే ఉన్నప్పటికీ.. తీవ్రంగా అనిపిస్తే వెంటనే సమీపంలోని ఆస్పత్రి వైద్యులను సంప్రదించాలని అతుల్ సూచించారు. ఈ వ్యాధి లక్షణాలు బయట పడటానికి మూడు నుంచి ఆరు రోజులు పడుతుందని వైద్య నిపుణులు వెల్లడించారు.

### ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధం

- మంత్రి దామోదర రాజనర్సింహ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



ఎలాంటి పరిస్థితి అయినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. హెచ్‌ఎంపీవీ వైరస్ కేసులు చైనాలో ఈ ఏడాదిలో ఎక్కువ సంఖ్యలో నమోదవుతున్నట్టు తెలిసిన నేపథ్యంలో కేంద్ర ఆరోగ్యశాఖ అధికారులతో రాష్ట్ర వైద్యారోగ్యశాఖ అధికారులు నిత్యం సమన్వయం చేసుకుంటు న్నారని చెప్పారు. డిసీజ్ సర్వైలెన్స్ సిస్టమ్‌ను మరింత బలోపేతం చేయాలనీ, అన్నిరకాల వనరులతో సిద్ధంగా ఉండాలని ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులను, జిల్లా అధికారులను అప్రమత్తం చేసినట్టు తెలిపారు. ఇతర దేశాల్లో, ఇతర రాష్ట్రాల్లో ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నట్టు పేర్కొన్నారు. సోషల్ మీడియాలో ప్రజలను భయభ్రాంతులకు గురిచేసేలా నిరాధార, తప్పుడు సమాచారన్ని ప్రచారం చేస్తే, ప్రభుత్వం చాలా సీరియస్‌గా పరిగణిస్తామని హెచ్చరించారు. రాష్ట్రం లో అన్ని రకాల వైద్య సదుపాయాలు అందుబాటు లో ఉన్నాయని స్పష్టం చేశారు. ఈ వైరస్ కొత్తది కాదనీ, 2001లో దీన్ని కనుగొన్నారనీ, ప్రపంచ వ్యాప్తంగా వ్యాప్తిలో ఉన్న వైరస్ అని తెలిపారు. శ్వాసకోశ వ్యవస్థపై స్వల్ప ప్రభావం చూపించే ఈ వ్యాధి సోకిన వ్యక్తి దగ్గినప్పుడు, తుమ్మిన పుడు అతని నోటి నుంచి వచ్చే తుంపర్ల ద్వారా మరొకరికి వ్యాపిస్తుందన్నారు.

# హైడ్రా ప్రజావాణికి ఫిర్యాదుల వెల్లువ

- నేరుగా కమిషనర్ చేతికే వినతిపత్రాలు
- వీటిపై చర్యలకు 3 వారాల గడువు
- ఉదయం 11 గంటల నుంచి రాత్రి వరకు స్వీకరణ

నవతెలంగాణ-సిటీబ్యూరో



అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్న హైడ్రా నేతృత్వంలో నిర్వహించిన ప్రజావాణికి విశేష స్పందన లభించింది. బుద్ధభవన్‌లోని హైడ్రా కార్యాలయంలో సోమవారం మొదటిసారి నిర్వహించిన ప్రజావాణికి ఫిర్యాదులు వెల్లువలా వచ్చాయి. ప్రతి సోమవారమూ నిర్వహించ తలపెట్టిన ప్రజావాణిలో భాగంగా మొదటి రోజు 83 ఫిర్యాదులు వచ్చాయి. హైడ్రా కార్యాలయంలో ఉదయం 11 గంటలకు మొదలై రాత్రి వరకు వచ్చిన ఫిర్యాదులను నేరుగా హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ స్వీకరించారు. ఫిర్యాదుదారులకు ముందుగా టోకెన్లు అందజేశారు. సమస్య ఏమిటి..? ఏ ప్రాంతానిది..? పూర్తి వివరాలు తెలుసుకుని అప్పటికప్పుడే స్థానిక అధికారులతో మాట్లాడి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలంటూ అధికారులకు కమిషనర్ సూచించారు.

**అన్ని వర్గాల నుంచి ఫిర్యాదు**

హైడ్రా పరిధిలోని ఫిర్యాదులే కాకుండా ఇతర శాఖలకు చెందిన సమస్యలపై కూడా ఫిర్యాదులు వచ్చాయి. వాటిని ఆయా శాఖాధిపతులకు అందజేయాలంటూ కమిషనర్ సూచనలు చేశారు. అయితే, ఔటర్ రింగ్ రోడ్డు పరిధి దాటి ఇతర జిల్లాల నుంచి ఫిర్యాదులు వచ్చాయి. తమ పరిధిలో లేదని ఫిర్యాదుదారులకు కమిషనర్ నచ్చజెప్పి వెనక్కి పంపించారు. సామాన్యుల నుంచి ప్రభుత్వ, పోలీసు ఉద్యోగులు, ఆర్మీ అధికారులు, రిటైర్డ్ ఉద్యోగులు, రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాల ప్రతినిధులు ఇలా అన్ని వర్గాల నుంచి కమిషనర్‌కు నేరుగా ఫిర్యాదు చేశారు. ప్రతి ఫిర్యాదుపై హైడ్రా కార్యాలయంలో అధికారులతో చర్చించారు. ఆయా ఫిర్యాదులు ఎవరి పరిధిలో ఉంటే వారికి అందజేసిన కమిషనర్ వారం రోజుల్లో పూర్తి నివేదిక ఇవ్వాలంటూ ఆదేశాలు జారీ చేశారు. మీరు కూడా ఫాలోఅప్ చేయాలంటూ ఫిర్యాదు దారులకు కమిషనర్ సూచించారు. 3 వారాల్లో ఫిర్యాదుపై స్పందన ఉంటుందని తెలిపారు.

**చెరువులు, పార్కులు, రహదారులు కబ్జా**

చెరువులు, పార్కులు, రహదారుల కబ్జాలపై హైడ్రాకు అధికంగా ఫిర్యాదులు వెల్లువెత్తాయి. ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాలను కొంతమంది స్థానికులు కాజేస్తున్నారంటూ ఆధారిత పత్రాలతో పాటు ఫిర్యాదు చేశారు. పాత లే ఔట్లను పక్కన పెట్టి, ఫోర్జరీ లే ఔట్లతో పార్కులను, ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాలను కాజేసిన కబ్జాదారులపై ఫిర్యాదు చేశారు. సోమాజిగూడలో నిర్మించిన ప్రణవ గ్రూప్‌పై ఫిర్యాదు చేశారు. స్థానికంగా బస్టాండ్‌ను సైతం తొలగించి ప్రణవ గ్రూప్ సెల్లార్‌తోపాటు 24 అంతస్తుల భవనం నిర్మించారని, ముందు కమర్షియల్, వెనుకాల రెసిడెన్షియల్‌ను నిర్మించారన్నారు. వారికి ఎలా పర్మిషన్ ఇచ్చారని ఇప్పటికే ఆర్‌అండ్‌బీ ఫిర్యాదు చేయగా, ఆ ఫిర్యాదును ఏంఏయూడీకి ఫార్వడ్ చేశారని ఓ న్యాయవాది తెలిపారు. ఆ భవన నిర్మాణంపై పూర్తి విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు.

**ఇంటి స్థలం కాజేశారని విశ్రాంత సైనికుడి ఫిర్యాదు**

తనకు ప్రభుత్వం కేటాయించిన ఇంటి స్థలంతో పాటు, పార్కు స్థలాన్ని స్థానికంగా ఉన్న ఓ మహిళ కాజేసిందని 1971లో ఇండో పాక్ వార్‌లో నేరుగా పాల్గొన్న విశ్రాంత సైనికుడు పి.సీతారామరాజు ఫిర్యాదు చేశారు. స్థానిక అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందించలేదని కమిషనర్ దృష్టికి తీసుకొచ్చారు. జవహర్‌నగర్‌లో ప్రభుత్వ భూమిని నోటరీ చేసి అమ్మేస్తున్నారని, మొత్తం 6 వేల ఎకరాలకుగాను 2500 ఎకరాలు మాత్రమే మిగిలిందని, దీనిని కూడా ప్లాట్లు చేసి అక్రమ లే ఔట్‌తో అమ్మేస్తున్నారని ఫిర్యాదు చేశారు. తాజాగా 15 ఎకరాల స్థలాన్ని స్థానికంగా ఉన్న వ్యక్తి కాజేయాలని ప్రయత్నిస్తున్నారని ముఖేష్‌కుమార్ అనే వ్యక్తి ఫిర్యాదు చేశారు. ఇరిగేషన్ నాలాకు ఆనుకుని ఉన్న ప్రభుత్వ స్థలాన్ని 60 గజాల ప్లాట్లు చేసి అమ్మేస్తున్నారని, వరద నీరు వచ్చి చేరే లోతట్టు ప్రాంతంలో పేదవారు ఇల్లు కొనుక్కొని మోసపోతున్నారని, వెంటనే ఆపాలంటూ ఉప్పల్ నియోజకవర్గం చిలకానగర్ కార్పొరేటర్ భర్త ప్రవీణ్ ముదిరాజ్ ఫిర్యాదు చేశారు.

**చెరువుల్లోకి మురుగు నీరు**

మియాపూర్ పరిసర ప్రాంతాల్లోని బక్షికుంట, రేగుల కుంటలను సుందరీకరిస్తే ఆయా చెరువుల్లోకి మురుగు నీటిని వదిలేస్తున్నారని చందానగర్‌కు చెందిన ప్రజా సంఘాల నాయకులు కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. అక్కడ ఉన్న గేటెడ్ కమ్యూనిటీకి చెందిన వారు ఎస్‌టీపీ(సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్) ద్వారా మురుగును శుభ్రం చేయకుండా నేరుగా చెరువులోకి వదిలేయడం తో రూ. కోట్లు ఖర్చు చేసి కాపాడిన చెరువు మళ్లీ దుర్గంధంగా మారుతోందని స్థానికులు ఫిర్యాదు చేశారు. వరద కాలువలు కూడా కబ్జా అవుతున్నాయంటూ చందానగర్ వాసులు ఫిర్యాదు చేశారు.

## ప్రేమజంట ప్రాణం తీసిన బ్లాక్ మెయిల్

- కారులోనే పెట్రోల్ పోసుకుని ఆత్మహత్య
- బాలిక సమీప బంధువే కారణమని వాట్సాప్ మెసేజ్


నవతెలంగాణ-ఘట్కేసర్



సమీప బంధువు బ్లాక్‌మెయిల్ చేస్తున్నాడని భయపడి ఓ ప్రేమజంట కారులోనే పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. ఈ ఘటన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘట్కేసర్ పోలీసుస్టేషన్ పరిధిలో సోమవారం సాయంత్రం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. యాదాద్రి- భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం జమీలపేట్‌కు చెందిన పర్వతం శ్రీరాం(25) పోచారం మున్సిపాలిటీ నారపల్లిలో సైకిల్ దుకాణం నిర్వహిస్తున్నాడు. తన దుకాణం పక్కన ఉండే ఓ బాలికతో పరిచయం కాగా, ఐదేండ్ల నుంచి వారు ప్రేమించు కుంటున్నారు. వీరి ప్రేమ వ్యవహారం బాలిక సమీప బంధువు మక్తాకు చెందిన చింటుకు తెలిసింది. అడిగినన్ని డబ్బులు ఇవ్వకుంటే విషయం ఇంట్లో చెబుతానని బాలికను 15 రోజుల నుంచి అతను బ్లాక్‌మెయిల్ చేస్తున్నాడు. అదే విషయాన్ని ఆమె శ్రీరాంకు చెప్పడంతో అతనికి రూ.లక్షా 35 వేలు ఇచ్చారు. మరిన్ని డబ్బులు కావాలని చింటు అడగ్గా వారి వద్ద డబ్బులు లేకపోవడంతో ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. దాంతో శ్రీరాం సోమవారం ఉదయం 10 గంటలకు బోడుప్పల్‌కు చెందిన స్నేహితుడు నవీన్ వద్ద ఎర్టిగా కారును అడిగి తీసుకొని బాలికతో కలిసి వెళ్లాడు. సాయంత్రం ఘనాపూర్ వద్ద ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డు సమీపంలో కారులోనే పెట్రోల్ పోసుకొని ఇద్దరూ ఆత్మహత్య చేసుకున్నారు. దీంతో కారులో పెద్ద ఎత్తున మంటలు చెలరేగి పేలుడు సంభవించింది. మంటలకు తాళలేక శ్రీరాం కారు నుంచి బయటకు పరుగుతీసి సర్వీస్ రోడ్డు ఫుట్‌పాత్‌పై కుప్పకూలి అక్కడికక్కడే మృతిచెందాడు. డోర్‌లాక్ కావడంతో బాలిక బయటకు రాలేక సజీవ దహనమైంది. కారులో మంటలు చెలరేగడాన్ని చూసిన వాహనాదారులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని ఫైరింజన్ సహాయంతో మంటలను అదుపు లోకి తీసు కొచ్చారు. అంతకుముందు..చింటు బ్లాక్‌మెయిల్ కారణంగానే తాము ఆత్మహత్య చేసుకుంటున్నట్టు శ్రీరాం సూసైడ్ నోట్ రాసి బాలిక తల్లిదండ్రులకు, అతని అన్న కొడుక్కు వాట్సప్‌లో మెసేజ్ పంపించాడు. ఘటనా స్థలానికి మల్కాజ్‌గిరి ఏసీపీ చక్రపాణి వచ్చి పరిశీలించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను గాంధీ ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## డిగ్రీ విద్యార్థులకు స్టడీ మెటీరియల్

- ఉన్నత విద్యామండలి డైరీ ఆవిష్కరణలో చైర్మెన్ బాలకిష్టారెడ్డి





నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని డిగ్రీ విద్యార్థుల కోసం ప్రత్యేకంగా స్టడీ మెటీరియల్‌ను రూపొందించాలని నిర్ణయించామని ఉన్నత విద్యామండలి చైర్మెన్ వి బాలకిష్టారెడ్డి చెప్పారు. సోమవారం హైదరాబాద్‌లో ఉన్నత విద్యామండలి నూతన సంవత్సరం డైరీ, టేబుల్ క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విలేకర్లతో బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులకు ఉపయోగకరంగా ఉండేలా ఈ స్టడీ మెటీరియల్‌ను అందుబాటులోకి తెస్తామని చెప్పారు. సబ్జెక్టుకు చెందిన ముఖ్యాంశాలను విద్యార్థులు గ్రహించేలా, పరీక్షలకు సన్నద్ధం చేయడానికి ఇది దోహదపడుతుందని వివరించారు. లోతైన అధ్యయనం చేసేవారి కోసం రెఫరెన్స్ పుస్తకాలు వివరాలను సైతం ఈ స్టడీ మెటీరియల్‌లో పొందుపరుస్తామని అన్నారు. పోటీపరీక్షల కోసం సన్నద్ధమయ్యే వారు కూడా ఉపయోగించుకునేలా ఈ స్టడీ మెటీరియల్‌ను తీర్చిదిద్దుతామని చెప్పారు. డిగ్రీ కోర్సుల సిలబస్‌ను 30 శాతం చొప్పున మార్చాలని ఇప్పటికే నిర్ణయించామని వివరించారు. అందుకనుగుణంగా కొత్త సిలబస్‌ను రూపొందిస్తున్నామని అన్నారు. పరిశోధనలను ప్రోత్సహించేలా ఈ సిలబస్‌ను రూపకల్పన చేస్తున్నామని చెప్పారు. గ్రామీణ నేపథ్యమున్న విద్యార్థులు మంచి మార్కులు సాధించేలా స్టడీ మెటీరియల్‌ను రూపొందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎఫ్‌ఆర్సీ చైర్మెన్ గోపాల్‌రెడ్డి, ఉన్నత విద్యామండలి వైస్ చైర్మెన్లు ఇటిక్యాల పురుషోత్తం, ఎస్‌కే మహమూద్, కార్యదర్శి శ్రీరాం వెంకటేశ్, జాయింట్ సెక్రటరీ సిఎస్ ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు డిక్లరేషన్‌ను యథాతథంగా అమలు చేయాలి

- బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో పొందుపర్చిన రైతు డిక్లరేషన్‌ను షరతులు పెట్టకుండా యథాతథంగా అమలు చేయాలని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. సోమవారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధి ఎక్కడా కనిపించడం లేదని విమర్శించారు. బీసీల సంక్షేమం విషయంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం మాదిరిగానే రేవంత్ సర్కారు ఆలోచిస్తున్నదన్నారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో బీసీ సబ్‌ప్లాన్ ఏర్పాటు చేసి ప్రతి ఏటా రూ.20 వేల కోట్ల చొప్పున ఐదేండ్లలో లక్ష కోట్ల రూపాయల నిధుల కేటాయింపు అంశం రెండు బడ్జెట్‌ల్లోనూ లేదని విమర్శించారు. కులగణన రిపోర్టును ఎందుకు బయటపెట్టడం లేదని ప్రశ్నించారు. బీసీలకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు.. జనగామ జిల్లాను సర్వాయి పాపన్న జిల్లాగా ఎప్పుడు మారుస్తారని అడిగారు.

## సంక్రాంతిలోపు నియామక పత్రాలివ్వండి

- ఇంటర్ విద్యా కమిషనరేట్ వద్ద జేఎల్ అభ్యర్థుల నిరసన



**నవతెలంగాణబ్యూరో - హైదరాబాద్**

సంక్రాంతి పండుగలోపు నియామక పత్రాలను ఇవ్వాలంటూ జూనియర్ లెక్చరర్ (జేఎల్) పోస్టులకు ఎంపికైన అభ్యర్థులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ మేరకు సోమవారం హైదరాబాద్‌లోని నాంపల్లి ఇంటర్ విద్యాశాఖ కమిషనర్ కార్యాలయం వద్ద వందలాది మంది అభ్యర్థులు వచ్చి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాలు, విశ్వవిద్యాలయాల నుంచి 1,392 జేఎల్ అభ్యర్థులు నియామక పత్రాలను ఇవ్వాలంటూ కోరారు. ధ్రువపత్రాల పరిశీలన ఉందంటూ రెండు రోజుల కింద ఆర్జేడీ కార్యాలయం నుంచి సమాచారం వచ్చిందనీ, ఆ తర్వాతి రోజు వాయిదా పడిందంటూ సమాచారం వచ్చిందని తెలిపారు. దీంతో జేఎల్ అభ్యర్థులు ఆందోళన చెందారు. దూర ప్రాంతాల నుంచి హైదరాబాద్ వచ్చాక వాయిదా పడిందంటూ సమాచారం ఇవ్వడంతో తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. 2022లో నోటిఫికేషన్ ఇచ్చారనీ, 2023లో పరీక్షలను నిర్వహించారని వివరించారు. గతేడాది తుది ఫలితాలను విడుదల చేశారని తెలిపారు. కానీ నియామకపత్రాలను మాత్రం ఇంకా ఇవ్వడం లేదన్నారు. త్వరితగతిన నియామకాలను పూర్తి చేయాలనీ, తద్వారా విద్యారంగ ప్రక్షాళన సాధ్యమవుతుందని వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చొరవ తీసుకుని ఈ సంక్రాంతి పండుగలోపే తమకి నియామక పంత్రాలను ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయడంలో ముఖ్యభూమిక పోషిస్తామని తెలిపారు. ప్రయివేటు జూనియర్ కాలేజీలకు దీటుగా ప్రభుత్వ జూనియర్ కాలేజీలను బలోపేతం చేస్తామనీ, నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తామని వివరించారు. నీట్, జేఈఈ, ఎంసెట్ వంటి ప్రవేశ పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేస్తామని పేర్కొన్నారు. ప్రజాప్రభుత్వంలో భాగస్వాములను చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జి లింగానాయక్, కిరణ్, రాజశేఖర్, వేణు, ముత్యాలు, చందు, నరేష్, శ్రావణ్, సుమన్, కిషోర్, ఆనంద్, తుకారాం, ప్రవళిక, మైత్రి, చిత్రిత, రాణి, సతీష్‌కుమార్, కృష్ణ, ప్రకాశ్ నాయక్, అనిత, సుభాషిని, రజిత తదితరులు పాల్గొన్నారు.

## ఫార్ములా ఈ రేస్‌లో "క్విడ్ ప్రోకో"

- గ్రీన్ కో నుంచి బీఆర్ఎస్‌కు రూ.41 కోట్లు
- బాండ్ల రూపంలో ఇచ్చిన కార్‌రేస్ సంస్థ
- వివరాలు బయటపెట్టిన రాష్ట్ర ప్రభుత్వం
- కాంగ్రెస్‌కు కూడా గ్రీన్ కో బాండ్లు : కేటీఆర్

**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**

ఫార్ములా ఈ-రేస్ వ్యవహారంలో బీఆర్ఎస్ పార్టీకి ముడుపులు ముట్టాయని రాష్ట్ర ప్రభుత్వం బయటపెట్టింది. కార్‌రేస్ వ్యవహారంలో 'క్విడ్ ప్రోకో' జరిగినట్టు తేల్చింది. ఎన్నికల బాండ్ల ద్వారా ఆ పార్టీకి రూ.41 కోట్లు లబ్ది చేకూరిందని తెలిపింది. గ్రీన్‌కో, అనుబంధ సంస్థలు 26 సార్లు బాండ్లు కొన్నట్టు వెల్లడించింది. 2022 నుంచే ఈ వ్యవహారం నడిచిందని ప్రభుత్వం తెలిపింది. రేసుకు సంబంధించిన చర్చలు మొదలైనప్పటి నుంచే ఎన్నికల బాండ్లను గ్రీన్ కో సంస్థ కొనుగోలు చేసినట్టు వెల్లడించింది. "2022 ఏప్రిల్ 8 నుంచి అక్టోబర్ 10 మధ్య బాండ్లను గ్రీన్‌కో, అనుబంధ సంస్థలు కొనుగోలు చేశాయి. కొన్న ప్రతిసారీ రూ. కోటి విలువ చేసే బాండ్లు గ్రీన్ కో కంపెనీ కొనుగోలు చేసింది. ఆ సంస్థతో పాటు దాని అనుబంధ సంస్థల నుంచి ఈ విరాళాలు బీఆర్ఎస్ ఖాతాలో జమయ్యాయి. పలు విడుతల్లో మొత్తం రూ.49 కోట్లను ఎన్నికల బాండ్ల రూపంలో బీఆర్ఎస్‌కు గ్రీన్ కో సంస్థ చెల్లించింది" అని రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించింది.

### మాకే కాదు... మీక్కూడా : కేటీఆర్

గ్రీన్‌కో విరాళాల అంశం రాష్ట్ర రాజకీయాల్లో ఒక్కసారిగా హీట్ పెంచింది. ఆ సంస్థ ద్వారా బీఆర్ఎస్‌కు రూ. కోట్లల్లో లబ్ది చేకూరినట్టు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సోమవారం స్పందించారు. గ్రీన్‌కో 2022లో ఎన్నికల బాండ్లు ఇచ్చిందని, 2023లో ఫార్ములా ఈ రేస్ జరిగిందని గుర్తు చేశారు. కాంగ్రెస్‌తో పాటు బీజేపీకి కూడా గ్రీన్‌కో బాండ్లు ఇచ్చిందని తెలిపారు. ఫార్ములా ఈ రేస్ కారణంగా గ్రీన్ కో నష్టపోవడంతో మరుసటి ఏడాది స్పాన్సర్‌షిప్ నుంచి తప్పుకుందని పేర్కొన్నారు. అలాంటప్పుడు అది క్విడ్ ప్రోకో ఎలా అవుతుందని కేటీఆర్ ప్రశ్నించారు. ఇది రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చేస్తున్న దుష్ప్రచారమని స్పష్టం చేశారు. దేశ వ్యాప్తంగా అన్ని పార్టీలకు వచ్చిన బాండ్లపై చర్చకు సిద్ధమని ఆయన ఈ సందర్భంగా సవాల్ విసిరారు.

## నిమిష ప్రియ కేసును హౌతి తీవ్రవాదులు పరిశీలిస్తున్నారు

- యెమెన్ ఎంబసీ వెల్లడి

**సానా :** కేరళకు చెందిన నర్సు నిమిష ప్రియ మరణశిక్షను యెమెన్ అధ్యక్షుడు రషీద్ అల్ అలిమి ధృవీకరించారన్న వార్తలను యెమెన్ ఎంబసీ తిరస్కరించింది. ఈ కేసుకు సంబంధించి ఇటీవల వచ్చిన వార్తలపై స్పందిస్తూ సోమవారం ఎంబసీ ఒక ప్రకటన జారీ చేసింది. రాజధాని సానాలో సెంట్రల్ జైల్లో వున్న నిమిష ప్రియ మరణశిక్షను ఎదుర్కొంటున్నారు. ఈ మొత్తం కేసు వ్యవహారాలను హౌతి తీవ్రవాదులే చూస్తున్నారని యెమెన్ ప్రభుత్వం తెలియచేసింది. అందువల్ల ఆమె మరణశిక్షను అధ్యక్షుడు ధృవీకరించలేదని పేర్కొంది. కేరళలోని పాలక్కాడ్‌కు చెందిన నిమిష ప్రియ 2017లో యెమెన్ జాతీయుడిని హత్య చేసిన కేసులో జైలు శిక్షను అనుభవిస్తున్నారు. 2020లో ఆమెకు విచారణా కోర్టు మరణశిక్షను విధించింది. 2023 నవంబరులో ఆమె పెట్టుకున్న అప్పీల్‌ను సుప్రీం కోర్టు తిరస్కరించింది. అయితే బాధితుడి కుటుంబంతో మాట్లాడి నష్టపరిహారం చెల్లించిన పక్షంలో ఈ శిక్ష రద్దయ్యే అవకాశాలు వున్నాయి. దానికోసం ఆమె తల్లి కృషి చేస్తున్నారు. ఈలోగా తాము చేయగలిగే సాయమంతా చేస్తామని గతేడాది డిసెంబరు 31న భారత ప్రభుత్వం హామీ ఇచ్చింది.

## వైద్య చికిత్సకు సహకరించండి

### రైతు నేత దల్లేవాలేను కలిసిన సుప్రీం కమిటీ

**చండీఘడ్ :** కనీస మద్దతు ధరకు చట్టబద్ధమైన హామీ కల్పించడంతో సహా రైతుల డిమాండ్ల సాధన కోసం గత 40 రోజుల నుండి నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్న రైతు నేత జగ్‌జిత్ దల్లెవాలేను సుప్రీం కోర్టు నియమించిన ఉన్నత స్థాయి కమిటీ సోమవారం కలుసుకుని, వైద్య చికిత్సకు సహకరించాల్సిందిగా విజ్ఞప్తి చేసింది. పంజాబ్, హర్యానా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నవాబ్ సింగ్ ఈ కమిటీకి నేతృత్వం వహిస్తున్నారు. ఆందోళన చేస్తున్న రైతుల ఇబ్బందులను సామరస్యంగా పరిష్కరించే లక్ష్యంతో గతేడాది సెప్టెంబరులో సుప్రీం కోర్టు ఈ కమిటీని ఏర్పాటు చేసింది. దల్లేవాల్‌తో సమావేశానంతరం మీడియానుద్దేశించి జస్టిస్ నవాబ్ సింగ్ ప్రసంగించారు. దల్లేవాల్ ఆరోగ్యంగా వుండాలని తాము కోరుకుంటున్నట్లు ఆయనకు తెలియచేశామని చెప్పారు. వైద్య సాయం తీసుకోవడానికి ఆయన అంగీకరించారా అని ప్రశ్నించగా, తాము పదే పదే విజ్ఞప్తి చేశామని చెప్పారు. ఆయన ఆరోగ్యం బాగుండాలనేదే మేం కోరుకునదని అన్నారు. ఆందోళన ముగుస్తుందని చెప్పడానికి ఈ రోజు తానిక్కడకు రాలేదన్నారు. ముందు వ్యవసాయం, తర్వాతే తన ఆరోగ్యమని దల్లేవాల్, కమిటీకి తెలియచేశారని నవాబ్ సింగ్ తెలిపారు. ఎవరెంత చెప్పినా దల్లేవాలే వైద్య చికిత్స తీసుకోవడానికి నిరాకరిస్తుండడంతో ఆయన ఆరోగ్యం క్షీణిస్తోంది. సాయంత్రం 3.30గంటల సమయంలో ఖానౌరి నిరసన శిబిరం వద్దకు కమిటీ చేరుకుని దల్లేవాలేతో భేటీ అయింది.

# హెచ్‌ఎంపీవీ వైరస్ పాతదే


### ఆందోళన వద్దు... అప్రమత్తంగా ఉండాలి

- వైరస్ వ్యాప్తిని అడ్డుకోండి
- వైద్యారోగ్యశాఖ, దాక్టర్ల సూచనలు

**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**

మెటాన్యుమోవైరస్ (హెచ్‌ఎంపీవీ) కేసులు నమోదవుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యారోగ్యశాఖ సూచించింది. ఆందోళన చెందాల్సిన అవసరం లేదనీ, అయితే జాగ్రత్తలు తీసుకోవడంలో నిర్లక్ష్యం చేయొద్దని కోరింది. చైనాలో కేసుల సంఖ్య పెరుగుతుండటంతో వైరస్ వ్యాప్తి చెందకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కేంద్ర ఆరోగ్యశాఖ రాష్ట్ర ప్రభుత్వానికి సూచించింది. మరోవైపు దేశంలో కొన్ని ప్రాంతాల్లో ఒకట్రెండు కేసులు నమోదవుతున్న నేపథ్యంలో ప్రజల్లో ఆందోళన నెలకొంది. దీనికి తోడు సామాజిక మాధ్యమాల్లో ఈ వైరస్‌కు సంబంధించి వ్యాపిస్తున్న సమాచారం కూడా ప్రజలను మరింత భయాందోళనకు గురి చేస్తున్నది. హెచ్‌ఎంపీవీ మరో రెస్పిరేటరీ వైరస్ అనీ, చలికాలంలో జలుబు, ఫ్లూ తరహా లక్షణాలు కనిపిస్తాయని ప్రజారోగ్య సంచాలకులు డాక్టర్ రవీందర్ నాయక్ వివరించారు.

ప్రత్యేకించి చిన్న పిల్లలు, వయోవృద్ధులు దీని బారినపడే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రజలు చేయాల్సినవి - చేయకూడని విషయాలపై ప్రజలు అవగాహన పెంచుకోవాలని కోరారు.



దాక్టర్ వసంత్ కుమార్

ఇవి చేయండి: దగ్గు, తుమ్ముతున్నప్పుడు నోటికి లేదా ముక్కుకు హ్యాండ్ కర్చీఫ్ లేదా టిష్యూ పేపర్‌ని అడ్డుపెట్టుకోవాలి. సబ్బు లేదా ఆల్కహాల్‌తో కూడిన శానిటైజర్‌తో తరచూ చేతులను శుభ్ర పర్చుకోవాలి. గుంపుగా ఉండే ప్రదేశాలకు వెళ్లకూడదు. అలాంటి ప్రదేశాలకు వెళ్లాల్సి వస్తే జాగ్రత్తలు తీసుకోవాలి. ఫ్లూతో బాధపడుతున్న వారికి దూరంగా ఉండాలి. జ్వరం, దగ్గు, జలుబుతో బాధపడుతు న్నప్పుడు బహిరంగ ప్రదేశాలకు వెళ్లకూడదు. గుంపులో తిరగకూడదు. చాలినంత మంచినీళ్లు తీసుకోవాలి. పౌష్టికాహారాన్ని స్వీకరించాలి. అనారోగ్యం బారిన పడినప్పుడు ఇతరులను కలుసు కోవడాన్ని తగ్గించాలి. ఇంట్లోనే ఉండాలి. గాలి ధారాళంగా వచ్చేలా చూసుకోవాలి. కంటి నిండా నిద్రపోవాలి.

ఇవి చేయొద్దు: ఇతరులకు షేక్ హ్యాండ్స్ ఇవ్వకూడదు. ఒకసారి వినియోగించిన టిష్యూ పేపర్లు, హ్యాండ్ కర్చీఫ్‌ను మళ్లీ వాడకూడదు. అనారోగ్యంతో బాధపడుతున్న వారితో దూరంగా ఉండాలి. తరచూ కంటిని నలుపుకోవడం, ముక్కు, నోటిని చేత్తో తుడుచుకోవడాన్ని మానుకోవాలి. బహిరంగ ప్రదేశాల్లో ఉమ్మి వేయకూడదు. డాక్టర్‌ను సంప్రదించకుండా సొంతంగా ఎలాంటి మందులు వాడకూడదు.

### హెచ్‌ఎంపీవీ ఎండమిక్ వైరస్ : డాక్టర్ అనుమాండ్ల వేణుగోపాల్ రెడ్డి

హెచ్‌ఎంపీవీ వైరస్ ఇప్పటికే ప్రపంచంలో పరిమిత ప్రాంతంలో ఉన్న వైరస్ అని ప్రముఖ మైక్రో బయాలజిస్ట్ డాక్టర్ అనుమాండ్ల వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. 2001లోనే డచ్ శాస్త్రవేత్తలు కనుగొన్నారని గుర్తు చేశారు. ప్రతి కొత్త వైరస్ ప్రమాదకరం కాదని చెప్పారు. అయితే అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చిన్నపిల్లలు, వృద్ధులు, దుర్బల రోగనిరోధక వ్యవస్థ కలిగిన వ్యక్తులు, దీర్ఘకాలిక గుండె లేదా ఊపిరితిత్తుల వ్యాధులతో బాధపడుతున్న వారు ఈ వైరస్ పట్ల మరింత అప్రమత్తంగా ఉండాలని పీడియాట్రిషియన్ డాక్టర్ సురేంద్ర సూచించారు. ఈ వైరస్‌ను పీసీఆర్, యాంటిజెన్ డిటెక్షన్ లేదా సిరాలజికల్ పరీక్షలు, తీవ్రమైన కేసుల్లో ఛాతీ ఎక్స్-రే లేదా సీటీ స్కాన్ కూడా అవసరం కావచ్చని తెలిపారు. పిల్లలు, వయస్సు మళ్లిన వారు, ఇతర వ్యాధులు కలిగిన వారు వ్యాధి లక్షణాలు కలిగిన వారికి దూరంగా ఉండాలని ప్రముఖ పీడియాట్రిషన్ డాక్టర్ వసంత్ కుమార్ సూచించారు. లక్షణాలు కలిగిన వారు ప్రొటీన్ కలిగిన ఆహారం తీసుకోవాలన్నారు. అన్ని వైరస్‌లకు చికిత్స ఉందనీ, ఆందోళన చెందాల్సిన పని లేదని తెలిపారు.

# మిట్టల్ స్టీల్ ప్లాంట్ ఇనుప ఖనిజం సరఫరా చేయండి

- కేంద్ర మంత్రి హెచ్‌డి కుమార స్వామికి రాష్ట్ర మంత్రి టిజి భరత్ విజ్ఞప్తి

**నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో**

ఆర్సెలార్ మిట్టల్‌కు ఇనుప ఖనిజం సరఫరా చేయాలని రాష్ట్ర మంత్రి టిజి భరత్ కోరారు. సోమవారం నాడిక్కడ కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ మంత్రి హెచ్‌డి కుమార స్వామి, ఉక్కు శాఖ కార్యదర్శితో రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టిజి భరత్ సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో ఆర్సెలార్ మిట్టల్‌కు ఐరన్ ఖనిజం సరఫరాపై చర్చించారు. దీనికి కేంద్ర మంత్రి ఎంతో సానుకూలంగా స్పందించారని మంత్రి టిజి భరత్ తెలిపారు. ఈ ఒప్పందం సులభతరం చేయడంలో సహకరించినందుకు కేంద్ర మంత్రి హెచ్‌డి కుమార్ స్వామికి మంత్రి భరత్ కృతజ్ఞతలు తెలిపారు. ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి నాయకత్వానికి, దార్శనికతకు ఈ ప్రగతి నిదర్శనమని అన్నారు. చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందన్నారు. రాష్ట్రంలో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మరింత పెరిగేలా కృషి చేస్తామని టిజి భరత్ అన్నారు.

# నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకోండి

### అధికారులకు మంత్రి దామోదర ఆదేశం

**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**

విధుల పట్ల నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఉన్నతాధికారులను ఆదేశించారు. సోమవారం హైదరాబాద్‌లో ఫార్మసీ, ఈ -ఔషధి వర్క్‌షాప్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి జిల్లాలో సెంట్రల్ మెడిసినల్ స్టోర్లు ఏర్పాటు చేసి, వాహనాలు, ఇతర సౌకర్యాలు కల్పించి, కోరినన్ని మందులిచ్చినా... మందుల్లేవనే వార్తలెందుకు వస్తున్నాయని ప్రశ్నించారు. నిర్లక్ష్యం జరిగిన చోట సంబంధిత అధికారి, సిబ్బందిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంటుందని స్పష్టం చేశారు. మెడిసిన్‌కు సంబంధించిన అంశంపై రెగ్యులర్



మానిటరింగ్ కోసం ప్రతి జిల్లాలోనూ 3 మెంబర్ కమిటీని నియమిస్తున్నట్టు తెలిపారు. జిల్లా డీఎంహెచ్‌వో, డీసీహెచ్ఎస్, జిల్లాలోని టీచింగ్ హాస్పిటల్ సూపరింటెండెంట్ ఆ కమిటీలో ఉంటారని చెప్పారు. అన్ని హాస్పిటల్స్‌లో మెడిసిన్ ఉండేలా కమిటీ చర్యలు తీసుకుంటుందన్నారు. సమస్యలు ఏవైనా ఉంటే ఫార్మసిస్టులు కమిటీకి తెలపాలని సూచించారు. ఫార్మసిస్టులు, డాక్టర్లు, హాస్పిటల్ సూపరింటెండెంట్లు కోఆర్డినేషన్‌తో పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యారోగ్యశాఖ కార్యదర్శి క్రిస్టీనాతో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్‌ను సమర్థవంతంగా అమలు చేయాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. డీఎంహెచ్‌ఓలు, డీసీహెచ్చఎస్‌లు, జీజీహెచ్ సూపరింటెండెంట్లతో జరిగిన ఉన్నతస్థాయి సమీక్షా సమావేశంలో మంత్రి దామోదర రాజనర్సింహ దిశానిర్దేశం చేశారు. ఎన్సీడీ క్లినిక్కులలో మెరుగైన వైద్యం అందేలా జిల్లా ప్రభుత్వ ఆస్పత్రుల సూపరింటెండెంట్లు బాధ్యత తీసుకోవాలన్నారు. డీఎంహెచ్‌ఓలు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రతి నెల 15 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు సందర్శించి రాష్ట్ర హెల్త్ డైరెక్టర్‌కు నివేదిక సమర్పించాలని ఆదేశించారు.

## ఎస్సీ గురుకులంలో ఐసీటీ (ఇన్‌స్ట్రక్టర్), పీఆర్వో పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

- నేటినుంచి 10 వరకు దరఖాస్తులకు అవకాశం : టీజీఎస్‌డబ్ల్యూఆర్‌ఈఐఎస్ కార్యదర్శి అలుగు వర్షిణి

**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో ఐసీటీ (ఇన్‌స్ట్రక్టర్), పీఆర్వో పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని టీజీఎస్‌డబ్ల్యూఆర్‌ఈఐఎస్ కార్యదర్శి అలుగు వర్షిణి తెలిపారు. ఈ మేరకు ఆమె సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలోని ఏడు జోన్లలో ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ (ఐసీటీ) ఇన్‌స్ట్రక్టర్‌లుగా ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన పనిచేసేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని తెలిపారు. ప్రధాన కార్యాలయం హైదరాబాద్‌లో పనిచేసేందుకు ఇద్దరు పీఆరోలు ఒకరు సీనియర్ పీఆర్వో, ఒకరు జూనియర్ పీఆర్వోను 11 నెలల కాలపరిమితితో కన్సల్టెంట్‌కు ఇచ్చే గౌరవ వేతనం ఉంటుందని వివరించారు. పనితీరు ఆధారంగా సంస్థ నియమ నిబంధనలను అనుసరించి వారి సేవలను పునరుద్ధరించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఆసక్తి, అర్హులైన అభ్యర్థులు టీజీఎస్‌డబ్ల్యూఆర్‌ఈఐఎస్ ప్రధాన కార్యాలయం మాసబ్‌ట్యాంక్, డీఎస్ఎస్ భవన్ హైదరాబాద్‌లో ఉన్న హెల్ప్‌డెస్క్ విభాగంలో ఈ పోస్టులకు సంబంధించిన దరఖాస్తు ఫారాలు లభిస్తాయని తెలిపారు. మంగళవారం నుంచి ఈనెల పదో తేదీ వరకు ఉదయం పది నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు దరఖాస్తులను సమర్పించొచ్చని వివరించారు. గడువు ముగిసిన తర్వాత దరఖాస్తులను ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమని స్పష్టం చేశారు. ఐసీటీ పోస్టుకు రాత పరీక్ష, కంప్యూటర్ స్కిల్ టెస్ట్ నిర్వహించి మెరిట్ ఆధారంగా ఎంపిక చేస్తామని తెలిపారు. పీఆర్వో పోస్టులకు అనుభవం, అర్హతలు, ప్రతిభ ఆధారంగా ఎంపిక చేస్తామని పేర్కొన్నారు. ఐసీటీ పోస్టుకు ఎంటెక్/బీటెక్ (కంప్యూటర్స్, ఈసీఈ, ఈఈఈ)/ఎంఎస్సీ (కంప్యూటర్స్), ఎంసీఏతోపాటు మంచి మార్కుల శాతం, బోధన అనుభవం ఉన్న అభ్యర్థులకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. 65 ఐసీటీ పోస్టులను భర్తీ చేస్తున్నామని పేర్కొన్నారు. ఇతర వివరాల కోసం https://tgswreis.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

# చిత్రపురిలో జరిగింది అతి పెద్ద కుంభకోణం

- చిత్రపురి కమిటీని రద్దు చేసి అడ్ హాక్ కమిటీని ఏర్పాటు చేయాలి
- అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల డిమాండ్

**నవతెలంగాణ-హిమాయత్ నగర్**

హైదరాబాద్ మణికొండ చిత్రపురి కాలనీలో డా.ఎం.ప్రభాకర్ రెడ్డి సినీ వర్కర్స్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీలో జరిగింది తెలంగాణలోనే అతి పెద్ద కుంభకోణం అని, ప్రస్తుత అక్రమాల చిత్రపురి కమిటీని వెంటనే రద్దు చేసి అడ్ హాక్ కమిటీని ఏర్పాటు చేయాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. చిత్రపురి కాలనీ అక్రమాలు, అవినీతిపై సోమవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ అధ్యక్షతన నిర్వహించిన అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశంలో పలువురు రాజకీయ నాయకులు మాట్లాడారు.



టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చరణ్ కౌశిక్ యాదవ్ మాట్లాడుతూ.. చిత్రపురి కాలనీ కుంభకోణాన్ని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని, కుంభకోణానికి పాల్పడ్డ సొసైటీ సభ్యులపై కఠిన చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తానని హామీ ఇచ్చారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డీజీ నరసింహారావు మాట్లాడుతూ.. చిత్రపురి అవినీతి వింటుంటే అసలు మనం సమాజంలో ఉన్నామా అనే అసహ్యం వేస్తోందన్నారు. బాధితులకు ఎర్రజెండా అండగా ఉంటుందని, చిత్రపురి అక్రమార్కుల భరతం పట్టే వరకూ వదిలేది లేదన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్.బాలరాజ్ మాట్లాడుతూ.. అసలు ఇన్ని అక్రమాలు జరుగుతుంటే ప్రభుత్వ అధికారులు ఏమి చేస్తున్నారని, ముందు వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సీపీఐ ఇప్పటికే చిత్రపురి అవినీతిపై అనేక పోరాటాలు చేసిందని వివరించారు. టీజేఎస్ నాయకులు నర్సయ్య మాట్లాడుతూ.. అనేక సంవత్సరాల నుంచి ఈ సమస్య గురించి మీడియా ద్వారా వింటున్నామని, దీని గురించి టీజేఎస్ నాయకులు, ఎమ్మెల్సీ ఎం.కోదండరాం చర్చించారని, దీనిపై త్వరలో వామపక్ష పార్టీలు, ఆప్ పార్టీ నాయకులందరం సీఎంను కలిసి విన్నవించాలని అన్నారు.

సీనియర్ రాజకీయ నాయకులు దేశ్ పాండే మాట్లాడుతూ.. 4 ఏండ్ల నుంచి ఈ పోరాటంలో పాల్గొంటున్నానని, ప్రభుత్వ అధికారులు కోర్టు ఆదేశాలను దిక్కరిస్తుంటే ప్రభుత్వం ఏమి చేస్తోందని ప్రశ్నించారు. ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ మాట్లాడుతూ.. చిత్రపురి అవినీతి, అక్రమాలు.. రాష్ట్రం సిద్ధించిన తర్వాత జరిగిన అతి పెద్ద కుంభకోణమని అన్నారు. చిత్రపురి బాధితులకు అండగా ఉండటమే కాకుండా అవినీతి అధికారులను జైలుకు పంపించే వరకు వదిలి పెట్టబోమని హెచ్చరించారు. ఈ సమావేశంలో పలు తీర్మానాలు చేశారు. చిత్రపురి అక్రమాలపై అన్నీ పార్టీలతో జేఏసీ ఏర్పాటుచేయాలని, ప్రస్తుత అక్రమాల చిత్రపురి కమిటీని రద్దు చేయాలని తీర్మానించారు.

అడ్ హాక్ కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలని, సీఎం రేవంత్ రెడ్డిని కలిసి సమస్య తీవ్రత తెలియజేయాలని అన్నారు. ఈ సమస్యపై టీపీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, టీజేఎస్ నేత, ఎమ్మెల్సీ ఎం.కోదండరాం, సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, ఆమ్ ఆద్మీ కన్వీనర్ దిడ్డి సుధాకర్, దేశ్ పాండే తదితరులు అందరితో కలిసి వెళ్లాలని తీర్మానం చేశారు. ఈ సమావేశంలో టీఎన్జీఓ మాజీ నాయకులు శ్యాంరావ్, చిత్రపురి ఉద్యమకారులు కస్తూరి శ్రీనివాస్, సామాజిక ఉద్యమకారులు భద్ర, సీఐటీయూ జూనియర్ ఆర్టిస్ట్ యూనియన్ నాయకులు సంకూరి రవీందర్, రమావేణి, రాజు, సినీ దర్శకులు కాట్రగడ్డ రవితేజ, మద్దినేని రమేష్, బాధితులు నిర్మల, పద్మావతి, ఆప్ నాయకులు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

**బిజినెస్**

## డీబీఎస్ బ్యాంక్ ఇండియా సీఈఓగా రజత్ వర్మ

**సింగపూర్ :** డీబీఎస్ బ్యాంక్ ఇండియా చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా (సీఈఓ) రజత్ వర్మ బాధ్యతలు చేపట్టనున్నారు. ప్రస్తుత సీఈఓ సురోజిత్ షోమ్ 2025 ఫిబ్రవరి 28న పదవీ విరమణ చేసిన అనంతరం రజత్ బాధ్యతలు స్వీకరిస్తారని డీబీఎస్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపింది. కొత్త హోదాలో, డీబీఎస్ గ్రూప్ మేనేజ్‌మెంట్ కమిటీలో రజత్ భాగంగా ఉంటారని పేర్కొంది. రజత్ వర్మ ప్రస్తుతం డీబీఎస్ బ్యాంక్ ఇండియాలో ఇనిస్టిట్యూషనల్ బ్యాంకింగ్ గ్రూప్ (ఐబీజి) హెడ్‌గా ఉన్నారు. గతేడాది డీబీఎస్ లో చేరడానికి ముందు ఆయన హెచ్ఎస్‌బీసీ ఇండియాలో ఎండీ, కమర్షియల్ బ్యాంకింగ్ కంట్రీ హెడ్‌గా వ్యవహరించారు.

## భారత రియాల్టీ మందగింపు

- ఇక్రా రేటింగ్స్ అంచనా

**న్యూఢిల్లీ :** భారత రియాల్టీ రంగంలో మందగింపు చోటు చేసుకోనుందని రేటింగ్ ఏజెన్సీ ఇక్రా అంచనా వేసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25)లో భారత నిర్మాణ కంపెనీల రెవెన్యూ వృద్ధి 8-10 శాతానికి పరిమితం కావొచ్చని విశ్లేషించింది. ఇంతక్రితం ఏడాది ఈ రంగం 12-15 శాతం వృద్ధిని సాధించింది. 2024-25 లో నిర్మాణ కంపెనీల నిర్వహణ ఆదాయాలు 10-12 శాతంగా ఉండొచ్చని.. ఇది ఇంతక్రితం 2017-18 నుంచి 2023-24 మధ్య సగటున చోటు చేసుకున్న 15 శాతం వృద్ధితో పోల్చితే చాలా తక్కువని ఇక్రా పేర్కొంది. 2024-25 తొలి త్రైమాసికంలోనే తగ్గుదల చోటు చేసుకుందని.. రెండో త్రైమాసికంలో ఇది మరింత మందగమనం పెరిగిందని పేర్కొంది. కంపెనీల మార్జిన్లలో మరింత తగ్గుదల ఉండొచ్చని తెలిపింది.

## క్రిస్టల్ క్రాప్ చేతికి బేయర్ ఇథోక్సిసల్ఫ్యూరాన్

**న్యూఢిల్లీ :** బేయర్ ఏజికి చెందిన ఇథోక్సిసల్ఫ్యూరాన్‌ను కొనుగోలు చేసినట్టు క్రిస్టల్ క్రాప్ ప్రొటెక్షన్ వెల్లడించింది. 2021లో ఇండియన్ కాటన్, పెరల్ మిల్లెట్, మస్టర్డ్ సీడ్ పోర్టుపోలియోను కొనుగోలు చేసిన తర్వాత బేయర్ నుంచి రెండో అతిపెద్ద కొనుగోలుగా నిలువనుందని క్రిస్టల్ క్రాప్ పేర్కొంది. దీంతో వరి కలుపునాశిని మార్కెట్‌లో తమ రాబడులను 20 శాతం పెంచొచ్చని అంచనా వేసింది. ఎథోక్సిసల్ఫ్యూరాన్ వరి, తృణధాన్యాల పంటలలో విస్తృత ఆకు జాతి కలుపు మొక్కలు, తుంగను సమర్థవంతంగా నియంత్రించడంలో కీలక గుర్తింపును కలిగి ఉందని క్రిస్టల్ క్రాప్ ప్రొటెక్షన్ ఎండి అంకూర్ అగర్వాల్ పేర్కొన్నారు. ఈ స్వాధీనంతో భారత్ సహా దక్షిణాసియా, ఆగ్నేయాసియా రైతులకు మెరుగైన వ్యవసాయ ఉత్పత్తులు అందుబాటులోకి వస్తాయన్నారు.

## ఏడు నెలల గరిష్టానికి చైనా సర్వీసు సెక్టార్

**బీజింగ్ :** చైనాలో దేశీయంగా డిమాండ్ పెరగడంతో డిసెంబరులో ఆ దేశ సేవల కార్యకలాపాలు ఏడు నెలల గరిష్ట స్థాయికి చేరాయి. విదేశాల నుండి కొంత ఆర్డర్లు తగ్గినప్పటికీ.. దేశీయంగా డిమాండ్ పెరిగినట్లు సియాక్సిన్, ఎస్అండ్‌పీ గ్లోబల్ రిపోర్ట్ చేసినట్టు రాయిటర్స్ వెల్లడించింది. డిసెంబర్‌లో పర్చేజింగ్ మేనేజర్స్ ఇండెక్స్ (పీఎంఐ) 52.2కు పెరిగింది. ఇంతక్రితం నెలలో ఇది 51.5గా ఉంది. డిసెంబర్‌లో సర్వీసు సెక్టార్ కార్యకలాపాలు విస్తరించినట్లు పేర్కొంది. ఇది గడిచిన ఏడు నెలల్లోనే గరిష్టమని తెలిపింది. ఆర్థిక వ్యవస్థను పునరుద్ధరించడానికి, అధికారులు ఇటీవలి నెలల్లో ఆర్థిక, ద్రవ్యపరమైన చర్యలను ప్రవేశపెట్టారు.

## ఇన్నాళ్లూ ఓల్డ్‌సిటీ మెట్రోపై నిర్లక్ష్యం

### సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ అభినందనీయం

- మతపరమైన కట్టడాలకు ఇబ్బంది కలగకుండా చర్యలు భేష్
- మెట్రో నిర్మాణానికి మనస్ఫూర్తిగా సహకరిస్తాం.. పనులు ఆపొద్దు : ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ
- మొదటి విడత 41 మంది నిర్వాసితులకు రూ.20 కోట్ల చెక్కుల పంపిణీ



**నవతెలంగాణ-సిటీబ్యూరో**

పాతబస్తీ వాసులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న మెట్రో రైలు ఇప్పుడు ఆచరణలోకి రావడం ప్రశంసనీయం.. గత ముఖ్యమంత్రులు చంద్రబాబు నుంచి వైఎస్ఆర్, రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి, కేసీఆర్ చేయని పనిని సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో చేస్తున్నందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ అన్నారు. మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి చేస్తున్న కృషికి తాము సహకరిస్తామని తెలిపారు. సోమవారం హైదరాబాద్ కలెక్టరేట్‌లో కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, హెచ్ఏఎంఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి నేతృత్వంలో మెట్రో ప్రభావిత ఆస్తుల యజమానులకు చెక్కుల పంపిణీ చేశారు. ఎంజీబీఎస్ - చాంద్రాయణగుట్ట మార్గంలో ప్రభావిత 34 ఆస్తులకు సంబంధించిన 41 మంది యజమానులకు రూ.20కోట్ల నష్టపరిహారం చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఓవైసీ మాట్లాడుతూ.. మెట్రో ఫేజ్-2లో భాగంగా 6వ కారిడార్‌ను 7.5 కిలోమీటర్ల నిర్మాణ పనులు ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట వరకు నాలుగేండ్లలో రూ.2,741 కోట్లతో ప్రభుత్వం చేపడుతున్నట్టు తెలిపారు. మొత్తం 7.5 కిలోమీటర్ల మెట్రో లైన్.. సాలర్‌జంగ్ మ్యూజియం, చార్మినార్, శాలిబండ, అలియాబాద్, ఫలక్‌నుమాలో చేపట్టనున్నట్టు చెప్పారు. ఓల్డ్‌సిటీ మెట్రో నిర్మాణంలో ఇండ్లు, భూములు కోల్పోయిన వారు వ్యాపారం చేసుకునేందుకు మెట్రో స్టేషన్లలో మొదటి ప్రాధాన్యత కల్పించాలని మెట్రో ఎండీకి విజ్ఞప్తి చేశారు. ప్రతిపాదిత మీరాలంమండీ, చార్మినార్ స్టేషన్ల వద్ద స్కైవాక్‌లను నిర్మిస్తే పర్యాటకపరంగానే కాకుండా స్థానికులకూ సౌలభ్యంగా ఉంటుందని సూచించారు. లబ్దిదారులకు గజానికి రూ. 60 వేలు చెల్లించాల్సి ఉండగా సీఎం సూచనల మేరకు గజానికి రూ.81 వేలు పెంచి అందించడం హర్షనీయమన్నారు.

### ఓల్డ్‌సిటీ మరింత అభివృద్ధి జరగాలని సీఎం కోరిక

పాతనగరంలో మెట్రో రైల్ నిర్మాణం కోసం ఆస్తులు కోల్పోయిన వారికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు సముచితమైన రీతిలో నష్టపరిహారాన్ని చెల్లిస్తున్నామని, ఈ ప్రక్రియలో ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ సూచనలను పరిగణలోకి తీసుకున్నామని మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి చెప్పారు. మొదటి దశకన్నా మరిన్ని సౌకర్యాలతో రెండో దశ నిర్మాణం చేపడుతున్నామని, దీంతో పాతనగరం రూపురేఖలు మారనున్నాయని అన్నారు. ఎంపీ సూచనల మేరకు మెట్రో స్టేషన్ల నుంచి చార్మినార్, లాడ్‌బజార్, సాలార్‌జంగ్ మ్యూజియం వంటి పర్యాటక ప్రాంతాలకు స్కైవాక్, ఫుట్‌పాత్ మొదలైన అధునాతన సౌకర్యాలు సమకూరుస్తామని తెలిపారు. నాంపల్లిలో అధునాతన మల్టీ లెవెల్ పార్కింగ్ ప్రాజెక్టు కూడా వచ్చే నెలలో ప్రారంభించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని, ఇది పాతనగర అభివృద్ధికి ముఖద్వారం అవుతుందని వెల్లడించారు.

### 1100 ఆస్తులకు వెయ్యికోట్ల నష్టపరిహారం

మెట్రో రైల్ ప్రాజెక్టు కోసం ముందుకొచ్చిన నిర్వాసితులకు లాభదాయకమైన నష్టపరిహారాన్ని నిర్ణయించామని, దీనిని అందరూ ఆహ్వానించారని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెటి చెప్పారు. మొత్తం 1100 ఆస్తులకు సుమారు రు.1,000 కోట్ల నష్టపరిహారం చెల్లించనున్నామని, ఇందుకు స్థానికులు తమకు పూర్తిగా సహకరిస్తున్నారని అన్నారు. ఓల్డ్ సిటీని మరింత అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. మెట్రో లైన్ కింద ఇండ్లు, స్థలం కోల్పోయిన వారికి నష్టపరిహారం వేగవంతంగా అందజేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మెట్రో భూ సేకరణ శాఖ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ స్వర్ణలత, ఆర్డీవో రామకృష్ణ, జీహెచ్ఎంసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## టీజీజేఎల్ఏ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఇంటర్ విద్యాశాఖ డైరెక్టర్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్ల సంఘం (టీజీజేఎల్ఏ-475) నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఇంటర్ విద్యాశాఖ డైరెక్టర్ కృష్ణ ఆదిత్య సోమవారం హైదరాబాద్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో పనిచేస్తున్న అధ్యాపకులు మార్చిలో జరిగే వార్షిక పరీక్షల్లో విద్యార్థులందరూ ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని కోరారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీలను కాపాడుకోవడమే అధ్యాపకుల ప్రథమ కర్తవ్యమని అన్నారు. చదువులో తక్కువ సామర్థ్యం కనబరిచిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. వారు ఫెయిల్ కాకుండా ఉత్తీర్ణత సాధించేలా పరీక్షలకు సన్నద్ధం చేయాలని కోరారు.

వారిపై ప్రత్యేకంగా కేంద్రీకరించాలని చెప్పారు. వచ్చే విద్యాసంవత్సరంలో ఎక్కువ మంది విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ప్రవేశాలు పొందేలా ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళ్లాలనీ, అందుకోసం అధ్యాపకులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీజీజేఎల్ఏ రాష్ట్ర అధ్యక్షులు వి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కొప్పిశెట్టి సురేష్, కార్యనిర్వాహక సభ్యులు రేమిడి మల్లారెడ్డి, ఎం శ్రీనివాస్‌రెడ్డి, కెపి శోభన్‌బాబు, మల్లేపల్లి పూర్ణచందర్, వి రవిగౌడ్, రాష్ట్ర మహిళా కార్యదర్శులు సంగీత, ఎండీ షాహినా, నాయకులు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ల కోసమే విద్యుత్ బస్సులు

- ఏఐఆర్టీడబ్ల్యూఎఫ్ ప్రధాన కార్యదర్శి ఆర్.లక్ష్మయ్య

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కార్పొరేట్ల ప్రయోజనాల కోసమే కేంద్రంలోని బీజేపీ సర్కారు విద్యుత్ బస్సులను ప్రవేశపెడుతున్నదని ఏఐఆర్టీడబ్ల్యూఎఫ్ ప్రధాన కార్యదర్శి ఆర్.లక్ష్మయ్య విమర్శించారు. సోమవారం హైదరాబాద్ బాగ్ లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో టీఎస్‌ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు వీరాంజనేయులు అధ్యక్షతన "విద్యుత్ బస్సులు-ప్రజలు, ఆర్టీసీలపై ప్రభావం" అంశంపై రాష్ట్ర సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో లక్ష్మయ్య మాట్లాడుతూ కాలుష్యం తగ్గించేందుకు విద్యుత్ బస్సులను తీసుకొస్తున్నట్టు ప్రభుత్వం చేస్తున్న వాదనను కుంటిసాకుగా కొట్టిపారేశారు. విద్యుత్ బస్సులను ఆర్టీసీ పరిధిలో కాకుండా ప్రయివేటు రంగంలో తీసుకొస్తుండటంతో భవిష్యత్తులో ఉద్యోగులు, కార్మికుల ఉద్యోగ భద్రత కూడా ప్రశ్నార్థకంగా మారుతుందని హెచ్చరించారు. విద్యుత్ బస్సుల రాక తర్వాత వాటి నిర్వహణ వ్యయం కూడా ఎక్కువనీ, వాటితో ప్రజలపై ఛార్జీల భారం మోపుతారని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఇక సమరం చేయాల్సిందేనని సూచించారు. రవాణారంగంలోని మిగిలిన కార్మిక, ఉద్యోగ సంఘాలతో కలిసి ఐక్యపోరాటాల దిశగా పయనించి, మోడీ సర్కారుకు అల్టిమేటం ఇవ్వనున్నట్టు తెలిపారు. విద్యుత్ బస్సుల వెనుక ఉన్న కుట్రలను ప్రజలకు వివరించి చైతన్యం తీసుకురావాలని ఆయన పిలుపునిచ్చారు.

కాలుష్యంలో 50 శాతం కాలుష్యం పరిశ్రమల ద్వారా వస్తున్నదని తెలిపారు. రవాణా రంగం ద్వారా 20 నుంచి 30 శాతమే వస్తున్నదని చెప్పారు.కాలుష్యాన్ని తగ్గించాలనే చిత్తశుద్ధి నిజంగా ఉంటే, రవాణా రంగంలో వ్యక్తిగత వాహనాలను తగ్గించి, ప్రజారవాణా వ్యవస్థను పెంచాలని పర్యావరణవేత్తలు చెబుతున్న సూచనలను ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. కాలుష్యం తగ్గించేందుకు అమ్‌స్టర్‌డ్యామ్ అనే చిన్న దేశం ప్రజారవాణాను పూర్తిగా ఉచితంగా అందిస్తున్నదని ఉదహరించారు. మొత్తం మన వాహనాల్లో 0.69లోపు మాత్రమే ఆర్టీసీ బస్సులున్నాయనీ, అయితే ప్రభుత్వాలు కాలుష్యానికి ఆర్టీసీ బస్సులే ఎక్కువ కారణమన్నట్టు చిత్రీకరిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఢిల్లీలో కాలుష్యం తగ్గించేందుకు డీజిల్ బస్సులను పక్కన పెట్టి సీఎన్జీ బస్సులను వాడుతున్నారని తెలిపారు. రూ.50-60 లక్షలకు వచ్చే సీఎన్జీ బస్సులను పక్కన పెట్టి రూ.1.80 కోట్ల విద్యుత్ బస్సుల కోసం కేంద్ర ప్రభుత్వం పరుగులు పెడుతున్నదని ఎద్దేవా చేశారు. దేశంలో దొరికే లిథియంను వెలికి తీసే చర్యలను చేపట్టి, బ్యాటరీల తయారీకి పూనుకున్న తర్వాత విద్యుత్ బస్సు కోసం ఆలోచించవచ్చునీ, చైనా అదే చేసిందని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న బస్ బాడీ బిల్డింగ్‌లు, వర్క్‌షాప్‌లను మెరుగ్గా ఉపయోగించుకుంటే ప్రభుత్వానికి ఆదాయం పెరుగుతుందని తెలిపారు. విద్యుత్ బస్సులకు ఇచ్చే సబ్సిడీ రూ.35 లక్షలు ప్రయివేటు వ్యక్తులకే వెళతాయని తెలిపారు. పైపెచ్చు ఆ బస్సుల ద్వారా వచ్చే నష్టాన్ని ఆర్టీసీ ప్రయివేటు వ్యక్తులకు చెల్లించాల్సి ఉంటుందని వివరించారు. విద్యుత్ బస్సుల ధర, నిర్వహణ వ్యయం ఎక్కువే గనుక వాటిలో ప్రయాణ ఛార్జీలు కూడా ఎక్కువగా ఉంటాయన్నారు.

ఢిల్లీలో రూ.60 రూపాయలతో సీఎన్జీ బస్సుల్లో ప్రయాణించే దూరానికీ, విద్యుత్ బస్సుల్లో తిరగాలంటే రూ.200 నుంచి రూ.300 ఛార్జీలను ఇతర ప్రాంతాల్లో ప్రజలు చెల్లిస్తున్నారని చెప్పారు. 10 వేల విద్యుత్ బస్సులు కొనుగోలు చేసేందుకు రూ.20 వేల కోట్లు ఖర్చు చేసేందుకు కేంద్రం సిద్ధపడిందనీ, అదే డబ్బుతో డీజిల్ బస్సులైతే 80 వేలు, సీఎన్జీ బస్సులైతే 60 వేల బస్సులు కొనుగోలు చేయొచ్చని తెలిపారు. ఇప్పటికే దేశంలో అనేక గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం లేదని గుర్తుచేశారు. విద్యుత్ బస్సులకు ఛార్జింగ్ స్టేషన్లు, ఇతర మౌలిక సదుపాయాల కోసం మరో రూ.9,000 కోట్లు ఖర్చు అవుతాయంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆ బస్సుల రాకతో సామాజిక న్యాయాన్ని సమాధి చేస్తారనీ, రూల్ ఆఫ్ రిజర్వేషన్, కార్మికుల ఇతర సౌకర్యాలేవీ ఉండబోవని హెచ్చరించారు.

దేశంలో సంప్రదాయేతర ఇంధన వనరులు ప్రయివేటు, కార్పొరేట్ల చేతుల్లో ఉన్నాయనీ, అందుకే కేంద్రం వాటి పాట పాడుతున్నదని విమర్శించారు. ఆ పేరుతో ప్రయివేటుకు అప్పగించి ప్రభుత్వం తప్పించుకోవాలని చూస్తున్నదని తెలిపారు. బీఎస్ఎన్ఎల్‌లో ఉద్యోగులకు బలవంతంగా వీఆర్ఎస్ ఇస్తున్నట్టే భవిష్యత్తులో ఆర్టీసీలో ఇచ్చే పరిస్థితి తలెత్తుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ పరిస్థితి రావద్దంటే ఇక సమరమే మిగిలిందని అప్రమత్తం చేశారు. రవాణారంగ ఉద్యోగులు గంట సమ్మె చేస్తే ప్రభుత్వాలు దిగివస్తాయని గతానుభవాలను గుర్తుచేశారు. అందరిని ఒకే వేదిక వద్దకు తెస్తామనీ, కేంద్ర ప్రభుత్వానికి అల్టిమేటం ఇస్తామని హెచ్చరించారు. ఈ నెలలో ఫెడరేషన్ జాతీయ సమావేశాల అనంతరం, బడ్జెట్ సమావేశాల్లో ఛలో ఢిల్లీ నిర్వహించనున్నట్టు తెలిపారు.

**రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకించాలి :వి.ఎస్.రావు**

కేంద్రం తెచ్చిన ఇ బస్సుల విధానాన్ని వ్యతిరేకించాలని టీఎస్‌ఆర్టీసీ ఎస్‌డబ్ల్యూఎఫ్ ప్రధాన కార్యదర్శి వి.ఎస్.రావు డిమాండ్ చేశారు. సదస్సులో ఆయన ముసాయిదా తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. గతంలో బీజేపీ తెచ్చిన ఈ విధానాన్ని బీఆర్ఎస్ ఆమోదించిందని గుర్తుచేశారు. కాంగ్రెస్ వస్తే మార్పు వస్తుందని ఎన్నికల ముందు చెప్పిన మాటను నిలబెట్టుకోవాలని కోరారు. రాష్ట్రంలో ఇంకా 11 వేల గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం లేదని గుర్తుచేశారు. ఆర్టీసీ పరిధిలో ఉంటేనే ఆర్ఓఆర్ అమలవుతుందని, ఆయా వర్గాల ప్రయోజనాలను కాపాడాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇవ్వాల్సిన మూలధన పెట్టుబడిన పునరుద్ధరించాలనీ, ఆర్టీసీని ప్రజా రవాణాగా గుర్తిస్తూ ఆదాయానికి, ఖర్చుకు మధ్య వచ్చే గ్యాప్‌ను ప్రభుత్వమే రీ-ఎంబర్స్ చేయాలనీ తదితర 13 డిమాండ్లను ప్రతిపాదించగా, సదస్సు ఆమోదించింది. ముఖ్యమంత్రి, రవాణాశాఖ మంత్రికి వినతిపత్రాల సమర్పణ, తదితర కార్యాచరణను ప్రకటించారు. వీరాంజనేయులు మాట్లాడుతూ విధానాలపై కార్మికులు మాట్లాడొద్దంటున్నారనీ, ఉనికికే ప్రమాదం కలిగించే విధానాలపై ఎలా మౌనంగా ఉంటామని ప్రశ్నించారు. ఆధునీకరణ, కాలుష్యరహిత చర్యలకు తాము అనుకూలమని స్పష్టం చేశారు. ఆర్టీసీ నుంచి ఒక శాతం కంటే తక్కువ కాలుష్యం వస్తుంటే, 99 శాతం కాలుష్యం బయటి నుంచి వస్తున్నదని గుర్తుచేశారు. ఎస్‌డబ్ల్యూయూ ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి మాట్లాడుతూ టీజీఆర్టీసీ ద్వారానే విద్యుత్ బస్సులను నడిపిస్తామని అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. ఎస్‌డబ్ల్యూఎఫ్ ప్రచార కార్యదర్శి రవీందర్ రెడ్డి తదితరులు ఈ సదస్సులో పాల్గొన్నారు.

# ఇంటిగ్రేటేడ్ స్కూళ్లకు సర్కారీ ఫర్నీచర్

**అధికారుల సమాలోచనలు**

**కొత్త భవనాలకు డీపీఆర్‌ల తయారీ**

**సన్నాహాల్లో**

**విద్యా మౌలిక సదుపాయాల సంస్థ**

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కంకణం కట్టుకుంది. కుల, మతాలకు అతీతంగా అత్యాధునిక సౌకర్యాలతో ఇంటిగ్రేటేడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల విధానానికి శ్రీకారం చుట్టింది. ఈనేపథ్యంలో ఈ తరహా స్కూళ్ల నిర్మాణ బాధ్యతలను తెలంగాణ సంక్షేమ, విద్యా మౌలిక సదుపాయాల కార్పొరేషన్(టీఎస్ఈఐడీసీ)కు అప్పగించింది. ఆ సంస్థ యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టింది.

ఈ కార్యక్రమాన్ని వేగంగా అమల్లోకి తెచ్చేందుకు రోడ్లు, భవనాల శాఖ మాజీ ఇంజినీర్ ఇన్ చీఫ్ ఐ గణపతిరెడ్డిని కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్‌గా ప్రభుత్వం నియమించింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు చిన్న పట్టణాలు, గ్రామాల్లోనూ నాణ్యమైన విద్యను అందు బాటులోకి తేవడమే సర్కారు లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం ప్రత్యేకంగా కొత్త భవనాలను నిర్మించనుంది. మొత్తం రాష్ట్ర వ్యాప్తంగా 54 స్కూళ్లను మంజూరు చేసింది. ఒక్కో స్కూల్‌కు అధికారిక సమాచారం ప్రకారం రూ. 150 కోట్ల నుంచి రూ. 200 కోట్ల వరకు ఖర్చు కానుంది. సుమారు 15 ఇంటిగ్రేటేడ్ స్కూళ్ల భవనాల నిర్మాణం కోసం సర్కారీ ఆర్కిటెక్టుల నుంచి డిజైన్లు తయారు చేయిస్తున్నారు. అన్ని స్కూళ్ల నిర్మాణం ఒకేసారి ప్రారంభించి ఒకేసారి పూర్తి చేయాలనే భావనలో ప్రభుత్వం ఉంది. ఆయా అసెంబ్లీ నియోజక వర్గాల్లో 25 ఎకరాల చొప్పున భూసేకరణ చేపట్టింది.



**జైళ్ల నుంచి ఫర్నీచర్**

గతంలో ఎన్నడూ లేని విధంగా సర్కారు కొత్త ఆలోచన చేస్తున్నది. ఈ స్కూళ్లకు ఫర్నిచర్‌ను జైళ్ల శాఖ నుంచి సమకూర్చుకునే ప్రతిపాదన అధికారుల స్థాయిలో ఉన్నట్టు తెలిసింది. ఈ విషయమై ఇతమిద్ధంగా నిర్ణయం తీసుకోనప్పటికి జైళ్లల్లో ఖైదీలు తయారుచేసే నాణ్యమైన ఫర్నీచర్ సమకూర్చు కుంటే, బయట మార్కెట్‌తో పోలిస్తే 20 శాతం నిధులు ప్రభుత్వానికి మిగిలే అవకాశముంది. ఈమేరకు కార్పొరేషన్, జైళ్ల శాఖ అధికారుల మధ్య సూత్రప్రాయంగా అవగాహన చర్చలు చోటుచేసుకు న్నాయని తెలిసింది. త్వరలోనే చర్లపల్లి జైలును సంబంధిత అధికారులు సందర్శించే అవకాశం లేకపోలేదు. అక్కడి జైలులో ఉన్న ఖైదీలతో నాణ్యమైన ఫర్నీచర్ తయారు చేస్తున్నారు. జైళ్లకు శాఖకు తమకు అవసరమైన ఫర్నీచర్‌కు ఆర్డర్ పెట్టి సమకూర్చుకోవాలని టీఎస్ఈఐడీసీ భావిస్తున్నది. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయానికి ఫర్నీచర్ కోసం భారీగా నిధులు ఖర్చు చేసిన విషయం తెలిసిందే. పాఠశాలలు, మెడికల్ కాలేజీల్లో అత్యాధునిక సౌకర్యాలను ఏర్పాటు చేయనున్న నేపథ్యంలో ఫర్నీచర్ సైతం నాణ్యంగా ఉండటంతోపాటు చౌకగా వచ్చేలా జాగ్రత్తలు తీసుకోవాలని భావిస్తున్నారు.

**ఆయనే ఎందుకు ?**

మాజీ ఈఎన్సీ గణపతిరెడ్డికి ఇంటిగ్రేటేడ్ స్కూళ్ల నిర్మాణ బాధ్యతలు అప్పగించింది. రాష్ట్రంలోని జాతీయ రహదారుల నిర్మాణం, జిల్లా కలెక్టరేట్లు, ఎమ్మెల్యేల క్యాంపు కార్యాలయాలు గణపతిరెడ్డి పర్యవేక్షణలో నిర్మితమైన సంగతి తెలిసిందే. ప్రధానంగా ప్రభుత్వ పరిపాలనకు గుండెకాయలాంటి కొత్త సచివాలయం సైతం గణపతిరెడ్డి ఈఎన్సీగా ఉన్న కాలంలోనే నిర్మాణమైంది. దీంతో ప్రభుత్వ ప్రధాన సలహాదారు వి నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఇంటిగ్రేటేడ్ స్కూళ్ల నిర్మాణ బాధ్యతలను గణపతిరెడ్డికి అప్పగించారని సమాచారం.

**మెడికల్ కాలేజీలు కూడా..**

ఇంటిగ్రేటేడ్ స్కూళ్లతోపాటు మెడికల్ కాలేజీల నిర్మాణం సైతం చేపట్టాలని విద్యా మౌలిక సదుపాయాల కార్పొరేషన్‌కు ప్రభుత్వం బాధ్యతలు అప్పగించింది. ఈ మేరకు ఆదేశాలు ఇచ్చింది. ములుగు, నర్సంపేట, జోగులాంబ-గద్వాల, నారాయణ్‌పేట, యాదాద్రి- భువనగిరి, మెదక్, మహేశ్వరం ప్రాంతాల్లో మెడికల్ కాలేజీలు సైతం నిర్మాణం చేయను న్నారు. వీటి డీపీఆర్‌లు సైతం రూపొందించే పనిలో కార్పొరే షన్ ఉన్నట్టు సమాచారం. కార్పొరేషన్‌లో ప్రస్తుతం ఆయా హోదాలు గల 300 మంది ఉండాల్సి ఉంది. కానీ, 200 మంది మాత్రమే అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది రూపంలో పనిచేస్తు న్నారు. మరో 100 మందిని సమకూ ర్చుకునే పనిలో ఉన్నారు. కాగా ఇప్పటికే ఉన్న ఇంజినీరింగ్ సిబ్బందితో పనులు ప్రారంభించాలని కార్పొరేషన్ నిర్ణయించింది.

**ప్రతిష్టాత్మకం**

ప్రభుత్వం విద్యను ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు దగ్గర చేయడమే లక్ష్యంగా సీఎం రేవంత్ పావులు కదుపుతున్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో ఇంటిగ్రేటేడ్ స్కూళ్లను రూపుదిద్దాలని భావిస్తు న్నారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 30వేల సర్కారీ స్కూళ్లల్లో 24 లక్షల మంది విద్యార్థులు చదువు కుంటున్నారు. అదే 1000 ప్రయివేటు పాఠశాలలకు 31 లక్షల మంది వెళ తున్నారు. దీంతో సర్కారు ఈ విషయాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నది. ప్రభుత్వ విద్యను పేద విద్యార్థులకు చేరువ చేయాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నది. ఈ నేపథ్యంలో గత ఏడాది అక్టోబరు 11న షాద్‌నగర్‌లో ఇంటిగ్రేటేడ్ స్కూలుకు సీఎం రేవంత్ శంకుస్థాపన చేశారు. అదే రోజున మరో 27 పాఠశాలలకు ఆయా నియోజకవర్గాల మంత్రులు, ఎమ్మెల్యేలు భూమిపూజ చేసిన విషయం విదితమే. వీటికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటేడ్ రెసిడెన్సియల్ స్కూళ్లుగా నామకరణం చేసిన సంగతీ తెలిసిందే.

# ఆర్టిజన్లను కన్వర్షన్ చేయాలి

## విద్యుత్ రంగాన్ని ప్రయివేటీకరించొద్దు

**తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ (టీజీయూఈఈయూ) : రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్వామి**



నవతెలంగాణ-సిద్దిపేట

విద్యుత్ రంగంలో రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న 20వేల మంది ఆర్టిజన్లను రాష్ట్ర ప్రభుత్వం రెగ్యులర్ ఉద్యోగులుగా కన్వర్షన్ చేయాలని తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (టీజీయూఈఈయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్వామి డిమాండ్ చేశారు. సిద్దిపేటలోని సీఐటీయూ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. యూనియన్ రాష్ట్ర 4వ మహాసభలు విజయవంతంగా ముగిశాయని తెలిపారు. రాష్ట్రంలో పనిచేస్తున్న లైన్‌మెన్‌లకు సమానంగా పని చేస్తున్న అన్‌మ్యాన్ వర్కర్లను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం గృహజ్యోతి పథకం తీసుకురావడం వల్ల పీస్ రేట్ వర్కర్లకు వచ్చే వేతనం తగ్గిందని, వారికి కనీస వేతనం అమలు చేయాలని, కేంద్ర ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని ప్రయివేటీకరణ చేయడానికి చేస్తున్న ప్రయత్నాలను మానుకోవాలని, ఉద్యోగాల నియామకం చేపట్టి పని భారం తగ్గించాలని మహాసభలో తీర్మానం చేసినట్టు తెలిపారు.అనంతరం యూనియన్ రాష్ట్ర నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నామన్నారు.

**నూతన కమిటీ ఎన్నిక**

టీజీయూఈఈయూ (సీఐటీయూ) రాష్ట్ర గౌరవ అధ్యక్షులుగా వి.కుమార చారి, రాష్ట్ర అధ్యక్షులుగా కె.ఈశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా ఎస్.స్వామి, కార్యనిర్వాహక అధ్యక్షులుగా వి. గోవర్ధన్, ఉప ప్రధాన కార్యదర్శులుగా ఎస్.చంద్రారెడ్డి, కె.వెంకటనారాయణ, ఉపాధ్యక్షులుగా జి.సుధాకర్, కాటం మధు, ఎం.ప్రసాద్, జాయింట్ సెక్రెటరీలుగా బి.వెంకట రాజు, జె.ప్రసాదరాజు, ఎస్.రవీందర్, ఆర్గనైజింగ్ సెక్రెటరీలుగా స్వప్న, వెంకటేశ్వరరావు, ఎం.కుమారస్వామి, ఏ.కిరణ్ కుమార్, మస్తాన్, వై.విక్రం రెడ్డి, జి.రవీంద్ర ప్రసాద్, రమేష్, కోశాధికారిగా జె.బసవరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఎస్పీడీసీఎల్ కంపెనీ అధ్యక్షులు చంద్రారెడ్డి, సీఐటీయూ సిద్దిపేట జిల్లా కార్యదర్శి గోపాల స్వామి, యూనియన్ రాష్ట్ర, జిల్లా నాయకులు చంద్రారెడ్డి, కాటం మధు, సాధాకర్, అశోక్, నాగేంద్ర రెడ్డి, రవి కుమార్ గౌడ్, కరుణాకర్, కనకరాజు, భాస్కర్, గిరి గౌడ్, భూపతి రాజు, చంద్రం, పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఆర్టీసీని అభివృద్ధిలోకి తెచ్చాం

**అధికారంలోకి వచ్చిన 48 గంటల్లో ఉచిత బస్సు ప్రయాణం అమలుచేశాం : రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

**హనుమకొండలో ఎలక్ట్రికల్ బస్సులను ప్రారంభించిన మంత్రులు**



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

రాష్ట్రంలో ఆర్టీసీని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ఇందిరమ్మ ప్రభుత్వం కృషి చేస్తోందని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం హనుమకొండలోని హయాగ్రీవా చారి మైదానంలో వరంగల్ రీజియన్‌కు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన 50 ఎలక్ట్రికల్ బస్సులను మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ఆర్టీసీని గత ప్రభుత్వం ఆర్థిక విధ్వంసం చేయగా ఇందిరమ్మ ప్రభుత్వం ప్రగతి పథంలోకి తీసుకువెళ్లేందుకు కృషి చేస్తుందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కారుణ్య నియామకాలను చేపట్టిందని, కొత్తగా 3000 మందికి ఆర్టీసీలో ఉద్యోగాలు కల్పించినట్టు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పర్యావరణహితమైన 1000 ఎలక్ట్రిక్ బస్సులను నూతనంగా కొనుగోలు చేసిందన్నారు. తొలి దశలో ఎలక్ట్రిక్ బస్సులను జిల్లా కేంద్రాల నుంచి హైదరాబాద్‌కు నడిపిస్తుందన్నారు. హనుమకొండ జిల్లాకు 112 ఎలక్ట్రిక్ బస్సులను ప్రభుత్వం కేటాయించిందని, మొదటి విడతగా 50 బస్సులను, సంక్రాంతికి మరో 30 బస్సులను ఇవ్వనున్నట్టు చెప్పారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల్లో భాగంగా ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణాన్ని అమలుచేశామని, ఇప్పటివరకు 127 కోట్ల మంది మహిళలు రాష్ట్రవ్యాప్తంగా ఉచితంగా ప్రయాణించినట్టు తెలిపారు. దీనివల్ల రూ.4,500 కోట్లు ప్రభుత్వం ఆర్టీసీకి చెల్లించిందన్నారు. జిల్లాలో ఎలక్ట్రికల్ బస్సుల నిర్వహణ నిమిత్తం చార్జింగ్ స్టేషన్‌లకు రూ.10 కోట్లతో నిర్మించినట్టు తెలిపారు. భవిష్యత్తులో ఆర్టీసీకి మరిన్ని మంచి రోజులు రానున్నాయన్నారు. మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. ఆర్టీసీని గత ప్రభుత్వం ప్రయివేటుపరం చేసేందుకు ప్రయత్నించిందని, కార్మికులు వ్యతిరేకించడంతో తప్పని పరిస్థితుల్లో యూటర్న్ తీసుకుందన్నారు. సంక్రాంతి నాటికి ప్రతి నియోజకవర్గానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని, సాగు చేసే వ్యవసాయ భూమికి రైతు భరోసాను అందజేస్తామని తెలిపారు. మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత బస్సు సౌకర్యం ద్వారా వైద్య సేవల నిమిత్తం హైదరాబాద్ మహానగరానికి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి మహిళలు ఉచితంగా వెళ్లి వస్తున్నారని అన్నారు. పుణ్యక్షేత్రాలను కూడా మహిళలు ఉచితంగా దర్శించుకోగలుగుతున్నారని, దాంతో గతంలో కంటే దేవాలయాల ఆదాయం మరింత పెరిగిందన్నారు. వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ.. వరంగల్ నగరానికి మంచి రోజులు వచ్చాయని, ప్రభుత్వం నగరాభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. అనంతరం ప్రారంభించిన ఎలక్ట్రిక్ బస్సులో హనుమకొండ అశోక కూడలి సమీపంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌కు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ, వర్ధన్నపేట, పరకాల ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు, రేవూరి ప్రకాష్ రెడ్డి, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మెన్ సిరిసిల్ల రాజయ్య, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, కుడా చైర్మెన్ ఇనగాల వెంకట్రామ్‌రెడ్డి, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, ఆర్ఎం ఉదయభాను, ఎన్పీడీసీఎల్ చైర్మెన్ వరుణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అర్హత కలిగిన ఉద్యోగులకు ప్రమోషన్లు

**జనవరిలోగా ప్రక్రియ పూర్తి :**

**తెలంగాణ ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ హరి కిరణ్**

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఎక్సైజ్ శాఖలో అర్హత కలిగిన అధికారుల నుంచి సిబ్బంది వరకు ప్రమోషన్లను ఇస్తామని తెలంగాణ ఎక్సైజ్‌శాఖ డైరెక్టర్ చెవ్వూరు హరికిషన్ అన్నారు. సోమవారం హైదరాబాద్‌లోని అబ్కారీ భవన్‌లో ఆయన ఉద్యోగులతో గెట్ టు గేదర్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉద్యోగులు బాగా పని చేస్తేనే ఎక్సైజ్ శాఖ రీసోర్స్ పెరుగుతుందని అన్నారు. నాన్‌డ్యూటి పెయిడ్ లిక్కర్‌ను అరికట్టడంతోనే డిసెంబర్‌లో రావాల్సిన దాని కంటే 10 శాతం అధికంగా ఆదాయం వచ్చిందని గుర్తు చేశారు. సంస్థ కోసం నిబద్ధతతో పని చేస్తున్న ఉద్యోగులకు ఈ నెలాఖరులోగా ప్రమోషన్ల ప్రక్రియ పూర్తి చేస్తామని వెల్లడించారు. ఉద్యోగుల పెండింగ్ సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎన్ ఫోర్స్‌మెంట్ వి.బి.కమలాసన్‌రెడ్డి, అడిషనర్ కమిషనర్ అజయ్‌రావు, జాయింట్‌కమిషనర్లు ఖురేషి, కె ఏబీ శాస్త్రీ, సెంట్రల్ టీఎన్జీజీఓస్ రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీష్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ ఎం ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్ కసరత్తులు షురూ..

- రేపటి నుంచి శాఖల వారీగా సమావేశాలు
- తొలుత పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ప్రతిపాదనలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వచ్చే ఆర్థిక సంవత్సరానికి (2025-26) సంబంధించిన బడ్జెట్ కసరత్తులను ప్రభుత్వం ప్రారంభించింది. ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క సమక్షంలో సచివాలయంలో బుధవారం నుంచి శాఖల వారీగా సన్నాహక సమావేశాలు నిర్వహించనున్నారు. ఆ సందర్భంగా ఆయా శాఖల నుంచి ప్రతిపాదనలను స్వీకరించనున్నారు. మొదట పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధికి సంబంధించి సంబంధిత శాఖ ఉన్నతాధికారులు తమ ప్రతిపాదనలను అందజేస్తారు. ఆ తర్వాత రోజుకో శాఖ చొప్పున మిగతా వాటి ప్రతిపాదనలను స్వీకరిస్తారని అధికారిక వర్గాలు తెలిపాయి.



# కేటీఆర్ జైలుకెళ్లడం ఖాయం

- ప్రజల సొమ్మును ప్రయివేటుకు ధారాదత్తం చేశారు
- ఎవరి పాలనలో అభివృద్ధి జరిగిందో చర్చకు సిద్ధమా?
- వచ్చే ఎన్నికల నాటికి బీఆర్ఎస్ శకం ముగిసినట్టే.. : టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు బి.మహేష్‌కుమార్‌గౌడ్
- మతం పేరిట గెలిచిన బీజేపీ పదేండ్లలో ఏం చేసిందని ప్రశ్న

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

ప్రజల సొమ్మును ప్రయివేటు కంపెనీకి దారాదత్తం చేసిన కేటీఆర్ జైలుకు వెళ్లడం ఖాయమని టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు బి. మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. తొలుత జైలుకు వెళ్లేందుకు సిద్ధమని చెప్పిన ఆయన పసలేని.. పనికిరాని కేసు అంటూనే ఏసీబీ నోటీసులు జారీ చేసి.. గవర్నర్ అనుమతివ్వగానే కోర్టును ఎందుకు ఆశ్రయించారని ప్రశ్నించారు. ఆదిలాబాద్‌లో సోమవారం కాంగ్రెస్ పార్లమెంటు స్థాయి నాయకులు, కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ఆయన అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కేసీఆర్ కుర్చీ కోసం ముగ్గురు పోటీ పడుతున్నారని ఆరోపించారు. ఆ కుటుంబం దోపిడీ చేయని రంగం లేదని వివరించారు. కాళేశ్వరం పేరిట రూ.లక్ష 25వేల కోట్లు గోదావరిలో పోశారని విమర్శించారు. ప్రజల సొమ్మును వృథా చేసి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని తెలిపారు. ఇప్పటి వరకు 16మంది సీఎంలు రూ.65వేల కోట్ల అప్పు చేస్తే కేసీఆర్ ఒక్కరే రూ.6.50లక్షల కోట్ల అప్పు చేశారని చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రంపై రూ.7.14లక్షల కోట్ల అప్పు ఉందని, ప్రతి నెలా ప్రభుత్వం రూ.6500కోట్లు ఆర్‌బీఐకి చెల్లిస్తోందని వివరించారు. బీఆర్ఎస్ పదేండ్లలో చేయని అభివృద్ధి చేయని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిలో చేసిందని ఈ విషయంపై చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. బీఆర్ఎస్ పార్టీ రాజకీయ శకం ముగిసిందని, ఆ పార్టీలో కేసీఆర్, కేటీఆర్ మాత్రమే మిగులుతారని జోస్యం చెప్పారు.మరోవైపు బీజేపీ చరిత్రను తిరగరాయడంతోపాటు రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ పార్టీ నాయకులు మనువాద రాజ్యాంగాన్ని రాసుకోవాలని మాట్లాడుతున్నారన్నారు. రాష్ట్రంలో మతం పేరిట ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు గెలిచారని, ఇందులో ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నప్పటికీ రాష్ట్రానికి చేసిందేమీలేదని అన్నారు. రాష్ట్రంలో ఆర్థిక నిర్బంధం ఉన్నా పథకాలను అమలు చేస్తున్నామని, అభివృద్ధి హైదరాబాద్‌కే పరిమితం కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా విస్తరిస్తామని చెప్పారు. వరంగల్‌కు విమానశ్రయం తెప్పించామని, ఆదిలాబాద్‌లోనూ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో ఏఐసీసీ జనరల్ సెక్రటరీ దీపాదాస్ మున్షి, రాష్ట్ర ఇన్‌చార్జి విశ్వనాథన్, ప్రభుత్వ సలహాదారు హర్కార వేణుగోపాల్, ఎమ్మెల్యే వెడ్మబొజ్జు, మాజీ మంత్రులు ఇంద్రకరణ్‌రెడ్డి, వేణుగోపాలచారి, ఆదిలాబాద్, బోథ్, నిర్మల్ నియోజకవర్గ ఇన్‌చార్జీలు కంది శ్రీనివాస్‌రెడ్డి, ఆడె గజేందర్, శ్రీహరిరావు, ఆత్రం సుగుణక్క తదితరులున్నారు.

## ఆశాలకు రూ.18వేల ఫిక్స్‌డ్ వేతనమివ్వాలి

- పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత సమస్యలు పరిష్కరించాలి
- వైద్యారోగ్య కమిషనర్ ఆర్‌వీ. కర్ణన్‌కు తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ వినతి



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.18 వేల ఫిక్స్‌డ్ వేతనం ఇవ్వాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పి.జయలక్ష్మి డిమాండ్ చేశారు. ప్రమోషన్లు, పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత తదితర సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ మేరకు సోమవారం హైదరాబాద్‌లో వైద్యారోగ్య శాఖ కమిషనర్‌కు ఆర్‌వీ. కర్ణన్‌కు వినతిపత్రం అందజేశారు. ఫిబ్రవరిలో జరిగే అసెంబ్లీ సమావేశాల్లో కనీస వేతనం రూ.18 వేల వేతనాన్ని ఫైనల్ చేయాలని విన్నవించారు. ఏఎన్ఎం ట్రెనింగ్ పూర్తిచేసిన ఆశాలకు ఏఎన్ఎంలుగా ప్రమోషన్లు కల్పించాలనీ, వెయిటేజీ మార్కులు నిర్ణయించాలని విజ్ఞప్తి చేశారు. ఆశాలకు రూ.50 లక్షల ఇన్సూరెన్స్ వర్తించేలా, మట్టి ఖర్చులకు రూ.50 వేలు ఇచ్చేలా ఉత్తర్వులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. గత సమ్మె కాలపు హామీలను, కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు. ప్రతి ఆదివారం, పండుగలకు సెలవులు ప్రకటించాలనీ, ప్రసూతి సెలవులు ఇవ్వాలని విన్నవించారు. ఆశాల విధుల్లో లేని పనులను గుర్తించి వాటికి పారితోషికాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 2021 జులై నుంచి డిసెంబర్ వరకు ఆరు నెలల పీఆర్సీ ఏరియర్స్ వెంటనే చెల్లించాలని కోరారు. 2022, 23, 24 సంవత్సరాల్లో చేపట్టిన లెప్రసీ సర్వే పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. 2024 మార్చి 3-5 వరకు నిర్వహించిన పల్స్‌పోలియో కార్యక్రమం డబ్బులు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. ఆస్పత్రుల్లో ఆశాలకు రెస్ట్‌రూమ్‌లను ఏర్పాటు చేయాలని కోరారు. ఆశాలపై పనిభారం తగ్గించాలనీ, పారితోషికం లేని పనులు చేయించకూడదని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆ యూనియన్ రాష్ట్ర కోశాధికారి పి.గంగమణి, రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.సునీత, ఉపాధ్యక్షులు ఆర్.సాధన, టి.యాదమ్మ రాష్ట్ర నాయకులు ఎం.బాలమణి, తదితరులు పాల్గొన్నారు.

## బాలికను ప్రేమ పేరుతో మోసగించిన డ్రైవర్..

- జీవిత ఖైదు విధించిన కోర్టు



నవతెలంగాణ-హాయత్ నగర్

డ్రైవర్‌గా పనిచేస్తూ నమ్మకంగా ఉండి యజమాని కూతురుని కిడ్నాప్ చేసి ప్రేమించి పెండ్లి చేసుకుని మోసం చేసిన వ్యక్తికి రంగారెడ్డి జిల్లా ఫాస్ట్ ట్రాక్ కోర్టు జీవిత ఖైదు విధించింది. సరూర్ నగర్ ఇన్‌స్పెక్టర్ సైది రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం కుందన గోకరి కురుమూర్తి స్వస్థలం వనపర్తి జిల్లా. అతను ఓ యజమాని వద్ద డ్రైవర్‌గా పనిచేస్తూ బాలికైన ఆ యజమాని కూతురిని ప్రేమ పేరుతో మోసగించాడు. ఈ మేరకు నిందితుడిపై సరూర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2018లో పోక్సో కేసు నమోదైంది. తాజాగా రంగారెడ్డి జిల్లా ఫాస్ట్ ట్రాక్ కోర్టులో పూర్తి ఆధారాలతో నిందితుడికి జీవిత ఖైదు విధించిందని, అదేవిధంగా రూ. 10 వేల జరిమాన విధించిందని తెలిపారు. బాధితురాలికి రూ. 3లక్షలు చెల్లించాలని తీర్పు వెలువరించిందన్నారు.



నూతన సంవత్సరం సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపినట్లు కాంగ్రెస్ హస్తినాపురం డివిజన్ అధ్యక్షులు దెంది శశిధర్ రెడ్డి ఒక ప్రకటన లో తెలిపారు. రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మెరుగు రమేష్ రెడ్డితో కలిసి ముఖ్యమంత్రి నివాసంలో సోమవారం ఉదయం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశామని ఆయన చెప్పారు.

నవతెలంగాణ - హస్తినాపురం

## ప్రజయ్ నివాస్ కాలనీ సమస్యలు పరిష్కరిస్తా

- ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

నవతెలంగాణ-ఎల్బీనగర్

కొత్తపేట డివిజన్ పరిధిలోని ప్రజాయ్ నివాస్ ఫేస్ 1 కాలనీవాసులు పలు సమస్యల మీద ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డిని సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. రెండు బోరు బిల్లులు గతంలో రూ. 15,000 వచ్చేదని, ప్రస్తుతం రూ. లక్షల్లో వస్తోందని ప్రజయ్ నివాసులు ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే స్పందించిన ఎమ్మెల్యే.. సంబంధించిన అధికారులకు ఫోన్ చేసి వెంటనే ప్రజాయ్ నివాస్ ఫేస్ 1 నందు పర్యటించి తగు పరిష్కారం చేయాలని ఆదేశించారు. అలాగే కాలనీ నందు ఉన్న పార్క్ కూడా అభివద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ




కార్యక్రమంలో బీఆర్ఎస్ కొత్తపేట అధ్యక్షులు లింగాల రాహుల్ గౌడ్, కాలనీవాసులు రామారావు, లింగేశ్వర్, సతీశ్ రెడ్డి, అనంత్, శ్రీనివాస్, ప్రసాద్ రెడ్డి,శివ,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లోనే విద్యార్థులు లక్ష్యాలను ఏర్పర్చుకోవాలి









- శ్లోక స్కూల్ చైర్మెన్ పట్లోరి కష్ణారెడ్డి
- ఉత్సాహ భరితంగా పాఠశాల 7వ వార్షికోత్సవ వేడుకలు..
- అలరింపజేసిన చిన్నారుల నృత్యాలు, వేషధారణలు..

నవతెలంగాణ - మీర్ పేట్

విద్యార్థులు పాఠశాలలో లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని చదవాలని శ్లోక స్కూల్ చైర్మెన్ పట్లోరి కష్ణారెడ్డి అన్నారు. బాలాపూర్ చౌరస్తాలోని శ్లోక పాఠశాల 7వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్యఅతిథిగా హాజరైన చైర్మెన్ మాట్లాడుతూ విద్యార్థులు వారి బంగారు భవిష్యత్తును సాకారం చేసుకోవాలంటే పాఠశాల స్థాయిలో లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని దానికనుగుణంగా చదివినప్పుడే చేరుకోగలమన్నారు. అందుకోసం విద్యార్థులు పట్టుదలతో, ఆత్మవిశ్వాసంతో ఆచరణాత్మకంగా పనిచేసినప్పుడే బంగారు భవిష్యత్తు కల సాకారం అవుతుందని చెప్పారు. జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే ఏకాగ్రతతో సజనాత్మకతను జోడించి పనిచేసినప్పుడే కల సాకారం అవుతుందని సూచించారు.



అందుకు విద్యార్థులు దానికి అనుగుణంగా సమయపాలన చేసుకొని ముందుకు వెళ్లాలని మంచి భవిష్యత్తులో ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. విద్యార్థుల భవిష్యత్తు బంగారు భవిష్యత్తు కావాలంటే తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పనిచేసినప్పుడే సాధ్యమవుతుందని తెలిపారు. విద్యార్థులు వివిధ రకాల వేషధారణలతో ఆటలు పాటలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ పట్లోరి దీప, డైరెక్టర్ వేదిరే అశోక్ రెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులు, తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నిలిచిన భూగర్భ డ్రయినేజీ పనులను పరిశీలించిన సీపీఐ బృందం



నవతెలంగాణ-హాయత్ నగర్

బాలాజీ నగర్‌లో నిలిచిపోయిన భూ గర్భ డ్రయినేజీ పనులను సీపీఐ నేతలు సోమవారం పరిశీలించారు. మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని బాలాజీ నగర్ కాలనీలో నిలిచిపోయిన పనులను మండల కార్యదర్శి శేషరాజపల్లి శ్రీదేవి ఆధ్వర్యంలో సందర్శించటానికి సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందోజు రవింద్రాచారి, ఎల్బీనగర్ నియోజకవర్గ కార్యదర్శి సామిడి శేఖర్ రెడ్డిలు విచ్చేసి మాట్లాడారు. జీహెచ్ఎంసీ, వాటర్ వర్క్స్ అధికారుల నిర్లక్ష్యం వల్ల దాదాపు మూడు నెలల నుంచి పనులు నత్తనడకగా సాగుతున్నాయని మండి పడ్డారు. ఈ ట్రంక్ లైన్ పూర్తయితే సుమారు 18 కాలనీల ప్రజల డ్రయినేజీ సమస్యలు తీరుతాయన్నారు. ఈ నియోజకవర్గంలో ఎంపీకి, ఎమ్మెల్యేకి, కార్పొరేటర్‌కి ఓట్లు వేసి గెలిపించు కున్నా ప్రజల సమస్యలు తీర్చడంలో ప్రజాప్రతినిధులుగా విఫలమవుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దాదాపు100 కాలనీలకు సంబంధించిన ట్రంక్ లైన్ ఆ రోజుల్లో ఎస్టిమేషన్ చేసినప్పుడు అది కొన్ని కాలనీలకే పరిమితం అయిందని, అది అయిపోయిన తర్వాత సిరి హిల్స్ కాలనీలో దాదాపు రూ. 30 లక్షల ఎస్టిమేషన్ తోటి లక్ష్మీ భవాని కాలనీ, పవనగిరి కాలనీ మీదుగా పుల్లారెడ్డి స్వీట్స్ హౌస్ బ్యాక్ సైడ్ ఉన్న బాలాజీ నగర్ వరకు మంజూరైన పనులను ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు. ఎస్టిమేషన్ రూ. 65 లక్షలకు పెంచారన్నారు. ట్రంక్ లైన్ పనులు నిలిచి పోయాయని మళ్ళీ కాలని వాసులు ప్రజాప్రతినిధుల చుట్టూ తిరుగగా సుమారు రూ.మూడున్నర కోట్లతో ఇద్దరు కాంట్రాక్టర్ల తో పనులు ప్రారంభించగా సగం వరకే పనులు సాగాయగా, మూడు నెలలుగా ఆ పనులు ఆగిపోయాయన్నారు. పూర్తిగా నాళాల ను కబ్జా చేసి ఇండ్లు కట్టడం వల్ల చిన్న వర్షానికే లక్ష్మీ భవాని కాలనీ పూర్తిగా జలమయమైపోతుందన్నారు. అటు వ్యవసాయ క్షేత్రం నుండి వర్షపు నీరు పైనుంచి ఎల్లారెడ్డి కాలనీ ఇటు రాజరాజేశ్వరి కాలనీ సంబంధించిన వర్షపు నీరు హత్తిగూడ చేరువులోకి వచ్చేది ఇప్పుడూ లక్ష్మీ భవాని కాలనిలో నిలుస్తున్నాయని చెప్పారు. జీహెచ్ఎంసీ, హెచ్ఎండబ్ల్యూ అధికారులకు ఈ వర్క్ మీద ఇంత నిర్లక్ష్య ధోరణి ఎందుకని ప్రశ్నించారు. కాంట్రాక్టర్‌ను అడిగితే బిల్లు రాలేదు కాబట్టి పనులను అపాం అంటున్నారన్నారు. వెంటనే కాంట్రాక్టర్ల బిల్లును మంజూరు చేసి పనులను జరిగే విధంగా చూడాలని కోరారు. అధికారులు, ప్రభుత్వం కూడా ఈ విషయం పై సీరియస్‌గా చొరవచూపాలని లేని యెడల జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ ఆఫీస్ ముట్టడి స్తామని హెచ్చరించారు. మండల సహాయ కార్యదర్శులు శోభన్, అరుణ్, ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి సామిడి వంశి వర్ధన్ రెడ్డి, మన్సురాబాద్ డివిజన్ అధ్యక్షులు కందుల సుధాకర్, డివిజన్ అధ్యక్షులు రమావత్ సక్రు నాయక్, పార్టీ మండల కార్యవర్గ సభ్యులు సుజాత, వీరస్వామి, వీరన్న, వెంకట్, రమేష్ పాల్గొన్నారు.

## కళాశాల గ్రంథాలయానికి పూర్వ విద్యార్థుల వితరణ



నవతెలంగాణ-హాయత్ నగర్

డిగ్రీ కళాశాల హాయత్ నగర్ గ్రంథాలయానికి పూర్వ విద్యార్థులు జర్నల్స్, మ్యాగజైన్స్ డిస్‌ప్లే ర్యాక్‌ను వితరణ చేశారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి సురేష్ బాబు తెలియజేశారు. ఈ మ్యాగజైన్ ర్యాకు రూ.5000 విలువ తో కొన్నారని, గ్రంథాలయంలో పరిశోధన పత్రికలు, మ్యాగజైన్లు ఉంచవచ్చని కళాశాల గ్రంథ పాలకులు డాక్టర్ ఆనంద్ దుర్గాప్రసాద్ తెలిపారు.కళాశాల పూర్వ విద్యార్థుల కమిటీ కోఆర్డినేటర్ డాక్టర్ సుబ్రహ్మణ్యం, ఐక్యూఎస్సి కోఆర్డినేటర్ మధు,అధ్యాపకులు బాల నరసింహ, యాదయ్య,కళాశాల పూర్వ విద్యార్థులు సందీప్, మధుకర్, సురేష్, రాము, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## 2000-2001 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం...



నవతెలంగాణ-హాయత్ నగర్

2000-2001బ్యాచ్ 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం హాయత్ నగంలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ప్రస్తుతం ఎక్కడెక్కడో ఉన్న వారంతా ఒక్క చోట కలుసుకుని చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ప్రతి ఒక్కరూ తరగతి గది నుంచే ఉన్నత స్థానంలో ఉండడానికి ఆస్కారం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సురేష్,శ్రీ రాములు,శ్రీనివాస్, రాజు, వెంకటేష్, దేవా, రవి, సూర్యప్రవీణ్, లక్ష్మణ్ చారి,జగదీష్, భాస్కర్,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్‌కు జాతీయ సేవా ధర్మిక్ అవార్డ్

నవతెలంగాణ-హాయత్ నగర్



జాతీయ సేవా ధర్మిక్ అవార్డ్ వరించడం చాలా సంతోషంగా ఉందని రాజీవ్ తెలిపారు. హాయత్ నగర్‌లో ఉన్న సుదీర్ ఫౌండేషన్ ను గత 11సంవత్సరాలు గా నిర్వహిస్తూ ఎంతో మంది అనాధలను చేరదీసి ఆలనాపాలనా చూస్తున్న తనకు ఈ అవార్డ్ రావడం మరింత భాధ్యత పెరిగిందన్నారు. ఆదివారం ఎస్వీఎస్ మెడికల్ మహబూబ్ నగర్ లో లతా రాజా ఫౌండేషన్ 18వ నేషనల్ సేవా ధర్మిక్ అవార్డ్ 2025 ను జాతీయ అవార్డ్ గ్రహీత, ఐఏఎస్ రవి బాబు చేతుల మీదుగా అవార్డ్ అందుకున్నట్టు పేర్కొన్నారు.

# పోలీస్ విధులంటేనే ఎన్నో సవాళ్లు

- నూతన సంవత్సరంలో నూతనోత్సాహంతో పనిచేయాలి
- రాచకొండ సీపీ సుధీర్ బాబు



నవతెలంగాణ-సిటీబ్యూరో

నూతన సంవత్సరంలో నూతనోత్సాహంతో పనిచేయాలని రాచకొండ సీపీ సుధీర్ బాబు అన్నారు. 2025 నూతన సంవత్సరం ప్రారంభం నేపథ్యంలో సోమవారం నేరేడ్ మెట్‌లోని రాచకొండ కమిషనరేట్ కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సరం వేడుకలను నిర్వహించారు. సీపీ నేతృత్వంలో నిర్వహించిన ఈ వేడుకలో రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పనిచేస్తున్న డీసీపీలు, అదనపు డీసీపీలు, ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు, మినిస్టీరియల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పోలీసు ఉద్యోగం అనేది ఎన్నో సవాళ్లతో కూడుకున్నదని, శాంతిభద్రతల పరిరక్షణ కోసం అహర్నిశలు కృషిచేసినప్పటికీ తగినంత గుర్తింపు లభించని సందర్భాలు కూడా ఉంటాయన్నారు. అయినా కృంగిపోకుండా మన బాధ్యతలను అంకితభావంతో నిర్వర్తించాలని సూచించారు. అధికారులు, సిబ్బంది వివిధ రకాల సమస్యలతో న్యాయం కోసం స్టేషన్‌కు వచ్చే బాధితులతో సహానుభూతితో వ్యవహరించాలని, వారి సమస్యలను ఓపికగా వినాలని, స్నేహపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. ఉన్నతాధికారులతోపాటు క్షేత్రస్థాయి సిబ్బంది నూతన క్రిమినల్ చట్టాలపై సంపూర్ణ పరిజ్ఞానం కలిగి ఉండాలని, నూతన చట్టాల అమలులో ఎదురవుతున్న అవరోధాలను ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు తెలియజేయాలన్నారు. సమిష్టిగా పనిచేయాలని, ఉన్నతాధికారులు అప్పగించిన విధులను క్రమశిక్షణతో నిర్వర్తించాలని సూచించారు. ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బందికి ఎదురయ్యే సమస్యలను పరిష్కరించేలా నాయకత్వం వహించాలని కమిషనర్ సూచించారు. రాష్ట్రంలో త్వరలోనే స్థానిక సంస్థలకు, పంచాయతీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఇప్పటినుండే ముందస్తు భద్రతా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**అంబర్‌పేట పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో...**

రాచకొండ కమిషనరేట్ పరిధిలోని అంబర్ పేట ఆర్మ్డ్ హెడ్ క్వార్టర్స్‌లో సోమవారం జరిగిన నూతన సంవత్సర వేడుకలలో కమిషనర్ సుధీర్ బాబు పాల్గొన్నారు. అధికారులకు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాచకొండ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణలో సివిల్, ట్రాఫిక్, క్రైం వంటి ప్రధాన విభాగాలతో పాటు ఏఆర్ విభాగం కూడా ఎంతో సమర్థవంతంగా పనిచేస్తొందని పేర్కొన్నారు. ఎన్నో సమస్యాత్మక పరిస్థితుల్లో ఘర్షణల నివారణలో, పండుగల బందోబస్తు, ఎన్నికల బందోబస్తు నిర్వహణ, గణేష్ నిమజ్జనం ఊరేగింపు వంటి విధుల నిర్వహణలో ఆర్మ్డ్ రిజర్వు పోలీసుల కృషి ఎంతో ఉందని అభినందించారు. ఈ నూతన సంవత్సరంలో కూడా నిబద్ధతతో విధులు నిర్వర్తిస్తూ రాచకొండ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణలో తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని కమిషనర్ సూచించారు.

## 'మహేశ్వరం' అభివృద్ధికి ఎంతో కృషి



- మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

నవతెలంగాణ-బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గంను గతంలో మాజీ సీఎం కేసీఆర్ అధికారంలో ఉన్న సమయంలో కోట్లాది రూపాయల ప్రత్యేక నిధులతో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసినట్టు మాజీ మంత్రి, ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి అన్నారు. సోమవారం జల్ పల్లి మున్సిపాలిటీ పరిధిలోని 21వ డివిజన్ లోని వాది హే ముస్తఫా కాలనీలో పర్యటించి రూ.44 లక్షల హెచ్ఎండిఏ నిధులతో ఏర్పాటు చేసిన సీసీ రోడ్డును స్థానిక కౌన్సిలర్ షేక్ పమీద అఫ్జల్‌తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇప్పటికే కోట్లాది రూపాయల ప్రత్యేక నిధులతో అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేసినట్టు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచినా నేటికీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైనట్లు తెలిపారు.అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న జల్ పల్లి మున్సిపల్ పరిధిలో కోట్లాది రూపాయల నిధులతో అనేక రోడ్లు, డ్రయినేజీలు,మిషన్‌భగీరథ పథకంలో ఇంటింటికీ తాగునీరు, వీధి దీపాలు ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. అదే విధంగా పేదలు నివాసం ఉండే పలు కాలనీలలో బస్తీ దవఖానాలు ఏర్పాటు చేయించి వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. అనంతరం కాలనీ వాసులు ఎమ్మెల్యేకు పుష్ప గుచ్ఛం అందచేసి ఘనంగా సన్మానించారు.కౌన్సిలర్ అఫ్జల్ మాట్లాడుతూ జల్ పల్లి మున్సిపాలిటీ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సహకారంతో ఎంతో అభివృద్ధి చెందిందనీ,ఇంకా అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందన్నారు. ఆ అభివృద్ధి జరగాలంటే కేవలం సబితా ఇంద్రారెడ్డితోనే సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ బి.వెంకట్రామ్, కౌన్సిలర్ పల్లపు శంకర్, బీఆర్ఎస్ జల్ పల్లి మున్సిపల్ వర్కింగ్ ప్రసిడెంట్ యంజాల జనార్ధన్, అధ్యక్షులు షర్ఫోద్దీన్ హమేద్,పర్యావరణ అధికారి శ్రీనివాస్, 21వ వార్డు అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, పార్టీ నాయకులు అలి మన్సూరి,నాగేష్,గోపాల్ రెడ్డి, ఎం.ఏ.హుసేన్,బర్కత్ అలి, కార్యకర్తలు అభిమానులు మహిళలు,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

- కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్



నవతెలంగాణ - హస్తినాపురం

హస్తినాపురం డివిజన్ పరిధిలో గల శ్రీ రమణ కాలనీ ఫేస్ 1 లో మౌలిక సదుపాయాల కల్పనకు కషి చేస్తున్నట్టు స్థానిక కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ తెలిపారు. కాలనీ అధ్యక్షులు సంతోష్ ఆధ్వర్యంలో కార్పొరేటర్‌ను సోమవారం కలిసి కాలనీలో మౌలిక సదుపాయాలతో పాటు రోడ్లు, వీధిలైట్లు, డ్రయినేజీ సమస్యను పరిష్కరించాలని కోరారు. స్పందించిన కార్పొరేటర్ వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి అట్టి పనులు చేపట్టాలని ఆదేశించారు. కాలనీలో నెలకొన్న సమస్యలను తన దష్టికి తెచ్చిన వెంటనే పరిష్కరిస్తున్నట్టు తెలిపారు. డివిజన్‌ను అన్ని విధాలుగా అభివద్ధి చేయడమే తన లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో సంతోష్ బాలాజీ రాజిరెడ్డి సుధాకర్, గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చిగిరింత నర్సింహారెడ్డికి మాతృ వియోగం





- పలువురు సంతాపం

నవతెలంగాణ-బడంగ్‌పేట్

మేయర్ పారిజాత నర్సింహారెడ్డి అత్త, బడంగ్‌పేట మున్సిపల్ మాజీ వైఎస్ చైర్మెన్ చిగురింత నర్సింహారెడ్డి మాతృమూర్తి చిగురింత సరోజమ్మ ఆదివారం రాత్రి కన్నుమూశారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ మహేశ్వరం నియోజకవర్గం ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి.. వారి మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం బాలాపూర్‌లో జరిగిన అంతిమయాత్రలో కేఎల్ఆర్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. సరోజమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. మేయర్ కుటుంబ సభ్యులను పరామర్శించించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి,ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ, యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

చిగిరింత నర్సింహారెడ్డి మాతృ వియోగం విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి బాలాపూర్ గ్రామంలోని ఆయన నివాసంలో చిగిరింత సరోజనమ్మ మృత దేహం పై పూల మాలలు వేసి నివాళ్లర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు ఉన్నారు.

## చిగురింత సరోజమ్మకు సబితా నివాళ్లు

నవతెలంగాణ-బడంగ్‌పేట్



బడంగ్ పేట్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, చిగురింత నర్సింహారెడ్డి మాతృమూర్తి చిగురింత సరోజమ్మ మరణ వార్త తెలిసి మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి బాలాపూర్ గ్రామంలోని వైకుంఠ ధామంకు వెళ్లి మృత దేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మేయర్ పారిజాత నర్సింహారెడ్డి, పెద్దబావి ఆనంద్ రెడ్డి,కార్పొరేటర్,ఫ్లోర్ లీడర్ సూర్ణగంటి అర్జున్, నాయకులు వంగేటి లక్ష్మారెడ్డి, కళ్లెం ఎల్లారెడ్డి, రఘునందన్ చారి అత్తాపురం శ్రీనివాస్ రెడ్డి,వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు తదితరులు ఉన్నారు.



## ఇచ్చిన హామీలు అమలు చేయాలి

- సీపీఐ(ఎం) రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగుడాల యాదయ్య

నవతెలంగాణ-అబ్దుల్లాపూర్‌మెట్

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీపీఐ(ఎం) రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగుడాల యాదయ్య అన్నారు. అబ్దుల్లాపూర్ మెట్ మండలం నూతన కమిటీ ఎన్నికైన సందర్భంగా మండల కేంద్రంలో సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా పగడాల యాదయ్య హాజరై మాట్లాడుతూ అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని కాంగ్రెస్ ఎన్నికల ముందు ప్రజలకి ఇచ్చిన హామీలను విస్మరించిందన్నారు. అప్పుల పేరుతో ప్రజలను మభ్యపెట్టి తప్పించుకోవడానికి కుటిల ప్రయత్నం చేస్తుందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచినా ఆసరా పించన్లు పెంపు పై ఊసేలేదన్నారు. అధికారంలోకి వస్తే ఫార్మా సిటీ రద్దు చేస్తామని చెప్పి, రైతులకు న్యాయం చేస్తామని ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేద న్నారు. రైతుల పక్షాన ఎర్రజెండా నిరంతరం పోరాడుతుం దన్నారు. సీపీఐ (ఎం) మండల కార్యదర్శి నర్సింహ్మా మండల కమిటీ సభ్యులు గుండె శివకుమార్, ముత్యాలు, శ్రీశైలం, శ్రీనివాస్,సరిత తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్తు సమస్యలు పరిష్కరించాలని వినతి

నవతెలంగాణ-తుర్కయంజాల్

తుర్కయంజాల్ మున్సిపాలిటీ రాగన్నగూడ జేఎన్ఎన్‌యూఆర్ఎం గహకల్ప లో ఉన్న విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ఓరుగంటి యాదయ్య, పార్టీ జిల్లా సమితి సభ్యులు పి. శివకుమార్, కాలనీ కార్యదర్శి డి శివప్రసాద్‌లు సోమవారం రాగన్నగూడలో ఎలక్ట్రిసిటీ డీఈ నరేష్ కుమార్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఓరుగంటి యాదయ్య మాట్లాడుతూ... పేదలు నివాసముంటున్న జేఎన్ఎన్‌యూఆర్ఎం గహకల్పలో చాలా సమస్యలు ఉన్నాయని.. అందులో ప్రధానంగా విద్యుత్ సమస్యలు తీవ్రంగా ఉన్నాయన్నారు. పేదలు నివాసం ఉండే కాలనీలను విస్మరించడం అధికారులకు తగదన్నారు. రోజువారి కూలీ పనులు చేసుకునే పేదలకు ఈ విద్యుత్ మీటర్లు పెద్ద సమస్యగా మారాయని తెలిపారు. ప్రభుత్వ నిబంధన ప్రకారం ఉచిత మీటర్ ఇవ్వవలసి ఉండగా కాంట్రాక్టర్లు అధికారుల నిర్లక్ష్యం వలన అది జరగలేదని ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకొని ఉచితంగా మీటర్లు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శివ ప్రసాద్, దుబ్బ యాదయ్య బి నరసింహ తదితరులు పాల్గొన్నారు.



## డీసీని సత్కరించిన ఉపేందర్ రెడ్డి

నవతెలంగాణ-దిల్ సుఖ్ నగర్

ఆర్కే పురం డివిజన్ అభివృద్ధికి ఇటీవల నిధులు మంజూరు చేసిన డిప్యూటీ కమిషనర్ సుజాతను తెలంగాణ యువజన కాంగ్రెస్ నేత చిలుక ఉపేందర్ రెడ్డి సోమవారం ఘనంగా సత్కరించారు. టెలిఫోన్ కాలనీ, గ్రీన్ హిల్స్ కాలనీ, యాదవ్ నగర్, జన ప్రియ కాలనీల్లో ఓపెన్ జిమ్‌లు ఏర్పాటు కావడంతో డీసీకి ఆయన ధన్యవాదాలు తెలిపారు. నిధులు మంజూరుకు సహకరించిన జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, కాంగ్రెస్ మహేశ్వరం నియోజకవర్గం ఇన్‌చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత దేప భాస్కర్ రెడ్డిలకు ఆయన ఈ సందర్భంగా కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు పున్న గణేష్ నేత, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండి మధుసూదన్ రావు, కాంగ్రెస్ నేతలు ముప్పిడి లింగుస్వామి గౌడ్, జ్ఞానేశ్వర్ యాదవ్, తలాటి రమేష్ నేత, యాదవ్ రెడ్డి, శ్రీనివాస్ గుప్త, శివ, పగడాల ఎల్లయ్య, రాజు నాయక్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరం లాంటిది

- కార్పొరేటర్ మునిగాల సతీష్ కుమార్ •రూ.60 వేల చెక్కు అందజేత



నవతెలంగాణ - జవహర్ నగర్

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం లాంటిదని కార్పొరేటర్ మునిగాల సతీష్ కుమార్ అన్నారు. జవహర్ నగర్ మున్సిపల్ 12వ డివిజన్ శ్రీరామ్ నగర్ కాలనీలో నివాసముంటున్న సల్మా బేగం ప్రమాదంలో గాయపడి వైద్య ఖర్చులకు తన ఆర్థిక పరిస్థితి బాగా లేదని కార్పొరేటర్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన ఎమ్మెల్యే మల్లారెడ్డి సహకారంతో సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేయించారు. బాధితురాలికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన రూ.60వేల చెక్కును కార్పొరేటర్ కార్యాలయంలో సోమవారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ దున్నపోతుల యాదగిరి, మహిళా అధ్యక్షురాలు విజయ, యూత్ వైస్ ప్రెసిడెంట్ బాబు, పాల్గొన్నారు.



జవహర్ నగర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాట్ల వినయ్ కుమార్ జన్మదినం సందర్భంగా మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి వజ్రేష్ యాదవ్‌ను సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. వారితో పాటు పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్, డిప్యూటీ మేయర్ శ్రీనివాస్, నాయకులు సదానంద్, కార్పొరేటర్లు సాయి, రవి, నాయకులు సతీష్ గౌడ్, భాస్కర్, రాజు, మిట్టు, తదితరులు ఉన్నారు.

-నవతెలంగాణ - జవహర్ నగర్

# ఏరోస్పేస్, ఆటోమోటివ్ రంగాల్లో నూతన శకానికి నాంది

- బిట్స్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వి. రాంగోపాల్ రావు •బిట్స్ పిలానీ నా భవిష్యత్తును తీర్చిదిద్దింది •విష్క్‌గ్లింట్ సహ వ్యవస్థాపకుడు గౌతమ్ కుర్రా




నవతెలంగాణ - జవహర్ నగర్

ఏరోస్పేస్, ఆటోమోటివ్, రంగాలలో బిట్స్ పిలానీ హైదరాబాద్ క్యాంపస్ నూతన శకానికి నాంది పలికిందని వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వి. రాంగోపాల్ రావు అన్నారు. సోమవారం జవహర్ నగర్‌లోని బిట్స్ పిలానీ హైదరాబాద్ క్యాంపస్‌లో బిట్స్ 1993-98 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థి విష్క్ గ్లింట్ సహ వ్యవస్థాపకుడు గౌతమ్ కుర్రా సహకారంతో ఏరోస్పేస్, ఆటోమోటివ్ స్ట్రక్చరల్ ఇంజినీరింగ్‌లో పురోగతిని సాధించేందుకు అత్యాధునిక పరిశోధనా సదుపాయమైన నళిని కుర్ర విండ్ టన్నెల్ ఫెసిలిటీని ప్రారంభించారు. ఈ సందర్భంగా గౌతమ్ కుర్రా మాట్లాడుతూ బిట్స్ పిలానీ తన కెరీర్‌ను తీర్చిదిద్దడంలో కీలకపాత్ర పోషించిందన్నారు. తన ఎదుగుదలకు సహకరించిన సంస్థకు తిరిగి సహకారం అందించడం గౌరవంగా భావిస్తున్నని అన్నారు. ఈ పరిశోధన కొత్త ఆవిష్కరణలకు ఊతమిస్తుందని పేర్కొన్నారు. బిట్స్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వి. రాంగోపాల్ రావు మాట్లాడుతూ ఏరోడైనమిక్స్, పునరుత్పాదక శక్తి, అధునాతన ఇంజనీరింగ్‌లో పరిశోధన, ఆవిష్కరణలను నడపడానికి, డ్రోన్‌లు, విండ్ టర్బైన్‌లు ఎలక్ట్రిక్ వాహనాల కోసం ప్రోటోటైప్‌లను పరీక్షించడానికి స్టార్టప్‌లకు ఒక వేదికను అందిస్తుందన్నారు. డీఆర్‌డీవో, ఇస్రోల సహకారంతో భారతదేశం ఏరోస్పేస్ రక్షణ సామర్థ్యాలను మెరుగుపరుస్తుందన్నారు. విండ్ టన్నెల్ గొప్ప ఆవిష్కరణలకు ప్రేరణనిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాకతీయ శాండ్‌బాక్స్ సహ వ్యవస్థాపకుడు సియెర్రా అట్లాంటిక్, గ్లోబల్ టెక్నాలజీ లీడర్ రాజు రెడ్డి, డైరెక్టర్ సౌమ్య ముఖర్జీ, ప్రొఫెసర్లు పాల్గొన్నారు.

## ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తా



- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-కాప్రా

ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి సాయశక్తుల కృషి చేస్తానని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం డాక్టర్ ఏఎస్‌రావునగర్ డివిజన్ పరిధిలోని టీఎస్ఐఐసీ కాలనీలో రూ.30 లక్షల నిధులతో చేపట్టిన కమ్యూనిటీ హాల్-1 ఫ్లోర్ నిర్మాణానికి స్థానిక కార్పొరేటర్ శిరీషా సోమ శేఖర్ రెడ్డితో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, డివిజన్ మాజీ అధ్యక్షుడు కాసం మహిపాల్ రెడ్డి,క ఏఈ కీర్తి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నమ్మిన సిద్ధాంతం కోసం నిష్పక్షపాతంగా పని చేసే దినపత్రిక నవతెలంగాణ



- కాంగ్రెస్ మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి వజ్రేష్ యాదవ్ డిప్యూటీ మేయర్ శ్రీనివాస్, కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్
- నవతెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ - జవహర్ నగర్

నమ్మిన సిద్ధాంతం కోసం నిష్పక్షపాతంగా పనిచేస్తున్న ఏకైక దినపత్రిక నవతెలంగాణ దినపత్రిక అని, రాజకీయాలకతీతంగా ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్నదని కాంగ్రెస్ మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, జవహర్ నగర్ డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ అన్నారు. 2025 నవతెలంగాణ క్యాలెండర్‌ను బోడుప్పల్‌లోని వజ్రేష్ యాదవ్ నివాసంలో మల్కాజిగిరి ఏడీవీటీ జహంగీర్, జవహర్ నగర్ రిపోర్టర్ నరేందర్, బోడుప్పల్ రిపోర్టర్ ఎల్లయ్యలతో కలిసి సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల సమస్యలపై నిత్యం స్పందిస్తూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పని చేస్తుందన్నారు. పోటీ ప్రపంచంలో తనదైన ముద్ర వేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటు ప్రజల అభిమానాన్ని చురగొన్న ఏకైక దినపత్రిక నవతెలంగాణ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాట్ల వినయ్ కుమార్, నాయకులు కళ్ళెపెల్లి సదానంద్, మేడ్చల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈగ శ్వేతరాజు, కార్పొరేటర్లు కూతాడి సాయి కుమార్, పల్లపు రవి, నాయకులు సతీష్ గౌడ్, చింతల శ్రీనివాస్, నాయకపు భాస్కర్, కన్నెబోయిన రాజు యాదవ్, మిట్టు, తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గుల పోటీ విజేతలకు బహుమతులు పంపిణీ



నవతెలంగాణ-కాప్రా

మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్‌లోని తిరుమలానగర్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జీహెచ్ఎంసీ గ్రౌండ్‌లో నిర్వహించిన సంక్రాంతి ముగ్గుల పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విజేతలకు స్థానిక కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముగ్గుల పోటీల్లో కాలనీలోని మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారని చెప్పారు. విజేతలతో పాటు పోటీల్లో పాల్గొన్న వారందరికీ ప్రోత్సాహక బహుమతులు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు మల్లేశ్ గౌడ్, అమరేంద్ర బాబు, వెంకన్న గౌడ్, రాంప్రదీప్, శ్రీనివాస్, చంద్రశేఖర్, కృష్ణమోహన్, శేఖర్, రంగసాయి, మురళీకృష్ణ, శ్రీనివాస్, శశికళ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు వెడల్పు పనులను త్వరగా పూర్తి చేయాలి



నవతెలంగాణ-కీసర

నాగారం మున్సిపల్ పరిధిలోని రాంపల్లి నుండి చర్లపల్లి, రాంపల్లి చౌరస్తా నుండి ఘట్కేసర్ వరకు జరుగుతున్న రోడ్డు వెడల్పు పనులు నత్తనడక న జరుగుతున్నాయని నాగారం మున్సిపాలిటీ బీఆర్ఎస్ నాయకులు అసహనం వ్యక్తం చేశారు. సోమవారం రోడ్డు వెడల్పు పనులను బీఆర్ఎస్ నాయకులు గండి అంజయ్య గౌడ్, వరకాల పెంటయ్య గౌడ్, జెమ్మల శ్రీనివాస్ గౌడ్‌లు పరిశీలించారు. రోడ్డు పనులు ఆలస్యం జరుగుతుండటం తో ఆర్అండ్‌బీ ఎస్ఈతో ఫోన్‌లో మాట్లాడటంతో ఆర్అండ్‌బీ ఈఈ వితలయ్య రోడ్డును పరిశీలించారు. రోడ్డు మట్టి తీసి మూడు నెలలు అయ్యిందని, దీంతో వ్యాపారస్తుల కు నష్టం జరుగుతుందని రాంపల్లి గ్రామస్తులు ఈఈ దృష్టికి తీసుకువచ్చారు. దానికి ఆయన వారం లోపల రోడ్డు కంప్లీట్ చేస్తానని వాగ్దానం చేశారు. చర్లపల్లి నుండి రాంపల్లి వరకు వేస్తున్న రోడ్డుకు వాటర్ పోయడం లేదని చెప్పగా రోజుకు మూడు ట్యాంకర్ల వాటర్ పోపిస్తానని హామీ ఇచ్చారు.

## ప్రజల పక్షాన పోరాడే దినపత్రిక నవతెలంగాణ

- హెలెన్ కిల్లర్ ఇనిస్టూట్ చైర్మెన్ పటాన్ ఉమర్ ఖాన్
- నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ - నేరేడ్‌మెట్

ప్రజల పక్షాన పోరాడే ఏకైక తెలుగు దినపత్రిక నవతెలంగాణ అని హెలెన్ కిల్లర్ ఇనిస్టూట్ చైర్మెన్ పటాన్ ఉమర్ ఖాన్ కొనియాడారు. సోమవారం నవతెలంగాణ దిన పత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ ప్రజా సమస్యలను వార్తల రూపంలో రాస్తున్న ప్రజాగొంతుక నవతెలంగాణ దినపత్రికను ప్రజలు మరింత ఆదరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి అడ్వైర్టైజ్మెంట్ ఇన్‌చార్జి షేక్ జహంగీర్, హెలెన్ కిల్లర్ ఇనిస్టూట్ సిబ్బంది పాల్గొన్నారు.

# సమస్యలపై సీఎం సానుకూలంగా స్పందిస్తున్నారు

- మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి



నవతెలంగాణ-అల్వాల్

సమస్యల పరిష్కారంపై సీఎం రేవంత్‌రెడ్డి పార్టీల బేధం చూపకుండా సానుకూలంగా స్పందిస్తున్నారని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖరరెడ్డి అన్నారు. సోమవారం బోయిన్‌పల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. మల్కాజిగిరి నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి సీఎం పార్టీ బేధం లేకుండా నిధులు కేటాయిస్తున్నారని తెలిపారు. అల్వాల్ మున్సిపాలిటీకి సంబంధించి అధికారులు ప్రోటోకాల్ పాటించడం లేదని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమ నిర్మాణాలు అడ్డు, అదుపు లేకుండా కొనసాగుతున్నాయని అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. కాగా కొత్తగా వికాస్ నీతి అనే సోషల్ మీడియా ఆప్ ప్రారంభించారు. ఈ యాప్ ద్వారా స్థానికుల ఫిర్యాదులు నేరుగా స్వీకరించి సమస్య ఏ దశలో ఉందనేది ఫిర్యాదుదారుడితో నేరుగా మాట్లాడి యాప్‌లో పొందుపరిచినట్టు తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు వెలికితీయడంలో 'నవతెలంగాణ' కృషి అభినందనీయం

- సెయింట్ ఆల్ఫోన్సస్ హైస్కూల్ ప్రిన్సిపాల్ చంద్రమోహన్
- నవతెలంగాణ దినపత్రిక ఆవిష్కరణ



నవతెలంగాణ-అల్వాల్

ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడంలో నవతెలంగాణ దినపత్రిక ప్రత్యేక పాత్ర పోషిస్తుందని సెయింట్ ఆల్ఫోన్సస్ హైస్కూల్ ప్రిన్సిపాల్ చంద్రమోహన్ అన్నారు. ఆల్వాల్ డివిజన్ సూర్యానగర్ సెయింట్ ఆల్ఫోన్సస్ హైస్కూల్‌లో సోమవారం నవతెలంగాణ-2025 నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతిరోజు విభిన్న కథనాలతో ప్రజలకు సమాచారం అందించే నవతెలంగాణ దినపత్రిక దినదిన అభివృద్ధి చెందుతూ సమాజానికి ఇంకా మేలు చేయాలని కోరారు. ఈ సందర్భంగా నవతెలంగాణ యాజమాన్యానికి, సిబ్బందికి, విలేకరులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడీవీటీ డిస్టిక్ ఇన్‌చార్జి జాంగీర్, రిపోర్టర్ దీపక్ ఉన్నారు.

# నిజాలు నిర్భయంగా రాయడంలో నవతెలంగాణ దిట్ట

- మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, డిప్యూటీ మేయర్ శ్రీనివాస్, కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్



నవతెలంగాణ - జవహర్ నగర్

పత్రిక ప్రపంచంలో నిజాలు నిర్భయంగా రాయడంలో నవతెలంగాణ దిట్ట అని మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, జవహర్ నగర్ డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ అన్నారు. సోమవారం ప్రతాప సింగారంలోని సుధీర్‌రెడ్డి నివాసంలో నవతెలంగాణ రిపోర్టర్ నరేందర్‌తో కలిసి 2025 నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మిగతా పత్రికలకు దీటుగా వార్త సేకరణలో నవతెలంగాణ శైలి వర్ణించలేనిదని, ఎన్నో ఏండ్లుగా ప్రజా ప్రతినిధులకు, అధికారులకు వారధులుగా ఉంటూ ప్రజా సమస్యలు తీర్చేందుకు నిరంతరం కృషి చేస్తున్నదని నవతెలంగాణ దినపత్రికను కొనియాడారు. 2025 నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాల తో ఉండాలని కోరారు. ప్రజల, కార్మికుల, పక్షపాతి గా ఉంటూ వార్త ప్రచురించడంలో ఎక్కడా రాజీ పడకుండా అద్భుతమైన వార్త కథనాలతో ప్రజల మన్ననలు పొందుతున్న నవతెలంగాణ దినపత్రిక యాజమాన్యానికి, పాత్రికేయులకు, సిబ్బందికి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాట్ల వినయ్ కుమార్, కార్పొరేటర్లు కూతాడి సాయి కుమార్, పల్లపు రవి, నాయకులు నాయకపు భాస్కర్, కన్నెబోయిన రాజు యాదవ్, మిట్టు, తదితరులు పాల్గొన్నారు.

## కీసర ఆలయ చైర్మెన్‌కు సన్మానం



నవతెలంగాణ-కాప్రా,చర్లపల్లి

కీసర శ్రీభవానీ రామలింగేశ్వర స్వామి ఆలయ చైర్మెన్‌గా తటకం నారాయణశర్మ సోమవారం ఆలయ ప్రాంగణంలో ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా కాప్రా సర్కిల్ కుషాయిగూడకు చెందిన గౌడ హాస్టల్ పాలకమండలి సభ్యులు పాండాల శివకుమార్ గౌడ్, స్థానిక నాయకులు మేకల శరభయ్యగౌడ్, గూడురి మహేష్ గౌడ్, బబ్బురి శ్రీకాంత్ గౌడ్‌లతో కలిసి నారాయణశర్మను సన్మానించారు. ఈసందర్భంగా శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ.. నారాయణశర్మ ఆధ్వర్యంలో కీసర భవానీ రామలింగేశ్వర ఆలయం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. రానున్న రోజులలో మరింత అభివృద్ధి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాక్‌ఉడ్స్ ఇంటర్నేషన్ స్కూల్‌లో ప్రేరణాత్మక సమావేశం





నవతెలంగాణ - పోచారం

పోచారం మున్సిపల్ పరిధిలోని రాక్‌ఉడ్స్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో కర్ణాటక కేడర్‌కు చెందిన పి. సునీల్ కుమార్ ఐఏఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రేరణాత్మక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తన ప్రయాణాన్ని విద్యార్థులతో పంచుకున్నారు. ఐఏఎస్ అధికారిగా ఎలా కావాలో అనేక వివరాలు తెలిపారు. కేంద్రీకృతమైన కృషి, శ్రమతో కూడిన చదువు, స్పష్టమైన లక్ష్యాల స్థాపన, దృష్టి మరల్చే అంశాలను తగ్గించడంలో అవసరమైన విలువలను వివరించారు. విద్యార్థుల వ్యక్తిగత ప్రశ్నలకు సమాధానం చెబుతూ తన ఐఏఎస్ ప్రయాణంలో ఉన్న అపోహలను తొలగించారు. ఇతర కెరీర్ అవకాశాలపై స్పష్టతనిచ్చారు. ఈ సమావేశం విద్యార్థులు విజయాన్ని సాధించడానికి మరింత ప్రేరణ కల్పించింది. ఇది విద్యార్థులను మేల్కొలిపే ఒక ఉత్తేజకరమైన అనుభవంగా నిలిచింది.

## చర్లపల్లి నుంచి తిరుపతికి ట్రైన్



- జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

నవతెలంగాణ - చర్లపల్లి

చర్లపల్లి టర్మినల్ ప్రారంభం సందర్భంగా సోమవారం చర్లపల్లి రైల్వే స్టేషన్ టెర్మినల్‌లో చర్లపల్లి నుండి తిరుపతికి నూతనంగా వెళ్తున్న ట్రైన్‌ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాసం మహిపాల్ రెడ్డి, మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను అమలు చేయాలి



- రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుమ్మడి రాజు నరేష్

నవతెలంగాణ-ఉప్పల్

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చెయ్యాలని రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాజు నరేష్ అన్నారు. సోమవారం ఉప్పల్‌లో రజకవృత్తి దారుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరై జనవరి9న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే రజకులకు ఉపాధి కల్పన, ప్రభుత్వ హామీల అమలు కోసం, జరిగే రాష్ట్ర సదస్సు కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో రజకులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నామని తెలిపారు. జీవో నెంబర్ 2 ప్రకారం అమలవుతున్న ఉచిత విద్యుత్ పథకానికి పాత బకాయిలు చెల్లించకపోవడంతో విద్యుత్ అధికారులు అనేకచోట్ల రజక వృత్తిదారులను పాత బిల్లులు చెల్లించాలని బెదిరిస్తున్నారని అన్నారు. వెంటనే ప్రభుత్వం పాత బకాయిలు చెల్లించి ఉచిత విద్యుత్ పథకాన్ని సక్రమంగా అములు చేయాలని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్లను ఏబీసీడీ వర్గీకరణ చేసి, స్థానిక ఎన్నికల్లో వెనుకబడిన కుల వృత్తి కులాలకు అవకాశాలు ఇవ్వాలన్నారు. 50 ఏండ్లు నిండిన వారికి వృద్ధాప్య పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు సుభద్ర, జిల్లాప్రధాన కార్యదర్శి జ్యోతి ఉపేందర్, కోశాధికారి రవి, జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మి, జిల్లా కమిటీ నాయకులు ఉమా, సదానందం, ఎన్. రమేష్, లింగం, ఎస్ భిక్షపతి, పరకాల సారాయ్య, ఆర్. రవి ఉన్నారు.


## విద్యుత్ సమస్యలు పరిష్కరిస్తాం



నవతెలంగాణ-ఘట్కేసర్

ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని పలు కాలనీలో విద్యుత్ సమస్యలు లేకుండా పరిష్కరిస్తామని ఘట్కేసర్ మున్సిపల్ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ అన్నారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని 16 వార్డులో పర్యటించి కాలనీలో విద్యుత్ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. కొంత కాలంగా వార్డులోని ట్రాన్స్‌ఫార్మర్ ట్రిప్ అవడంతో ఎలక్ట్రికల్ ఏఈతో మరమ్మతులు చేపించి ట్రాన్స్‌ఫార్మర్‌కు ఉన్న స్టాటర్స్ కొత్తవి వేయలని ఆదేశించామని తెలిపారు. వార్డులో మంచినీటి పైప్ లైన్ లీక్ కావడంతో పైప్ లైన్ లీక్ కాకుండా మరమ్మతులు చేయించారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ ఏఈ యశ్వంత్ కుమార్, లైన్‌మన్ రవి, వాటర్ లైన్‌మన్ ఐలేష్, వార్డు ప్రజలు ఉన్నారు.

# కీసరగుట్ట ఆలయ చైర్మెన్‌గా తటాకం నారాయణ శర్మ



నవతెలంగాణ-కీసర

కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ నూతన చైర్మెన్‌గా తటాకం నారాయణ శర్మ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఉదయం ఆలయంలోని మూల విరాట్‌కు నారాయణ శర్మ దంపతులుప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహా మండపంలో వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య ఆలయ ఈవో సుధాకర్ రెడ్డి నారాయణ శర్మతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నారాయణ శర్మకు మల్కాజి గిరి ఎంపీ ఈటల రాజేందర్, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్,మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ మల్లిపెద్ది శరత్ చంద్రారెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు విక్రం రెడ్డి, నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి, దమ్మాయిగూడ మున్సిపల్ చైర్మెన్ వసూపతి ప్రణీత, వివిధ పార్టీల నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

# నేడు విద్యుత్ అంతరాయం

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

మెట్కన్‌గూడ ఫీడర్‌ను విభజించడానికి ఇంటర్‌పోల్స్‌ను ఏర్పాటు చేయడం కారణం గా మధ్యాహ్నం 12.00గం ల నుండి 2:00గం వరకు వెంకట్రామ్ నగర్ ప్రాంతానికి అలాగే రాజీవ్ గాంధీ నగర్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2.00గం ల నుండి 5.00 గంటల వరకు రాజీవ్ గాంధీ నగర్ ప్రాంతానికి విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని, ఈ అంతరాయానికి ప్రజలు సహకరించాలని షాపూర్ నగర్ విద్యుత్ శాఖ ఏఈ.కృష్ణ తెలిపారు.

**దుండిగల్:** సబ్‌స్టేషన్ పనుల వార్షిక నిర్వహణ పనుల కారణంగా గాగిల్లాపూర్ ఎస్ఎస్‌లో ఉ 10 నుండి మ 01.00 వరకు డిపి పల్లి లో మధ్యాహ్నం 02.00 నుంచి 05.00 వరకు గాగిల్లాపూర్ ఎక్స్ రోడ్డు, గాగిల్లాపూర్ చర్చి, చైతన్య కాలనీ,214 ప్రాంతం లలో అలాగే చైతన్య కాలనీ ఫీడర్ పరిధిలో ఉ 10.00 గం నుంచి 01.00గం వరకు గాగిల్లాపూర్ ఎక్స్ రోడ్డు, జగన్ వెంచర్, మోడీ బిల్డర్స్‌లో అలాగే సుందర్ ఆశ్రమం ఫీడర్ పరిధిలో ఉ 10.00గం నుంచి 01.00గం వరకు దుండిగల్ గ్రామం, నాగూర్‌లో అలాగే తాండా ఫీడర్ పరిధిలో ఉ 10.00 గం నుంచి మ 01.00 వరకు ప్రేమ-1, గణపతి ఆశ్రమం పాక్షిక పారిశ్రామిక ప్రాంతంలో అలాగే విర్కోఫీడర్ పరిధిలో ఉ 10.00గం ల నుంచి మధ్యాహ్నం 01.00గం వరకు ప్రేమ-2,పారిశ్రామిక ప్రాంతం రామ్కీ ఫీడర్ పరిధిలో ఉ 10.00గం ల నుంచి మ 01.00గం వరకు ఎన్విరో ఫ్రేమ్‌లు,అలాగే గండిమైసమ్మ ఫీడర్లో మ 02.00గం నుండి 05.00గం వరకు ఆంధ్రా బ్యాంక్,రాజ రాజేశ్వరి కాలనీ,జి9 కాలనీ లలో అలాగే సత్యం ఫీడర్ పరిధిలో మ 02.00గం నుంచి సా 05.00గం వరకు గండిమైసమ్మ రోడ్డు, పోచా రెడ్డి కాలనీ, గండిమైస్మామ ఎక్స్ రోడ్డు, పోచా రెడ్డి కాలనీ లలో అలాగే డీపీ పల్లి ఫీడర్ పరిధిలో మ 02.00గం నుంచి సా 05.00గం వరకు డిపి పల్లి గ్రామం, సారెగూడం, రింగ్ రోడ్డు దగ్గర ,సనెర్రాలి అపార్ట్‌మెంట్, పావని రెడ్ మిక్స్ ఏ జి ఏల్ ఫీడర్ పరిధిలో మ 02.00 నుంచి సా 05.00 వరకు ఎం ఎల్ ఆర్ కళాశాల, నాగ్లూర్ గ్రామం, రింగ్ రోడ్డు దగ్గర, సనేరాలి అపార్ట్‌మెంట్, పావని రెడ్ మిక్స్, దుండిగల్ గ్రామంలలో అలాగే సారెగూడం ఫీడర్‌లో మ 02.00 నుంచి సా 05.00 వరకు, సారెగూడం ప్రాంతలలో విద్యుత్ అంతరాయం ఉంటుందని, ఈ అంతరాయానికి ప్రజలు సహకరించాలని డిపి పల్లి విద్యుత్ శాఖ ఏఈ ఎస్.సురేందర్ రెడ్డి తెలిపారు.

# యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు..!

**దుండిగల్ మున్సిపల్‌లో ముగుస్తున్న ప్రతినిధుల పదవీ కాలం**

- దుండిగల్ మున్సిపల్ కమిషనర్‌తో పాటు ప్రజా ప్రతినిధుల పదవీకాలం ముగిస్తుండడంతో.. ఇష్టారాజ్యంగా అక్రమ అనుమతులు..
- పౌర సేవా కేంద్రంలో - టీఎస్.బిపాస్ దుండిగల్ మున్సిపల్‌లో కేవలం నామ మాత్రమే అన్ని దొడ్డిదారుల్లోనే అనుమతులు.
- మున్సిపల్ పట్టణ ప్రణాళికా శాఖలో అనుమతులు లేని అక్రమ బహుళ అంతస్తుల నిర్మాణాలు అనేకం. ఇబ్బడి ముబ్బడిగా అక్రమ షెడ్ల నిర్మాణాలు, అనుమతులు లేని విల్లాల నిర్మాణాలు.
- కబ్జా గృహాలకు ఇంటి నెంబర్ల కేటాయింపు సర్వేతో బయటపడిన గృహాలు.
- వరుసగా జరుగుతున్న పనులపై మున్సిపాలిటీకి కోట్లలో మున్సిపల్ ఆదాయానికి గండి .

నవతెలంగాణ-దుండిగల్

హైదరాబాద్ నగర శివారు ప్రాంతంలోని మున్సిపాలిటీలో కెల్లా అతిపెద్ద మున్సిపాలిటీగా పాలనా సౌలభ్యం కోసం దుండిగల్ మున్సిపాలిటీ అవతరించినప్పటికీ.. కమిషనర్లు, టౌన్ ప్లానింగ్ అధికారులు పలుమార్లు బదిలీ కావడం.. కొంత మంది అధికార సిబ్బంది లేకపోవడం. ఒకటయితే వాణిజ్య వ్యాపారాలతో ఆదాయ వనరులున్నప్పటికీ.. గడచిన ఐదేండ్లుగా అధికారుల సిబ్బంది పనితీరుతో దుండిగల్ మున్సిపల్ ఆదాయానికి గండి పడుతున్నది వాస్తవం. దుండిగల్ మున్సిపాలిటీకి రెండు సంవత్సరాల క్రితం కమిషనర్‌గా విధులపై వచ్చిన కల్వకుంట్ల సత్య నారాయణ కమిషనర్‌గా పదవి బాధ్యతలు కొనసాగిస్తుండగా.. ఆయన పదవీకాలం సైతం అతి తొందరలో ముగిస్తుండడం ఒకవైపు. అయితే దుండిగల్ మున్సిపల్ ప్రజా ప్రతినిధులు కౌన్సిలర్ల వారి పదవి గడువు నెల రోజుల్లో ముగిస్తుండడంతో ప్రాధాన్యం సంతరించుకుంది. దుండిగల్ మున్సిపల్‌లో అక్రమ నిర్మాణాలు. అక్రమ విల్లాలు, అక్రమ షెడ్ల, అక్రమ పార్కులు స్థలాలు, కమిషనర్, అధికారుల పనితీ రుతో మున్సిపాలిటీ ఆదాయానికి కోట్లలో గండి పడుతుందని విమర్శలు వస్తున్నాయి. యథారాజా తథా ప్రజా అన్న చందంగా కమిషనర్‌తో మొదలై.. కింది స్థాయి చైన్ మెన్ల వరకు ఎవరికీ వారు వారి స్థాయిలో ఆయా పనులకు ఎంత ఇవ్వాలనేది బహిరంగంగానే ప్రజలె చర్చించుకుంటున్నారు. ఇదిలా ఉండగా ఇక్కడి కార్యాలయంలో ప్రజా దరఖాస్తు స్వీకరణలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా టీఎస్‌బీ పాస్ చేపట్టినా ఇక్కడ మాత్రం నామ మాత్రంగానే చిన్నచిన్న సమస్యల పరిష్కారానికే పరిమితమైందనే విమర్శలు ఉన్నాయి. ముఖ్యంగా టౌన్ ప్లానింగ్ శాఖకు సంబంధించి అన్ని దొడ్డిదారినే అధికారులతో పాటు కమిషనర్ కనుసనల్లోనే పరిష్కారమవుతు న్నాయని పలువురు అంటున్నారు. టీఎస్ బిపాస్‌లో వచ్చిన దరఖాస్తులను చూస్తే జరుగుతున్న నిర్మాణ పనులపై విచారణ చేపడితే.. తేట తెల్లమవుతుందని స్థానికులు అంటున్నారు. ఇప్పటికే అనేక అక్రమ వెంచర్ నిర్మాణాలు, గ్రామ పంచాయతీ అనుమతులతో వెలసిన విల్లాలు... కోర్టు పరిధిలో ఉన్న సర్వే నెంబర్ 168 వంటి వివాదాస్పద స్థలంలో బిల్డర్లు మున్సిపల్ కమిషనర్‌తో కలిసి వెళ్తే.. అక్రమ భవనం తయారైనట్టేనని తెలుస్తోంది. అందుకు ఇక్కడ వెలిసిన జి ప్లస్ టు అనుమతులతో 4,5 వరకు భవన నిర్మాణాలే సాక్షాలని.. ప్రస్తుతం టీఎస్ బి పాస్ ఏవిధమైన దరఖాస్తులు చేశారో వాటిని విచారణ చేపడితే అన్నీ బహిర్గతమవుతాయని పలువురు చర్చించుకుంటున్నారు.

దుండిగల్ మున్సిపాలిటీలో ఇప్పటికే టౌన్ ప్లానింగ్ అధికారులు ఐదుగురు వచ్చి బదిలీపై వెళ్లడం. వచ్చిన అధికారి సైతం 3 రోజులే విధులు నిర్వహించడం. మున్సిపల్‌లో ఇప్పటి వరకు ఫుడ్ ఇన్ స్పెక్టర్ లేకపోవడం. పారిశుధ్యం ఇంజనీరింగ్, వంటి శాఖలకు అన్ని తానై వ్యవహరిస్తూ.. అక్రమ నిర్మాణ దారులకు అండగా నిలు స్తూ.. వారికి కొమ్ము కాస్తున్నారని ప్రజలు బాహాటంగానే విమర్శి స్తున్నారు. బౌరంపేటలోని 479 సర్వేలో రెండుతో మొదలైన విల్లాలు 20కి పైగా అయ్యాయని గత గ్రామపంచాయతీ అనుమతులు తప్ప హెచ్ఎండీఏ అనుమతులు ఏవని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. దీనిపై ఫిర్యాదులు చేసి ఆర్టీఐలు వేసినా దాటవేస్తూ పొంతనలేని సమాధానాలు వస్తున్నాయంటున్నారు.

అలాగే మల్లంపేట్‌లోని పార్కు స్థలాలు, ఇటీవల లహరి ఎస్టేట్లోని స్థలం వివాదం బట్టబయలు అయినప్పటికీ.. నామమాత్రంగా కమిషనర్ వ్యవహరించినట్టు విమర్శలు ఉన్నాయి. అలాగే సదరు పక్కనున్న యజమాని స్థలం ఆక్రమించి నిర్మాణం చేపట్టడంపై చోద్యం దుండిగల్ మున్సిపల్ కమిషనర్ చూస్తున్నారని.. చర్యలేవని..? స్థానికులు ప్రశ్నిస్తున్నారు. అలాగే గ్రామ కంట భూములకు, ప్రభుత్వ భూములను కబ్జా చేసిన భూములకు ఎట్టి పరిస్థితుల్లో ఇంటి నెంబర్లు ఇవ్వకూడదని నోటీసు బోర్డుల్లో ప్రకటన పరిమితమై ఉంటుందని.. లోపల మాత్రం ఇంటి నెంబర్లు జారీ చేస్తున్నారని తెలిసింది. మున్సిపల్ పరిధిలోని గండి మైసమ్మ 120 సర్వేలో గాగిల్లాపూర్ 214 సర్వేలో ఇటీవల కుటుంబ సర్వే నిమిత్తం వెళ్ళిన వారికి అక్రమ నిర్మాణ గృహాల్లో వెలసిన ఇంటి నెంబర్లు దర్శనమివ్వడం కొసమెరుపు ఇలా ఒక్కటేమిటి అన్ని శాఖల్లో ఇస్తానుసారంగా వ్యవహరిస్తూ.. తానే నిబంధనలకు విరుద్ధంగా కింది స్థాయి చైన్ మెన్‌లతో సెటిల్‌మెంట్‌లతో నిర్వహిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో దుండిగల్ మున్సిపల్‌కు బదిలీపై వచ్చిన కామారెడ్డి నిజామాబాద్‌లకు చెందిన ప్రభుత్వ ఉద్యోగులు బిల్ కలెక్టర్లుగా కొనసాగించాల్సిన వారిని బిల్ కలెక్టర్ మిషన్ వారి పేర్లతో కేటాయించి.. వారికి పనులు మాత్రం కేవలం ఫీల్డ్ అసిస్టెంట్లుగానే గ్రామాలలో నియ మించి.. మున్సిపల్‌లో పని చేస్తున్న అవుట్ సోర్సింగ్ వారిని ఇతర ఆదాయాలకు వచ్చే వైపు వారిని ఉపయోగించి వారితోనే అదనపు ఆదాయాలు తెచ్చేందుకు వారిని ఉపయోగించుకుంటున్నారని బహిరంగంగానే చర్చ జరుగుతోంది.





**అక్రమ నిర్మాణాలపై దుండిగల్ కమిషనర్ వివరణ కోరగా..**



మున్సిపల్ పరిధిలోని అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకుం టాం. ఇటీవల ప్రభుత్వం సర్వే చేపట్టిన విధులలో అధికారులు సిబ్బంది ఉండడంవల్ల ఇన్ని రోజులు తీసుకోలేకపోయాం. ఇప్పటి వరకు 20కి పైగా చర్యలు తీసుకోవడం జరిగింది.

-దుండిగల్ మున్సిపల్ కమిషనర్ కల్వకుంట్ల నారాయణ..

# మెదడుకు పదును పెడితే నిపుణులౌతారు





- ట్రస్మా మేడ్చల్ జిల్లా అధ్యక్షులు కే.రామేశ్వర్ రెడ్డి
- శ్రీ సాయి విద్యానికేతన్ పాఠశాలలో ఉత్సాహంగా స్టూడెంట్స్ లీడ్ కాన్ఫరెన్స్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

విద్యార్థులు చిన్ననాటి నుంచే మెదడుకు పదును పెడితే భవిష్యత్తులో దేశం గర్వించదగ్గ నిపుణులవుతారని ట్రస్మా మేడ్చల్ జిల్లా అధ్యక్షులు కే.రామేశ్వర్ రెడ్డి సూచించారు. సోమవారం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి, మగ్దుమ్ నగర్ భగత్ సింగ్ మార్గ్ గల శ్రీ సాయి విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన స్టూడెంట్స్ లీడ్ కాన్ఫరెన్స్ (లీడ్) వైజ్ఞానిక ప్రదర్శనను పాఠశాల చైర్మన్,కరెస్పాండెంట్, ట్రస్మా జిల్లా ఉపాధ్యక్షులు బిర్రు ఆంజనేయులు, ట్రస్మా ట్రపస, ప్రతినిధులతో జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో సాంకేతికత ఎంతో పెరిగిందని రాబోయే రోజుల్లో సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అవసరమని తెలిపారు. విద్యార్థులు చిన్ననాటి నుండే ప్రతి అంశం పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని ఆదిశగా వారిలోని ప్రతిభను వెలికి తీస్తే అద్భుతాలు సృష్టిస్తారన్నారు. ప్రయోగాత్మకంగా ప్రాజెక్టులను తయారు చేయడంలో నైపుణ్యత కనబరిస్తే విద్యార్థులు అనుకున్న గమ్యం చేరుతారని ఆకాంక్షించారు. విద్యా వ్యవస్థలో పెరుగుతున్న మార్పులకు అనుగుణంగా విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అన్ని విధాలుగా ప్రోత్సహించాలని అప్పుడే వారు జెమ్స్‌గా ఎదుగుతారన్నారు. పాఠశాల చైర్మెన్, కరస్పాండెంట్ బిర్రు ఆంజనేయులు మాట్లాడుతూ విద్యార్థుల మనోభావాలక నుగుణంగా ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ తీసుకుంటూ ప్రతి సబ్జెక్టులో అనుభవజ్ఞులైన అధ్యాపకులచే విలువలతో కూడినవిద్య నేర్పిస్తూ భావితరాల పౌరులుగా తీర్చిదిద్దుతున్నామన్నారు. అనంతరం విద్యార్థులు తయారుచేసిన పలు నమూనాలను పలువురు కరస్పాండెంట్లుతో తిలకించి అభినందించారు. పాఠశాల డైరెక్టర్ బిర్రు శోభారాణి, కుత్బుల్లాపూర్ మండల ట్రపస అధ్యక్షులు డాక్టర్ వినోద్ జాదవ్, ప్రధాన కార్యదర్శి దయాకర్,కోశాధికారి శ్రీశైలం, సలహాదారులు నరసింహులు, టి.యు.డబ్ల్యూ.జే (ఐజెయు) జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు గౌడ్, వైష్ణవి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ డైరెక్టర్ చెప్యాల నరసింహులు గౌడ్, కరస్పాండెంట్ వీరన్న, ఉపాధ్యాయులు అన్నే ఫాతిమా, ప్రశాంతి, సాజిత, సుభాషిణి విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మంచినీటి సమస్యను పరిష్కరించాలి..

- ప్రజావాణిలో జలమండలి అధికారులను నిలదీసిన మాజీ ఎమ్మెల్యే కూన



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట/ కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో నెలకొని ఉన్న మంచినీటి సమస్యను ఎందుకు పరిష్కరించడం లేదని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ జలమండలి అధికారుల పనితీరును నిలదీశారు. ఈ మేరకు సోమవారం రంగారెడ్డినగర్ డివిజన్, ఏపీహెచ్‌బీ కాలనీలోని జలమండలి కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో సంబంధిత అధికారులతో చర్చించారు. వివిధ డివిజన్‌లో ఆదర్శనగర్, దేవభూమి నగర్, మెట్కాన్ గూడ, శారదా కాలనీ, కెకెఎమ్ నగర్, రాజీవ్ గాంధీనగర్, కళావతి నగర్, శ్రీవెన్ ఎంక్లేవ్, చింతల్, సూరారం కాలనీ, జగద్గిరిగుట్టలో నీళ్ల"లో ప్రెజర్" సరిపడే త్రాగు నీటి సమస్యలపై జనరల్ మేనేజర్ అశోక్, అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు మెరుగైన పాలన అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని మరిచి ప్రజలనే సంక్షోభంలోకి నెట్టిందని మండిపడ్డారు. ప్రజావాణిలో వచ్చిన సమస్య పరిష్కరించే విధంగా ఉండాల్సిన అధికారులు ఆ విధానం అధికారులు మర్చిపోయి ఈ ప్రభు త్వాన్ని అప్రదిష్టపాలు చేయాలనీ చూస్తే సహించేది లేదని హెచ్చరించారు. భవిష్యత్తులో ఈ విధానమే కొనసాగిస్తే ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి అధికారులపై తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సెయింట్ పీటర్స్ ఇంజినీరింగ్ కళాశాలలో అవగాహన సదస్సు..




నవతెలంగాణ-సిటీబ్యూరో

మేడ్చల్, మైసమ్మగూడలోని సెయింట్ పీటర్స్ ఇంజినీరింగ్ కాలేజీలో వింగ్స్ మీడియా , జీ5 మీడియా, 21వ సెంచరీ అకాడమీతో కలిసి " మొదటి ప్రయత్నంలో సివిల్స్ సాధించడం ఎలా" అనే అంశంపై సోమవారం ఒక ప్రత్యేక సెమినార్ నిర్వహించారు. 21వ సెంచరీ ఐఏఎస్ అకాడమీ చీఫ్ మెంటర్ డాక్టర్ భావనీ శంకర్ విద్యార్థులతో మాట్లాడుతూ యూపీఎస్సీ పరీక్షలపై సమగ్ర అవగాహన కలిగించే అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. సివిల్స్ సాధించడంలో క్రమశిక్షణ, టైం మేనేజ్‌మెంట్ ముఖ్యమని, అలాగే 6వ తరగతి నుంచి పాఠ్యాంశాలపై బలమైన ప్రాథమిక అవగాహన అవసరమని అన్నారు. ఈ సందర్భంలో అకాడమీ నిపుణులు సివిల్స్ పై రూపొందించిన పుస్తకాలను కళాశాల సెక్రటరీ టి.వి . రెడ్డి లాంచ్ చేసి, విద్యార్థుల కోసం కళాశాల గ్రంథాలయంలో ఉంచారు. కళాశాల సెక్రటరీ టి.వి.రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు సెమినార్ నుంచ ముఖ్యమైన అంశాలను సేకరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీలత , టీపీఓ డాక్టర్ శ్రీకాంత్, వింగ్స్ మీడియా, జీ5 మీడియా గ్రూప్ డైరెక్టర్ గిరి ప్రకాశ్, ఎడిటర్ గణేష్, మేనేజర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్‌టీసీ ఉద్యోగి కుటుంబానికి అండగా తోటి ఉద్యోగులు..



నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఆర్‌టీసీ డిపోలో తోటికార్మికుడి కుటుంబానికి మేమున్నామంటూ.. కూకట్‌పల్లి అర్‌టీసీ డిపో ఉద్యోగులు అండగా నిలిచారు. కూకట్‌పల్లి ఆర్‌టీసీ డిపో కార్మికుడు కే .హెచ్ రావు గుండె పోటుతో ఆకస్మిక మరణం చెందాడు. వారి కుటుంబానికి, ఉద్యోగులందరూ సంతాపం వ్యక్తం తెలియజేస్తూ.. కూకట్‌పల్లి డిపో ఉద్యోగులందరూ కలసి, వారి కుటుంబానికి ఆర్థిక సహాయం లక్ష రూపాయలు, డిపో మేనేజర్ డి.హరి చేతుల మీదుగా, కీర్తిశేషులు కె హనుమంతరావు కుటుంబ సభ్యులకు అందజేసారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి డిపో అసిస్టెంట్ మేనేజర్ శ్రీలత, ఎం.ఎఫ్ రాజేశ్వరి, అలాగే వెల్ఫేర్ నెంబర్ శ్రీనివాస్, లక్ష్మీ, ఉద్యోగులు, సూపర్‌వైజర్లు, సెక్యూరి సిబ్బంది, మెకానిక్‌లు తదితరులు పాల్గొన్నారు.

# క్యాలెండర్ ఆవిష్కరించిన కొలన్



నవతెలంగాణ-దుండిగల్

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతి నగర్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ క్యాలెండర్‌ను బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**రాజీవ్ గాంధీ నగర్‌లో సీసీ రోడ్ పనులను పరిశీలించిన కొలన్ హన్మంత్ రెడ్డి..**

రాజీవ్ గాంధీ నగర్‌లో సీసీ రోడ్డు పనులను నియోజకవర్గ ఇన్‌చార్జి కోలన్ హన్మంత్ రెడ్డి పరిశీలించారు. ప్రజాపాలన ప్రభుత్వంలో భాగంగా.. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రాజీవ్ గాంధీ నగర్‌లో సుమారు కోటి రూపాయల వ్యయంతో సి.సి రోడ్డు పనులను చేపట్టిన నేపథ్యంలో.. పనులు జరుగుతున్న తీరును మున్సిపల్ వారిని అడిగి తెలుసుకున్నారు. నిబంధనల ప్రకారం విస్తరణ పనులను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇందులో భాగంగా రాజీవ్ గాంధీనగర్ బస్తీ వాసులు వివిధ కాలనీ ప్రజలు ఆనందం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, ఎన్ఎంసి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కొలన్ క్రిష్ణా రెడ్డి, సాయి రాజ్, కొలన్ జీవన్ రెడ్డి, విష్ణు, కొలన్ బాల్ రెడ్డి, కాలనీ వాసులు అధికారులున్నారు.



# సమస్యలు పరిష్కరించండి



నవతెలంగాణ-సిటీబ్యూరో

తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ ( సీఐటీయూ) మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అధ్యక్షురాలు ప్రేమలత అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. అనంతరం డీఈఓ విజయకుమారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర కోశాధికారి కె.ఉన్నికషన్ మాట్లాడుతూ జిల్లాలో మధ్యాహ్న భోజన కార్మికులకిచ్చే గౌరవ వేతనం, విద్యార్థులకిచ్చే మెనూ చార్జీలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. నెలల తరబడి బిల్లులు రాకపోవడంతో అప్పులు చేసి ప్రభుత్వానికి ఎదురు పెట్టుబడి పెట్టి, వంట చేసి పెడుతున్నారనీ, దీంతో కార్మికులు అప్పులపాలవుతున్నారనీ, తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టలేక ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గతంలో చేసిన వాటికే బిల్లులు రాలేదనీ, పైగా రాగి జావ పోయాలి, బిల్లులు రాకపోయినా పిల్లలకు వండి పెట్టాలని ఒత్తిడి చేస్తున్నారని చెప్పారు. బిల్లులు విడుదల చేయకుండా వండటం ఎలా అనీ, ప్రభుత్వం జోక్యం చేసుకుని వెంటనే పెండింగ్ బిల్లులను క్లియర్ చేయాలని కోరారు. పెరిగిన వేతనం జిల్లాల్లో కొన్ని మండలాల్లో మాత్రమే ఇచ్చారనీ, అది కూడా నెల నెలా సక్రమంగా ఇవ్వడం లేదన్నారు. ఒకపక్క ధరలు ఆకాశాన్నంటుతున్నాయనీ, పెరిగిన ధరలకనుగుణంగా పిల్లలకిచ్చే మెనూ చార్జీలు పెంచడం లేదన్నారు. కార్మికుల జీతాలు పెరగకపోగా ఉన్న జీతాలు కూడా నెలల తరబడి పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. కార్మికులకు ఇచ్చే జీతమే తక్కువ అనీ, అది కూడా రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రస్తుతం కేటాయించిన బడ్జెట్ పాత మెనూకే సరిపోవడం లేదన్నారు. మెనూ చార్జీలు పెంచాలనీ, కార్మికుల పెండింగ్ జీతాలను వెంటనే విడుదల చేసి కార్మికుల వ్యక్తిగత ఖాతాల్లోనే వేయాలని డిమాండ్ చేశారు. వారానికి 3 కోడిగుడ్లు పెట్టాలనీ, రాగి జావ పోయాలని ఒత్తిడి చేస్తున్నారని తెలిపారు. గుడ్డుకు కేటాయించిన బడ్జెట్ 2 గుడ్లే సరిపోదనీ, 3 గుడ్లు ఎలా పెట్టాలని ప్రశ్నించారు. గుడ్లకు అదనపు బడ్జెట్ కేటాయించాలనీ, లేదా అంగన్‌వాడీ సెంటర్లకు సప్లరు చేసినట్టుగా మధ్యాహ్న భోజన పథకానికి కూడా సప్లరు చేయాలన్నారు. రాగి జావ ఖర్చులకు డబ్బులు ఇవ్వాలనీ, కార్మికులకు అదనపు పనికి అదనపు వేతనం ఇవ్వాలనీ, గృహలక్ష్మి పథకం కింద గ్యాస్ సిలిండర్ రూ.500లకే మధ్యాహ్న భోజన పథకం నిర్వహణకు అవసరమైన గ్యాస్‌ను ఇవ్వాలనీ, గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు. తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం తమ మ్యానిఫెస్టోలో ప్రకటించిన రూ.10వేలు వెంటనే అమలు చేయాలనీ, పెండింగ్ బిల్లులు, వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బాగ్య విజయ, లక్ష్మి మంజుల, వసంత, మధ్యాహ్నం భోజనం కార్మికులు పాల్గొన్నారు.

# నవతెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరణ

- టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ మేనేజింగ్ డైరెక్టర్ టి వంశీకృష్ణారెడ్డి



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని రూపొందించిన నవతెలంగాణ - 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ మేనేజింగ్ డైరెక్టర్ టి వంశీకృష్ణారెడ్డి అపురూప కాలనీలోని టీవీఆర్ మోడల్ హై స్కూల్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ టి వంశీకృష్ణ రెడ్డి మాట్లాడుతూ.. నూతన సంవత్సరంలో నవతెలంగాణ పత్రికకు మంచి ఆదరణ లభించాలని, నేటి పోటీ ప్రపంచంలో మిగతా పత్రికల కంటే దీటుగా ఎదగాలని ఆకాంక్షించారు. నిజాలను నిర్భయంగా వెలుగులోకి తీసుకురావడంలో నవతెలంగాణ పాత్ర ప్రత్యేకమైనదని అన్నారు. ఎలాంటి అవరోధాలు, ఇబ్బందులు రాకుండా ప్రజలందరూ నూతన సంవత్సరములో సుఖసంతోషాలతో ఉండాలని, అలాగే నాయకులకు, అధికారులకు, ప్రజలకు, పత్రిక యజమాన్యానికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సమిష్టిగా కృషి చేయవలసిన అవసరం ఉందని దీని సాధన కోసం పాఠశాలల్లో పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ సమర్థవంతంగా నిర్వహిస్తున్నట్లు మేనేజింగ్ డైరెక్టర్ టి.వంశీకృష్ణ రెడ్డి తెలిపారు. విద్యార్థులు ఏకాగ్రతతో విద్యను అభ్యసించి మంచి స్థాయి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నవతెలంగాణ కుత్బుల్లాపూర్ రిపోర్టర్ మన్నె వినోద్, ఉపాధ్యాయుల బృందం , పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి పండుగుకు ఊరెళ్తున్నారా..

- జాగ్రత్తలు తప్పనిసరి తీసుకోవాలి : బాలానగర్ సీఐ నర్సింహా రాజు



నవతెలంగాణ-బాలానగర్

సంక్రాంతి పండుగ కుటుంబ సభ్యులతో సెలవులుండటంతో చాలా మంది ప్రయాణాలు చేస్తుంటారు. ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారు. ఊళ్లకు వెళ్ళే వారు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సైబరాబాద్ కమిషనరేట్ పరధిలోని బాలానగర్ పోలీస్ స్టేషన్ సీఐ నర్సింహా రాజు తెలిపారు. ఈ నేపథ్యంలో సంక్రాంతి పండుగ దృష్ట్యా చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామని, ప్రజలను కూడా అప్రమత్తం చేస్తున్నమన్నారు. రాత్రి వేళల్లో వీధుల్లో గస్తీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ విషయంలో బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా సీఐ ప్రజలకు పలు సూచనలు చేశారు.

**సంక్రాంతి పండుగకు ఊరెళ్లే వారికి పోలీసుల సూచనలు..**

సైబరాబాద్ కమిషనరేట్‌లో పోలీసులు నిఘానేత్రం కింద ప్రజలు, కార్పొరేట్ కంపెనీల సీఎస్ఆర్ సహకారంతో ఇప్పటికే సీసీటీవీలను ఏర్పాటు చేశామని తెలిపారు. తద్వారా ఎన్నో సంచలనాత్మక నేరాలను చేధించామని, ప్రజలు కూడా తమ కాలనీలు, ఇండ్లు, పరిసరాలలో సీసీ కెమెరాలు అమర్చుకోవాలని సూచించారు. ఊరు వెళ్తున్నప్పుడు పక్కింటివారికి ఇంటి పరిసరాలను గమనించమని చెప్పాలి. అదేవిధంగా విలువైన వస్తువులను స్కూటర్ డిక్కీల్లో, కారులలో పెట్టడం చేయరాదన్నారు. ద్విచక్రవాహనాలు, కారులను ఇంటి ఆవరణలోనే పార్కింగ్ చేయాలి, ముఖ్యంగా రోడ్లపై నిలుపరాదు. బీరువా, లాకర్ తాళాలను ఇంట్లో ఉంచరాదు, తమతో పాటే తీసుకెళ్లాలి. ఇంటికి తాళం వేసి తద్వారా తాళం కనబడకుండా డోర్ కర్టెన్ వేయాలి. గ్రామాలకు వెళ్లే వారు ఇంట్లో ఏదో ఒక గదిలో లైటు వేసి ఉంచాలి. ఎక్కువ రోజులు విహారయాత్రల్లో ఉంటే పేపర్, పాల వారిని రావద్దని చెప్పాలి. పని మనుషులు ఉంటే ఇంటి ముందు రోజూ వాకిలి ఊడ్చమని చెప్పాలి. విలువైన వస్తువుల సమాచారాన్ని, వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదు. ఇండ్లకు తాళాలు వేసి ఊర్లకు వెళ్లేటప్పుడు చుట్టు పక్కల వారికి లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలి. నమ్మకమైన సెక్యూరి టీ గార్డులను, వాచ్ మెన్‌ను నియమించుకోవాలి. కాలనీవాళ్ల కమిటీలు వేసుకొని వాచ్‌మెన్లను, సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకకోవాలి.

దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునామా, ఫోన్ నెంబర్‌ను సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు తెలపాలి. దీంతో వారి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేసుకుని ఊర్లెళ్లిన వారి ఇళ్లపై నిఘాను ఏర్పాటు చేస్తామని సీఐ నర్సింహా రాజు తెలిపారు. కొత్త వ్యక్తుల కదలికలపై 100 డయల్ లేదా సైబరాబాద్ పోలీసు వాట్సాప్ నెంబర్ 9490617444 కు సమాచారం ఇవ్వాలని కోరారు.

## ఓటర్ల జాబితను విడుదల చేసిన డీసీ



నవతెలంగాణ-ఓయూ

సికింద్రాబాద్ సర్కిల్ 29 డిప్యూటీ కమిషనర్ డి.సుభాష్‌రావు సోమవారం తన కార్యక్రమంలో సికింద్రాబాద్ నియోజకవర్గ ఓటర్స్ జాబితను విడుదల చేశారు. మొత్తం సికింద్రాబాద్ ఓటర్స్ సంఖ్య 268716 మంది కాగా వారిలో పురుషులు 133 981, మహిళలు 134706, థర్డ్ జెండర్ 29 మంది ఓటర్ లిస్టులో నమోదు అయ్యారు. ఈ జాబిత జనవరి 2025 నాటికి సంబంధించినదన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ ఆఫీస్(AERO) ఆర్.హేమలత, ఎలక్షన్ ఆఫరేటర్ పవన్ పాల్గొన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరించిన ఓయూ రిజిస్ట్రార్, ఓఎస్డీ



నవతెలంగాణ-ఓయూ

ఓయూ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను సోమవారం ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు శివశంకర్, ప్రధాన కార్యదర్శి అక్బర్ బైగ్‌తో కలిసి ఓయూ రిజిస్ట్రార్ ప్రొ.నరేష్ రెడ్డి, ఓఎస్డీ ప్రొ.జితేందర్ నాయక్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బిక్షపతి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ కె.రాజేశ్వర్‌రావు, సెక్రెటరీ బి. రాజేష్, సెక్రెటరీ ఎండీ. మెహెటాబ్, ట్రేసరర్ మల్లేష్, NGOs అసోసియేషన్ అధ్యక్షులు జ్ఞానేశ్వర్, ప్రధాన కార్యదర్శి రవి కార్యవర్గ సభ్యులు, టెక్నికల్ అసోసియేషన్ అధ్యక్షులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## విబ్సన్ ఫార్మా డైరీని ఆవిష్కరించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-ఓయూ

ఫార్మా సంస్థ విబ్సన్ ఫార్మా తన 2025 వార్షిక డైరీని సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ సీతాఫలమండీలోని తన క్యాంపు కార్యాలయంలో సోమవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రోగులకు ప్రయోజనం కలిగిలా ఫార్మా రంగం కార్యకలాపాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. విబ్సన్ ఫార్మా సంస్థ కరోనా కష్ట కాలంలో నగర ప్రజలకు ఉచితంగా సేవలను అందించిందని, ట్రస్టు ద్వారా సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టారని ఆయన పేర్కొనారు. విబ్సన్ ఫార్మా సంస్థ చైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ (సీఎండీ), బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సుంకు రామచందర్ మాట్లాడుతూ.. సీఎస్ఆర్ నిధులతో వివిధ సేవలు అందిస్తున్నా మని తెలిపారు. పలువురు నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నిర్మాణాలను పరిశీలించిన డిప్యూటీ మేయర్



నవతెలంగాణ-ఓయూ

గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డి, జీహెచ్‌ఎంసీ జోనల్ కమిషనర్ రవికిరణ్, జీహెచ్‌ఎంసీ అధికారులతో కలిసి తార్నాక డివిజన్‌లోని మల్టీపర్పస్ హాల్ పనులను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మల్టీపర్పస్ హాల్ పనుల నాణ్యత, పూర్తి చేసే గడువుపై సమీక్ష నిర్వహించారు. అనంతరం ప్రొఫెసర్ జయశంకర్ స్టేడియంలో నిర్మాణంలో ఉన్న స్విమ్మింగ్ పూల్‌ను కూడా తనిఖీ చేసి పనుల పురోగతిపై ఆరా తీశారు. పనులు నాణ్యతగా సమయానికి పూర్తి చేయాలంటూ సంబంధిత అధికారులను ఆదేశించారు. నగర ప్రజలకు మరింత మెరుగైన సౌకర్యాలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్టు ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలు కాంగ్రెస్ నాయకులు స్థానికులు అధికారులు పాల్గొన్నారు.

## మల్లికార్జున స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే



నవతెలంగాణ-కంటోన్మెంట్

కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ సోమవారం ఉదయం శ్రీశైలంలోని శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి దర్శించుకున్నారు. దేవస్థానం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఒకటైన శ్రీశైల పుణ్యక్షేత్రాన్ని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆశీస్సులు రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలపై ఉండాలని, ప్రజలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్టు ఎమ్మెల్యే తెలిపారు. రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి అహర్నిషలు కృషి ఉందని, ప్రభుత్వం పైన, ముఖ్యమంత్రి పైన కూడా స్వామి కృప ఉండాలని, రాష్ట్రం అభివృద్ధిలో దూసుకెళ్లేలా దీవించమని స్వామి వారిని కోరుకున్నానని ఎమ్మెల్యే పేర్కొన్నారు.



హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు ఎన్, గౌతంరావు జన్మదినం సందర్భంగా బీజేవైఎం ఖైరతాబాద్ నియోజకవర్గ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. నవతెలంగాణ-బంజారాహిల్స్

## ఓయూ జేఏసీ క్యాలెండర్ విడుదల



నవతెలంగాణ-ఓయూ

ఓయూ జేఏసీ చైర్మెన్ కొత్తపల్లి తిరుపతి ఆధ్వర్యంలో రూపొందించిన ఓయూ జేఏసీ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఓయూ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.సి.కాసీం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కొత్తపల్లి తిరుపతి మాట్లాడుతూ.. ఈ కొత్త సంవత్సరంలో విద్యార్థులు తమ లక్ష్యాన్ని చేరుకొని ఉన్నత స్థానాలను అధిరోహించాలని కోరారు. ప్రతి సంవత్సరం ఓయూ జేఏసీ టీఎస్ జేఏసీ క్యాలెండర్‌ను ఆర్ట్స్ కళాశాల వద్ద ఆవిష్కరించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఈ నూతన సంవత్సరంలో ఓయూ విద్యార్థులు తమ లక్ష్యాన్ని చేరుకొని ఉన్నత స్థానాన్నీ చేరుకొని తమ తల్లిదండ్రుల ఆశలను నిలబెట్టాలని ఆశిస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలో జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేస్తుందని తెలిపారు. ఉద్యోగాల కోసం అందరూ ప్రిపేర్ అయ్యి ఉద్యోగాలు సాధించి జీవితంలో స్థిరపడాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఓయూ ఉద్యోగ సంఘం నాయకులు శంకరయ్య, నరేష్, శివశంకర్, చంద్రశేఖర్, ముక్క రమేష్, చరణ్, ఉమేష్, నవీన్, రాజేందర్, మహేష్, ప్రశాంత్, రాము, అజిత్, అరుణ్, లక్ష్మి, శ్రీలత, శ్రీవల్లి, దీక్షిత, ప్రశాంత్, శ్రీనివాస్, రవి సంతోష్ పాల్గొన్నారు.

## రేపు ఓయూలో ఉచిత అవగాహన సదస్సు



నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా యూనివర్సిటీలో వివిధ పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థులకు ఉపయోగపడే విధంగా సివిల్స్ కేంద్ర, రాష్ట్రస్థాయి పోటీ పరీక్షల విధానంపై ఉచిత అవగాహన సదస్సును జనవరి 8న, ఓయూలో నిర్వహిస్తున్నా మని ఓయూ సివిల్ సర్వీస్ అకాడమీ డైరెక్టర్ డాక్టర్ కొండా నాగేశ్వర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఓయూ వీసీ ప్రొ. ఎం. కుమార్ పోటీ పరీక్షల శిక్షణా నిపుణులు సివిల్ సర్వీస్ ప్రముఖ రిసోర్స్ పర్సన్స్ బాలలత, పోటీ పరీక్షలలో నిష్ణాతులైన ప్రొఫెసర్ సి.గణేష్ వివిధ అంశాలపై అవగాహనతో పాటు, పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థుల సందేహాలను తీరుస్తారన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చుకొని పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవ్వలని డాక్టర్ కొండ తెలిపారు.

# హోటల్‌లో అగ్నిప్రమాదం





నవతెలంగాణ-బంజారాహిల్స్

పంజాగుట్టలోని ఓ హోటల్లో అగ్ని ప్రమాదం సంభవించింది. పంజాగుట పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పంజాగుట్టలోని మధు కిచెన్‌లో ఒక్కసారిగా భారీగా పొగలు రావడంతో హోటల్ లోపల బయట ఉన్నవారందరూ భయాందోళనతో పరుగులు తీశారు. ఈ ఘటనపై స్థానికులు పోలీసులకు, ఫైర్ సిబ్బందికి సమాచారం ఇవ్వగా అగ్ని మాపక అధికారులు, సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపుచేశారు. ఈ ఘటనలో ఎరికి ఎటువంటి ప్రమాదం జరగలేదని తెలిపారు. కేసు నమోదు చేసుకుని మంటలు వ్యాపించడానికి గల కారణంపై దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. షార్ట్ సర్క్యూట్‌తో మంటలు వ్యాపించి నట్టు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇటీవలే జూబ్లీహిల్స్‌లోని స్పైసీ హోటల్లో ఇలాగే జరగడం వల్ల ఆ హోటల్‌లో ఉన్న భారి సామాగ్రిపడి సుమారు పది మీటర్ల దూరంలో ఉన్న గుడిసెలపై పడి వారి ఇంటి సామాగ్రి ధ్వంసం అవ్వడంతో పాటు గుడిసెలు కూలిపోయాయి. హోటల్ నిర్వాహకులపై అధికారులు నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నా ఫైర్ సేఫ్టీ అధికారులు ఇతర అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించ కపోవడంతో ఇటువంటి లోపాలు చోటు చేసుకుం టున్నయని ప్రజలు అభిప్రాయప డుతున్నారు. ప్రభుత్వం, అధికారులు ఈ లోపాలను సవరించుకుని అన్ని శాఖల అధికారులు ఐక్యమత్యంతో సంయుక్తంగా కలిసి తనిఖీలు నిర్వహిస్తే అసలైన లోపాలు బయటపడతాయని వారు చెబుతున్నారు. ప్రజల ప్రాణాలకు కలుషిత ఆహారాలు తలనొప్పి ఒకటైతే ఇలా ప్రమాదాలతో హోటల్లో వెళ్లినవారు తిరిగి ఇంటికి వస్తారో! రారో తెలియని సందిగ్ధంలో పడేశారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## లౌకికత్వాన్ని కాపాడేలా కృషి చేస్తా..

- సమాజ్ వాదీ పార్టీ ఎస్సీ, ఎస్టీ రాష్ట్ర అధ్యక్షుడు నర్సింగ్ రావు



నవతెలంగాణ-బంజారాహిల్స్

సమాజ్ వాదీ పార్టీ ఎస్సీ, ఎస్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా మదిరె నర్సింగ్‌రావు నియమితులైన సందర్భంగా లౌకికత్వాన్ని కాపాడేలా కృషి చేస్తానన్నారు. సోమవారం లక్నోలోని సమాజ్ వాదీ పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ జాతీయ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ ఆదేశాల మేరకు సమాజ్ వాది పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు, మాజీ మంత్రి వ్యాస్ జి గోండ్ చేతుల మీదుగా మదిరె నర్సింగ్ రావు నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా లక్నోలోని ఎస్పీ కేంద్ర కార్యాలయంలో నగరానికి చెందిన సామాజికవేత్త, ఎస్పీ సీనియర్ నేత దండు బోయిన నిత్య కళ్యాణ యాదవ్తో కలిసి నర్సింగ్ రావు సోమవారం అఖిలేష్ యాదవ్‌ను కలిశారు. తెలంగాణ రాష్ట్రంలో ఎస్పీ సిద్ధాంతాలను వివరిస్తూ పార్టీ పట్ల యువతను, మహిళలను రైతులను ఆకర్షించే విధంగా కృషి చేయాలని అఖిలేష్ యాదవ్ సూచించారు. అనంతరం కళ్యాణ్ యాదవ్ మాట్లాడుతూ.. త్వరలోనే గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా పెద్ద ఎత్తున సభ్యత్వ నమోదు కార్యక్రమాలతో పాటు పలు సామాజిక కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. నర్సింగ్ రావు మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న దళితులకు, గిరిజనులకు సమాజ్వాది పార్టీ సిద్ధాంతాలను వివరిస్తూ పార్టీ కార్యక్రమాలను నిర్వహిస్తామని, తనపై నమ్మకం ఉంచి ఇంత పెద్ద పదవిని తనకు అప్పగించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మజ్దూర్ సభ జాతీయ అధ్యక్షుడు రాహుల్ నిగమ్ వసి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఉప వర్గీకరణ ఏకసభ్య కమిషన్ చైర్మెన్‌కు వినతి



నవతెలంగాణ-ఓయూ

30 ఏండ్లుగా దళితుల మధ్య చిచ్చు రగిల్చిన వర్గీకరణ పంచాయితీని జిల్లా యూనిట్ 10 శాతం రిజర్వేషన్‌ను ఇప్పటి వరకు లబ్ది పొందని 59 దళిత కులాలకు, 5 శాతం రిజర్వేషన్‌ను మధ్యతరగతి వారికీ విభజించి ఉమ్మడి ఎస్సీలను వర్గికరించి రాజ్యాంగం అధికరణ 371-డి ప్రకారం చట్టం చేయాలని డీజాక్ చైర్మన్ ప్రొ.గాలి వినోద్ కుమార్ అన్నారు. సోమవారం డీజాక్ చైర్మెన్ ప్రొ.గాలి వినోద్ కుమార్, 57 ఎంబీఎస్సీ కులాల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు బైరి వెంకటేశం, మొచి మాలమహానాడు అధ్యక్షులు రమేష్.. ఎస్సీ ఉప వర్గీకరణ ఏకసభ్య కమిషన్ చైర్మెన్ జస్టిస్ షమీం అక్తర్‌కు బూర్గుల రామకృష్ణరావు భవన్‌లోని కార్యాలయంలో కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వర్గీకరణతో దళితుల బతుకులు పూర్తిగా మారవని సమగ్రంగా దళితుల అభివృద్ధి కోసం 13 ముఖ్యమైన అంశాలు మా విజ్ఞప్తిలో పొందుపరిచామని, రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చి తక్షణమే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

## బీజేపీ కార్యాలయం ముట్టడి



నవతెలంగాణ-బంజారాహిల్స్

పార్లమెంట్లో కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలకు నీరసనగా సోమవారం నాంపల్లి బీజేపీ కార్యాలయాన్ని జైభీమ్ సేన, ఫైట్ ఫర్ రైట్స్ టీం, మాల యాక్షన్ కమిటీ టీం నాయకులు ముట్టడించారు. వారిని అబిడ్స్ పోలీసులు అరెస్ట్ చేసి బండ్లగూడా పోలీస్ స్టేషన్ తరలించారు. జైభీమ్ సేన ఫౌండర్ పి బల్వంత్ రావు, మాల యాక్షన్ కమిటి చైర్మెన్ మన్నే శ్రీధర్ రావు, తాలూకా రాజేష్, గోకుల్ కళ్యాణ్ రావు, ప్రవీణ్, జై కుమార్, అనిల్, ఉమాకాంత్ రావు, అంజలి, రమాదేవి, లలితాలు మాట్లాడుతూ.. అమిత్ షా క్షమాపణ చెప్పకుంటే దేశవ్యాప్తంగా అమిత్ షా దిష్టిబొమ్మల శవ యాత్రలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

## ఓయూను సందర్శించిన అస్ట్రేలియా ప్రొఫెసర్



నవతెలంగాణఓయూ

ఓయూ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ నిర్వహించిన సదస్సులో అస్ట్రేలియా మోనష్ విశ్వవిద్యాలయ ఆచార్యులు ఎడ్వర్డ్ బకింగ్ హమ్ పాల్గొన్నారు. ఓయూ వీసీ ప్రొ. కుమార్ ఆహ్వానంపై వచ్చిన ఆయన సోమవారం నుంచి 9 వరకు పలు ఉపన్యాస సదస్సుల్లో పాల్గొంటారు. ప్రపంచ వాణిజ్య రంగ విధానాలు, నాయకత్వ విలువలపై ఆయనకున్న అపార అనుభవాన్ని బిజినెస్ స్కూల్ విద్యార్థులకు వివరించారు. సదస్సు డిపార్ట్‌మెంట్ ఆఫ్ బిజినెస్ మేనేజ్మెంట్, ప్రిన్సిపాల్ ఐ.శేఖర్ హెడ్ వై.జహంగీర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సదస్సులో వ్యాపారదక్షత, నాయకత్వలక్షణాల పెంపు, వ్యాపార విభాగాల్లో ఉండే సంక్లిష్టతను ఎలా అర్థం చేసుకోవాలో విద్యార్థులకు వివరించారు. నూతన ఆవిష్కరణలు, వ్యాపార అనుకూలతలు, విధాన నిర్ణయాలు ఎలా తెలుసుకోవాలన్న అంశంపై ప్రొ.బకింగ్ హమ్ విద్యార్థులకు చెప్పారు. కొన్నేండ్లుగా తనకున్న బోధనా అనుభవంతో విద్యార్థులకు గ్లోబల్ వ్యాపార విలువల్ని నేర్పించని తెలిపారు. విద్యార్థులతోనే కాకుండా విశ్వవిద్యాలయ డీన్లు, ప్రిన్సిపాల్స్, డైరెక్టర్లు, విభాగాధిపతులతోనూ సమావేశమయ్యారు. భారత్‌లో ఉన్నత విద్యను సామానత్వంగా మార్చేందుకు, క్లిష్టమైన అంశాలు, జనాభా మార్పులు, విద్యారంగంలో నూతన ఆవిష్కరణలు లాంటి అంశాలపై చర్చిస్తాంచారు. ఓయూకు ప్రొ. బకింగ్ హమ్ సందర్శించటం వెలకట్టలేని అంశమని ఓయూ వీసీ ప్రొ. కుమార్ కొనియాడారు. విద్యార్థులతో పాటు బోధనా సిబ్బందికి ఈ సదస్సు ఉపయోగపడుతుందన్నారు. ఇలాంటి ఉపన్యాసాల వల్ల ఓయూ అంతర్జాతీయ స్థాయి బోధన పద్ధతులు పరిచయమవుతాయని చెప్పారు. అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలతో అనుసంధానమవటం విద్యార్థులతో పాటు బోధనా సిబ్బందికి ఉపయోగపడుతుందని స్పష్టం చేశారు.

## 11న ఎస్సీ రిజర్వేషన్‌పై మేధావుల సంఘీభావ సదస్సు



నవతెలంగాణ-ఓయూ

తరతరాల అనిచివేత, అసమానత, అంటరానితనం కింద మగ్గిన యావత్ దళితులకు రాజ్యాంగ ఫలలల్లో సమాన పంపిణీ జరగలేదు. తెలుగు నేలపై ప్రధానంగా మాదిగలకు జరిగిన అన్యాయం వివరించలేనిదని విద్యార్థులు పేర్కొన్నారు. మందకృష్ణ మాదిగ నాయకత్వంలో 30 ఏండ్ల సుదీర్ఘ పోరాటాల అనంతరం, అన్ని రాజకీయ పార్టీల వాగ్దానంతో అనేక కమిటీల రిపోర్టుల అనుకూలత అనంతరం సుప్రీంకోర్టు కూడా ఇటీవల వర్గీకరణపై సమ్మతం ఇస్తూ తీర్పునిచ్చింది. ఈ క్రమంలో ఓయూ వేదికగా ఠాగూర్ ఆడిటోరియం కేంద్రంగా మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ అమలుకై మేధావుల సంఘీభావ సభను నిర్వహించనున్నదని ఓయూ విద్యార్థులు చెప్పారు. జనవరి 11న, ఉదయం 10 గంటలకు ప్రొ. చింతకింది కాశీం అధ్యక్షతన జరిగే ఈ సభకు మేధావులు, పత్రిక ఎడిటర్లు, ప్రజా సంఘాల నేతలు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు, ప్రొఫెసర్లు, ఉద్యోగులు, పరిశోధక విద్యార్థులు పాల్గొననున్నారని తెలిపారు. కార్యక్రమానికి సంబంధిత కరపత్రాన్ని ఆర్ట్స్ కాలేజీ ఎదుట ఓయూ అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. సమస్త ప్రజానిక మద్దతును కోరుతూ.. న్యాయబద్ధ డిమాండ్ అమలుకై జరిగే ఈ మహత్కార్యములో పార్టీలు, కుల, వర్గ, ప్రాంతీయతలకు అతీతంగా పాల్గొనవలసిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రొ.ఇందిర, డాక్టర్ దుబ్బ రంజిత్, డాక్టర్ మహేందర్ యాదవ్, డాక్టర్ యుగంధర్, నరేష్ మాదిగ, డాక్టర్ సుధాకర్ మాదిగ, పురుషోత్త మాదిగ, డాక్టర్ ఎర్రం నాగేందర్, తాళ్ల అజయ్, శివ, చిరంజీవి, రాజు పాల్గొన్నారు.

## పీఆర్‌టీయూ టీఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-సిటీబ్యూరో

పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర, జిల్లా, చార్మినార్ మండల నూతన క్యాలెండర్‌ను సోమవారం ఆ మండల కార్యాలయంలో డిప్యూటీ ఈవో సుజాత, ఐవోఎస్ నరసరాజు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ టీఎస్ ఉపాధ్యక్షులు వెంకట్ రెడ్డి, సైదాబాద్ మండల అధ్యక్షులు అంజనేశ్వర్ రావు, చార్మినార్ మండల అధ్యక్షురాలు ఇష్రత్ సుల్తానా, వైస్ ప్రెసిడెంట్ మాజిద్ ఇక్బాల్, సెక్రటరీ బాలకృష్ణ, మహిళా కన్వీనర్ అష్రఫ్ సుల్తానా, ఆర్గనైజింగ్ సెక్రటరీ సోఫియా నస్రీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలి



- మాదిగ స్టూడెంట్ యూనియన్

నవతెలంగాణ-ఓయూ

మాదిగ స్టూడెంట్ యూనియన్ నాయకులు తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మెన్ ప్రొ.బాలకృష్ణారెడ్డిని కలిసి త్వరితగతిన ఫీజు రియంబ ర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భం గా చైర్మెన్ సానుకూలంగా స్పందించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు ఎడవెల్లి వర్ధన్ ధనుంజయ్, అమిత్, ప్రగ్నేష్ షీల్ పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలు చేయాలి



- జస్టిస్ షమీం అక్తర్‌కు ఎంఎస్ఎఫ్ వినతి

నవతెలంగాణ-ఓయూ

బీఆర్‌కే భవన్‌లో ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏకసభ్య కమిషన్ చైర్మెన్ జస్టిస్ షమీం అక్తర్‌ని ఎంఎస్ఎఫ్ విద్యార్థి నాయకులు సోమవారం కలిసారు. ఎస్సీ వర్గీకరణను రాష్ట్రంలో వెంటనే చేపట్టి మాదిగ, మాదిగ-ఉప కులాలను వారి వారి జనాభా ధమాష ప్రకారం వర్గీకరణ చేసి న్యాయం చేయాలని జస్టిస్ షమీంకు వినతిపత్రం ఇచ్చారు. అభివృద్ధికి దూరంగా ఉన్న చిందు, డక్కలి, మాస్టి, రెల్లి బుడగజంగాలు లాంటి తదితర ఉప కులాలను ఎస్సీ-ఎ గ్రూపులో చేర్చాలని, తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగ కులాన్ని ప్రత్యేక గ్రూపుగా ఎస్సీ-బి గ్రూపులోనే ఉంచి 10% రిజర్వేషన్ కల్పించాలని కోరారు. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ వర్గీకరణ చేస్తానని ఇచ్చిన హామీను నిలబెట్టుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కొల్లూరు వెంకట్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వరిగడ్డి చందు, ఓయూ అధ్యక్షులు ఎల్.నాగరాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుమలేశ్, హైదరాబాద్ అధ్యక్షులు కానుగంటి సురేష్, మనీ పాల్గొన్నారు.

## ఏకాదశి ఉత్సవాలకు ఎమ్మెల్యేకు ఆహ్వానం





నవతెలంగాణ-బేగంపేట్

భువనగిరి వద్ద గల శ్రీ స్వర్ణగిరి వెంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించే వైకుంఠ ఏకాదశి ఉత్సవాలకు హాజరుకావాలని మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను ఆలయ నిర్వహకులు ఆహ్వానించారు. ఈ మేరకు ఆలయ చైర్మెన్ మానేపల్లి మురళి, మానేపల్లి గోపిలు వెస్ట్ మారేడ్ పల్లిలోని కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి శాలువాతో సత్కరించి ఆహ్వానం, జ్ఞాపికలను అందజేశారు. వారితో పాటు రాంగోపాల్ పేట డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు అత్తిలి శ్రీనివాస్ గౌడ్ ఉన్నారు.

## ఫరెవర్ మిసెస్ ఇండియా విజేతగా రమాదేవి



నవతెలంగాణ-బేగంపేట్

జైపూర్‌లోని జీ స్టూడియోస్‌లో నిర్వహించిన ఫరెవర్ మిసెస్ ఇండియా 2024లో ఆదిఆంధ్ర రమాదేవి తెలంగాణ రాష్ట్ర విజేతగా నిలిచారు. ఫరెవర్ మిసెస్ ఇండియా 2024 టైటిల్ కోసం అనేక మంది పోటీపడగా రమాదేవి అద్భుతమైన ప్రదర్శన అందరిని మెప్పించింది. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ.. ఈ టైటిల్ నెగ్గడం చాలా సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ఇది ఎంతో మందికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందన్నారు. తెలంగాణలో పుట్టి పెరిగినని, హిస్టరిలో పట్టపొందానని తెలిపారు. తన శక్తి సామర్థ్యాలతో వివిధ రంగాలలో కెరీర్‌ను నిర్మించుకున్నానిని చెప్పారు. ఒక కన్సల్టెన్సీలో హెచ్‌ఆర్ ప్రొఫెషనల్‌గా పని చేసానని పేర్కొన్నారు. కాల్ సెంటర్ పరిశ్రమలో అనుభవాన్ని సంపాదించానని. నటనపై ఉన్న అభిరుచి ఈటీవీ సీరియల్ శివలీలలులో 'మునికన్య' పాత్రలో నటించటానికి ప్రేరణ ఇచ్చిందన్నారు. 'పక్కా తెలంగాణ అమ్మాయి' అని గర్వంగా చెప్పుకుంటానని తెలిపారు. నటన, మోడలింగ్ పట్ల అభిరుచి ఎక్కువని, జంతు ప్రేమికురాలిన్నారు. ఈ సందర్భంగా జరిగిన ఫరెవర్ ఫ్యాషన్ వీక్‌లో అమె ప్రధాన డిజైనర్ల తాజా కలెక్షన్లను ప్రదర్శిస్తూ.. తన మోడలింగ్ ప్రతిభను చూపించారు. అంతర్జాతీయ ఖ్యాతి గల షీలోబో ఫ్యాషన్ వీక్, ఫరెవర్ మిసెస్ ఇండియా 2024 పోటీకి నృత్య దర్శకత్వం వహించారు.

## విద్యార్థులకు డీఈవో రోహిణి సూచనలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో జరగనున్న రాష్ట్ర స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌కు సోమవారం హైదరాబాద్ నుంచి బయలుదేరి వెళ్లిన విద్యార్థులకు డీఈవో ఆర్.రోహిణి తగు సూచనలతో పాటు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ నెల 7 నుంచి 9 వరకు రాష్ట్ర స్థాయి ఇన్‌స్పైర్ బాల వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొనేందుకు హైదరాబాద్ నుంచి 29 మంది విద్యార్థులు, గైడ్ టీచర్స్‌తోపాటు డీఎస్‌వో సి.ధర్మేందర్ రావ్ బసులో వెళ్లారు. ఇందులో జిల్లా స్థాయి ఇన్‌స్పైర్‌లో ఎంపికైన14 మంది, బాల వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికైన 15 మంది విద్యార్థులు ఉన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో డీఈవో మాట్లాడుతూ ఉత్తమ ప్రదర్శన చేసి జాతీయ స్థాయికి వెళ్లాలనీ, జిల్లాకు మంచి గుర్తింపు తీసుకురావాలని కోరారు.

## నాన్న.. మద్యం సేవించి డ్రైవింగ్ చెయ్యకు...

- కొడుకుతో తండ్రికి కౌన్సెలింగ్
- ఉప్పల్ ట్రాఫిక్ సీఐ వినూత్న కార్యక్రమం



నవతెలంగాణ -ఉప్పల్

ఉప్పల్ నల్ల చెరువు దగ్గర ట్రాఫిక్ సీఐ లక్ష్మీ మాధవి ఆధ్వర్యంలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఓల్డ్ సిటీ కి చెందిన వ్యక్తి తన స్నేహితుడు దగ్గరికి వెళ్లి వస్తుండగా దొరికాడు. దాంతో అతనికి అతని కుమారుడితోనే ఉప్పల్ ట్రాఫిక్ సిఐ లక్ష్మీ మాధవి కౌన్సెలింగ్ ఇప్పించారు. బాలుడు మాట్లాడుతూ "నాన్న మాకు నువ్వు కావాలి, కాబట్టి ఎప్పుడూ మద్యం సేవించి డ్రైవింగ్ చేయకూడదు" అని చెప్పడంతో ఒక్కసారి అక్కడ భావోద్వేగానికి గురైన తండ్రి మరోసారి ఎప్పుడూ మద్యం సేవించి వాహనం నడపనని తన కొడుకుకు హామీ ఇచ్చాడు. దాంతో ఉప్పల్ ట్రాఫిక్ సీఐ నూతన ఆలోచనలకు ప్రజలు అభినందించారు.

## మున్సిపల్ సిబ్బందిని వెంటనే పర్మినెంట్ చేయాలి

- సీఐటీయూ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఉపాధ్యక్షులు ఎన్.శ్రీనివాస్



నవతెలంగాణ-సిటీబ్యూరో

కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్, ఎన్ఎంఆర్, ఫిక్స్‌డ్ పే తదితర పద్ధతుల్లో పని చేస్తున్న మున్సిపల్ సిబ్బందిని వెంటనే పర్మినెంట్ చేయాలని సీఐటీయూ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఉపాధ్యక్షులు ఎన్.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సోమవారం ప్రజావాణిలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ రెండో పీఆర్సీలో కనీస వేతనం రూ.26వేలుగా నిర్ణయించాలనీ, ఆ లోపు ఆంధ్రప్రదేశ్‌లో ఇస్తున్నట్టు రూ.21వేల వేతనం అమలు చేయాలన్నారు. కేటగిరీల వారీగా వేతనాలు ఇవ్వాలన్నారు. 8 గంటల పని విధానం అమలు, హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యం తదితర సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జిల్లావ్యాప్తంగా మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాల్టీల్లో సుమారు 10వేల మంది కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్, ఎన్ఎంఆర్, ఫిక్స్‌డ్ పే తదితర పద్ధతుల్లో ఉద్యోగులు, కార్మికులుగా పని చేస్తున్నారని తెలిపారు. ఏండ్ల తరబడి విధులు నిర్వహిస్తున్నా పర్మినెంట్, కనీస వేతనాలు అమలు కావడం లేదన్నారు. అర్హత గల వారికి ప్రమోషన్లు ఇవ్వడం లేదన్నారు. అనేక మున్సిపాల్టీల్లో నెలల తరబడి వేతనాలు చెల్లించడం లేదన్నారు. కార్మికులకు ఎలాంటి రక్షణ సదుపాయాలు కల్పించకపోవడంతో పనిచేసే క్రమంలో ప్రమాదాలు జరిగి అనేక మంది మరణిస్తున్నారనీ, అలాంటి వారికి ప్రభుత్వం ఎలాంటి నష్టపరిహారం చెల్లించడం లేదన్నారు. సమాన పనికి సమాన వేతనం చెల్లించాలనీ, పారిశుద్య కార్మికులందరికీ కనీస వేతనాలు అమలు చేయాలనీ, శాశ్వతమైన పనులకు శాశ్వతమైన కార్మికులను నియమించాలని భారత రాజ్యాంగం, సుప్రీంకోర్టు, హైకోర్టు చెబుతున్నప్పటికీ ఏ ఒక్కటీ అమలుకు నోచుకోవడం లేదన్నారు. జిల్లాలో మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, కార్మికులకు పీఆర్సీల్లో నిర్ణయించిన మినిమమ్ బేసిక్-పేని కనీస వేతనంగా చెల్లిస్తున్న ఆనవాయితీ ఉందనీ, గత ప్రభుత్వం జీవో 60 ప్రకటించినప్పటికీ జీఓలో పేర్కొన్న కేటగిరీల వారీ వేతనాలను మున్సిపల్ కార్మికులకు చెల్లించలేదన్నారు. 11వ పీఆర్సీ నిర్ణయించిన మినిమమ్ బేసిక్ రూ.19వేలు, రూ.22,900, రూ.31,040 లను కేటగిరీల వారి వేతనాలు మున్సిపల్ కార్మికులకు అమలు కాలేదన్నారు. అనేక మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాల్టీల్లో 8 గంటల పని దినాలను అమలు చేయకుండా కార్మికులతో 12 గంటల పాటు పని చేయిస్తున్నారనీ, ఇది సరికాదన్నారు. పని భారాన్ని తగ్గించాలనీ, 8 గంటల పనిదినాలను అమలు చేయాలనీ, మున్సిపల్ సిబ్బందికి 2005-2006 సంవత్సరాల నుంచి పీఎఫ్, ఈఎస్ఐ అమలవుతున్నదనీ, కార్మికుల వాటా, ప్రభుత్వ వాటాను కలిపి కార్మికుల ఖాతాల్లో జమ చేస్తున్నారని తెలిపారు. కార్మికుల వేతనాల నుంచి డబ్బులు కట్ చేస్తున్నప్పటికీ పీఎఫ్, ఈఎస్ఐ ఖాతాల్లో జమ చేయడం లేదనీ, దీంతో రూ.లక్షలకు బకాయిలు పెరిగిపోయాయని తెలిపారు. తక్షణమే పీఎఫ్, ఈఎస్ఐ బకాయిల సమస్యను పరిష్కరించాలనీ, కార్మికుల వయస్సు పైబడిన, అనారోగ్యానికి గురైన, చనిపోయిన కార్మికుల స్థానంలో గతంలో అవకాశం ఇచ్చారనీ, గతేడాది ఫిబ్రవరిలో మెమో 6603ను ఇచ్చాక అనేక మున్సిపాల్టీల్లో కార్మికుల స్థానంలో రీప్లేస్మెంట్ చేయడంలో అధికారులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. ఎలాంటి ఇబ్బందులకు గురి చేయకుండా కార్మికుల స్థానంలో రీప్లేస్మెంట్ చేయాలన్నారు. మున్సిపాల్టీల్లో విలీనమైన పంచాయతీల కార్మికులకు గెజిట్ అయిన నాటి నుండే మున్సిపాల్టీల్లో అమలు చేస్తున్న వేతనాలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కోశాధికారి కె.ఉన్ని కృష్ణన్, జిల్లా నాయకుడు చంద్రశేఖర్, మున్సిపల్ జిల్లా కార్యదర్శి సత్యనారాయణ నాయక్, బాబు, శ్రీను, భిక్షపతి, కార్మికులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా



నవతెలంగాణ-సిటీబ్యూరో

30 రోజుల నుంచి సమ్మె చేస్తున్న సమగ్ర శిక్షా ఒప్పంద ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలనీ, ఉద్యోగులకు మద్దతుగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కార్తీక్, రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ సుమారు 15 నుంచి 20 ఏండ్లుగా సమగ్ర శిక్ష ఉద్యోగులు పాఠశాల విద్య మెరుగు కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వం వీరి సమస్యలు పరిష్కరించకపోవడంతో నాడు సమ్మె చేస్తున్న వీరి దగ్గరకు వచ్చిన నాటి పీసీసీ అధ్యక్షులు, నేటీ సీఎం రేవంత్ రెడ్డి తాము అధికారంలోకి వస్తే సమస్యలను పరిష్కరిస్తామని హామీనిచ్చి తీరా అధికారంలోకి వచ్చి ఏడాది దాటుతున్నా సమస్యలు పరిష్కారం చేయకపోవడం సరికాదన్నారు. ఇప్పటికీ 30 రోజులుగా శాంతియుత సమ్మె చేస్తున్నా కనీసం ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. కేజీబీవీ యుఆర్ఎస్ పాఠశాల సిబ్బంది సమ్మెలో ఉండటంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. విద్యార్థులకు వార్షిక పరీక్షలు సమీపిస్తున్నాయనీ, తక్షణమే ప్రభుత్వం వీరి సమస్యల పరిష్కారానికి చొరవ చూపి విద్యార్థులకు నష్టం జరగకుండా చూడాలన్నారు. ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయడానికి సమగ్ర శిక్ష ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. 24 గంటలు కష్టపడి పని చేస్తున్న వారికి ఉద్యోగ భద్రత కల్పించాలనీ, రూ.10 లక్షల ఆరోగ్య, జీవిత బీమా కల్పించాలన్నారు. వీరంతా ఉన్నత చదువులు చదివి చాలీచాలని జీతాలతో కాలం వెళ్లదీస్తున్నారని తెలిపారు. దాదాపు పేద వర్గాలకు చెందిన వారే ఈ విభాగాల్లో పని చేస్తున్నారనీ, వారికి న్యాయం చేసి విద్యా వ్యవస్థను బలోపేతం చేసి పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన ప్రమాణాలతో కూడిన విద్యను ప్రభుత్వం అందించాలన్నారు. ఇంతవరకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లేదని ముఖ్యమంత్రి విద్యాశాఖను చూస్తున్నారనీ, అయినా విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కారం చేయడంలో తాత్సర్యం తగదన్నారు. ప్రభుత్వాలు మారినా పాలకుల బుద్ధి మాత్రం మారడం లేదన్నారు. అధికారం రాకముందు ఒక మాట అధికారం వచ్చాక మరొక మాట మార్చడం ఊసరవెల్లి రంగులను మార్చినట్టు తలపిస్తుందన్నారు. సమస్యలు పరిష్కారమయ్యేంత వరకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యా పరిరక్షణకు రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తామని పేర్కొన్నారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ విజేందర్ రెడ్డికి, డీఈవో విజయ కుమారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు అరుణ్, జిల్లా కమిటీ సభ్యులు భగత్, శ్యామ్‌రావు, సుబ్బు, ఎస్ఎఫ్ఐ నాయకులు అనిల్, రాము, రఘు, దినేష్, నందీశ్వర్, శ్రీకాంత్, కర్ణాకర్, అజయ్, శివకుమార్, రాజేష్, చరణ్, సాయిరాం, సమగ్ర శిక్షణ ఉద్యోగులు అధ్యక్షులు ఫణి కుమార్, జనరల్ సెక్రెటరీ దేదీప్య, కోశాధికారి మల్లేష్, ఎస్ఎఫ్ఐ నాయకులు, సమగ్ర శిక్ష ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## స్వర రచనా ప్రతిభాశాలి మాధవపెద్ది సురేష్

- సివిల్ సర్వీస్ విశ్రాంత ఉన్నతాధికారి డాక్టర్ కె వి రమణ




నవతెలంగాణ-కల్చరల్

నరుడా ఓ నరుడా ఏమి నీ కోరిక పాటకు అద్భుత సంగీతం అందించిన మాధవపెద్ది సురేష్ స్వర రచనా ప్రతిభాశాలి అని సివిల్ సర్వీస్ విశ్రాంత ఉన్నత అధికారి డాక్టర్ కె వి రమణ అన్నారు. శ్రీ త్యాగరాయ గానసభ ప్రధాన వేదిక పై ప్రముఖ సాంస్కృతిక సంస్థ చంద్ర తేజాలయ మ్యూజిక్ అకాడెమీ నిర్వహణ లో ప్రఖ్యాత సంగీత దర్శకుడు మాధవపెద్ది సురేష్‌కు ఘంటసాల పురస్కార ప్రదానం జరిగింది. ముఖ్య అతిథిగా డాక్టర్ కె వి రమణ పాల్గొని కిన్నెర రఘురాం విశ్రాంత న్యాయ మూర్తి మధుసూదన్ ఆరాధన సంస్థ అధ్యక్షులు లోకం కృష్ణయ్యతో కలసి మాధవపెద్ది సురేష్ ను సత్కరించి నాద సార్వభౌమ బిరుదు ను ప్రదానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సురేష్ స్వర రచన చేసిన భైరవ ద్వీపం బృందావనం సినిమాలోని పాటలు అపురూపాలు అని ప్రశంసించారు. చంద్ర తేజ పేరుకు తగ్గట్లు ఘంటసాల పద్యాలు ప్రచడంగా పాడగలరనీ కొనియాడారు. అధ్యక్షత వహించిన దూరదర్శన్ విశ్రాంత సంచాలకుడు పాటను పద్యాన్ని ఆస్వాదిస్తూ పాడటం లో దిట్ట చంద్ర తేజ అన్నారు. సురేష్ సంగీత దర్శకత్వం లో వచ్చిన పాటలు అన్నీ సూపర్ హిట్స్ అన్నారు. ఈ సందర్భం గా సంక్రాంతి లక్ష్మి పురస్కారాలు గాయకులు విజయ లక్ష్మి,శ్రీదేవి రాధా రాణి అచ్యుత నాట్య గురువు నిర్మల ప్రభాకర్ లకు అతిథులు బహుకరించారు. సన్మాన కార్యక్రమం తొలుత చంద్ర తేజ గాయనీ మణులుతో కలసి పాడిన పాటలు హాయిని గొలిపాయి. విఖ్యాత కవి జాషువా మనుమడు సుశీల్ కుమార్ కూడా పాల్గొన్నారు

## ఘనంగా మల్లన్న స్వామి అగ్నిగుండాల జాతర.

నవతెలంగాణ-తుర్కయంజాల్



తుర్కయంజాల్ మున్సిపాలిటీ తొర్రూర్‌లో మల్లన్న స్వామి కల్యాణం సోమవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం అగ్నిగుండాలు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా మాజీ రైతుబంధు అధ్యక్షుడు వంగేటి లక్ష్మారెడ్డి హాజరై ఘనంగా పూజలు నిర్వహించారు. రైతులందరూ సుభిక్షింగా ఉండాలని ప్రార్థించినట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నక్క శివలింగం గౌడ్, తాళ్ల నిరంజన్ గౌడ్, వంగేటి జనార్ధన్ రెడ్డి, గౌడ సంఘం చైర్మెన్ నక్క రవీందర్ గౌడ్, వైస్ చైర్మెన్ కొత్త శ్రీరాములు గౌడ్, బాలగోని జగన్ గౌడ్, నక్క కొండల్ గౌడ్, నక్క శ్రీధర్ గౌడ్, బాలగోని శ్రీనివాస్ గౌడ్, నక్క సుమన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**IN THE COURT OF THE M.A.C.T-CUM I ADDI CHIEF JUDGE: CITY CIVIL COURTS, AT: SECUNDERABAD. O.P.NO. 500 OF 2024**

**BETWEEN:**
Thipparamina Padma & Ors
VS
N.Venkateswara Rao & others

**NOTICE**

To
R1.N.Venkateswara Rao, S/o N.Venkata Subba Rao. Aged major. Occ: Driver, R/o. H.No.8-4 Bandlaguda, Ramachandra Puram, Sangareddy, Telangana-502 032.

WHEREAS the Petitioners have Filed the above case against you for compensation under MV Act and Rules and the same is posted for your appearance on 07.01. 2025

Hence, you are requested to appear before the said Hon'ble Court, at 10.30 AM either in your person or through your Advote on the said date, otherwise, the matter will be decided in your absence.

//BY ORDER//
M/s.P.Srinivas
M.Dhanalakshmi,
N.Raju Naik, K.Sneha,
Advocates.
H.NO.6-18/1, "SHREE NIVAS, Sreeram Nagar Colony. Anapuram, Kapra, ECII, Hyderabad-500 000
Mobile: 9246365011.
COUNSEL FOR THE PETITIONERS

**CHANGE OF NAME**

I, N.LAXMAMMA D/O.N.KANTHA REDDY, FLOT.NO.202, 2ND FLOOR LAXMI NAGAR COLONY ANJANA RESIDENCY L.B. NAGAR CHINTALKUNTA K.V. Ranga Reddy. Telangana-500074 Change my NAME: **PABBATHI REDDY LAXMI W/O. PABBATHI REDDY LAXMA REDDY**

**To Whom so ever it may concern**

This is to inform that I am changing my name as Damoder Reddy Mamidi having Aadhar No. 3079 7353 2482 . I changed my name Damoder Reddy Mamidi instead of Damodar Reddy Mamidi. This is for the all purpose.

Damoder Reddy Mamidi

**PUBLIC NOTICE**

General public is informed that my client **Praveen Kumar Kaluvala,** S/o. K.Satyanarayana, resident of H.No.3-407/65-1, A C C, Hitech City, Mancherial, Adilabad, Telangana – 504 209, presently residing at Flat No.B-510, Mayflower Heights, Mallapur, Nacharam, Hyderabad – 500076, who was in possession of three registered documents viz., (1) Sale Deed Doct.No.5940/2015, dated 31.12.2015 (2) Sale Deed Doct. No.807/2008, dated 28.02.2008 and (3) Sale Deed Doct. No.2928/1999, dated 03.11.1999 all three documents registered at SRO Vallabhnagar, lost the same in the Nacharam X Road area on 28.12.2024, while he took them for taking xerox copies of the same. If anybody finds the same kindly return to the undersigned or to Praveen Kumar Kaluvala. Any misuse of the document by the finder or anybody else through such finder, shall be liable to criminal prosecution as per law. Finder will be rewarded suitably.

Sd/-
**T. VEERENDERA KUMAR**
**ADVOCATE**
#201, Aditya Towers, Vinayak Nagar, Neredmet, Hyderabad-500056. Mobile : 9989044802

**PUBLIC NOTICE**

The General Public are hereby informed and cautioned that my client SRI.BHEEMANA SURESH BABU, S/O. BHEEMANA VENKATA RAMAIAH, Residing at Plot No: 45, Flat No. 401, Suvan Nest Apartment, Siri Enclave, Nizampet, Bachupally, Medchal Malkajgiri District, Telangana – 500090, is planning to purchase the following property and paid substantial amount as advance and earnest money:

Open Plot No. 132 admeasuring 150 Sq. Yds. equivalent to 125.4 Sq. Mtrs. and Open Plot No 133 admeasuring 150 Sq. Yds. equivalent to 125.4 Sq. Mtrs. in Sy. Nos. 99/Part, 100/Part, 101/Part, 102/Part, 103/Part, 104/Part in layout named as "P.S.REDDY NAGAR" situated at Dommara Pochampally Village, Dundigal Municipality, Dundigal-Gandimaisamma Mandal, MedchalMalkajgiri District bounded by North: PLOT NO. 131, South: PLOT NO. 136, East: PLOT NOs. 130, 134, West: 30' WIDE ROAD.

Therefore the General Public, Family Members of Land Owners, Banks, Financial Institutions, etc. are hereby informed and cautioned that, if they are having any claim, title, right, interest, charge or any of its kind whatsoever inand over the above mentioned properties, they are requested to contact the undersigned along with all relevant original documents within 15 (Fifteen) days from the date of this Public Caution Notice, failing which my client will proceed further and complete the sale transaction in its Favour or its nominee's favour and if any claims & objections thereafter will not be entertained.

Sd/- **M.A. Toufeeq Ahmed**, Advocate
5th Floor, Sai Plaza, Above Lenskart, Opp. Metro Pillar No.678, JNTU-MIYAPUR Main Road, Hydernagar, Hyd. Ph: 8555 95 2961

**IN THE COURT OF THE HON'BLE PRL. SENIOR CIVIL JUDGE AT BHONGIR O.S. NO.46 OF 2022**

**Between:-**
Guduru Sulochana ...Plaintiff
AND
Bokka Raghupathi Reddy and others. ...Defendants.

To
D.No.1: Bokka Rahgupathi Reddy S/o.Sai Reddy, Aged about 87 years, R/o..H.No.6-15/I, Budha Nagar,Peerzadi guda,Uppal Depot Mandal: Medipally, Dist. Medchal-Malkajgiri.
D.No.2: Bokka Sai Reddy S/o. Raghupathi Reddy, Aged about 62 years, R/o.H.No.6-15/1, Budha Nagar, Peerzadi guda, Uppal Depot, Mandal:Medipally, Dist. Medchal -Malkajgiri.
D.No.4: Gudur Alivela @ Ashwini W/o.Laxmikantha Reddy, Aged about 55years, Occu:Business Flat No.306 Parimila Winsome Apartment, Near Sanjeevini Hospital, Kothapet,Hyderabad.

Take notice that the above named Plaintiff field the above said suit partition and separate possession and the above said case is posted on 23-01-2025 at 10-30 A.M for your appearance. As such you the above named addresses shall appear before the above court on above said date through person or through your pleader, otherwise the matter will be decided In your absence.

(BY ORDER OF THE COURT)
CHEGURI AILAIAH
Advocate
Bhongir
cell : 9542471441
Counsel for the Plaintiff

**IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, AT: RAJENDRANAGAR O.S.NO. 2 OF 2025**

**Between:**
1.Manoj Kumar, S/o. Juhunu Prasad Gupta, Aged about 36 yrs Occ: Business,
2.Sanju Kumari D/o J Prasad Gupta, Aged about 33 years, Occ: Household,
3.Ranju Kumari D/o J Prasad Gupta, Aged about 33 years, Occ: Household, All are R/o H.No. 8-5-121/1/C/1, Durga Nagar, Mailardevpally, Rajendranagar Mandal, Ranga Reddy Dist-500005.
...PLAINTIFFS
AND
The Tahsildar, Rajendranagar ...DEFENDANTS
All concerned

**NOTICE**

The plaintiff herein had filed the above suit for declaration to declare them as legal heirs of late Shanti Devi W/o Prasad Gupta against all concerned (D2). The Hon'ble Court was pleased to order for substitute service for any objections from anybody and posted the matter to 06-02-2025. Hence, if any one got any objections are requested to appear before the above said Hon'ble Court at 10:30 a.m. on the said date either personally or through your authorized counsel, for submitting your claim or otherwise the matter will be adjudicated as per law. Hence, this notice.

(BY ORDER OF THE COURT)
(P.RAJU BABU)
ADVOCATE
Upparpally, Hyderabad,
9392466070.

**IN THE COURT OF THE HON'BLE VII JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT, AT: HYDERABAD O.S.No.1506 OF 2024**

**BETWEEN:**
M/s Bank of Baroda. Hanuman Nagar Branch, Dilshuknagar, Represented by its Senior Manager. ...Plaintiff.
AND
Ms.Roopa Peneiti and another ...Defendants.

To,
1.Ms.Roopa Peneiti, D/o. Keshapalli Chennakeshavulu Peniti, aged about:25 years, Occ: Not known to Plaintiff.
2.Laxmi Peneti, W/o. Keshapalli Chennakeshavulu Peniti, aged about:46 yrs, Occ: Pvt. Employee. The above 1 & 2 Defendants are residents of Plot No.55A, H.No. 8-6-772/N, Road No.7, Nagarjuna Colony, Hastinapuram, Hyderabad-500070.

**NOTICE**

The Plaintiffs filed the above Suit vide O.S. No. 1506 of 2024 against you for Recovery of Money. Before taking up the matter the Hon'ble Court ordered issuance of notices. Notice ordered to you is not being served on you for sufficiently number of times and therefore the Hon'ble Court permitted the Counsel for Plaintiff to publish the Notice in Newspaper. Hence please take notice that the above O.S. No. 1506 of 2022 is posted for your appearance on 20-01-2025 for which you may make arrangements either in person or through Advocate on your behalf otherwise the matter will be adjudicated in due process of law.

//BY ORDER OF THE HON'BLE COURT//
SUDHINI YADAGIRI REDDY
P. RAJESHWAR RAO
Advocates.
8179350818/9014774704.

**IN THE COURT OF THE HON'BLE VI ADDL. DISTRICT JUDGE: RANGA REDDY DISTRICT: AT: KUKATPALLY O.S.No.30 OF 2021**

**Between:**
Saleha Begum and another ...Plaintiffs
And
Mohammed Saleem and others ...Defendants

The Defendant Nos.32 & 46
D-32.Kankati Abdul Kadar, S/o. Jahangir Sab, aged about 55 years, Business, R/o.1-95, Chittigidda, K V Ranga Reddy Dist., Telangana - 501 111.
D-46.Sandhya Hotels Private Limited Represented by its Managing Director Sri S Sreedhar, S/o Sri. S. Babu Rao, Aged about 42 years, Occ: Business, R/o "Srivatsam", Plot No. 844, Road No. 44, Jubilee Hills, Hyderabad

Please take that the above named Plaintiffs has filed the above suit for partition and separate possession, cancellation of registered sale deeds and etc., against the defendants. The above suit is posted to 20.01.2025 for your appearance. You are therefore requested to be present before the above mentioned court on 20.01.2025 at 10.30 a.m. in person or through an advocate. Failing which you will be set exparte suit will be proceeded against you in your absence.

//By order of the Court.//
(DONTHINENI SRINIVAS RAO)
B. Narsi Reddy, N Prasad,
M Vinoda, M. Sriharsha Reddy,
P Prashanth
Advocates
Office at: Flat No.101, 1st Floor, Sunanda Apartments, Saleem Nagar Co Moosarambagh, Hyderabad-500 036.
9849154684, 9553530626
Counsel for the Plaintiffs

**BEFORE THE HONOURABLE COOPERATIVE TRIBUNAL AT: HYDERABAD OP.No.30 of 2024**

**Between:**
Pragati Mutually Aided Cooperative Thrift & Credit Society Ltd., RegdNo. AMC/HYD (U) MACS 2001 (54) Credit 1-2-597/2, Baraf Bagh Colony, Second Floor, Domalguda, Hyderabad 500 029Represented by its Secretary ...Petitioner
And
Sri Katta Rohit Kumar & others .....Respondents

To
1.Sri Katta Rohit Kumar S/o.Sri K Shivalingam Goud Occ: Private Employee,
2.Sri Katta Srinath S/o Sri K Shivalingam Goud Occ: Govt. Employee, Both Sl.No. 1 & 2 are R/o.Plot No.12B, Bhavani Nagar, Road No.1, Street No.7, Nagaram, Hyderabad -500083
3.Sri C.Vijay Kumar S/o Sri C. Damodar Reddy Occ: Govt. Employee, R/o.H.No.4-1, Kakunoor, Keshampet, Mahabubnagar-509408
...Respondent Nos.1,3,& 4

Whereas the above named petitioner filed claim petition filed under section 37(1) of TS Mutually Aided Cooperative Societies Act 1995 against you. Therefore, you are hereby directed to appear before the Coop. Tribunal at 10.30 AM on 21.01.2025 in person or through an Advocate failing which the petition will be heard in your absence.

// BY THE ORDER OF THE TRIBUNAL //
N.INDRASENA REDDY
A.G.ARAVIND REDDY
Advocates
Opp: HPS, Ramanthapur, Hyderabad-13
Mobile No. 9866929006

**IN THE COURT OF THE HON'BLE III ADDL. DISTRICT JUDGE CUM PRL. FAMILY COURT, MEDCHAL-MALKAJGIRI DIST AT:KUKATPALLY GWOP NO.27 OF 2024**

**Between:**
1) Smt. Eetur Ramya, w/o Late Pendyala Pradeep Kumar Age: 37 years Occ: Housewife
2)Pendyala Aashrith Phani s/o Late Pendyala Pradeep Kumar Age: 11 years Oc: Student
Petitioners no.2 is minor and represented by his natural mother and guardian Smt. Eetur Ramya Both the petitioners are R/o Flat No. 401, Concrete Orchids Raja Rajeshwari Nagar, Kondapur Village, Serilingampally R.R.Dist ...Petitioners
AND
All Concerned ...Respondents

To,
All concerned

Please take notice that the above suit vide GWOP No. 27 of 2024 is filed by the petitioners against the respondents, to permit the petitioner no.1, to sell the schedule property and to deposit the sale consideration to the extent of petitioner no.2's share before this Hon'ble court in the form of Fixed Deposits and the said GWOP is posted on 30.01.2025 for your appearance and counter if any, therefore you are hereby called upon to appear either in person or through an advocate in the above suit before the above said court on 30.01.2025 at 10.30 AM failing which the suit will be decided on merits in your absence.

//by order of the Hon'ble court//
Sd/-
K.SRIDHARA CHARY,
Advocate
Off: H.No.3030, MIG- Phase-II, Vidyuth Nagar, Tellapur (V), R.C.Puram (M), Sanga reddy District. Ph : 9533331415

**IN THE COURT OF THE PRL.CIVIL JUDGE ( SENIOR DIVISION):: NARASARAO PET O.S.No. 29/2024**

**Between:**
Khaja Moinuddin ....Plaintiff
And
P.Anjaneyulu and Others ...Defendents

ఇందుమూలముగా తెలియచేయునదేమనగా: పైన పేర్కొన్న ఖాజా మొయినుద్దీన్ అను నతను ఈ దిగువ తెలిపిన మీపై పై కోర్టు వారి ఎదుట పై నెంబరు దావా దాఖలు చేసినాడు. 5వ ప్రతివాది:రాజా సలీమ్, భర్త. మహమ్మద్ సలీముద్దీన్, 6వ ప్రతివాది: ఒమర్ సలీమ్, తండ్రి. మహమ్మద్ సలీముద్దీన్, 10వ ప్రతివాది: సయ్యద్ అఫ్రీన్ ఫాతిమా, భర్త. మహమ్మద్ అంజాదుద్దీన్, 11వ ప్రతివాది: మహమ్మద్ ఒవైసుద్దీన్ సిద్దికీ, తండ్రి. అంజాదుద్దీన్, 13వ ప్రతివాది: హనా సిద్దికీ, తండ్రి. అంజాదుద్దీన్ అను మీరు ఎన్ని సార్లు కోర్టు ద్వారా నోటీసులు పంపినా అందుకోక పోవడం వల్ల పత్రికా ప్రకటన చేయుటమైనది.పైన తెలిపిన మీరు 30-01-2025 వ తేదిన పై నెంబరు దావాలో పై కోర్టు వారి ఎదుట ఉదయం 10-30 ని.లకు హాజరు కావలసిందిగా శ్రీ కోర్టు వారు ఆదేశించియున్నారు. పైన పేర్కొన్న తేదిన మీరు గాని, మీ తరుపున వకీలు ద్వారాగా మీరు హాజరు కాని ఏడల పై దావాను కోర్టు వారు మీ పరోక్షములో తీర్మానించెదరని తెలియచేయటమైనది.

శ్రీ కోర్టు వారి అనుమతిన
వై.వి.రమేష్ బాబు,
ఎడ్వకేట్,
సెల్: 9848130121

**IN THE COURT OF THE HON'BLE I ADDL. JUNIOR CIVIL JUDGE R.R. DISTRICT: AT: RAJENDRANAGAR O.S.NO.148 of 2023**

**Between:-**
A.Ramchandra Reddy and Others ...Plaintiffs
And
T.Ratna Kumar and Another ...Defendants

To,
1.T.Ratna Kumar, S/o.T.Rajani Babu, Aged about 56 years, Occ: Business. R/o.H.No.G-3, Archana Apartments. Beside Alladin Buildings, Begumpet, Hyd-16
2.R.K.Farms & Orchards Pvt. Ltd., Rep. by it's Director T. Ratna Kumar, S/o. T. Rajani Babu, Aged about 56 years, Occ: Business, R/o.H.No.G-3, Archana Apartments, Beside Alladin Buildings, Begumpet, Hyd-16. ...Defendants

Please take notice that the Plaintiffs herein filed the above Suit for Cancellation of Registered Agreement Cum General Power of Attorney bearing Document No.1572/1997 Dt.22-05-1997 of S.R.O, Rajendranagar, and to declare the registered sale deed bearing Document No.4834/2003 Dt.22-04-2003 at SRO, Ranga Reddy is null and void and not binding on the plaintiffs and FOR PERPETUAL INJUNCTION in respect of the suit schedule property against you vide O.S. No. 148 of 2023 on the file of The Hon'ble I Addl. Junior Civil Judge, R.R. District at Rajendranagar in the said Suit you are arrayed as Defendants Nos.1 and 2 and where in you are required to enter appearance personally or through an Advocate on 22/01/2025 at 10:30 A.M. in the above said Court., failing which the matter will be decided basing on the documents available on record in your absence.

//By order of the court//
PATLOLLA
SUDHARSHAN REDDY
Advocate
O/o: Flat No.301, Devi Mid-Town 3rd Floor, Hydershakote, Sun City, Hyderabad, T.S

**IN THE COURT OF THE HON'BLE I ADDL. JUNIOR CIVIL JUDGE R.R. DISTRICT:: AT: RAJENDRANAGAR I.A.No.82 of 2023 IN O.S.NO.148 of 2023**

**Between:-**
A.Ramchandra Reddy and Others ...Petitioner/Plaintiffs
And
T.Ratna Kumar and Another ...Respondents/Defendants

To,
1.T.Ratna Kumar, S/o.T.Rajani Babu. Aged about 56 years, Occ: Business, R/o.H.No.G-3, Archana Apartments, Beside Alladin Buildings, Begumpet, Hyd-16
2.R.K.Farms & Orchards Pvt. Ltd., Rep.by it's Director T.Ratna Kumar, S/o.T.Rajani Babu, Aged about 56 years, Occ: Business, R/o.H.No.G-3, Archana Apartments, Beside Alladin Buildings, Begumpet, Hyd-16. ...Respondents/Defendants

Please take notice that the Petitioner/Plaintiffs herein filed the above Suit for Cancellation of Registered Agreement Cum General Power of Attorney bearing Document No.1572/1997 Dt.22-05-1997 of S.R.O, Rajendranagar, and to declare the registered sale deed bearing Document No.4834/2003 Dt.22-04-2003 at SRO, Ranga Reddy is null and void and not binding on the Petitioner/plaintiffs and FOR PERPETUAL INJUNCTION in respect of the suit schedule property against you vide O.S.No.148 of 2023 on the file of The Hon'ble I Addl. Junior Civil Judge, R.R.District at Rajendranagar and the petitioner/plaintiff filed Interlocutary Application for not to alienate the Suit Schedule Property and in the said Petition you are arrayed as Respondents Nos.1 and 2 and where in you are required to enter appearance personally or through an Advocate on 22/01/2025 at 10:30 A.M. in the above said Court., failing which the matter will be decided basing on the documents available on record in your absence.

//By order of the court//
PATLOLLA
SUDHARSHAN REDDY
Advocate
O/o: Flat No.301, Devi Mid-Town 3rd Floor, Hydershakote, Sun City, Hyderabad, T.S

**NAME CORRECTION**

I **P.Sweta,** D/o **Late Patllola Hanumath Reddy**, R/o 2-1-76/1, Flat No 201, 2nd floor, Prema Nilayam, Street no 17, Opp Moon Cafe Hotel, Nallakunta-500044, Hyderabad, Telangana. have corrected my name to Patllola Swetha Reddy. Here after I request to read and write my name as Patllola Swetha Reddy.

**IN THE COURT OF THE HON'BLE I ADDL, JUNIOR CIVIL JUDGE R.R. DISTRICT:: AT: RAJENDRANAGAR I.A.No. 83 of 2023 IN O.S.NO.148 of 2023**

**Between: -**
A.Ramchandra Reddy and Others ...Petitioner/Plaintiffs
And
T.Ratna Kumar and Another ...Respondents/Defendants

To,
1.T.Ratna Kumar, S/o.T.Rajani Babu, Aged about 56 years, Occ: Business, R/o.H.No.G-3, Archana Apartments, Beside Alladin Buildings, Begumpet, Hyd-16
2.R.K.Farms & Orchards Pvt. Ltd., Rep. by it's Director T. Ratna Kumar, S/o.T.Rajani Babu, Aged about 56 years, Occ: Business, R/o.H.No.G-3, Archana Apartments, Beside Alladin Buildings, Begumpet, Hyd-16. ...Respondents/Defendants

Please take notice that the Petitioner/Plaintiffs herein filed the above Suit for Cancellation of Registered Agreement Cum General Power of Attorney bearing Document No.1572/1997 Dt.22-05-1997 of S.R.O, Rajendranagar, and to declare the registered sale deed bearing Document No.4834/2003 Dt.22-04-2003 at SRO, Ranga Reddy is null and void and not binding on the Petitioner/plaintiffs and FOR PERPETUAL INJUNCTION in respect of the suit schedule property against you vide O.S. No. 148 of 2023 on the file of The Hon'ble I Addl. Junior Civil Judge, R.R.District at Rajendranagar and the petitioner/plaintiff filed Interlocutary Application for not to interfere into the Suit Schedule Property and in the said Petition you are arrayed as Respondents Nos.1 and 2 and where in you are required to enter appearance personally or through an Advocate on 22/01/2025 at 10:30 A.M. in the above said Court., failing which the matter will be decided basing on the documents available on record in your absence.

//By order of the court//
PATLOLLA
SUDHARSHAN REDDY
Advocate
O/o: Flat No.301, Devi Mid-Town 3rd Floor, Hydershakote, Sun City, Hyderabad, T.S

**IN THE COURT OF THE HON-BLE I ADDL JUNIOR CIVIL JUDGE CUM, VI ADDE METROPOLITAN MAGISTRATE COURTS, MEDCHAL MALKAJGIRI DISTRICT, AT:L.B.RNAGAR O.S.No. 2524 OF 2022**

**BETWEEN:**
Pilla Lakshmi Narasinha Prasad S/o.Venkata Swamy Naidu Aged about 75 years. Occ:Retired Government employee, R/o.H.No. 85-19-4, All Bask Colony, V.L.Puram Rajahmundry, East Godavari District, Andhra Pradesh-533101 ...Plantiff
And
1.Jodige Bakka Balaiah Yadav
2.Ankathi Venkatesh
3.Prathani Srinivas Goud,
4.Nand Kishore Agarwal ...Defendants No.1 to 4

To.
D3)Prathani Srinivas Goud, S/o Sri Kistaiah, Aged about 44 years, Occ: Business, R/o.H.No.1-6-212 /6, Musheerabad, Hyd-500061.

Please take the notice that the above cited Plaintiff herein have filed suit (OS No.2524/2022) for Declaration, cancellation of sale deeds and perpetual Injunction against the Defendants no.1 to 4 herein and Defendants no. 1, 2 and 4 had received summons and appeared before this Hon'ble court, whereas summons to the Defendant no.3 did not served and the Hon'ble court was pleased to order Steps against Defendant no.3 (Prathani Srinivas Goud), by the way of publication and above case stands posted on 24-01-2025 for your appearance at Hon'ble VI AMM cum II Addl Junior Civil Judge, Medchal Malkajgiri District at L.B.Nagar. Therefore, you are hereby required to attend before the above Hon'ble II AJCJ cum VI AMM courts, Medchal Malkajgiri District at L.B. Nagar, on the said date (24-01-2025) at 10-30 A.M either in person or through your Advocate, otherwise the matter will be decided in Ex-parte in your absence in accordance with law.

**SUIT SCHEDULE PROPERTY**

All that part of the open plot bearing Nos. 92/P, 93/P, and 93/P, 94/P in Survey No.33/2 & 33/3, admeasuring 400 sq yards or 334.4 sq mts situated at Chengicherla village (Old Grampanchayat, Ghatkesar Mandal, Ranga Reddy District Sub Registrar Uppal) New Boduppal Municipal corporation, Medipally Mandal, Medchal Malkajgiri District under SRO Narupally is hereby bounded as follows, NORTH:25" wide Road SOUTH :Plot no.97/P, 98/P, 98/P & 96/P, 97/P, EAST:Plot No.94/P WEST:Plot No. 92/P

//By Order of the Hon'ble Court //
Sd/-
Sri V. Ranga Babu
Smt V. Jaya Pradha
Advocates,
Flat No. 201, Naani Residency, Road No.11, Snehapuri colony, Kothapet, Ranga Reddy District.-35

## ధర్మారపు శ్రీకాంత్‌కు అంబేద్కర్ నేషనల్ అవార్డు



నవతెలంగాణ-ముషీరాబాద్

విద్యాల సంఘం నాయకుడు సామాజిక కార్యకర్త ధర్మారపు శ్రీకాంత్‌కు 2024 అవార్డును డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డును బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బహుజన సాహిత్య అకాడమీ 8వ కాన్ఫరెన్స్‌లో బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ, మెజిస్ట్రేట్ ఈశ్వరయ్య సమక్షంలో అందుకున్నారు. ఈ సందర్భంగా ధర్మారపు శ్రీకాంత్ మాట్లాడుతూ బహుజన సాహిత్య అకాడమీ వారి ఆధ్వర్యంలో ప్రతి ఏటా ప్రజా ఉద్యమకారులకు, సంఘ సేవకులకు, కవులకు, కళాకారులకు, రచయితలకు, స్వచ్ఛంద సంస్థలకు ఈ అవార్డు అందజేశారని తెలిపారు. ఇలాంటి గొప్ప అవార్డు పొందే అవకాశం నాకు లభించడం చాలా సంతోషంగా ఉందని, ఈ అవార్డు అందుకున్న తర్వాత నాకు ఇంకా బాధ్యతలు పెరిగాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత రత్న డబ్బేట రమేష్, నత్తి కోర్నెల్ తదితరులు పాల్గొన్నారు.

నల్లకుంట డివిజన్ పరిధిలోని నరేంద్ర పార్క్ కాలనీ రెసిడెన్సి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మంచినీటి ప్యూరిఫై వాటర్‌ను నల్లకుంట కార్పోరేటర్ వై.అమృత ప్రారంభించారు. నరేంద్ర పార్క్ కాలనీ రెసిడెన్సి వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రాజేందర్, వైస్ ప్రెసిడెంట్ హైమా వతి, జనరల్ సెక్రెటరీ సుదర్శన్ రెడ్డి, డోనర్స్ భారతీ రెడ్డి, ప్రభావతి, తదితరులున్నారు.

నవతెలంగాణ-అంబర్‌పేట



# 'బీసీలు ఐక్యమత్యంతో ముందుకెళ్లాలి'



- రెండు తెలుగు రాష్ట్రాల్లో బలమైన బీసీ ఉద్యమాలను నిర్మించాలి
- రాజ్యసభ సభ్యులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

బీసీలందరూ ఐక్యమత్యంతో ముందుకెళ్తూ తమ డిమాండ్లను సాధించుకోవాలని రాజ్యసభ సభ్యులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య సూచించారు. సోమవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో బీసీ సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన బోను దుర్గా నరేష్‌కు ఆర్.కృష్ణయ్య నియామక పత్రం అందజేసి శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ బీసీలకు విద్య, ఉద్యోగ, ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో తీవ్ర అన్యాయం జరుగుతుందని, 56 శాతం ఉన్న బీసీలకు అన్ని రంగాల్లో తక్కువ శాతం రిజర్వేషన్లు అమలు చేయడం దుర్మార్గమన్నారు. ప్రజాస్వామ్యంలో బీసీలకు అన్యాయం జరుగుతుందని, అందుకు రెండు తెలుగు రాష్ట్రాల్లో బలమైన బీసీ ఉద్యమాలు పెద్ద ఎత్తున నిర్వహించాలని, అప్పుడే బీసీ డిమాండ్లు నెరవేరుతాయని సూచించారు. పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టి చట్ట సభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని, కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ మాదిరిగా బీసీలకు సామాజిక రక్షణ, భద్రత కల్పించడానికి బీసీ యాక్టును తీసుకురావాలని కోరారు. ఏపీలో బోను దుర్గా నరేష్ న్యాయకత్వంలో బీసీలకు జరుగుతున్న అన్యాయాలు, బీసీ డిమాండ్లపై పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించాలని సూచించారు. సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన దుర్గా నరేష్‌ను ఆర్.కృష్ణయ్య అభినందించారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన బోను దుర్గా నరేష్ మాట్లాడుతూ పార్లమెంట్‌లో బీసీ బిల్లుకై ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. సీఎం చంద్రబాబు బీసీల పక్షాన నిలబడి బీసీ బిల్లు పెట్టిస్తే చరిత్రలో నిలుస్తారని అభిప్రాయపడ్డారు. తనను సంఘం నూతన అధ్యక్షుడిగా నియమించిన ఆర్.కృష్ణయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం కన్వీనర్ గుజ్జ కృష్ణ, ఏపీ వర్కింగ్ ప్రెసిడెంట్ చింతా శ్రీనివాస్, మహిళా అధ్యక్షురాలు భీమవరపు హేమ, మెండు జ్యోతి, ఏపీ రాష్ట్ర నాయకులు వనమాల శ్రీనివాస్, భీమవరపు సురేష్, ఆవుల నరసింహారావు, పెంట కిరణ్, దినేష్ కృష్ణ, రంగు విక్రమ్, ముద్దాడ గణేష్ భవాని, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల విద్య, వైద్యానికి పెద్దపీట

నవతెలంగాణ-అంబర్‌పేట



పేద ప్రజల వైద్య విద్య కోసం అధిక ప్రాధాన్యత ఇస్తున్నానని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. సోమవారం అంబర్‌పేట డివిజన్ పరిధిలోని ఎంసీహెచ్ కాలనీలో ప్రభుత్వ ఆస్పత్రిలో డయాలసిస్ సెంటర్‌ను ఎమ్మెల్యే కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దాదాపు రూ.1 కోటితో 5 బెడ్స్ అందుబాటులో ఉండే విధంగా 4 షిఫ్టులు వైద్యులు పనిచేసే విధంగా ప్రభుత్వ ఆస్పత్రిలో డయాలసిస్ కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందని డయాలసిస్ సెంటర్ వలన వృద్ధులకి దూరంగా వెళ్ల కుండా అన్ని సౌకర్యాలతో ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని ప్రజలు అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డయాలసిస్ తో అనేక పేద ప్రజలు ఇబ్బంది పడుతున్నటువంటి విషయాన్ని గ్రహించి ఎమ్మె ల్యే ఉన్నతాధికారులతో మాట్లాడి మన అంబర్‌పేట డివిజన్‌లో డయాలసిస్ కేంద్రాన్ని ప్రారంభించడం సంతోషంగా ఉందని తెలియజేస్తూ, ఈ అవకాశాన్ని అంబర్‌పేట ప్రజలంతా కూడా వినియోగించు కోవాల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు మెడికల్ సూపర్డెంట్ దాక్షాయిని, డాక్టర్ ప్రతిభ, డాక్టర్ నాగశ్రీ, డాక్టర్ చంద్రశేఖర్, బీఆర్ఎస్ అంబర్‌పేట డివిజన్ ప్రధాన కార్యదర్శి జాఫర్, పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-ధూల్‌పేట్

గోషామహల్‌లోని సేవక్‌నగర్‌లో ఇందిరమ్మ ఇండ్ల సర్వే నిర్వహిస్తున్న జీహెచ్ఎంసీ సిబ్బంది సుమ, సంతోష్, రామ వారితో గోషామహల్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ముంద్రాయి శ్రీనివాస్


దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ కొమురెల్లి మల్లన్న ఆలయం ఈవో బాలాజీ బర్కత్‌పురలో తుల్జా భవాని ఎండోమెంట్ కార్యాలయంలో రిటైర్మెంట్ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నాగేందర్ ధాత్రిక్ బాబ్జి, బబ్లు సింగ్, అంటో బీజేపీ లీడర్ రాము తదితరులు పాల్గొని సన్మానించారు.

నవతెలంగాణ-అంబర్‌పేట



# పాతబస్తీ అభివృద్ధికీ తోడ్పాటునందించాలి

- ఆరాంఘర్- జూ పార్క్ ఫ్లైఓవర్ ప్రారంభం
- చాంద్రాయణగుట్ట ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ



నవతెలంగాణ-ధూల్‌పేట్

పాతబస్తీ అభివృద్ధికోసం తోడ్పాటు నందించాలని మీతో భుజం భుజం కలిపి నడుస్తామని చాంద్రాయణగుట్ట ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ అన్నారు. ఆరాంఘర్-జూ పార్క్ ఫ్లైఓవర్‌ను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మీరాలం ట్యాంక్ అభివృద్ధిని చేపట్టాలని ఉస్మానియా ఆస్పత్రి గోషా మాయిల్ లో నిర్మించి అందుబాటులోకి తేవాలన్నారు. నల్గొండ ఎక్స్ రోడ్ చౌరస్తాలో స్టీల్ బ్రిడ్జి పనులు పూర్తి చేయాలన్నారు. నియోజకవర్గాల వారిగా డ్రయినేజీ, మంచి నీటి, రోడ్ల విస్తీర్ణం తో పాటు ఇతర అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసి పూర్తి చేయాలన్నారు. జూబ్లీ బస్‌స్టాండ్ నుంచి ఫలక్‌నామా వరకు రైలును వినియోగంలోనికి తీసుకురావాలన్నారు. విరాళం మండే నుంచి చార్మినార్ వరకు స్కై వాక్‌ను ఏర్పాటు చేసి పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలన్నారు. జనవరి 26 నుంచి ఇచ్చే కొత్త రేషన్ కార్డుల కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు. హైదరాబాద్ అభివృద్ధికి ప్రభుత్వంతో కలిసి ముందుకు సాగుతామన్నారు. పాతనగరం లోపల అభివృద్ధి పనుల కోసం ప్రతి పాదన లు పెట్టామన్నారు. మీరాలం చెరువు దగ్గర స్టీల్ బ్రిడ్జి కోసం ప్రతి పాదనలు ఇస్తే బాగుంటుందన్నారు. ఇమ్లిబన్ నుంచి ఫలక్ నుమా వరకు మెట్రో రైలు పనుల కోసం ఈ రోజు ఆస్తులు కోల్పోతున్న వారికి చెక్కులు అందజేశాం. మీరాలం మండి వద్ద ఏర్పాటు చేస్తున్న స్టేషన్ వద్ద స్కై వాక్ ఏర్పాటు చేస్తే సందర్శకులకు బాగుంటుందన్నారు. జూబ్లీ హిల్స్ నుంచి ఫలక్‌నామా వరకు మెట్రో రైలు నిర్మాణ పనులు 2028 ఎన్నికల నాటికి పూర్తి చేస్తానని గతంలో సీఎం హామి ఇచ్చారని, ఈ పనులు కూడా త్వరగా పూర్తి చేస్తే బాగుంటుందన్నారు. మలక్‌పేటలో స్టీల్ బ్రిడ్జి నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నాయని, ఆ పనులకు కూడానిధులు మంజూరు చేయాలని కోరారు. అంతకు ముందు ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ మాటా డుతూ పాతబస్తీ అభివృద్ధి కోసం కుల మతాలకతీతంగా మజ్లిస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందన్నారు. చారిత్రాత్మక లాల్ దర్వాజ మహంకాళి అభివృద్ధి కోసం రూ.20 కోట్లు గత ప్రభుత్వ హయాంలో మంజూరు చేస్తున్నట్లు జీవో జారీ అయిందన్నారు. కానీ నిధులు విడుదల కాలేదని, వాటిని త్వరగా విడుదల చేస్తే బాగుంటుందని కోరారు. పాతనగరంలో సివరేజ్ పనుల కోసం తమ విన్నపం మేరకు ప్రభుత్వం రూ.251 కోట్లు మంజూరు చేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ టూరిజం పాలసీ పాతనగరంలోని చారిత్రక కట్టడాలను కూడా పరిగణలోకి తీసుకోవాల న్నారు. టూరిజం పాలసీ గురించి అసెంబ్లీ లో పూర్తి స్థాయిలో చర్చ జరగలేదని, ఆ సమయంలో నేను మాట్లాడలేకపోయనన్నారు. ఈ సభా ముఖంగా మీ దృష్టికి తీసుకువస్తున్నానని చార్మినార్ పెడిస్ట్రియల్ పనులను పూర్తి చేస్తే టూరిజం అభివృద్ధి చెందుతుందన్నారు. కులీకుత్‌బ్‌షా స్టేడియం ఆటలకన్నా ఎక్కువగా రాజకీయ సభలకు ఎక్కువ ఉపయోగపడుతుందని, స్పోర్ట్స్‌కు ఉయోగపడేలా చూడాలన్నారు. అంతే కాకుండా మలక్‌పేటలో ఐటీ సెంటర్, స్కిల్ డెవలప్మెంట్ ఏర్పాటుకు అనుమతులిచ్చారు. కానీ నిధులు కూడా మంజూరు చేసి పూర్తిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు ఎం.అనిల్‌కుమార్ యాదవ్, మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యేలు మహ్మద్ ముబీన్, జుల్ఫీకర్ అలీ, ఎమ్మెల్సీలు ఆమెర్‌అలీఖాన్, మీర్జా రహ్మత్ బేగ్, ఎం.ఎస్ ప్రభాకర్, నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి, ఎమ్మెల్సీలు నాయకులు పాల్గొన్నారు.

## అసంఘటిత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



- సీఐటీయూ సౌత్ కమిటీ

నవతెలంగాణ-ధూల్‌పేట్

అసంఘటిత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ సీనియర్ నాయకులు జి. విట్టల్,మీనా, సీఐటీయూ కార్యదర్శి ఎం. శ్రావణ్ కుమార్‌లు డిమాండ్ చేశారు. కార్వాన్ సీఐటీయూ జోన్ కమిటీ ఆధ్వర్యంలో రాంసింగ్ పురా, బంజావాడి తదితర బస్తీలలో సీఐటీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అసంఘటిత కార్మికుల సంఖ్య రోజు రోజుకి పెరుగుతూ పోతున్న సంక్షేమలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయడంలో విఫలమైవుతున్నాయన్నారు. వారికి అనేక రకాలుగా ప్రమాదాలు జరిగిన పట్టించుకొనే నాథుడు లేకుండాపోతుందన్నారన్నారన్నారు. కార్మికుల సమస్యల పై పోరాడే సంఘం ఒక సీఐటీయూ సంఘమే అని అన్నారు. కార్మికులకు ఎక్కడ ఏ ఇబ్బంది అయిన వారికి న్యాయం జరిగేంత వరకు పోరాటం చేసే సీఐటీయూ సంఘంలో పెద్ద ఎత్తున సభ్యులుగా చేరాలని కార్మికులను పిలుపునిచ్చారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం సంఘటిత, అసంఘటిత కార్మికులపై ముక్కుముడిగా దాడి చేస్తుందన్నారు. ఇప్పటికైనా కార్మికులు పెద్ద ఎత్తున సం ఘటితమై బీజేపీ ప్రభు త్వ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేయాలని కార్మికులను పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు ఎస్. కిషన్, కె. జంగ య్య, ఎల్. కోటయ్య, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## విటిలిగో వ్యాధులపై అవగాహన




నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ డెర్మటాలజిస్ట్ ఆధ్వర్యంలో చర్మవ్యాధులపై సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో నాంపల్లి ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నజియా నౌషీన్ సిద్ధిఖా పాల్గొని మాట్లాడారు. విటిలిగో చర్మ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉంటూ చికిత్స తీసుకోవాలని సూచించారు. ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ చర్మ వైద్యాన్ని పనులు తదితరులు పాల్గొన్నారు.

## వాకర్స్ క్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

అధ్యక్షులుగా పి.వి. నిరంజన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఎస్ మనోహర్‌రెడ్డి

నవతెలంగాణ-ముషీరాబాద్



వాకర్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సెంట్రల్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం సోమవారం సుందరయ్య పార్కులో అట్టహాసంగా జరిగింది. క్లబ్ అధ్యక్షులుగా పి.వి. నిరంజన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఎస్.మనోహర్ రెడ్డి, కోశాధికారిగా ఎం.దశరత్, ఉపాధ్యక్షుడిగా వి.కళ్యాణ్ నాయన్‌లు ప్రమాణ స్వీకారం చేశారు. ఎంజీఎఫ్ సిల్వర్ డోనర్ కె.లింగప్రకాష్ నూతన కార్యవర్గంచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నిరంజన్‌రెడ్డి, మనోహర్ రెడ్డిలు మాట్లాడుతూ.. పార్కు అభివృద్ధితో పాటు వాకర్స్ ఆరోగ్య పరిరక్షణకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య సలహాదారులు వెంకటకృష్ణారావులు, వాకర్స్ ఇంటర్నేషనల్ మాజీ అధ్యక్షులు కె. రామానందం, వి. నాగభూషణం, టి. చక్రపాణి, మురళీకృష్ణ, కందూరి కృష్ణ, కె. సంపత్‌రెడ్డి, పి. రాజేంద్రప్రసాద్ గౌడ్, మాజీ అధ్యక్షులు ఆర్ వివేక్, ఎస్ రమేష్రెడ్డి, పి. వెంకట్స్వామి గౌడ్, వై. శ్రీనివాస చారి, గంగాధర్‌రెడ్డి ప్రమాణస్వీకారోత్సవంలో పాల్గొన్నారు.

## రైలు ఢీకొని మహిళ మృతి..

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్



రైల్ ఢీకొని మహిళ మృతి చెందిన సంఘటన నాంపల్లి ప్రభుత్వ రైల్వే పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. నాంపల్లి ప్రభుత్వ రైల్వే పోలీస్‌స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ మురళీకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. జరిగినటువంటి నాంపల్లి రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలోని నేచర్ క్యూర్ ఆస్పత్రి, ఫతేనగర్ రైల్వే స్టేషన్ మధ్య అదేవిధంగా ప్రమాదవశాత్తు మహిళ రైలు పట్టాలు దాటుతున్న క్రమంలో గుర్తుతెలియని రైలు ఢీకొని అక్కడికక్కడే అక్కడే మృతి చెందినట్లు తెలిపారు. ఆమె ఒంటిపై లేత గులాబీ రంగు జాకెట్, ఎరుపు రంగు పూలతో చీర ఉన్నట్లు తెలిపారు. మృతి దేహాన్ని ఉస్మానియా ఆస్పత్రి మార్చరికి తరలించినట్లు తెలిపారు. సంబంధికులు ఎవరైనా ఉంటే 9866357238 నెంబర్ సంప్రదించాలని సూచించారు.

## గుండె కింద తడి తెలిసినవాడు యువకవి ఆకాష్ మునిగాల

- హైదరాబాద్ బుక్ ఫెయిర్ అధ్యక్షులు కవి యాకుబ్

నవతెలంగాణ-ముషీరాబాద్




సామాన్యుల బాధను వారి గుండె కింద తడి తెలిసినవాడు యువకవి మునిగాల ఆకాష్ అని ఆయన మన మధ్య లేకపోవడం ఎంతో విచారకరమని హైదరాబాద్ బుక్ ఫెయిర్ అధ్యక్షులు కవి యాకుబ్ అన్నారు. బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఎదిగొచ్చే కాలంలో మనల్ని విడిచిపోయిన యువకవి ఆకాష్ మునిగాల కవిత్వం పుస్తకావిష్కరణ సభ జరిగింది. ఈ సభలో ఆకాష్ తల్లిదండ్రులు సుస్మిత, లక్ష్మణ్, కవి యాకుబ్, నవతెలంగాణ పబ్లి షింగ్ హౌస్ ఎడిటర్ ఆనంద్ చారి, యువ కవులు అనంతోజ మోహనకృష్ణ, పేర్ల రాము, వెంకటేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కవి యాకుబ్ మాట్లాడుతూ ఆకాష్ మన మధ్యన ఉండాల్సిన వాడని మనందరికీ ఎంతో నమ్మకాన్ని కలిగించారన్నారు. తగుళ్ల గోపాల్ తన చేతిని పట్టుకుని కవిత్వంలోకి నడిపించారని, కవి సంఘం వేదిక మీద నిలబెట్టాడన్నారు. కొద్ది రోజుల్లోనే ఎంతో మంది కవి మిత్రులను సంపాదించి సంపాదించుకున్న కొన్ని రోజుల్లోనే వెళ్లిపో యాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఆకాష్ కొద్దిరోజుల్లోనే అతడు ఎక్కడున్నాడో తెలియజెప్పే కవిత్వం రాశాడని ఒక్కో కవితలో తనదైన ముద్ర ఏర్పరచుకున్నాడన్నారు. తన చుట్టూ ఉన్న జీవితాన్ని తను ఎదుర్కొన్న సమస్యలను తను చూస్తూ ఉన్న విషయాలను తాను చదివిన బీటెక్ జీవితపు అను భవాలను ప్రతి కవిత లోను ఒక సహజమైన గుణం వ్యక్తీకరించారని సామాన్యుల గుండె తడి తెలిసిన వాడన్నారు. ఆయన మన మధ్య లేకపోయినా ఆయన కవిత్వాలు ఎల్లప్పుడూ చెరగని ముద్ర వేస్తాయన్నారు. అనంతోజు మోహన కృష్ణ మాట్లా డుతూ తన కవిత్వంతో మనసుకు హత్తుకునేలా కవిత్వాన్ని సృజన చేసిన యువ కవి ఆకాష్ అని, అతి తక్కువ కాలంలోనే సాహిత్య రంగంలో తనదైన ముద్ర వేసుకొని వెళ్లిపోయార న్నారు. కవిత్వం రాయడమంటే కేవలం నాలుగు అక్షరాలు రాయడం కాదు దాని లోతుగా పరిశీలించి స్థితిగతులను రాయడ మని, బస్తీ అనే కవితలో బస్తీల జీవనాన్ని కండ్లకు కట్టినట్లు చూపించాడన్నారు. ఆకాష్ తాను రాసిన దిక్కారపు పతాకనైత అనే కవిత అతని చివరి కవిత అవుతుందని అనుకోలేదని మంచి భవిష్యత్తు ఉన్న యువ కవిగా ఆశలు కలిగించే ఇలా అర్థాంతరంగా వెళ్ళిపోతాడు అనుకోలేదని విచారం వ్యక్తం చేశారు. ఆకాష్ కుటుంబ సభ్యులు, యువ కవులు, మిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

## కల్లుగీత కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు చేయాలి

- కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల వెంకటరమణ

నవతెలంగాణ-ముషీరాబాద్




కల్లుగీత కార్మికులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల వెంకటరమణ డిమాండ్ చేశారు. ఈనెల 20న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు ధర్నాలు, నిరసనలకు పిలుపునిచ్చారు. సోమ వారం బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల వెంకటరమణ అధ్యక్షతన రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృత్తి లో ప్రమాదాలు నివారించడానికి ప్రభుత్వం అందిస్తున్న కాటమయ్య రక్షణ కవచం పదివేల మందికి ఇచ్చారని మిగతా వృత్తి చేసే వార ందరికీ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రమాదం జరిగిన వారికి ఎక్స్‌గ్రేషియా నెల రోజుల లోపు ఇస్తామని చెప్పి సంవత్సరమైనప్పటికీ ఇవ్వలేదని వీటిని వెంటనే ఇవ్వాలన్నారు. నెక్లెస్ రోడ్ లోని నీరా కేఫ్‌ను టాడి కార్పొరేషన్‌కు అప్పగించాలని, నందనంలోని నీరా ప్రాజెక్టు పనులు వెంటనే పూర్తి చేసి ప్రారంభించాలని వారు ప్రభు త్వాన్ని కోరారు. ఏజెన్సీ ఏరియాలోని సొసైటీలను పునరుద్ధరించి వారికి కూడా సంక్షేమ పథకాలు వర్తింపచేయాలన్నారు. రాష్ట్ర ప్రధా న కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇటీవల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర సదస్సు నిర్వహించి 22 డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లామని వాటిని వెంటనే పరిష్కరించాలన్నారు. వృత్తి పెన్షన్ రూ.4వేలకు, ఎక్స్‌గ్రేషియా రూ.10 వేలకు పెంచుతామ న్నారు. లేనిపక్షంలో ఈనెల 20న రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు చేస్తామన్నారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర ఉపాధ్య క్షులు వి. వెంకట నర్సయ్య, బోలగాని జయరాములు, పి.అచ్చాలు, బాల్న వెంకట మల్లయ్య, గౌని వెంకన్న, సంఘం రాష్ట్ర కార్యదర్శులు చౌగాని సీతారాములు, ఎస్ రమేష్ గౌడ్, బూడిద గోపి, బండ కింది అరుణ్, మడ్డి అంజిబాబు, అబ్బ గాని బిక్షం, యమ గాని ఎంకన్న, కొండా వెంకన్న, కుర్ర ఉప్పలయ్య, బోడపట్ల సుదర్శన్, కప్పల లింగం , రాగిరు కృష్ణయ్య, తాళ్లపల్లి నర్సయ్య, గౌని సాంబయ్య, నడిమింటి ఆశన్న గౌడ్, గడ్డమీద జంగన్న గౌడ్, బుర్ర శ్రీనివాస్, బోయపల్లి సుధాకర్, ఎం.యాదయ్య, లచ్చు గౌడ్, తాళ్లపల్లి తిరుపతి గౌడ్, సంఘం రాష్ట్ర గౌరవ సలహాదారులు భీమగోని చంద్రయ్య, గాజుల ఆంజనేయులు, రాచకొండ వెంకట్ గౌడ్, గుణగంటి కృష్ణ, సట్ల ప్రభాకర్ పాల్గొన్నారు.

## 16 ఏండ్లుగా బాస్ సంస్థ అన్నదానం చేయడం అభినందనీయం

- అయ్యప్ప స్వాములకు అందించే భోజన సామాగ్రి రథాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాజాసింగ్



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

ఉస్మాన్ గంజ్‌లోని భాగ్యనగర్ అయ్యప్ప సేవ సమితి (బాస్), అధ్యక్షులు క్యాతం రాధాకృష్ణ, ప్రధాన కార్యదర్శి మేడిశెట్టి రాకేష్, కోశాధికారి, సీఏ అనిల్ నగర్, కార్పొరేటర్లు జి శంకర్ యాదవ్, రాకేష్ జైస్వాల్ రాజు, మహారాజ్ ఆధ్వర్యంలో శబరిమలలోని నీలక్కల్ మార్గమధ్యలో ఈ నెల 7 నుండి 14 వరకు అయ్యప్ప స్వాములకు ఏర్పాటు చేయబోయే అన్నదానం సామగ్రి లారీని రాజాసింగ్, కార్పొరేటర్లు శంకర్ యాదవ్, రాకేష్ జైస్వాల్‌లు జెండా ఊపి ప్రారంభించారు. అంతకుముందు బాస్ ప్రధాన కార్యాలయంలో www.helpaneedy.in వెబ్‌సైట్‌ను లాంఛనంగా ప్రారంభించారు. 16 ఏండ్లుగా బాస్ సంస్థ అన్నదానం చేయడం అభినందనీయమన్నారు. ఏపీ, తెలంగాణ ముఖ్యమంత్రులను రాజాసింగ్ ఒక విజ్ఞప్తి చేశారు. కేరళ ప్రభుత్వంతో మాట్లాడి అక్కడ 10 ఎకరాల భూమిని తీసుకొని, శబరిమల వెళ్లే తెలుగు రాష్ట్రాల అయ్యప్ప స్వాముల కోసం అక్కడ వసతి, భోజన సౌకర్యం కల్పించాలని రాజా సింగ్ కోరారు. ఈ కార్యక్రమంలో బాస్ ప్రతినిధులు, విజయ భాస్కర్, విజయేందర్ రెడ్డి, నర్సింగ్ రావు, వేణు, శ్రీహరి, బిక్షపతి, జగదీష్ గుప్తా, అశోక్, రాఘవేందర్, కాటేపల్లి రాజు, ప్రభు తదితరులున్నారు.

## రజక వృత్తిదారుల రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలి

- హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వెంకటస్వామి, గోపాల్
- 9న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర సదస్సు

నవతెలంగాణ-ముషీరాబాద్




రజక వృత్తిదారుల రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని టీఆర్‌వీఎస్ గేటర్ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వెంకటస్వామి, గోపాల్ పిలుపునిచ్చారు. తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ఆధ్వర్యంలో 9న సుందరయ్య విజ్ఞాన కేం ద్రంలో జరుగు రాష్ట్ర సదస్సు సంబంధించిన కరపత్రాన్ని గోల్కొండ చౌరస్తాలోని ప్రజాసంఘాల కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు చారకొండ వెంకట స్వామి, మరియల గోపాల్, మాట్లాడుతూ రాష్ట్ర సదస్సు కు రజక వృత్తిదారులు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు. అలాగే సదస్సుకు వచ్చే ప్రతి రజకులు తమ ఉచిత విద్యుత్ పథకం కరెంట్ బిల్లు జిరాక్స్ వెంట బెట్టుకొనిరావాలని అధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలి యజేశారు. ప్రభుత్వం ఇచ్చిన ఉచిత విద్యుత్తు పథకంలో భాగంగా బిల్లులు పేరుకుపోయాయని ఆ బిల్లులు వెంటనే ప్రభుత్వం చెల్లించాలని డిమాండ్ చేశారు. జిల్లా ఉపాధ్యక్షులు లొంక్క సోమయ్య, పి భాస్కర రావు, జిల్లా సహాయ కార్యదర్శిలు రావర్తి ప్రభాకర్, కేశవ రాజు యాదగిరి, అల్వాల బాబు, జిల్లా సోషల్ మీడియా సిహెచ్ నాగేష్ జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్ పద్మ, పి రాజు, ఆర్.తిరు పతి, కే.మంగయ్య, కేశరాజు గోపి, కేశవులు, ఈ.లక్ష్మయ్య, టి.శ్రీను, ఎం.రాజు, డి.శివ ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-ధూల్‌పేట్

హైదరాబాద్ మహా నగరంలో జరుగుతున్న ఆల్ ఇండియా దళిత కాన్ఫరెన్స్‌లో పాల్గొనేందుకు విచ్చేస్తున్న కేరళ ఎంపీ రాధాకృష్ణను శంషాబాద్ అంతర్జాతీయ ఏయిర్ ఫోర్ట్ లో కలిసి స్వాగతం పలుకుతున్న కేవీపీఎస్ నాయకులు..

## గౌతమ్‌రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ నేతలు



నవతెలంగాణ-అంబర్‌పేట

హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డా.ఎన్.గౌతమ్ రావు పుట్టిన రోజు సందర్భంగా బీజేపీ నేతలు గౌతమ్ రావుకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ జిల్లాలో బీజేపీ బలోపేతం కావడం కోసం గౌతమ్ రావు ఎంతో కృషి చేస్తున్నారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కార్పోరేటర్లు అమృత, ఉమా రమేష్ యాదవ్, నేతలు ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కేశబోయిన శ్రీధర్, రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.






> ఈ మహిళా ఖాజీలు ముస్లిం వివాహ వ్యవస్థలో సమానత్వం కోసం పోరాడుతున్నారు. భారతీయ ముస్లిం మహిళా ఆందోళన్ పేరుతో ఓ సంస్థను ఏర్పాటు చేసుకొని శతాబ్దాల నాటి సాంప్రదాయాలను సవాలు చేస్తున్నారు. అంతేకాదు మహిళలను ఖాజీలుగా తీర్చిదిద్దేందుకు అవసరమైన శిక్షణ ఇస్తున్నారు. లింగ న్యాయం, సమ్మతి, వివాహంలో సమానత్వానికి ప్రాధాన్యతనిచ్చే సమాంతర వ్యవస్థను ఏర్పాటు చేయడమే తమ లక్ష్యంగా పెట్టుకున్నారు. ఆ వివరాలేంటో మనమూ తెలుసుకుందాం...

# సంప్రదాయాలను సవాలుచేస్తూ..

ముస్లిం మహిళలకు అన్యాయం చేస్తున్న 'ట్రిపుల్ తలాక్' పద్ధతి సరైనది కాదని 2017లో సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చింది. అంతేకాక ఈ ఆచారాన్ని నేరంగా పరిగణిస్తూ ముస్లిం మహిళల (వివాహంపై హక్కుల పరిరక్షణ) చట్టం, 2019లో పార్లమెంటు సైతం ఆమోదించింది. అయితే ట్రిపుల్ తలాక్‌ను రద్దు చేసినా దీని వల్ల ముస్లిం మహిళల సమస్యలు పరిష్కారం కావడం లేదంటున్నారు. భారతీయ ముస్లిం మహిళా ఆందోళన్ (BMMA) వ్యవస్థాపకులు నూర్జెహాన్ సఫియా నియాజ్, జాకియా సోమన్. వివాహ వ్యవస్థలో ముస్లిం మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం మరింత లోతైన కృషి జరగాల్సి వుందని గుర్తించారు.



**సంస్కరించడానికి మార్గాలు**

'చట్టం అమల్లోకి వచ్చినప్పటికీ అమ్మాయిలు గృహహింసకు గురౌతున్నారు. రాత్రికి రాత్రే బయటకు నెట్టివేయబడుతున్నారు. అలాగే ఆ మహిళలు ఆర్థిక భద్రత కోల్పోవడం మేము గమనించాము. ఈ సమస్యలకు ప్రాథమిక ఉత్ప్రేరకాలలో ఒకరు మగ ఖాజీలు, వారు అనుసరిస్తున్న విధానాలు అలాగే అణచివేతను ప్రోత్సహించే సంప్రదాయాలు' అని నియాజ్ ఓ ఆంగ్ల వెబ్‌సైట్‌తో పంచుకున్నారు. చిన్న వయసు బాలికల వివాహాలు జరపడం, బహుభార్యాత్వం, హింసాత్మక చరిత్ర కలిగిన వరుడితో పొత్తులు పెట్టుకోవడం, ట్రిపుల్ తలాక్‌కు సహాయకులుగా లేదా సాక్షులుగా ఈ మగ ఖాజీలు వ్యవహరిస్తున్నారని BMMA కనుగొంది. అందుకే ఇస్లామిక్ చట్టం ప్రకారం వివాహాలను నియంత్రించే పద్ధతులను, సంస్కరించడానికి మార్గాలను ఈ సంస్థ సభ్యులు అన్వేషించారు. అందులో భాగంగా 2017లో 13 మంది మహిళలకు ఖాజీలుగా మారడానికి శిక్షణ ఇవ్వడం ప్రారంభించారు.

**ఖురాన్ మమ్మల్ని నిషేధించలేదు**

'ప్రస్తుతం ఉన్న పితృస్వామ్య సంస్థల నుండి ధృవీకరణను కోరుకునే బదులు లింగ న్యాయాన్ని ప్రతిబింబించే సమాంతర నిర్మాణాన్ని రూపొందించాలని మేము నిర్ణయించుకున్నాం' అని నియాజ్ చెప్పారు. దీని కోసం ఇంటా, బయట ఎదురైన ప్రతిఘటనను అధిగమించారు. సీనియర్ మగ ఖాజీలు, మతపరమైన సంస్థలను కూడా సంప్రదించారు. కానీ వారు BMMA చొరవను 'అన్-ఇస్లామిక్' అని కొట్టిపారేశారు. ఇది షరియాకు వ్యతిరేకంగా వెళ తుందన్నారు. అయితే ఇది కేవలం వారి వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే అని, మతగ్రంథాలను వక్రీకరించి చెబుతున్నారని నియాజ్ అంటున్నారు. 'వీరిని ఖాజీలుగా ధృవీకరించే ఎలాంటి సంస్థ ఇప్పటి వరకు లేదు. వారు మదర్సాలో చదువుతారు లేదా వారి తండ్రుల నుండి ఖాజీని వారసత్వంగా పొందుతారు' అని ఆమె చెప్పారు. మహిళలు ఖాజీలుగా మారడాన్ని ఖురాన్ నిషేధించలేదని BMMA సభ్యులు స్పష్టంగా చెప్పారు. అందుకే వారు తమ న్యాయ, మతపరమైన విధులను తిరిగి పొందేందుకు ప్రయత్నిస్తున్నారు. దీనికోసం BMMA దారుల్ ఉలూమ్ నిస్వా అనే ఒక రిజిస్టర్డ్ ఎన్‌జీఓని స్థాపించింది. ఇది మహిళా ఖాజీలను ధృవీకరిస్తుంది. వారికి మతపరమైన, చట్టపరమైన మద్దతను ఇస్తుంది. మహిళా ఖాజీలను ధృవీకరించే సంస్థ భారతదేశంలోనే మొదటిది దారుల్ ఉలూమ్ నిస్వా. ముంబై, జైపూర్, భోపాల్‌తో సహా పలు నగరాల్లో ఇది విస్తరించి ఉంది. విద్వాంసులు, BMMA సభ్యులతో విస్తృతమైన సంప్రదింపులు చేసి రూపొందించబడిన పాఠ్యప్రణాళిక, వివాహాలను నిర్వహించడానికి ఖురాన్ సూత్రాలు, రాజ్యాంగ చట్టాలు, ఆచరణాత్మక మార్గదర్శకాలను ఇది ఏకీకృతం చేస్తుంది.

**వీరు ఏం చేస్తారంటే..?**

వివాహానికి ఇరు పక్షాలు స్వేచ్ఛగా సమ్మతిస్తున్నట్లు నిర్ధారించుకోవడానికి అవసరమైన శిక్షణ ఇస్తారు. ప్రత్యేకించి తక్కువ వయసు గల అమ్మాయిలకు అవసరమైన మద్దతు ఇస్తారు. అలాగే వధువుకు అందవలసిన ఆర్థిక హక్కులు అందేలా చేస్తారు. ఇస్లామిక్ చట్టం నిర్దేశించినట్లుగా, వధువు న్యాయమైన మెహర్ (తప్పనిసరి వివాహ బహుమతి, ఎక్కువగా ద్రవ్యం) పొందేలా చేయడంపై దృష్టి పెట్టారు. అలాగే వరుడి వైవాహిక స్థితి, ఆర్థిక స్థిరత్వాన్ని ధృవీకరించడం కోసం శిక్షణ పొందిన మహిళా ఖాజీలు సమగ్ర తనిఖీలను చేస్తారు. 'మా నియమం ప్రకారం ఒకసారి పెండ్లయిన మగాడు మళ్లీ పెండ్లి చేసుకోవడానికి అనుమతించం. వివాహానికి సంబంధించిన రాజ్యాంగ హక్కులైన ఆర్టికల్ 21 (జీవిత హక్కు, వ్యక్తిగత స్వేచ్ఛ), ఆర్టికల్ 14 (సమానత్వం హక్కు) మొదలైనవాటిని అధ్యయనం చేసాం. ఖురాన్‌తో పాటు మేము రాజ్యాంగంలోని ఆర్టికల్స్‌ను కూడా మా సిలబస్‌లో చేర్చాము' అని నియాజ్ చెప్పారు. ఈ విధంగా తరతరాలుగా పురుష ఖాజీలు సమర్థించిన లింగ వివక్షతను ఎదుర్కొన్న మహిళల అనుభవాలను దృష్టిలో పెట్టుకొని BMMA పాఠ్యాంశాలను రూపొందించింది.





నూర్జెహాన్ సఫియా నియాజ — జాకియా సోమన్

**మతం మనల్ని ఆపలేదు**

ముంబైకి చెందిన నర్గీస్ తారిక్ హుస్సేన్ గత 28 ఏండ్లుగా BMMAతో కనెక్ట్ అయ్యారు. ఆరేండ్ల కిందటే ఆమె ఖాజీగా శిక్షణ పొందడం ప్రారంభించారు. కొంతమంది మగ ఖాజీలు తమ వివాహాలను జరుపుకోవడానికి కొన్ని నిమిషాల ముందు జంటలను కలుసుకునేవారు. అయితే నర్గీస్ మాత్రం నికాహ్‌కు కనీసం ఒక నెల ముందు నుండే వారితో సన్నిహితంగా ఉండటం, నేపథ్య తనిఖీలు చేయడం, కౌన్సెలింగ్ సేవలను అందించడం, వివాహం తర్వాత అమ్మాయికి సురక్షితమైన స్థలం ఉందని నిర్ధారించడం ప్రారంభించారు. 'మేము ఎంత వ్యవస్థీకృతంగా, పారదర్శకంగా ఉంటామో మా పని అంత నైతికంగా, క్రమబద్ధంగా మారుతుందని గ్రహించాం. మతం మనల్ని ఆపలేదు, దేశ చట్టం మనల్ని ఆపలేదు. చాలా అవసరమైన సమగ్ర మార్పుగా దీన్ని మేం భావించాం. ఒక చిన్న అడుగుగా ప్రారంభించాం' అని నియాజ్ చెప్పారు. ■

## అవగాహనలో మార్పు

మొదట్లో మహిళలు ఖాజీలుగా శిక్షణ తీసుకునేందుకు అంగీకరించపోయినా BMMA అవగాహన పెంచే ప్రయత్నం చేశారు. ఈ కార్యక్రమం ప్రారంభించినప్పటి నుండి BMMA 20 మంది మహిళా ఖాజీలను ధృవీకరించింది. అయితే వారు ఇప్పటివరకు మూడు వివాహాలను మాత్రమే జరిపారు. వీటిలో ఒకటి ముంబైలో మతాంతర వివాహం, సిమ్లా, కోల్‌కతాలో ఒక్కొక్కటి ఉన్నాయి. వీరు జరిపిన వివాహాలు అతి తక్కువే అయినా సమాజ అవగాహనలో మార్పు తీసుకొచ్చే కృషి చేస్తున్నారు. 'ఇప్పుడు మా దృష్టి మొత్తం మహిళా ఖాజీల నెట్‌వర్క్‌ను విస్తరించడంపైనే ఉంది' అని నియాజ్ అంటున్నారు. ఇస్లాం మతంలోని లింగ సమానత్వం గురించి తెలుసుకోవాలనే ఆసక్తి ఉన్న అనేక మంది యువకుల భాగస్వామ్యంతో వీరి పని చేస్తున్నారు. 'ఈ ఉద్యమానికి యువత కీలకం. అలాగే మా పని కేవలం ముస్లిం మహిళల కోసం మాత్రమే కాదు. మతం సాధికారతకు శక్తిగా ఉండాలి, అణచివేతకు కాదు. ఇది అన్ని వర్గాలకు అందించవలసిన సందేశం' అంటూ నియాజ్ తన మాటలు ముగించారు.

---

## డాలర్ పైకి..రూపాయి కిందికే

(మొదటిపేజి తరువాయి)

కనిష్టానికి పడిపోయింది. సోమవారం డాలర్‌తో రూపాయి విలువ మరో నాలుగు పైసలు పతనమై డాలర్‌తో 85.83 కనిష్ట స్థాయికి దిగజారింది. భారత కరెన్సీ చరిత్రలోనే ఇది మరో రికార్డ్ కనిష్ట స్థాయి కావడం ఆందోళనకరం. ఇంటర్ బ్యాంక్ ఫారిన్ ఎక్స్చేంజ్ మార్కెట్‌లో 85.77 వద్ద తెరుచుకున్న రూపాయి విలువ.. ఇంట్రాడేలో ఏకంగా 85.84 కనిష్ట స్థాయిని తాకింది. స్టాక్ మార్కెట్ల వరుస పతనం, విదేశీ సంస్థాగత పెట్టుబడులు తరలిపోవడం, ఇతర దేశీయ బలహీన ఆర్థికాంశాలు రూపాయి విలువను ఒత్తిడికి గురి చేస్తున్నాయి.

గ్లోబల్ మార్కెట్‌లో ముడి చమురు బ్యారెల్ ధర 0.31 శాతం తగ్గి 76.27 డాలర్ల వద్ద ట్రేడింగ్ అయ్యింది. ఎఫ్ఐఐలు వరుసగా తరలిపోవడానికి తోడు భారత విదేశీ మారకం నిల్వలు డిసెంబర్ 27తో ముగిసిన వారంలో 4.122 బిలియన్ డాలర్లు తరిగి 640.279 బిలియన్ డాలర్లకు పడిపోవడం భారత కరెన్సీపై ప్రతికూల ప్రభావం చూపింది.

## 3. 35 కోట్ల మంది ఓటర్లు

**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**

రాష్ట్రంలో సవరించిన ఓటర్ల జాబితాను ఎన్నికల సంఘం విడుదల చేసింది. గతేడాది అక్టోబర్ 29 నుంచి నవంబర్ 28 వరకు స్వీకరించిన అభ్యంతరాల తర్వాత చేసిన సవరణ అనంతరం తుది ఓటర్ల జాబితాను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి సోమవారం ప్రకటించారు. తెలంగాణలో మొత్తంగా 3,35,27,925 మంది ఓటర్లు ఉన్నారు. అందులో 1,66,41,489 మంది పురుషులు, 1,68,67,735 మంది మహిళలు, 2,829 మంది థర్డ్ జెండర్ ఓటర్లు ఉన్నారు. వీరిలో 5,45,026 మంది 18-19 సంవత్సరాల ఓటర్లు, 2,22,091 మంది 85 ఏండ్లు దాటిన సీనియర్ ఓటర్లు, 3,591 మంది ఎన్ఆర్ఐ ఓటర్లు ఉన్నారు. 5,26,993 మంది దివ్యాంగ ఓటర్లు ఉన్నారు.

నియోజకవర్గాల వారీగా చూస్తే రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లిలో అత్యధికంగా 7,65,982 మంది, అతి తక్కువగా భద్రాచలంలో 1,54,134 మంది ఓటర్లు ఉన్నారు. జిల్లాల వారీగా చూస్తే అత్యధికంగా హైదరాబాద్‌లో 46,24,192 మంది, అతి తక్కువగా ములుగులో 2,35,486 మంది ఓటర్లు ఉన్నారు. గతేడాది కంటె 2,09,712 మంది మహిళలు, 2,80,514 మంది పురుషులు, 92 మంది థర్డ్ జెండర్ ఓటర్లు పెరిగినట్టు తెలిపారు. తుది సవరణల అనంతరం 35,907 పోలింగ్ స్టేషన్లు ప్రతిపాదించినట్టు పేర్కొన్నారు. ప్రకటించిన తుది ఓటర్ జాబితా తెలంగాణ అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటుందని సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. కొత్తగా నమోదు చేసుకున్న ఓటర్లతో పాటు ఫామ్-8 దరఖాస్తుదారులకు పోస్ట్ ద్వారా ఓటర్ గుర్తింపు కార్డ్‌ను ఇంటికే ఉచితంగా పంపిస్తామని తెలిపారు. 18 ఏండ్లు నిండి అర్హత కలిగిన వారికి కొత్త ఎన్‌రోల్‌మెంట్, దిద్దుబాట్లు, ప్రక్షాళన నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. దరఖాస్తుదారులు ఫారం-6 (కొత్త ఎన్‌రోల్‌మెంట్), ఫారం-6ఏ, (ఓవర్సీస్ ఎలక్టర్లు), ఫారం-6బీ (వాలంటరీ ఆధార్ వివరాలు), ఫారం-7 (తొలగింపులు) ఫారం-8లో సవరణల కోసం దరఖాస్తు చేసుకోవచ్చని వెల్లడించారు.

## భూభారతితో కష్టాలు గట్టెక్కేనా?

(మొదటిపేజి తరువాయి)

ఆర్డీవో, కలెక్టర్ స్థాయిలో అప్పీళ్ల వ్యవస్థ ఏర్పాటు చేస్తారు. న్యాయ వివాదాలకు ల్యాండ్ ట్రిబ్యునళ్లు ఏర్పాటు చేస్తారు. అయితే ఇవి జిల్లా స్థాయిలో ఏర్పాటు చేస్తారా? రాష్ట్ర స్థాయికే పరిమితం చేస్తారా అనే విషయంపై ఇంకా స్పష్టత రాలేదు. అయితే అప్పీళ్లు, ట్రిబ్యునళ్ల ఏర్పాటుతో ఇప్పటి వరకు ఉన్న భూ సమస్యలకు పరిష్కారం దొరకడంతో పాటు కొత్తగా సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశం తక్కువగా ఉంటుందని నిపుణులు అంటున్నారు. భూభారతిలో సాదా బైనామాలపైకూడా కీలక నిర్ణయం తీసుకున్నారు. 2014కు జూన్ 2కు ముందు సాదాబైనామాల ద్వారా జరిగిన క్రయ, విక్రయాలను సెక్షన్ (6) ద్వారా క్రమబద్దీకరిస్తారు. ధరణి ఏర్పాటు తర్వాత తొలగించిన వీఆర్వో, వీఆర్ఏ వ్యవస్థ స్థానంలో విలేజ్ లెవల్ ఆఫీసర్ (విఎల్ఓ) వ్యవస్థను కొత్త చట్టంలో పొందు పర్చారు. వీరు గతంలో లాగా తమకు కేటాయించిన గ్రామాల్లో అందుబాటులో ఉండి భూ సమస్యల పరిష్కారం కోసం పని చేస్తారు. ఇవన్నీ భూ భారతి ద్వారా వచ్చిన పెద్దమార్పులని భావిస్తున్నారు.

**పార్ట్ బీ భూములు కొలిక్కి వచ్చేనా?**

2017లో అప్పటి ప్రభుత్వం చేపట్టిన భూ దస్త్రాల ప్రక్షాళన సందర్భంగా 30కి పైగా వివాదాలున్న దాదాపు 22 లక్షల ఎకరాల భూములను 'పార్ట్ బీ' అనే మాడ్యూల్‌ను క్రియేట్ చేసి అందులో తోసేశారు. అప్పటి నుంచి సంబంధిత భూ యజామానులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టు తిరుగుతూనే ఉన్నారు. భూ భారతిలో వీటిని పరిష్కరిస్తామని పేర్కొన్నా, సాధ్యాసాధ్యాలపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుని సమస్యల పరిష్కారానికి పూనుకున్నా ఏండ్లుగడుస్తాయని నిపుణులు అంటున్నారు. ముఖ్యంగా, రెవెన్యూ, అటవీ, దేవాదాయ, వక్ఫ్ భూముల వివాదాలు మాత్రం సమగ్ర భూసర్వే జరిగితేనే పరిష్కారం అవుతాయని భావిస్తున్నారు. రాష్ట్రంలో అటవీ, రెవెన్యూ శాఖల మధ్య ఎన్ని ఎకరాల భూమి వివాదంలో ఉందనే సమాచారం రెవెన్యూశాఖ వద్ద గాని, ఇతర ప్రభుత్వ శాఖల వద్ద గాని లేదు. స్వచ్ఛంద సంస్థలు, ఇతర భూ నిపుణుల అంచనా ప్రకారం తెలంగాణలో దాదాపు 2 లక్షల ఎకరాలు ఈ రెండు శాఖల మధ్య వివాదంలో ఉన్నాయి. ఈ భూములకు సంబంధించి రెవెన్యూ, అటవీ శాఖలు పలు జిల్లాల్లో జాయింట్ సర్వే చేసినా, ఇరు శాఖల మధ్య సయోధ్య కుదరక పోవడంతో 30 ఏండ్లుగా సమస్య కొలిక్కి రాలేదు. 2022లో అప్పటి బీఆర్ఎస్ సర్కార్ అసెంబ్లీలో చెప్పిన లెక్కల ప్రకారం రాష్ట్రంలో దేవాదాయ శాఖకు 87,235 ఎకరాల భూమి ఉంది. అందులో 21 వేల ఎకరాలు రైతులు, ఇతర వ్యక్తులకు లీజుకిచ్చింది. వాటి ద్వారా వచ్చే అదాయం ఆయా దేవాలయాలకు చెందుతున్నది. 23 వేల ఎకరాలు ప్రస్తుతం దేవాదాయ శాఖ అధీనంలో ఉంది. 22 వేల ఎకరాల భూమి కబ్జాకు గురైంది. మిగతా భూమి దేవాదాయ శాఖ పరిధిలో ఉన్నప్పటికి ఎలాంటి ఉపయోగం లేని గుట్టలు, కొండలు మాత్రమే. అలాగే వక్ఫ్ బోర్డుకు చెందిన మూడింట రెండు వంతుల భూములు అన్యాక్రాంతమయ్యాయి. సర్కార్ చెప్పిన లెక్కల ప్రకారం వక్ఫ్ బోర్డుకు 77,538 ఎకరాల భూమి ఉంది. అందులో 55 వేల ఎకరాలు కబ్జాకు గురయ్యాయి. ఆరు వేల ఎకరాలను గుర్తించిన సర్కార్ రెండు వేల మందిపై కేసులు పెట్టింది. ప్రస్తుతం అవి కోర్టుల్లో వివిధ దశల్లో ఉన్నాయి. వీటి పరిష్కారంపై అనేక అనుమానాలు వ్యక్త మవుతున్నాయి.

**ఖాస్తు కాలంపై మాట తప్పిన కాంగ్రెస్**

కొత్త రెవెన్యూ చట్టం భూభారతిలో ఖాస్తుకాలం ఏర్పాటుపై కాంగ్రెస్ సర్కార్ మాట తప్పిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. పట్టాదారు ఎవరున్నా సరే భూమిని క్షేత్ర స్థాయిలో దున్నే వ్యక్తిని ఖాస్తుదారు అంటారు. తెలంగాణ ఏర్పడ్డ తర్వాత బీఆర్ఎస్ సర్కార్ 2020లో రూపొందించిన ధరణి పోర్టల్‌లో ఖాస్తు కాలాన్ని తొలగించింది. ఎవరు లీజుకు తీసుకున్నా పట్టాదారును మాత్రమే అసలు యజమానిగా గుర్తించింది. ఖాస్తు కాలం ఉండాలా? వద్దా? అనే అంశంపై వివిధ వర్గాల్లో భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. కమ్యూనిస్టులు మాత్రం ఉండాల్సిందేనని పట్టుబడుతున్నారు. ధరణి ఏర్పాటు సమయంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఖాస్తు కాలంపై వివాదాస్పదమైన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఈ కాలం ఉంటే భూ సమస్యలు ఎన్నటికి పరిష్కారం కావని తేల్చారు. ఎన్నికల సందర్భంలో ఖాస్తు కాలాన్ని పునరుద్ధరిస్తామని చెప్పిన కాంగ్రెస్ భూ భారతిలో మాత్రం చేర్చలేదు.

**సమగ్ర భూసర్వే నిర్వహించాలి**

**సాగర్, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్ర. కార్యదర్శి**

రాష్ట్రంలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కార లభించాలంటే సమగ్ర సర్వే ఒక్కటే పరిష్కారం. ఎన్నో ఏండ్లుగా కొనసాగుతున్న సరిహద్దు వివాదాలు పరిష్కారమవుతాయి. గత సర్కార్ 1971 భూ చట్టంలోని సెక్షన్ 26 ప్రకారం ఉన్న కాస్తు ఖాలాన్ని తొలగించింది. ప్రస్తుత భూభారతి చట్టంలో ఈ విధానాన్ని చేర్చలేదు. ఏండ్లుగా తాతలు, తండ్రుల కాలం నుంచి భూమిని నమ్ముకున్న చిన్న, సన్నకారు రైతులకు అన్యాయం జరుగుతుంది. ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించినట్టుగా కాంగ్రెస్ సర్కార్ వెంటనే ఖాస్తు కాలాన్ని పునరుద్దరించాలి. భూ వివాదాలు శాశ్వత పరిష్కరించబడాలంటే సమగ్ర భూ సర్వేను వెంటనే ప్రభుత్వం చేపట్టాలి.

**రాష్టంలో ఉన్న మొత్తం భూమి వివరాలు**

| | |
|---|---|
| తెలంగాణలో మొత్తం భూ వివరాలు | .....1,12077 చదరపు కిలోమీటర్లు |
| మొత్తం భూమి | .....2.80 కోట్ల ఎకరాలు |
| వివాదాలు లేని వ్యవసాయ భూమి | ......1.42 కోట్ల ఎకరాలు |
| వివాదాలు ఉన్న భూమి | .......17.99 లక్షల ఎకరాలు |
| రైతుల వద్దనున్న వ్యవసాయేతర భూమి | .......11.95 లక్షల ఎకరాలు |
| చెరువులు, కుంటలు, రైల్వేలు మొదలగునవి | .......84 లక్షల ఎకరాలు |
| అటవీ భూమి | .......42,35,682 ఎకరాలు |
| అసైన్డ్ భూమి | ....... 20,13,868 ఎకరాలు |
| ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూమి | ........7,12,264 ఎకరాలు |
| దేవాదాయ భూములు | ....... 74,155 ఎకరాలు |
| వక్ఫ్ భూములు | ........ 45,570 ఎకరాలు |
| దేవాదాయ భూములు | ...........87,235 |

## కాల్పుల విరమణ ఒప్పందం కుదిరితేనే..

**34మందిని విడుదల చేస్తాం : హమాస్ వెల్లడి**

**మరో రెండు వారాల్లో ఒప్పందం : అమెరికా ఆశాభావం**

గాజా : ఇజ్రాయిల్‌తో కాల్పుల విరమణ ఒప్పందం కుదిరినట్లైతే మొదటి దశలో భాగంగా 34మంది బందీలను విడుదల చేసేందుకు సిద్ధంగా వున్నామని హమాస్ అధికారి తెలిపారు. గాజాలో ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధాన్ని ఆపేందుకు నెలల తరబడి మధ్యవర్తులు కతార్, ఈజిప్ట్, అమెరికాలు ప్రయత్నిస్తున్నాయి. తాజాగా కతార్‌లో కాల్పుల విరమణ, బందీల విడుదలపై ఒప్పందం కుదుర్చుకునేందుకు చర్చలు పునరుద్ధరించినట్లు ఇజ్రాయిల్ తెలిపింది. ఈ నెల 20న బైడెన్ స్థానే ట్రంప్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టనున్న తరుణంలో తాజా ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. 2023 నవంబరులో వారం రోజుల పాటు కాల్పుల విరమణ జరిగినపుడు 80మంది ఇజ్రాయిలీ బందీలు విడుదల కాగా, ఇజ్రాయిల్ జైళ్ళలో మగ్గుతున్న 240మంది పాలస్తీనా ఖైదీలు విడుదలయ్యారు. తాజాగా ఇజ్రాయిల్ అందచేసిన జాబితాలో 34మంది ఇజ్రాయిల్ ఖైదీలను విడుదల చేసేందుకు హమాస్ అంగీకరించింది. బందీల జాబితాను హమాస్ ఇంకా అందచేయాల్సి వుందని నెతన్యాహు కార్యాలయం తెలిపింది.

## మోడీ గుప్పెట్లో భారతీయ మీడియా

(మొదటిపేజి తరువాయి)

నిలిస్తే, ఇండిపెండెంట్ మీడియా మాత్రం క్షేత్రస్థాయి వాస్తవాలను వెల్లడించిందని గుర్తు చేశారు. యాజమాన్యాలు జర్నలిస్టులను వార్తలు సేకరించే యంత్రాలుగానే చూస్తున్నాయని వాపోయారు. వారి వృత్తి స్వేచ్ఛ, జీవించే స్వేచ్ఛను హరించాయని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో మీడియా సంక్షోభంలోకి నెట్టివేయబడిన తరుణంలో 2015లో వచ్చిన 'ది వైర్' ప్రజల పక్షాన నిలిచిందని కొనియాడారు. ప్రముఖ రాజకీయ విశ్లేషకులు పరకాల ప్రభాకర్ మాట్లాడుతూ దేశంలో మౌలిక విలువలపై ఒక ప్రణాళికాబద్ధంగా దాడి జరుగుతోందని అన్నారు. ఈ దాడి నుంచి దేశాన్ని కాపాడేందుకు పత్రికలతో పాటు పౌర సమాజం తమదైన పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. దురదృష్ట వశాత్తూ మీడియా ఆ పాత్రనుంచి తప్పుకున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. సినిమా హాల్లో తొక్కిసలాట ఎలా జరిగిందనే దానిపై పెట్టిన దృష్టి పెరుగుతున్న నిరుద్యోగం, ధరల పెరుగుదల, మేధావులు, నిపుణులు దేశాన్ని వదిలి వెళ్లడం లాంటి అంశాలపై మీడియా తన వంతు పాత్రను ఎందుకు పోషించడం లేదని ప్రశ్నించారు. ది వైర్ వ్యవస్థాపకులు సిద్దార్థ వరదరాజన్ మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా, ఎవరి ప్రలోభాలకు లొంగకుండా ప్రజల మద్దతుతో పదేండ్లుగా వైర్‌ను నిఖార్సైన మీడియా సంస్థగా తీర్చిదిద్దామని పేర్కొన్నారు. ప్రశ్నిస్తేనే భరించలేని ప్రధాని ఈ దేశాన్ని ఏలుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆయన పదేండ్ల కాలంలో ఎన్నడూ ప్రెస్‌మీట్ పెట్టి మీడియా ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చింది లేదని ఎద్దేవా చేశారు. ఎప్పుడూ తాము చెప్పిందే రాసుకోవాలనే ధోరణి ప్రజాస్వామ్యానికి శ్రేయస్కరం కాదని అన్నారు. వైర్ మాత్రం మోడీ నుంచి మొదలుకుని అందరి తప్పులను ఎత్తి చూపుతూ నిత్యం ప్రశ్నిస్తూనే ఉంటుందని తేల్చి చెప్పారు. అంబేద్కర్ యూనివర్శిటీ ఉపకులపతి ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలు రాజకీయ సంచనాలకు మారుపేరని అన్నారు. ఇక్కడ వార్తా కథనాలకు కొదవలేదనీ, అయితే వాటికి సరైన వేదిక లేదని అన్నారు. ఆ లోటును వైర్ తెలుగు ఎడిషన్ తీర్చాలని ఆకాంక్షించారు. తెలంగాణ గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు రియాజ్ మాట్లాడుతూ పోరాటాలకు, ఉద్యమాలకు నెలవైన తెలుగు నేలపై వైర్ చేస్తున్న ప్రయత్నానికి తమ వంతు సహకారాన్ని అందిస్తానని ప్రకటించారు. వైర్ సంపాదకులు సీమా చిస్తి, ఎం.కె.వేణు మాట్లాడుతూ భారతీయ మీడియా సినిమా, క్రికెట్, నేరాలు అనే మూడు అంశాలకు ఇస్తున్న ప్రాధాన్యతలను ప్రజా సమస్యలకు ఇవ్వడం లేదని ఆక్షేపించారు. 2024లో మోడీకి పూర్తి మెజార్టీ వస్తే దేశంలో మీడియాను ఉక్కుపాదంతో అణిచి వేసేవారని గుర్తు చేశారు. వాస్తవాలను రాస్తున్న వైర్‌పై అదానీ, అంబానీ లాంటి వారు వేల కోట్ల రూపాయల పరువు నష్టం దావాలు వేస్తున్నారని పేర్కొన్నారు. తెలుగు ఎడిషన్ విభాగం సైతం అన్నింటిని తట్టుకుని ముందుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పాత్రి కేయులు కె. రామచంద్రమూర్తి, జాతీయ సమాచార హక్కు మాజీ కమిషనర్ మాడభూషి శ్రీధర్, వైర్ ఎడిటోరియల్ సభ్యులు కొండూరి వీరయ్య, నెల్లూరి నర్సింహరావు, ఇవి.రమణారావు తదితరులు పాల్గొన్నారు.

## రూ.11 లక్షల కోట్ల సంపద ఆవిరి

న్యూఢిల్లీ : దలాల్ స్ట్రీట్‌లో హెచ్ఎంపీవీవి వైరస్ కల్లోలం రేపింది. ఈ వైరస్ భారత్‌లోనూ బయటపడిందన్న తొలిరోజు వార్తలతో స్టాక్ మార్కెట్లు కుప్పకూలాయి. ఒక్క పూటలోనే రూ.11 లక్షల కోట్ల సంపద హరించుకుపోయింది. ఈ కొత్త వైరస్ భయాలతో సోమవారం బీఎస్ఈ సెన్సెక్స్ 1258 పాయింట్లు లేదా 1.59 శాతం పతనమై 77,964.99 కనిష్టానికి పడిపోయింది. ఇంట్రాడేలో 79,532-77,781 మధ్య కదలాడింది. ఉదయం యథాతథంగా ప్రారంభమైన సూచీలు.. కాసేపు స్వల్ప లాభ నష్టాల మధ్య కదలాడగా.. ఆ తర్వాత బెంగళూరులో ఇద్దరు చిన్నారుల్లో హెచ్ఎంపీవీ వైరస్ బయటపడిందనే వార్తలు గుప్పుమన్నాయి. ఇక ఆ తర్వాత మార్కెట్ల పతనం తుది వరకు కొనసాగింది. మరోవైపు ఆసియా మార్కెట్లలో బలహీన సంకేతాలు, విదేశీ మదుపర్ల అమ్మకాలు సూచీలను మరింత ఒత్తిడికి గురి చేశాయి. సెన్సెక్స్ బాటలోనే ఎన్ఎస్ఈ నిఫ్టీ50 సూచీ కూడా 388.70 పాయింట్లు లేదా 1.62 శాతం కోల్పోయి 23,616కు పడిపోయింది. నిఫ్టీ 50లో 43 స్టాక్స్ నేల చూపులు చూశాయి. మదుపర్ల సంపదగా భావించే బీఎస్ఈలో కంపెనీల మొత్తం మార్కెట్ విలువ దాదాపు రూ.11 లక్షల కోట్ల మేర పతనమై రూ.438.79 లక్షల కోట్లకు పరిమితమయ్యింది.

సెన్సెక్స్-30లో టైటన్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, సన్ ఫార్మా షేర్లు మాత్రమే 0.60 శాతం వరకు పెరగ్గా.. మిగితా 27 స్టాక్స్ నష్టాలను చవి చూశాయి. టాటా స్టీల్, ఎన్‌టీపీసీ, కొటాక్ బ్యాంక్, పవర్ గ్రిడ్, జొమాటో, ఆదానీ పోర్ట్స్, ఇండుస్‌ఇండ్ బ్యాంక్, ఆసియన్ పెయింట్స్, ఐటీసీ షేర్లు అత్యధికంగా 4.41 శాతం వరకు నష్టపోయిన వాటిలో ఉన్నాయి. 176 స్టాక్స్ ఏడాది కనిష్ట స్థాయికి పడిపోయాయి. మరోవైపు వైద్య, ఫార్మా కంపెనీల సూచీలు 2 శాతం వరకు లాభపడ్డాయి. నిఫ్టీలో స్మాల్‌క్యాప్, మిడ్ క్యాప్ సూచీలు వరుసగా 2.70 శాతం, 3.20 శాతం చొప్పున నష్టపోయాయి. నిఫ్టీలో అన్ని రంగాలు



పతనమయ్యాయి. పీఎస్‌యూ బ్యాంకింగ్ 4 శాతం విలువ కోల్పోయింది. కన్సూమర్ డ్యూరెబుల్స్, కాపిటల్ గూడ్స్, బ్యాంకింగ్, ఆటో రంగాల సూచీలు ప్రతికూలతను ఎదుర్కొన్నాయి. చైనాలో హెచ్‌ఎంపీవీ వైరస్ భారత్‌లోనూ బయటపడటంతో ఇన్వెస్టర్లు ఆందోళనకు గురైయ్యారని బ్రోకర్లు పేర్కొన్నారు. ఇదే క్రమంలో ఆసియా మార్కెట్ల ప్రతికూలతను ఎదుర్కొన్నాయన్నారు. దీనికి తోడు గత కొన్ని రోజులుగా విదేశీ సంస్థాగత మదుపర్లు (ఎఫ్ఐఐ) దేశీయ స్టాక్ మార్కెట్‌లో తమ పెట్టుబడులను ఉపసంహరించుకు ంటున్నారు. ఎన్ఎస్ఈలో ఒక్క రోజే రూ.4,227 కోట్ల ఎఫ్ఐఐలు విక్రయించినట్టు సమాచారం. మరోవైపు డాలర్‌తో రూపాయి మారకం విలువ ఆల్‌టైం కనిష్టానికి పడిపోవడం తదితర పరిణామాలు మార్కెట్లను కుదేలు చేశాయి. ఈ ప్రభావం వచ్చే సెషన్లలోనూ ఉండొచ్చని.. రిటైల్ ఇన్వెస్టర్లు చాలా అప్రమత్తంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు.

# ఓల్డ్ సిటీ కాదు.. ఒరిజినల్ సిటీ

## అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది : సీఎం రేవంత్ రెడ్డి

నవతెలంగాణ - ధూల్‌పేట్

పాతబస్తీ ఓల్డ్ సిటీ కాదు.. ఒరిజినల్ సిటీ అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత హైదరాబాద్ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతూ అనతి కాలంలోనే ఫ్లైఓవర్‌ను పూర్తి చేసిందన్నారు. జూపార్క్ నుంచి ఆరాంఘర్ వరకు ఆరు వరుసల్లో నిర్మించిన ఫ్లై ఓవర్ బ్రిడ్జిని సోమవారం ముఖ్యమంత్రి ప్రారంభించారు. సుమారు 800 కోట్లతో 4 కిలోమీటర్ల మేర నిర్మించిన ఈ ఫ్లైఓవర్ పీవీ ఎక్స్‌ప్రెస్ ఫ్లైఓవర్ తర్వాత రాష్ట్రంలోనే రెండో అతిపెద్దదిగా నిలిచింది. దీనికి మాజీ ప్రధాని, మన్మోహన్ సింగ్ పేరు పెట్టాలని నిర్ణయించినట్టు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాత నగరమే అసలైన హైదరాబాద్ నగరం అని, నిజాం కాలంలోనే హైదరాబాద్ పేరు ప్రతిష్టలు పొందిందని అన్నారు. కాంగ్రెస్ హయాంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో పీవీ నరసింహారావు ఫ్లైఓవర్ ఎక్స్‌ప్రెస్ హైవే బ్రిడ్జి నిర్మించారని, ఆ తర్వాత అతిపెద్ద ఫ్లైఓవర్ జూపార్క్ నుంచి ఆరాంఘర్‌దేనని చెప్పారు. ఉస్మానియా ఆస్పత్రిని త్వరలోనే గోషామహల్‌లో నిర్మించేందుకు శంకుస్థాపన చేస్తామన్నారు. అభివృద్ధి, రోడ్ల విస్తీర్ణం, మూసీ నదిలోకి గోదావరి జలాలను తీసుకురావడం, మెట్రో రైలు, నిరుద్యోగులకు ఉద్యోగ కల్పనతో ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. జూపార్క్ నుంచి మీరాలం ఫిల్టర్ వరకు కేబుల్ బ్రిడ్జిని నిర్మించి అత్యంత ఆకర్షణీయమైన పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తామన్నారు. రీజినల్ రింగ్ రోడ్ పనులు పూర్తయితే తెలంగాణ మరింతగా అభివృద్ధి చెందుతుందన్నారు. హైదరాబాద్ అభివృద్ధి కోసం అందరితో కలిసి పని చేసేందుకు సిద్ధంగా ఉన్నామని, నగర అభివృద్ధికి ఎంఐఎంతో కలిసి ముందుకు సాగుతామని చెప్పారు.

ఎన్నికల సమయంలోనే రాజకీయాలు అని, ఆ తర్వాత అభివృద్ధికి అందరితో కలిసి పని చేస్తామని అన్నారు. తెలంగాణలో చేయాల్సిన అభివృద్ధిపై తమ వాటా తమకు కావాలంటూ కేంద్రానికి వినతిపత్రాలు ఇచ్చామన్నారు. ఈనెల 11న ఎంఐఎం ఎంపీ, ఎమ్మెల్యేలు ఇతర ప్రభుత్వ అధికారులతో కలిసి సెక్రెటేరియట్‌లో అభివృద్ధిపై సమీక్ష నిర్వహిస్తామన్నారు. ఎమ్మెల్యే అక్బరుద్దీన్‌తో 35 ఏండ్ల సాన్నిహిత్యం ఉందన్నారు. మూసీ నదిలో కబ్జాలు అన్నింటినీ తొలగించి మరింతగా అభివృద్ధి చేస్తామన్నారు. ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. పాత నగరమే మహానగరం అని ఇది మన అందరిదన్నారు. మలక్‌పేటలో ఐటీ టవర్ మార్కెట్ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామన్నారు. పాతబస్తీలో కూడా ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీని అభివృద్ధి చేసి ఉద్యోగ కల్పనకు కృషి చేస్తామన్నారు. నగరంలో ఎన్నో ఫ్లైఓవర్ బ్రిడ్జిలు ఉన్నా గత ప్రభుత్వం నిధులు ఇవ్వకపోవడంతో అభివృద్ధి జరగలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వీటికి నిధులిచ్చి అభివద్ధి చేసిందన్నారు. సిక్స్ లైన్ అభివృద్ధి పనులు పూర్తి అయితే తెలంగాణ మరింతగా అభివృద్ధి చెందుతుందని, దేశవ్యాప్తంగా పేరు ప్రఖ్యాతలు వస్తాయని చెప్పారు. హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ మాట్లాడుతూ.. మీరాలం ట్యాంక్ అభివృద్ధిని చేపట్టాలని కోరారు. నల్లగొండ ఎక్స్ రోడ్ చౌరస్తాలో స్టీల్ బ్రిడ్జి పనులు పూర్తి చేయాలన్నారు.

నియోజకవర్గాల వారీగా డ్రయినేజీ, మంచినీటి, రోడ్ల విస్తీర్ణంతోపాటు ఇతర అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసి పూర్తి చేయాలన్నారు. జూబ్లీ బస్టాండ్ నుంచి ఫలక్‌నుమా వరకు రైలును వినియోగంలోనికి తీసుకురావాలన్నారు. మీరాలంమండి నుంచి చార్మినార్ వరకు స్కై వాక్‌ను ఏర్పాటు చేసి పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలన్నారు. హైదరాబాద్ అభివృద్ధికి ప్రభుత్వంతో కలిసి ముందుకు సాగుతామన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు ఎం.అనిల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు అక్బరుద్దీన్, మహ్మద్ ముబీన్, జుల్ఫీకర్ అలీ, ఎమ్మెల్సీలు ఆమెర్ అలీఖాన్, మీర్జా రహ్మత్ బేగ్, ఎం.ఎస్ ప్రభాకర్, నగర మేయర్ గద్వాల విజయలక్ష్మీ, ఎమ్మెల్సీలు నాయకులు పాల్గొన్నారు.

# 9 నుంచి కొత్త విద్యుత్ విధానం

**దేశ, విదేశీ పెట్టుబడుల ఆకర్షణకు దోహదం**

- మిగులులో తెలంగాణ ఆదర్శం
- రాష్ట్ర జీఎస్‌డీపీలో ఎనర్జీదే కీలకపాత్ర
- బీఆర్‌ఎస్‌ది దుష్ప్రచారం : ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క
- జెన్కో ఏఈ అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేత


నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్



దేశ, విదేశీ పెట్టుబడులు ఆకర్షించేలా ప్రజా ప్రభుత్వం ఈ నెల 9న కొత్త విద్యుత్ విధానాన్ని అమల్లోకి తెస్తుందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఇంధన, ఆర్థిక, ప్రణాళిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లోని సచివాలయం ఆవరణలోని మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ విగ్రహం దగ్గర జెన్కోలో ఉద్యోగం పొందిన 315 మంది ఏఈ అభ్యర్థులకు ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు. అనంతరం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ గత పదేండ్లుగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో కొత్త విద్యుత్ విధానాన్ని తీసుకురాలేక పోయిందని విమర్శించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే తెలంగాణను మిగులు విద్యుత్తు ఉత్పత్తి రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి ప్రణాళికలు తయారు చేసిందన్నారు. అందులో భాగంగానే కొత్త విద్యుత్ విధానాన్ని తీసుకురావడం మూలంగా దేశ, విదేశాల నుంచి పెట్టుబడులు రావడానికి అవకాశం ఉందన్నారు. ఈ నెల4న జరిగిన క్యాబినెట్‌లో న్యూ ఎనర్జీ పాలసీని ఆమోదించినట్టు వివరించారు. దేశంలో ఇతర రాష్ట్రాలు అమలు చేస్తున్న ఎనర్జీ పాలసీతోపాటు మన రాష్ట్రంలో అందుబాటులో రెనేవబుల్ ఎనర్జీ ఉత్పత్తికి కావలసిన అన్ని అంశాలను అధ్యయనం చేసి కొత్త విధానాన్ని తయారు చేసినట్టు చెప్పారు. 2030 నాటికి తెలంగాణ రాష్ట్రానికి అవసరమైన గరిష్ట విద్యుత్ డిమాండ్ 22,448 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి ప్రణాళికలు తయారు చేసుకొని ముందుకు వెళుతున్నదని వివరించారు. అలాగే ట్రాన్స్‌మిషన్ వ్యవస్థను కూడా అందుకు తగ్గట్టుగా విస్తరిస్తున్నట్టు చెప్పారు. రామగుండంలో జెన్కో సింగరేణి సంస్థ కాలరీస్ లిమిటెడ్ సంయుక్త ఆధ్వర్యంలో థర్మల్ పవర్ ప్రాజెక్టు ఏర్పాటు చేయనున్నట్టు వెల్లడించారు. గత ప్రభుత్వం పదేండ్లుగా ఒడిశా రాష్ట్రంలోని నైనీ బ్లాకును గాలికి వదిలేసిందన్నారు. దీంతో అక్కడి సీఎంను కలిసి సింగరేణి సంస్థకు నైని కోల్‌బ్లాక్‌ను అప్పగించామ న్నారు. నైని కోల్ బ్లాక్ పక్కనే థర్మల్ పవర్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంటును ఏర్పాటు చేయాలనే ఆలోచన తో ప్రభుత్వం ఉన్నద న్నారు. రాష్ట్ర జీఎస్‌డీపీ పెరగ డానికి విద్యుత్ శాఖ ప్రధాన పాత్ర పోషిస్తు న్నదని చెప్పారు.

### చెమట చుక్కలకు తర్ఫీదు లోగో ఆవిష్కరణ

సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో రూపొందించిన చెమట చుక్కలకు తర్ఫీద్ లోగోను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆవిష్కరించారు. దేశ విదేశాల్లో ఉన్నత విద్య ఉపాధి అవకాశాలపై అవగాహన జాతీయ అంతర్జాతీయ స్థాయిలో కోల్‌బెల్టు యువతను నిలిపే ప్రయత్నం చేస్తున్న సింగరేణి సంస్థ యజమాన్యాన్ని ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారులు కె. కేశవరావు, షబ్బీర్ అలీ, విద్యుత్ శాఖ కార్యదర్శి, సందీప్ కుమార్ సుల్తానీయా, ట్రాన్స్‌కో సీఎండీ కృష్ణ భాస్కర్, సింగరేణి సీఎండీ బలరాం నాయక్ జెన్కో డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



# కొత్త ఏడాదిలో మెప్పిస్తారా?

- టైటిల్ విజయాలపై భారత షట్లర్లు గురి
- లక్ష్యసేన్, ప్రణయ్, సాత్విక్ జోడీపై ఫోకస్
- నేటి నుంచి మలేషియా ఓపెన్ సూపర్ సిరీస్

నవతెలంగాణ-కౌలాలంపూర్

కొత్త ఏడాదిలో సరికొత్త ప్రదర్శన చేసేందుకు భారత షట్లర్లు సిద్ధమవుతున్నారు. పారిస్ ఒలింపిక్స్ తర్వాత భారత బ్యాడ్మింటన్‌లో తరం మార్పిడి జరుగుతోంది!. యువ షట్లర్లు టైటిల్ వేటలో ముందుకొస్తున్నారు. ఏడాది పాటు బిడబ్ల్యూఎఫ్ సిరీస్‌ల్లో నిలకడగా రాణించటంపై దృష్టి పెడుతున్నారు. సాత్విక్‌సాయిరాజ్ రాంకిరెడ్డి, చిరాగ్ శెట్టి జోడీ మాత్రమే ఏడాది పాటు నిలకడగా రాణిస్తున్నారు. ఇతర షట్లర్లు నిలకడ సాధించటంలో తేలిపోతున్నారు. సింగిల్స్ సర్క్యూట్‌లో లక్ష్యసేన్, హెచ్.ఎస్ ప్రణయ్ విరామం తర్వాత బరిలోకి దిగుతున్నారు. అగ్ర షట్లర్ పి.వి సింధు గైర్హాజరీలో మహిళల సింగిల్స్‌లో కొత్త తరం షట్లర్లు సత్తా చాటేందుకు ఎదురు చూస్తున్నారు. మలేషియా ఓపెన్ సూపర్ సిరీస్ 1000 టోర్నమెంట్ మంగళవారం నుంచి ఆరంభం కానుంది.

### లక్ష్యసేన్‌పై గురి

పురుషుల సింగిల్స్‌లో యువ షట్లర్ లక్ష్యసేన్‌పై భారీ అంచనాలు ఉన్నాయి. పారిస్ ఒలింపిక్స్‌లోనూ పతకం వేటలో అద్భుతంగా ఆడినా.. ఆఖర్లో చుక్కెదురైంది. 22 ఏండ్ల లక్ష్యసేన్ సూపర్ సిరీస్ టోర్నీల్లో టైటిల్ విజయాలపై గురి పెట్టాడు. 2025లో తొలి సూపర్ 1000 సిరీస్ మలేషియా ఓపెన్. రాకెట్‌తో లక్ష్యసేన్ సత్తాపై ఎవరికీ అనుమానం లేదు. కానీ అంతర్జాతీయ స్థాయిలో చాంపియన్‌గా నిలిచేందుకు ప్రతిభ ఒక్కటే సరిపోదు. మానసికంగా ఎంతో ధృడత్వం సాధించాలి. అప్పుడే అగ్రశ్రేణి షట్లర్లపై పైచేయి సాధించేందుకు మొగ్గు ఉంటుంది. మలేషియా ఓపెన్‌లో తొలి రౌండ్లో చి యు జెన్‌తో లక్ష్యసేన్ తలపడనున్నాడు. పారిస్ ఒలింపిక్స్ సెమీఫైనల్ ప్రత్యర్థి విక్టర్ అక్సెల్సెన్ తర్వాతి రౌండ్లో ఎదురు కానున్నాడు. సహచర భారత షట్లర్లు హెచ్.ఎస్ ప్రణయ్, ప్రియాన్షు రజావత్‌లు సైతం డ్రాలో లక్ష్యసేన్ పార్శ్వంలోనే నిలిచారు. 32 ఏండ్ల హెచ్.ఎస్ ప్రణయ్ నాలుగు నెలల విరామం తర్వాత బరిలోకి దిగుతున్నాడు. ఒకప్పుడు టాప్-10లో నిలిచిన ప్రణయ్.. ప్రస్తుతం వరల్డ్ నం.26గా ఉన్నాడు. ఫిట్‌నెస్‌పై కఠోరంగా శ్రమించిన ప్రణయ్.. కొత్త ఏడాదిలో మంచి ప్రదర్శనపై భారీ ఆశలతో ఉన్నాడు. కెనడా షట్లర్ బ్రియాన్ యాంగ్‌తో ప్రణయ్ తొలి రౌండ్లో పోటీపడనున్నాడు.



### సాచి.. సరికొత్తగా

పురుషుల డబుల్స్‌లో భారత స్టార్స్ సాత్విక్, చిరాగ్ జోడీ. మలేషియా ఓపెన్‌లో ఏడో సీడ్‌గా బరిలోకి దిగుతున్న సాత్విక్ చిరాగ్‌లు టైటిల్ ఫేవరేట్లలో ఒకరు. ఒలింపిక్స్ తర్వాత ఒక్క టోర్నీలో ఆడిన ఈ జోడీకి మ్యాచ్ ప్రాక్టీస్ పెద్దగా లేకపోవటం ప్రతికూలత. కానీ పాత కోచ్ టాన్ కిమ్ హర్ రాకతో ఈ జోడీలో ఉత్సాహం రెట్టింపు అయ్యింది. ఈ కోచ్ పర్యవేక్షణలో సాత్విక్ చిరాగ్‌లు సరికొత్త శిఖరాలు అధిరోహించారు. డ్రాలో సాత్విక్, చిరాగ్‌కు పెద్దగా పోటీ లేదు!. సెమీఫైనల్లోనే కఠిన సవాల్ ఎదురు కానుంది. గాయం, ఫిట్‌నెస్ పరంగా సమస్యలు లేకపోతే ఈ జోడీని టైటిల్ పోరులో చూడవచ్చు. ఇక మహిళల సింగిల్స్‌లో పి.వి సింధు ఆడటం లేదు. మాళవిక బాన్సోద్, ఆకర్షి కశ్యప్, అనుపమ ఉపాధ్యాయలు పోటీలో ఉన్నారు.

## క్రీడలకు సహకారం అవసరం

**ఐటీ శాఖ మంత్రితో శాట్ చైర్మెన్ శివసేనా రెడ్డి**



హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం, క్రీడా ప్రాధికార సంస్థ (శాట్) విస్తృత కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. రానున్న కాలంలో తెలంగాణను క్రీడలకు హబ్‌ను తీర్చిదిద్దాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నాం. క్రీడల అభివృద్ధికి, శాట్ చేపడుతున్న కార్యక్రమాలకు ఐటీ మంత్రిత్వ శాఖ నుంచి సహాయ సహకారం అందజేయాలని ఆ శాఖ మంత్రి శ్రీధర్ బాబును శాట్ చైర్మెన్ కే. శివసేనా రెడ్డి కోరారు. ఇటీవల తెలంగాణ బ్యాడ్మింటన్ సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన శ్రీధర్ బాబును శివసేనా రెడ్డి ఆత్మీయంగా సన్మానించారు. మినిస్టర్స్ క్వార్టర్స్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో శాట్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## ఖోఖో వరల్డ్‌కప్‌కు ఆహ్వానం

**గవర్నర్, సీఎం, డిసీఎంలకు ఇన్విటేషన్**

హైదరాబాద్ : న్యూఢిల్లీ వేదికగా ఈ నెల 13 నుంచి 19 వరకు జరుగనున్న ఖోఖో ప్రపంచకప్‌కు రావాల్సిందిగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కలను రాష్ట్ర ఖోఖో సంఘం ఆహ్వానించింది. ఆరు ఖండాల నుంచి 24 దేశాలు పోటీపడుతున్న ఈ ప్రతిష్టాత్మక ప్రపంచకప్‌కు న్యూఢిల్లీలోని ఇంధిరాగాంధీ స్టేడియం ఆతిథ్యం ఇవ్వనుంది. తెలంగాణ ఖోఖో సంఘం అధ్యక్షులు, ఆయిల్‌ఫెడ్ కార్పోరేషన్ చైర్మెన్ జంగా రాఘవరెడ్డి టోర్నమెంట్ నిర్వహణ కమిటీ తరపున ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. తొలిసారి భారత్‌లో జరుగున్న ఖోఖో ప్రపంచకప్ పోటీలను చూసేందుకు తప్పకుండా ప్రయత్నిస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారని రాఘవరెడ్డి తెలిపారు. సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, తెలంగాణ ఖోఖో సంఘం కార్యదర్శి కృష్ణమూర్తి, అంతర్జాతీయ ఖోఖో క్రీడాకారుడు పండుగ ఆనంద్ కుమార్, ఖోఖో సంఘం సభ్యులు పి. రమేశ్ రెడ్డి, కోట్ల అరుణ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నవచిత్రం



కాజల్ అగర్వాల్

## 'కన్నప్ప'లో పార్వతీ మాత..

విష్ణు మంచు నటిస్తూ నిర్మిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'కన్నప్ప'. ఇప్పటికే ఈ చిత్రం నుంచి మోహన్ బాబు, మోహన్ లాల్, మధు బాల, శరత్ కుమార్, దేవరాజ్, హీరోయిన్ ప్రీతి ముకుందన్ పాత్రలకు సంబంధించిన లుక్‌ను రివీల్ చేశారు. తాజాగా పార్వతీ దేవీగా కాజల్ అగర్వాల్ లుక్‌ని రిలీజ్ చేశారు.

ముల్లోకాలు ఏలే తల్లి.. భక్తుల్ని ఆదుకునే త్రిశక్తి.. శ్రీకాళహస్తిలో వెలసిన శ్రీ జ్ఞాన ప్రసూనాంబిక అంటూ పార్వతీ మాత లుక్‌ను రివీల్ చేశారు. ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వంలో మోహన్‌బాబు నిర్మించిన ఈ చిత్రం ఏప్రిల్ 25న రిలీజ్ కానుంది.

## మరణించిన అభిమానుల కుటుంబాలకు అండగా...

శనివారం రాజమహేంద్రవరంలో 'గేమ్ ఛేంజర్' ప్రీ రిలీజ్ ఈవెంట్ జరిగిన సంగతి తెలిసిందే. ఆ వేడుకలో పాల్గొని తిరిగి ఇళ్లకు వెళుతున్న క్రమంలో కాకినాడ జిల్లా గైగోలుపాడుకు చెందిన ఆరవ మణికంఠ (23), తోకాడ చరణ్(22) ప్రమాదవశాత్తు మరణించారు.

ఈ ఘటన గురించి తెలిసిన వెంటనే నిర్మాత దిల్‌రాజు మీడియా సమక్షంలో స్పందించారు. ఆయన మాట్లాడుతూ 'గేమ్ చేంజర్' ప్రీ రిలీజ్ ఈవెంట్ చాలా ఘనంగా జరిగింది. ఆ విషయంపై మేం సంతోషంగా ఉన్న సమయంలో ఇలా ఇద్దరు అభిమానులు తిరుగు ప్రయాణంలో జరిగిన ప్రమాదంలో చనిపోవటం ఎంతో బాధాకరం. వారి కుటుంబాలకు నేను అండగా ఉంటాను. నా వంతుగా వారి కుటుంబాలకు చెరో రూ.5లక్షల ఆర్థిక సాయాన్ని అందిస్తున్నాను. ఇలాంటి ఘటన జరిగినప్పుడు కుటుంబాల్లో ఎంత బాధ ఉంటుందో అర్థం చేసుకోగలను. వారికి నా ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తున్నాను' అని అన్నారు.

అలాగే ఈ ఘటనపై ఏపీ ఉప ముఖ్యమంత్రి, హీరో పవన్‌కళ్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన స్పందిస్తూ, 'గేమ్ ఛేంజర్' ప్రీ రిలీజ్ వేడుక నుంచి ఇళ్ళకు వెళ్తున్న సమయంలో ఈ ప్రమాదం చోటుచేసుకోవడం బాధాకరం. ఇళ్ళకు సురక్షితంగా వెళ్ళండి అని ఆ రోజు వేడుకలో ఒకటికి,రెండు సార్లు చెప్పాను. ఈ ప్రమాదం నన్నెంతో బాధించింది. జనసేన పార్టీ తరపున మృతుల కుటుంబాలకు రూ.5 లక్షలు చొప్పున ఆర్థికసాయం అందిస్తాం. అలాగే ప్రభుత్వం నుంచి తగిన సహాయం అందించే ఏర్పాట్లు చేయాలని నా కార్యాలయ అధికారులకు స్పష్టం చేశాను' అని తెలిపారు.

అభిమానుల మరణించడం పట్ల హీరో రామ్‌చరణ్ సైతం స్పందించారు. ఆయన కూడా మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల రూపాయల చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నట్టు ప్రకటించారు.

## నాకెంతో ప్రత్యేకమైన సినిమా




దిల్ రాజు

ఈ సంక్రాంతి సందర్భంగా 'గేమ్ ఛేంజర్'ను ఈనెల10న, 'సంక్రాంతికి వస్తున్నాం' ఈనెల 14న రిలీజ్ చేస్తున్నాం. ఈ రెండు నాకు కమ్ బ్యాక్ ఫిల్మ్స్ అవుతాయి' అని నిర్మాత దిల్‌రాజు చెప్పారు.

ఆయన మాట్లాడుతూ, 'ఏపీ ప్రభుత్వం సంక్రాంతికి వస్తోన్న మూడు సినిమాలకు టికెట్ రేట్స్ పెంచుకోవటానికి, బెనిఫిట్ షోలకు అనుమతి ఇచ్చింది. పవన్‌కళ్యాణ్ చొరవతోనే ఇది సాధ్యమైంది. ఆయనకు పరిశ్రమ తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నా. 'గేమ్ ఛేంజర్' పాన్ ఇండియా రేంజ్‌లో రిలీజ్ అవుతుంది. ఈ సినిమా నాకెంతో ప్రత్యేకమైన సినిమా. శంకర్, రామ్‌చరణ్ కాంబోలో ఈ సినిమా అద్భుతంగా ఉండబోతోంది. ఇక 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా విషయానికి వస్తే ఆల్‌రెడీ సూపర్ హిట్ అని అందరూ అంటున్నారు. ఈ బజ్ రావటానికి కారణం అనీల్ రావిపూడి. తను కథ చెప్పినప్పటి నుంచి అన్నీ తన మీద వేసుకుని సినిమాను 'ఎఫ్2'లాగా సూపర్ హిట్ కొట్టాలని కష్టపడ్డారు. ఎఫ్2ను ఆడియెన్స్ ఎలాగైతే హిట్ అయ్యిందో, అలాగే 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా బిగ్ హిట్ కాబోతుంది. అలా రెండు సినిమాలతో ఫుల్ ఎనర్జీతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాను' అని తెలిపారు.

# 'గేమ్ ఛేంజర్' అద్భుతమైన చిత్రం

## డిఫరెంట్ థ్రిల్లర్‌గా 'హత్య'



రవి వర్మ

'మధ' వంటి సైకలాజికల్ థ్రిల్లర్‌తో అందరినీ మెప్పించిన శ్రీ విద్యా బసవ 'హత్య' అనే మరో థ్రిల్లర్ మూవీతో రానున్నారు. ఈ సినిమాను మహాకాళ్ పిక్చర్స్ పతాకంపై ఎస్. ప్రశాంత్ రెడ్డి నిర్మిస్తున్నారు.

ఈ చిత్రంలో ధన్య బాలకృష్ణ, పూజా రామచంద్రన్, రవి వర్మ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. సోమవారం ఈ మూవీ ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ ఫస్ట్ లుక్ పోస్టర్‌లో రవి వర్మ కనిపిస్తున్న తీరు.. రక్తంతో కనిపిస్తున్న ఈ పోస్టర్ ప్రేక్షకుల్లో క్యూరియాసిటీని పెంచుతోంది. డిఫరెంట్ కాన్సెప్ట్‌తో ఈ థ్రిల్లర్ మూవీ రాబోతోన్నట్టుగా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను చూస్తే అర్థం అవుతోంది. ఈ చిత్రానికి రచన -దర్శకత్వం: శ్రీ విద్యా బసవ, డైరెక్టర్ ఆఫ్ ఫోటోగ్రఫీ: అభిరాజ్ రాజేంద్రన్ నాయర్, సంగీత దర్శకుడు: నరేష్ కుమారన్ పి, ఎడిటర్: అనిల్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఎస్ శ్రీకాంత్ రెడ్డి, ఆర్ట్ డైరెక్టర్: ఎస్ ప్రశాంత్ రెడ్డి.

## 'ఇలాంటి సినిమా.. మీరెప్పుడూ చూసుండరు'



చందన, సూపర్ రాజా

రాజా కృష్ణ ప్రొడక్షన్స్ బ్యానర్ పై నిర్మిస్తున్న తాజా చిత్రం 'ఇలాంటి సినిమా మీరెప్పుడూ చూసుండరు'. తెలుగులోనే కాదు ప్రపంచ సినిమా చరిత్రలోనే ఎవరు చేయని విధంగా ఒకే షాట్లో సినిమా మొత్తాన్ని తెరకెక్కించి, అందరిని ఆశ్చర్యశకితులను చేశాడు ప్రొడ్యూసర్, రైటర్, డైరెక్టర్, హీరో సూపర్‌రాజా. అంతే కాకుండా ఇంతవరకు ఎవరు చేయలేని రీతిలో ట్రైలర్‌ను సైతం ఎంతో వినుత్నంగా, ఎంతో వైవిధ్యభరితంగా కట్ చేసి.. సినిమాపై ఆసక్తిని రేకెత్తిస్తున్నారు.

గ్రాండ్‌గా జరిగిన ట్రైలర్ రిలీజ్ ఈవెంట్‌లో హీరో సూపర్ రాజా మాట్లాడుతూ,'రెండు తెలుగు రాష్ట్రాల్లోని 17 నగరాల్లో 924 ప్రమోషన్లు చేశాం. సినిమా గురించి కరపత్రాలను ప్రింట్ కొట్టించి, జనాలకు పంచాం. ఇలాంటి ప్రమోషన్లు ఎప్పుడూ చూసి ఉండరు అనే రీతిలో ప్రమోషన్స్ చేశాం. నా శ్రమను, సినిమాపై పట్ల నా తాపత్రాన్ని చూసి సామాన్య ప్రేక్షకులు అభిమానులుగా మారటం ఆనందంగా ఉంది. సినిమా అంతా సింగిల్ షాట్లో షూట్ చేశాం. ఇలాంటి ప్రయోగం ఇంతవరకు ఎవరు చేయలేదు. ఈ సినిమా కోసం ఓ కొత్త యాక్టింగ్ స్టైల్‌ని కనిపెట్టాను. ఈ ప్రయోగాన్ని ఎంతో అద్భుతంగా తెరపై ప్రతిబింబించేలా చిత్రీకరించాను' అని తెలిపారు.

## నా కెరీర్‌లోనే బెస్ట్ క్యారెక్టర్..



'ఈ సంక్రాంతికి నా రెండు చిత్రాలు విడుదల కావడం చాలా ఆనందంగా ఉంది. తెలుగులో 'గేమ్ ఛేంజర్', తమిళంలో విశాల్ చిత్రం రాబోతోంది' అని నటి అంజలి చెప్పారు. గేమ్ ఛేంజర్' చిత్ర ప్రమోషన్స్‌లో భాగంగా అంజలి మీడియాతో ముచ్చటించారు. 'ఇందులో నా పాత్ర పేరు పార్వతి. మా అమ్మ పేరు కూడా పార్వతి. శంకర్ కథతోపాటు క్యారెక్టర్ పేరు చెప్పినప్పుడు మా అమ్మే గుర్తుకు వచ్చారు. ఈ క్యారెక్టర్ నా నుంచి చాలా డిమాండ్ చేసింది. నేను కూడా అదే స్థాయిలో నటించానని అనుకుంటున్నాను. శంకర్ నా పర్ఫామెన్స్‌ను చూసి చాలా చోట్ల మెచ్చుకున్నారు. ఇది నా కెరీర్‌లో ది బెస్ట్ చిత్రం, బెస్ట్ క్యారెక్టర్ అవుతుంది. సినిమాకు పని చేసిన ప్రతీ ఒక్కరికీ మంచి పేరు వస్తుంది. నా పాత్రలో సస్పెన్స్, ట్విస్ట్ ఉంటుందని శంకర్ ఆల్రెడీ చెప్పారు. అది థియేటర్‌లో ఆడియెన్స్ చూసినప్పుడు చాలా ఫ్రెష్‌గా ఉంటుంది. నా కెరీర్‌లో ఇదే బెస్ట్ క్యారెక్టర్. నా పాత్రకు నేషనల్ అవార్డు వస్తుందని అంతా అంటున్నారు. నేను కూడా కథ విన్నప్పుడు అలానే అనుకున్నాను. నాక్కూడా అలానే అనిపించింది. అంతా అంటున్నట్టుగా అదే నిజమైతే అంతకంటే గొప్ప విషయం, సక్సెస్ ఇంకేం ఉంటుంది?, ఆ దేవుడి దయ వల్ల అది నిజం కావాలి' (నవ్వుతూ).

> 'గేమ్ ఛేంజర్' వల్ల నా ఆలోచనా ధోరణి మారింది. ఈ ప్రయాణంలో ఎంతో మార్చుకున్నాను. ఇక నెక్ట్స్ ఎంచు కునే పాత్రలు, సినిమాల విషయంలోనూ చాలా జాగ్రత్తగా ఉండాల్సి వస్తుంది. ఈ విషయంలో నాకు 'గేమ్ ఛేంజర్' అని చెప్పొచ్చు. సినిమా చూసి చిరంజీవి నా పాత్రను మెచ్చుకున్నారని తెలిసింది. అదే నాకు పెద్ద అవార్డులా అనిపిస్తోంది.
>
> - అంజలి

## అప్పన్నగా రామ్‌చరణ్ మెప్పిస్తాడు



'దర్శకుడు శంకర్ నన్ను ఈ సినిమా కోసం పిలిచారు. 'గేమ్ ఛేంజర్' సెట్‌లో ఆయన చెప్పింది చెప్పినట్టుగా చేసుకుంటూ వెళ్లాను. నా నటన చూసి శంకర్ ఇంప్రెస్ అయ్యారు. ఈ సినిమాలో నటనను చూసే నాకు 'ఇండియన్ 2'లో అవకాశం ఇచ్చారు' అని ఎస్.జె.సూర్య అన్నారు.

'గేమ్ ఛేంజర్' గురించి ఆయన మాట్లాడుతూ, 'రామ్ చరణ్ అద్భుతమైన నటులు. ఆయన గ్లోబల్ స్టార్‌గా ఎదిగారు. ఈ చిత్రంలో ఆయన డిఫరెంట్ షేడ్స్‌లో సర్‌ప్రైజ్ చేస్తారు. ఐఏఎస్ ఆఫీసర్‌గా ఎంతో హుందాగా కనిపిస్తారు. అప్పన్న పాత్ర అయితే లైఫ్ టైం గుర్తుండిపోయేలా ఉంటుంది. ఆ అప్పన్న పాత్రలో రామ్ చరణ్ అద్భుతంగా నటించారు. ఓ నిజాయితీ ఐఏఎస్ ఆఫీసర్‌కి, అవినీతి పరుడైన రాజకీయ నాయకుడికి మధ్య జరిగే వార్‌ను ఇందులో చూస్తారు. ఈ రెండు పాత్రల మధ్య సీన్లను ఎలా చిత్రీకరించారు?, ఎంత బాగా కథనాన్ని శంకర్ రాశారు అన్నది మీరు థియేటర్లోనే చూడాల్సిందే' అని అన్నారు.

> మన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మా ఈవెంట్‌కు రావడం చాలా ఆనందంగా అనిపించింది. ఆయన నా గురించి మాట్లాడుతూ ఉంటే నాకు చెప్పలేని ఆనందం కలిగింది. 'ఖుషీ' టైంలో ఆయన ఎలా ఉన్నారో, ఇప్పుడు కూడా అలానే ఉన్నారు. అప్పుడే ఆయన ఐడియాలజీ గురించి చెబుతుండేవారు. కానీ నాకు అప్పుడు ఆ విషయాలు అర్థం కాలేదు. ఇప్పుడు ఆయన ఐడియాలజీ అందరికీ తెలుస్తోంది. ఆయన ఎప్పుడూ ప్రజల కోసం ఆలోచిస్తూ ఉంటారు. నిజాయితీగా కష్టపడే వారిని ఆయన ఎల్లప్పుడూ ప్రేమిస్తూనే ఉంటారు.
>
> - ఎస్.జె.సూర్య


Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.